# OUTLINES OF BIBLE CHARACTERS

WITH

ADDITIONAL EXPLANATORY NOTES.

సత్యవేద సంగ్రహ చరిత్రలు.

BY

THE REV. CHARLES W. POSNETT,

MEDAK, NIZAM'S DOMINIONS.

MADRAS:

PRINTED AT THE S. P. C. K. PRESS, VEPERY.

1903.

PRINTED AT THE S. P. C. K. PRESS, VEPERY, MADRAS

1903.

TO MY FATHER AND MOTHER TO WHOSE
LOVE-LADEN PRAYERS I OWE SO
MUCH OF THE UNSPEAKABLE
HAPPINESS OF MY
MISSIONARY
LIFE.

2008183

# PREFACE.

Some twelve years' experience in teaching the Bible to children and students has convinced me that the most successful method of ensuring the permanent remembrance of the Scriptures is to group the History of Israel and of the Christian age around the great characters of those times.

In order that this may be easily done, I have prepared these "Outlines," and I trust that with their help, many of our Telugu Christians may acquire such a foundation of Scripture knowledge as will make them intelligent and diligent students of the Word of God.

As the majority of those, who will use this book have no means of reference of any kind, concerning the people and the things of those days, I have added sixty-four additional explanatory notes on such subjects, as 'Synagogue,' 'Sanhedrim,' 'The Sadducees,' also, a few lines on the more important people and places, and finally, a list of the measures of money, distance, grain, etc., mentioned in the Bible.

I must add one word of gratitude to my two indefatigable young assistants—B. Gnana Ratnam and P. Prakarsham, who have been my companions in many happy hours spent with these old Bible heroes.

# TABLE OF CONTENTS.


| Chapter. | Names. | Page. | Chapter. | Names. | Page. |
|---|---|---|---|---|---|
| | I. OLD TESTAMENT. | | VII. | Esther ... ... ... ... | 53 |
| I. | Beginning of the World ... | 1 | | Zerubbabel ... ... ... | |
| | | | | Ezra ... ... ... ... | 56 |
| | | | | Nehemiah ... ... ... | |
| II. | Abraham ... ... ... | 4 | VIII. | Job ... ... ... ... | 61 |
| | Isaac ... ... ... ... | | | Daniel ... ... ... ... | 65 |
| | Jacob ... ... ... ... | 8 | | Three Hebrew Children ... | |
| | Joseph ... ... ... ... | | | | |
| III. | Moses ... ... ... ... | 12 | | | |
| | Aaron ... ... ... ... | | | | |
| | Joshua ... ... ... ... | 18 | | | |
| | Caleb ... ... ... ... | 21 | | II. NEW TESTAMENT. | |
| IV. | Gideon ... ... ... ... | 22 | I. | Life of Christ ... ... | 69 |
| | Samson ... ... ... | 24 | | | |
| | Ruth ... ... ... ... | 26 | II. | Acts of the Apostles ... | 81 |
| | | | | (1) The Birth of the Church | 83 |
| V. | Samuel ... ... ... | 27 | | (2) The Spread of the Gospel | 88 |
| | Saul ... ... ... ... | | | | |
| | David ... ... ... ... | | III. | History of the Apostles ... | 107 |
| | Solomon ... ... ... | | | | |
| | | | IV. | Additional Explanatory Notes | 125 |
| VI. | Elijah ... ... ... ... | 44 | | | |
| | Elisha ... ... ... ... | 47 | | | |
| | Jonah ... ... ... ... | 51 | | | |

# సత్యవేద సంగ్రహ చరిత్రల విషయసూచిక.


| అధ్యాయములు. | చరిత్రల పేర్లు. | పుటలు. |
|---|---|---|
| | **I. పాత నిబంధన చరిత్రలు.** | |
| 1. | లోకారంభ చరిత్ర ... ... | 1 |
| 2. | అబ్రాహాము చరిత్ర ... ... | 4 |
| | ఇస్సాకు చరిత్ర ... ... | |
| | యాకోబు చరిత్ర ... ... ... | [illegible] |
| | యోసేపు చరిత్ర ... ... | |
| 3. | మోషే చరిత్ర ... ... ... | 12 |
| | అహరోను చరిత్ర ... ... | |
| | యెహోషువ చరిత్ర ... ... ... | 18 |
| | కాలేబు చరిత్ర ... ... | 21 |
| 4. | గిద్యోను చరిత్ర ... ... ... | 22 |
| | షిమ్షోను చరిత్ర ... ... | 24 |
| | రూతు చరిత్ర ... ... ... | 26 |
| 5. | సమూయేలు చరిత్ర ... ... | 27 |
| | సౌలు చరిత్ర ... ... ... | |
| | దావీదు చరిత్ర ... ... | |
| | సొలొమోను చరిత్ర ... ... | |
| 6. | ఏలీయా చరిత్ర ... ... | 44 |
| | ఎలీషా చరిత్ర ... ... ... | 47 |
| | యోనా చరిత్ర ... ... | 51 |
| 7. | ఎస్తేరు చరిత్ర ... ... ... | 53 |
| | జెరుబ్బాబెలు చరిత్ర ... ... | 56 |
| | ఎజ్రా చరిత్ర ... ... ... | |
| | నెహెమ్యా చరిత్ర ... ... | |
| 8. | యోబు చరిత్ర ... ... ... | 61 |
| | దానియేలు చరిత్ర ... ... | 65 |
| | షద్రకు చరిత్ర ... ... ... | |
| | మేషకు చరిత్ర ... ... | |
| | అబెద్నెగో చరిత్ర ... ... | |
| | **II. క్రొత్త నిబంధన చరిత్రలు.** | |
| 1. | యేసుక్రీస్తు చరిత్ర ... ... | 69 |
| 2. | అపొస్తలుల కార్యములు ... ... | 81 |
| | I. క్రైస్తవసంఘారంభచరిత్ర ... | 83 |
| | II. సువార్త వ్యాపకము ... ... | 88 |
| 3. | అపొస్తలుల చరిత్రలు ... ... | 107 |
| 4. | ముఖ్యాంశముల వివరణ ... ... | 125 |

# OUTLINES OF BIBLE CHARACTERS.

## I. OLD TESTAMENT.

---

# సత్యవేద సంగ్రహ చరిత్రలు.

## I. పాత నిబంధన చరిత్రలు.

C

# I. పాత నిబంధన చరిత్రల విషయసూచిక.


| అధ్యాయములు. | చరిత్రల పేర్లు. | పుటలు. |
|---|---|---|
| 1. | లోకారంభ చరిత్ర .......... .. | 1 |
| 2. | అబ్రాహాము చరిత్ర .......... | 4 |
| | ఇస్సాకు చరిత్ర ............ | |
| | యాకోబు చరిత్ర ............ | 8 |
| | యోసేపు చరిత్ర ............ | |
| 3. | మోషే చరిత్ర .............. | 12 |
| | అహరోను చరిత్ర ............ | |
| | యెహోషువ చరిత్ర ............ | 18 |
| | కాలేబు చరిత్ర .............. | 21 |
| 4. | గిదోను చరిత్ర .............. | 22 |
| | షిమ్సోను చరిత్ర .............. | 24 |
| | రూతు చరిత్ర .............. | 26 |
| 5. | సమూయేలు చరిత్ర ............ | 27 |
| | సౌలు చరిత్ర .............. | |
| | దావీదు చరిత్ర ........... .. | |
| | సొలొమోను చరిత్ర .......... | |
| 6. | ఏలీయా చరిత్ర .............. | 44 |
| | ఎలీషా చరిత్ర .. ........... .. | 47 |
| | యోనా చరిత్ర .............. | 51 |
| 7. | ఎస్తేరు చరిత్ర .............. | 53 |
| | జెరుబ్బాబెలు చరిత్ర .......... | 56 |
| | ఎజ్రా చరిత్ర .............. | |
| | నెహెమ్యా చరిత్ర .......... | |
| 8. | యోబు చరిత్ర .............. | 61 |
| | దానియేలు చరిత్ర .......... | 65 |
| | షద్రకు చరిత్ర .............. | |
| | మేషకు చరిత్ర .............. | |
| | అబేద్నెగో చరిత్ర .......... | |

# లోకారంభ చరిత్ర.

## 1. అధ్యాయము.

### 1. సృష్టిక్రమము. ఆదాము హవ్వలు. ఏదెనుతోట.

(1) మొదటి దినమున వెలుగుచేయబడి చీకటినుండి వేఱుచేయబడుట........ ఆది. 1: 3—5.
(2) రెండవ దినమున నీళ్లమధ్య గొప్ప యాకాశ మేర్పఱుపబడుట ........ ,, 1: 6—8.
(3) మూడవ దినమున నీటినుండి భూమి వేఱుచేయబడి వృక్షాదులతో నింపబడుట ........ ,, 1: 9—13.
(4) నాల్గవ దినమున సూర్య చంద్ర నక్షత్రములు చేయబడుట ........ ,, 1: 14—19.
(5) ఐదవ దినమున పక్షులు సముద్రమందలి చేపలుమొదలైనవి పుట్టింపబడుట ........ ,, 1: 20—23.
(6) ఆఱవ దినమున పురుగులు పశువులు అడవిజంతువులు స్త్రీ పురుషులు సృష్టింపబడుట ........ ,, 1: 24—28.
(7) దేవుడు తన స్వరూపమందు నరుని నేలదుమ్ముతో జేసి ప్రాణమిచ్చుట ........ { ,, 1: 27; ,, 2: 7
(8) దేవుడు మొదటి నరునకు ఆదామను పేరుబెట్టుట ........ ,, 5: 2.
(9) దేవుడాదామునకొఱకు ఏదెనను తోటను నిర్మించుట ........ ,, 2: 8.
(10) జీవవృక్షము మేలుకీడుల దెలుపు వృక్షము తోటమధ్య నుంచబడుట ........ ,, 2: 9.
(11) పీషోను గీహోను హిద్దెకెలు పెరాతను నదులు తోటనుండి ప్రవహించుట ........ ,, 2: 10—14.
(12) మేలుకీడుల దెలుపు చెట్టుపండ్లను దినవలదని దేవుడాజ్ఞాపించుట ........ ,, 2: 15—17.
(13) సృష్టియందు ఆదామునకు దగిన సహాయము లేకపోవుట ........ ,, 2: 18—20.
(14) దేవుడాదామునకు గాఢనిద్ర గలిగించి అతని పక్కటెముక దీసి స్త్రీని జేయుట ........ ,, 2: 21—22.
(15) ఆదాము స్త్రీని నంగీకరించి యామెకు హవ్వయను పేరుబెట్టుట ........ { ,, 2: 23—24. ,, 3: 20.
(16) ఆదాము హవ్వలు పరిశుద్ధులై యుండుట ........ ,, 2: 25.
(17) ఆదాముహవ్వలు దేవునిచే నాశీర్వదింపబడి యన్నిటిపై నధికారమొందుట ........ ,, 1: 28—31.

### 2. ఆదాము హవ్వలు పాపముజేసి శపింపబడుట.

(1) మీరు తినగూడని పండ్లుగలవా యని సైతాను హవ్వను శోధించుట ........ ఆది. 3: 1.
(2) చావకుండునట్లు తోటమధ్యనున్న వృక్షఫలమును దినగూడదని హవ్వ చెప్పుట ........ ,, 3: 2—3.
(3) తోటమధ్యనుండు చెట్టుపండును దినువారు దేవతలవలె నుందురని సైతాను హవ్వను ప్రేరేపించుట ........ ,, 3: 3—5.
(4) హవ్వ భ్రమపడి పండ్లను దిని ఆదామునుగూడ దినునట్లు జేయుట ........ ,, 3: 6.
(5) ఆదాము హవ్వలు దిగంబరులమని తెలిసికొనుటచే అంజూరపు ఆకులను గప్పుకొనుట ........ ,, 3: 7.
(6) ఆదాము హవ్వలు దేవునిశబ్దము విని తోటమధ్య చెట్లలో దాగుట ........ ,, 3: 8.
(7) నిషేధించిన ఫలములను దింటివా యని దేవుడాదాము నడుగుట ........ ,, 3: 9—11.

(8) హవ్వవలన మోసపోయి పండ్లను దింటినని ఆదాము చెప్పుట ........ ఆది. 3: 12.
(9) సైతానువలన మోసపోయి పండ్లను దింటినని హవ్వ చెప్పుట ........ ,, 3: 13.
(10) సైతాను హీనమైనస్థితి బొందునట్లు శపింపబడుట ........ ,, 3: 13—15.
(11) హవ్వ యెక్కువ గర్భబాధ జెందునట్లు విధింపబడుట ........ ,, 3: 16.
(12) భూమి శపింపబడినందున ఆదాము కష్టపడి బ్రదుకునట్లు విధింపబడుట ........ ,, 3: 17—19.
(13) దేవుడాదాము హవ్వలకు చర్మముతో జేయబడిన యంగీలనిచ్చుట ........ ,, 3: 21.
(14) ఆదాము హవ్వలు జీవవృక్షఫలములను దినకుండునట్లు తోటబయటికి వెళ్లగొట్టబడుట ........ ,, 3: 22—23.
(15) జీవవృక్షమును గాయుటకు కరూబులును అగ్నిజ్వాలయు నుంచబడుట ........ ,, 3: 24.

## 3. కయీను, హేబెలు, షేతు.

(1) ఆదాముయొక్క ప్రథమపుత్రుడగు కయీను వ్యవసాయముజేయుట ........ ఆది. 4: 1—2.
(2) ఆదాముయొక్క రెండవకుమారుడగు హేబెలు గొఱ్ఱెలగాయుట ........ ,, 4: 2.
(3) కయీను హేబెలును జంపి శపింపబడుట ........
  (1) కయీను భూఫలములను, హేబెలు మొదట పుట్టిన గొఱ్ఱెలను, దేవునికి కానుకగా దెచ్చుట ........ ,, 4: 3—4.
  (2) దేవుడు హేబెలుయొక్క కానుక నంగీకరించుట ........ ,, 4: 4.
  (3) కానుక యంగీకరింపబడనందున కయీనుకు కోపము సిగ్గు గలుగుట ........ ,, 4: 5—7.
  (4) ఓర్వలేక కయీను హేబెలును పొలములో జంపుట ........ ,, 4: 8.
  (5) హేబె లెక్కడనున్నాడని దేవుడు కయీను నడుగుట ........ ,, 4: 9.
  (6) కయీను హేబెలు నెఱుగనని అమర్యాదగా బలుకుట ........ ,, 4: 9.
  (7) కయీను దేశదిమ్మరియగునట్లు శపింపబడుట ........ ,, 4: 10—12.
  (8) కయీను తాను జంపబడుదునని భయపడి దేవుని మొఱబెట్టుట ........ ,, 4: 13—14.
  (9) చంపబడకుండునట్లు గురుతునుబొంది కయీను నోదునకు వెళ్లి కాపురముండుట ........ ,, 4: 15—16.
  (10) కయీను హనోకును గని వానిపేరిట నొక పట్టణము గట్టించుట ........ ,, 4: 17.
(4) ఆదాము 130 సంవత్సరముల ప్రాయముగలవాడైనపుడు షేతు పుట్టుట ........ ,, 5: 3.
  (1) షేతు సంతతిలోని హనోఖు చావకనే మోక్షమునకు బోవుట ........ ,, 4: 23—24.
(5) ఆదాము 930 సంవత్సరములు బ్రదికి చనిపోవుట ........ ,, 5: 5.

## 4. జలప్రళయము, నోవహు.

(1) పాపమధికమైనందున దేవుడు లోకమును నశింపజేయగోరుట ........ ఆది. 6: 1—13.
(2) నోవహు మాత్రము దేవుని దృష్టియందు నీతిమంతుడై యుండుట ........ ,, 6: 9—10.
(3) నోవహు దేవునిచే బోధింపబడి నావను గట్టుకొనుట ........
  (1) గోపెరుకఱ్ఱతో మూడంతస్తులుగల నావను సిద్ధముజేయుట ........ ,, 6: 14, 16.
  (2) నావ 300 మూరల పొడవు 50 మూరల వెడల్పు 30 మూరల యెత్తు గలిగియుండుట ........ ,, 6: 15.
  (3) నావ యొక కిటికి యొక తలుపుగలిగి లోపట బైట కీలు పూయబడుట ........ ,, 6: 14, 16.
(4) నోవహు తన కుటుంబముతో నావలో బ్రవేశించుటకు సెలవొందుట ........ ,, 6: 17—18.
(5) ప్రజలు దేవుని లక్ష్యపెట్టక తినుచు త్రాగుచు సంబరపడుట ........ మత్త. 24: 38.
(6) పశుపక్ష్యాదులలో పవిత్రమైనవి అపవిత్రమైనవి దేవుని యేర్పాటుచొప్పున నావ జేరుట ........ ఆది. 7: 8—9.

(7) నోవహు తన భార్యతోను ముగ్గురు కుమాళ్లతోను ముగ్గురు కోడండ్రతోను నావలో బ్రవేశించుట ...... ఆది. 7: 7.

(8) దేవుడు నావతలుపు మూసి, ఆకాశపు తూములను విప్పి, యూటలన్నిటిని విడుచుట ............... ,, 7: 11—16.

(9) 40 దివారాత్రులు గొప్ప వర్షము కురిసినందున నావ పైకి దేలుట ................ ,, 7: 17—18.

(10) 15 మూరల యెత్తున నీళ్లు ప్రవహించినందున సమస్తమును పాడగుట ................ ,, 7: 19—23.

(11) నీళ్లు 150 దినములవఱకు వృద్ధియగుచుండుట ................ ,, 7: 24.

(12) దేవుడు నావను జ్ఞాపకముచేసికొని గొప్పగాలిని బంపినందున నీళ్లు తగ్గుట ................ ,, 8: 1—3.

(13) ఏడవ నెల పదునేడవ దినమున నావ అరారాతను కొండమీద నిలుచుట ................ ,, 8: 4.

(14) నీళ్లు క్రమముగా తగ్గినందున పదియవ నెల మొదటి దినమున కొండలశిఖరములు కనుపించుట ........... ,, 8: 5.

(15) నోవహు కిటికినుండి మొదట విడిచిపెట్టిన బొంతకాకి తిరిగి రాకుండుట ................ ,, 8: 6—7.

(16) నోవహుచే విడువబడిన గువ్వ నిలుచుటకు తావులేక తిరిగి నావ జేరుట ................ ,, 8: 8—9.

(17) రెండవమాఱు విడువబడిన గువ్వ సాయంకాలమున ఒలీవయాకు దెచ్చుట ................ ,, 8: 10—11.

(18) మూడవసారి పంపబడిన గువ్వ రానందున నీళ్లు బొత్తిగా తగ్గెనని నోవహు గ్రహించుట ............... ,, 8: 11—12.

(19) దైవాజ్ఞనుబొంది నోవహు కుటుంబసమేతముగా జంతువులతో బయటికి వచ్చుట ............... ,, 8: 15—19.

(20) వర్షధనుస్సు, ఒడంబడిక ................................

- (1) నోవహు కృతజ్ఞతతో బలులను జెల్లించుట ................ ,, 8: 20.
- (2) దేవుడు బలుల నంగీకరించి భూమి నాశీర్వదించుట. ................ ,, 8: 21—22.
- (3) దేవుడు సమస్త జీవరాసులపై నోవహున కధికారమిచ్చుట ................ ,, 9: 1—3.
- (4) మాంసమును రక్తముతో దినగూడదని దేవుడాజ్ఞనిచ్చుట ................ ,, 9: 4.
- (5) నరహత్య జేయవలదని దేవుడాజ్ఞాపించుట ................ ,, 9: 5—7.
- (6) నీటిచే భూమిని నాశనముజేయనని దేవుడు వర్షధనుస్సును గుర్తుగానిచ్చుట ................ ,, 9: 8—17.

(21) నోవహు 950 సంవత్సరములు బ్రతికి చనిపోవుట ................ ,, 9: 29.

## 5. బాబెలు, జనులు చెదరగొట్టబడుట.

(1) మనుష్యులందఱు ఏకభాషగలిగి షీనారుదేశపు మైదానములో నివసించుట ................ ఆది. 11: 1—2.

(2) అందఱు గలిసి యొక పట్టణమును గొప్ప గోపురమును గట్టుకొన యత్నించుట ................ ,, 11: 3—4.

(3) యెహోవా సమ్మతింపక మనుష్యులభాషను తారుమారుజేయుట ................ ,, 11: 5—7.

(4) ప్రజలందఱు తమ పనిని విడిచి చెదిరిపోయినందున ఆ స్థలము బాబెలని పిలువబడుట ............ ,, 11: 8—9.

# అబ్రాహాము ఈసాకుల చరిత్రలు.

### 2. అధ్యాయము.

## 1. జన్మస్థానమునుండి బయలు దేఱుట.

(1) తెరహు, కల్దీయుల యూరను పట్టణమున, నాహోరు హారాను అబ్రాములను, గనుట .............. ఆది. 11: 26, 28.
(2) తెరహు, అబ్రాము శారాయి లోతులతో, హారానుకు బోయి నివసించుట .................... ,, 11: 31.
(3) దేవుడబ్రాము నేర్పఱచుకొని గొప్ప రాష్ట్రనామముల నిచ్చెదననుట .......................... ,, 12: 1—3.
(4) అబ్రాహాము 75 సంవత్సరముల ప్రాయమందు లోతుతో కానాను జేరుట .................... ,, 12: 4—5.
(5) షెకెములో భూవిషయమై వాగ్దత్తముబొంది కృతజ్ఞతతో యజ్ఞవేదికను గట్టుట .................... ,, 12: 6—7.
(6) బేతేలులో గుడారము వేసి యజ్ఞవేదికను గట్టి బలినర్పించుట .......................... ,, 12: 8—9.

## 2. ఐగుప్తులో జేసిన మొదటి మోసము.

(1) అబ్రాము కఱవగుటచేత నైగుప్తునకు వెళ్లుట .............................. ఆది. 12: 10.
(2) అబ్రాము తన భార్య సుందరియగుటచే భయపడి సోదరియని చెప్పుట .................... ,, 12: 11—13.
(3) ఫరో శారాసౌందర్యమునుగూర్చి విని యామెను తన యింటికి దెప్పించుకొనుట .................. ,, 12: 14—15.
(4) ఫరో శారాయినిబట్టి గొఱ్ఱెలను, గొడ్లను, గాడిదెలను, దాసులను, ఒంటెలను, అబ్రామునకిచ్చుట ........ ,, 12: 16.
(5) దేవుడు శారాయి నిమిత్తము ఫరోను బాధించుట .............................. ,, 12: 17.
(6) ఫరో అబ్రామును గద్దించి శారాయి నిచ్చి యాస్తితో కానానునకు బంపుట .................... ,, 12: 18—20.

## 3. గెరారులో జేసిన రెండవ మోసము.

(1) అబ్రాము గెరారులో శారాను సహోదరియని మరల చెప్పుట .............................. ఆది. 20: 1—2.
(2) అబీమెలెకు శారాయిని జేర్చుకొనినందున దేవునిచేత భయపెట్టబడుట .................... ,, 20: 2—7.
(3) దేవుడు శారాయినిమిత్తము అబీమెలెకుయొక్క యింటిలోని స్త్రీల గర్భములమూయుట .................. ,, 20: 18.
(4) దేవుడబ్రాము ప్రార్థన విని అబీమెలెకును శాపమునుండి విడిపించుట .................... ,, 20: 17.
(5) అబీమెలెకు గొఱ్ఱెలను గొడ్లను దాసులను వెయ్యి వెండి షెకేలుల నిచ్చి శారాయితో అబ్రామునంపుట ...... ,, 20: 8—16.

## 4 అబ్రాము లోతులు వేఱగుట.

(1) అబ్రాము లోతులు మిగుల ధనవంతులైయుండుట .............................. ఆది. 13: 1—2.
(2) మందలకు స్థలము చాలక కాపరులు కలహించుట .............................. ,, 13: 5—7.
(3) లోతు దురాశతో యొర్దాను ప్రాంత మేర్పఱచుకొని సొదొమలో నివసించుట .................. ,, 13: 8—11.
(4) అబ్రాము కానానును దీసికొని మమ్రేలో (హెబ్రోను) నివసించుట ...................... ,, 13: 12—18.

## 5. లోతును చెఱనుండి విడిపించుట.

(1) కదొర్లాయోమెరు సొదొమయొక్క ఐదుగురు రాజులను సిద్దీములో నోడించుట ........ ఆది. 14: 8—10.
(2) కదొర్లాయోమెరు ఆస్తియుక్తముగ లోతునుగూడ బట్టుకొనిపోవుట ........ ,, 14: 11—12.
(3) అబ్రాము తన 318 మందితో ముగ్గురు స్నేహితులతో వెళ్లి కదొర్లాయోమెరును దరుముట ........ ,, 14: 13—14.
(4) అబ్రాము రాత్రియందు లోతును, చెరనున్న వారిని, ఆస్తియుక్తముగ విడిపించి తిరిగి తెచ్చుట ........ ,, 14: 15—16.
(5) మెల్కీసెదెకు అబ్రామును నెదుర్కొని యాశీర్వదించుట ........ ,, 14: 17—20.
(6) అబ్రాము తిరిగి తెచ్చిన సొమ్ములో పదియవవంతు మెల్కీసెదెకునకిచ్చుట ........ ,, 14: 20.
(7) అబ్రాము తన ముగ్గురు స్నేహితుల భాగముల నిప్పించుట ........ ,, 14: 24.
(8) అబ్రాము ప్రమాణముచొప్పున మిగిలిన సొమ్మంతయు సొదొమరాజున కొప్పగించుట ........ ,, 14: 21—24.

## 6. సొదొమనాశనమునుండి ప్రార్థనచేత లోతును రక్షించుట.

(1) దేవుడు ఇద్దఱు దూతలతో అబ్రామునకు మమ్రేలో గనబడుట ........ ఆది. 18: 1—2.
(2) అబ్రాము విందుపెట్టి దూత లిద్దఱిని సొదొమకు సాగనంపుట ........ { ,, 18: 4—8. ,, 18: 16—22. }
(3) సొదొమకొఱకు నాసక్తితో 6 మాఱులు ప్రార్థించుట ........ ,, 18: 23—33.
(4) సొదొమవారు దూతలను బట్టుకొనవచ్చి గుడ్డివారగుట ........ ,, 19: 4—11.
(5) లోతు తన కుటుంబముతో దూతలచే బలత్కారముగా రక్షింపబడుట ........ ,, 19: 12—16.
(6) లోతుభార్య ఆజ్ఞమీరి యుప్పు స్తంభమగుట ........ ,, 19: 17—26.
(7) దూతలయొక్క సెలవుపొంది లోతు సోయరులో నివసించుట ........ ,, 19: 17—22.

## 7. హాగరు, ఇష్మాయేలు.

(1) గొడ్రాలైన శారా అబ్రామునకు హాగరును భార్యగానిచ్చుట ........ ఆది. 16: 1—4.
(2) హాగరు గర్భవతియై గర్వపడి శారాబాధకోర్వక పారిపోవుట ........ ,, 16: 5—6.
(3) హాగరు నీటిబుగ్గయొద్ద దూతయొక్క దర్శనముపొందుట ........ ,, 16: 7—8.
(4) హాగరు తనకు పుట్టబోవు పుత్రుని సంతతి గొప్పదగునని తెలిసికొనుట ........ ,, 16: 9—12.
(5) హాగరు దూతచే బోధింపబడి శారాయింటికి బోయి ఇష్మాయేలును గనుట ........ ,, 16: 9, 15—16.
(6) శారా సహించనందున అబ్రాము అన్నోదకములిచ్చి హాగరును బంపివేయుట ........ ,, 21: 9—14.
(7) నీళ్లులేక చచ్చునట్లున్న పుత్రుని దూరమునునుంచి హాగరు దుఃఖించుట ........ ,, 21: 15—16.
(8) దూత నీటిని జూపుటచే, ఇష్మాయేలు హాగరులు రక్షింపబడుట ........ ,, 21: 17—19.
(9) ఇష్మాయే లరణ్యమున విలుకాడైయుండి సంతానవృద్ధినొందుట ........ { ,, 21: 20—21. ,, 25: 12—16. }
(10) ఇష్మాయేలు ఈసాకుతో గలిసి అబ్రామును పాతిపెట్టుట ........ ,, 25: 9—10.
(11) ఇష్మాయేలు 137 సంవత్సరములు బ్రతికి చనిపోవుట ........ ,, 25: 17.

## 8. దేవుని వాగ్దత్తము, ఈసాకు పుట్టుక.

(1) దేవుడబ్రాము సంతానమును, భూరేణువులవలెను, చుక్కలవలెను, ఇసుకరేణువులవలెను వృద్ధిజేసెదననుట ........ { ఆది. 13: 15—17. ,, 22: 17. }
(2) దేవుడు దూత లిద్దఱితో అబ్రామునకు మమ్రేలో గనబడుట ........ ,, 18: 1—2.
(3) అబ్రాము రొట్టెలను మాంసమును పెరుగును పాలను సిద్ధపఱచి దూతలకు విందుజేయుట ........ ,, 18: 3—8.

(4) జీవకాలముచొప్పున (9 నెలలలో) కుమారుడు పుట్టునని అబ్రాము తెలిసికొనుట ................ ఆది. 18: 9—10.

(5) 100 సంవత్సరములు గలవాడయ్యును, నమ్ముటచే అబ్రాము నీతిమంతుడని యెంచబడుట ................ ,, 15: 6. / ,, 21: 5.

(6) శారా సంతానమునుగురించి నమ్మికలేక నవ్వుట ................ ,, 18: 12—13.

(7) నిర్ణయకాలమందు శారా ఈసాకును గనుట ................ ,, 21: 1—3.

(8) ఎనిమిదవనాడు ఈసాకునకు ఛేదనసంస్కారము జేయబడుట ................ ,, 21: 4—6.

(9) ఈసాకు పాలు విడిచినంతట అబ్రాము గొప్పవిందు జేయుట ................ ,, 21: 7—8.

## 9. అబ్రాహాముయొక్క విశ్వాసము పరీక్షింపబడుట.

(1) ఒక్కడే కుమారుడైన ఈసాకును బలిచేయుమని దేవుడబ్రాముతో బలుకుట ................ ఆది. 22: 1—2.

(2) అబ్రాము కట్టెలను, గాడిదెను, పనుచువారిలిద్దతెని, కుమారుని, దీసికొని బలిజేయబోవుట ................ ,, 22: 3—4.

(3) అబ్రాము నిప్పును కత్తిని దీసికొని మోరియాకొండకు ఈసాకుతోమాత్రము వెళ్లుట ................ ,, 22: 5—6.

(4) అబ్రాము గొఱ్ఱెపిల్ల నడిగిన ఈసాకుతో దేవుడే చూచుకొనునని చెప్పుట ................ ,, 22: 7—8.

(5) అబ్రాము ఈసాకును వేదికపైబెట్టి నరికబోవునపుడు దూత యాటంకపఱుచుట ................ ,, 22: 9—12.

(6) అబ్రాము దూతచే మెచ్చుకొనబడి పొట్టేలు నర్పించి యచ్చోటు యెహోవాయీరె అని పలుకుట ...... ,, 22: 12—14.

## 10. ఈసాకుయొక్క వివాహము.

(1) ఈసాకుకొఱకు స్వదేశస్త్రీని దెమ్మని అబ్రాహాము యెలీయెజరుతో ప్రమాణము చేయించుకొనుట ........ ఆది. 24: 1—4, 9. / ,, 15: 2.

(2) అబ్రాహాము ఈసాకును పంపనొల్లక దేవుడు స్వదేశస్త్రీని సిద్ధపఱుచునని తెలిపి పంపుట ................ ,, 24: 5—8.

(3) ఎలీయెజరు 10 యొంటెలతో పద్దనరాముజేరి బావియొద్ద దిగి ప్రార్థించుట ................ ,, 24: 10—14. / ,, 25: 20.

(4) ప్రార్థనప్రకారముగా రిబ్కా నీళ్లు పోయుట ................ ,, 24: 15—20.

(5) ఎలీయెజరు రిబ్కాకు బంగారపు ముక్కుపోగును, కడియములనిచ్చి దేవుని స్తుతించుట ................ ,, 24: 22—27.

(6) బతూయేలు యెలీయెజరును బిలిపించి అతని మాటలు విని రిబ్కానిచ్చుటకు సమ్మతించుట ................ ,, 24: 28—51.

(7) ఎలీయెజరు దేవుని స్తుతించి వారికి విలువగల వస్తువులిచ్చుట ................ ,, 24: 52—53.

(8) ఎలీయెజరు రిబ్కాను ఆమె దాసీలతో వెంటబెట్టుకొని కానానునకు బయలుదేఱుట ................ ,, 24: 54—61.

(9) పొలమున ధ్యానించుచున్న ఈసాకు, వచ్చుచున్న యొంటెలను జూచుట ................ ,, 24: 62—63.

(10) ఈసాకును దెలిసికొని రిబ్కా ముసుకువేసికొనుట ................ ,, 24: 64—65.

(11) 40 సంవత్సరముల ప్రాయములో ఈసాకు రిబ్కాను పెండ్లిచేసికొనుట ................ ,, 24: 66—67. / ,, 25: 20.

## 11. ఈసాకు గెరారులో జేసిన మోసము. (తండ్రివలె)

(1) కఱవు గలిగినందున గెరారునకు వెళ్లి నివసించుట ................ ఆది. 26: 1—6.

(2) భార్య సుందరియగుటచే భయపడి సోదరియని చెప్పుట ................ ,, 26: 7.

(3) రాజైన అబీమెలెకు ఈసాకు రిబ్కాల సరసమునుబట్టి భార్యాభర్తలని గ్రహించుట ................ ,, 26: 8—9.

(4) అబీమెలెకు ఈసాకును గద్దించి జనులు వారిజోలికి బోకుండ నాజ్ఞచేయుట................ ,, 26: 10—11.

(5) దైవాశీర్వాదమువలన ఈసాకుపొలము నూరంతలు ఫలించుట ................ ,, 26: 12.

(6) గొప్ప యాస్తినిగుఱించి పిలిష్తీయులసూయపడినందున అబీమెలెకు ఈసాకును బొమ్మనుట ................ ఆది. 26: 13—16.
(7) నీటినిగూర్చి 3 స్థలములలోను జగడమైనందున ఈసాకు బేర్షాబాకు వెళ్లుట .......... ............ ,, 26: 17—25.
(8) అబీమెలెకు గెరారునుండి వచ్చి ఈసాకుతో నిబంధనజేసికొని తిరిగి పోవుట .............. ...... ,, 26: 26—31.

## 12. ఈసాకుయొక్క సంతానము.

(1) ఈసాకు ప్రార్థించుటచే రిబ్కా గర్భవతియగుట .................... .......... ఆది. 25: 19—21.
(2) గర్భములో నిద్దఱు పిల్లలు పెనుగుచుండుటచే రిబ్కా దేవుని కారణమడుగుట .................. ,, 25: 22.
(3) రాష్ట్రకర్తలిద్దఱు పుట్టుదురనియు, తమ్ముని యన్న సేవించుననియు రిబ్కా దెలిసికొనుట .............. ,, 25: 23.
(4) రిబ్కా ప్రసవకాలమున మొదట వెండ్రుకలుగల యెఱ్ఱని యేశావును, పిమ్మట యాకోబును గనుట ...... .. ,, 25: 24—26.
(5) ఏశావు వేటకాడై అరణ్యమందును, యాకోబు గుడారములోను నివసించుట .................... ,, 25: 27.
(6) తండ్రిచేత ఏశావు, తల్లిచేత యాకోబు, ప్రేమింపబడుట ............................ ,, 25: 28.

## 13. ఈసాకు మోసపోవుట.

(1) ఏశావు నాశీర్వదింపగోరి జింకమాంసము దెమ్మనుట ............................ ఆది. 27: 1—4.
(2) రిబ్కా విని బట్టలచేత మేకచర్మములచేత యాకోబును ఏశావువలె జేయుట .......................... ,, 27: 5—17.
(3) యాకోబు రుచిగల మాంసమిచ్చి తండ్రిచే దీవెనలబొందుట .............................. ,, 27: 18—27.
(4) ఈసాకు యాకోబునకిచ్చిన దీవెనలు ...................................
    (1) నీ పంటలు విస్తారముగా ఫలించునుగాక .............................. ,, 27: 28.
    (2) రాష్ట్రములు, నీ సహోదరులు, నిన్ను సేవింతురుగాక ........................ ,, 27: 29.
    (3) నిన్ను దీవించువారికి దీవెన, శపించువారి శాపము, గలుగుగాక .................. ,, 27: 29.
(5) ఏశావు జింకమాంసము దెచ్చి మోసము దెలిసికొని దీవెనకై యేడ్చుట .................... ,, 27: 30—38.
(6) ఈసాకు ఏశావునకిచ్చిన దీవెన ................ ....................
    (1) నీ పంటలు ఫలించునుగాక. (బైబిలులో పుటక్రింద జూడుము.) .................... ,, 27: 39.
    (2) సోదరుని సేవించి వాని యధికారము ద్రోసివేయుదువుగాక .................... ,, 27: 40.

## 14. మక్ఫేలా గుహ.

(1) శారా 127 సంవత్సరములు బ్రదికి హెబ్రోనులో చనిపోవుట .......................... ఆది. 23: 1—2.
(2) అబ్రాహాము 400 వెండి షెకెలులకు మక్ఫేలాను గొని దానిలో శారాను పాతిపెట్టుట .............. ,, 23: 3—19.
(3) 175 సంవత్సరముల ప్రాయమునందు అబ్రాహాము మృతిబొందుట .................. ,, 25: 7—8.
(4) ఈసాకు ఇష్మాయేలులు మక్ఫేలా గుహలో అబ్రామును పాతిపెట్టుట .................... ,, 25: 9—10.
(5) 180 సంవత్సరముల వయస్సునందు ఈసాకు మరణమగుట ........................ ,, 35: 28—29.
(6) యాకోబుయేశావులు, ఈసాకురిబ్కాలను, మక్ఫేలా గుహలో పాతిపెట్టుట .................. ,, 49: 31.

# యాకోబు యోసేపుల చరిత్రలు.

## 1. యాకోబు ఏశావుల పుట్టుక.

(1) ఈసాకు పెండ్లిజేసికొనినపిమ్మట 19 సంవత్సరములు పిల్లలు లేకుండుట ...... ఆది. 25: 20, 26.
(2) ఈసాకు ప్రార్థించుటచే రిబ్కా గర్భవతియగుట ...... ,, 25: 21.
(3) గర్భములో నిద్దఱు పిల్లలు పెనుగుచుండుటచే రిబ్కా దేవుని కారణమడుగుట ...... ,, 25: 22.
(4) రాష్ట్రకర్తలిద్దఱు పుట్టుదురనియు తమ్ముని యన్న సేవించుననియు రిబ్కా దెలిసికొనుట ...... ,, 25: 23.
(5) రిబ్కా ప్రసవకాలమున మొదట వెండ్రుకలుగల యెఱ్ఱని ఏశావును పిమ్మట యాకోబును గనుట ...... ,, 25: 24—26.
(6) ఏశావు వేటకాడై అరణ్యమందును, యాకోబు గుడారములోను, నివసించుట ...... 25: 27.

## 2. ఏశావుయొక్క జ్యేష్ఠత్వమును దీవెనలను పుచ్చుకొనుట.

### (1) జ్యేష్ఠత్వము.

(1) తల్లిచే ప్రేమించబడి యాకోబు ఇంటియందుండుట ...... ఆది. 25: 27—28.
(2) కలగూరలవంటకమిచ్చి ఏశావుజ్యేష్ఠత్వమును అన్యాయముగా బొందుట ...... ,, 25: 29—34.

### (2) దీవెనలు.

(1) ఈసాకు ఏశావు నాశీర్వదింపగోరి జింకమాంసమును దెమ్మనుట ...... ఆది. 27: 1—4.
(2) యాకోబు ఏశావుదీవెనబొందునటుల తల్లి వంటకము సిద్ధపఱచుట ...... ,, 27: 5—14.
(3) యాకోబు ఏశావువస్త్రములు మేకచర్మములు ధరించి తండ్రియొద్దకు బోవుట ...... ,, 27: 15—17.
(4) యాకోబు తండ్రియొక్క సందేహమును దీర్చి మోసముచే బొందిన దీవెనలు ...... ,, 27: 18—29.
   (1) పంటలు విస్తారముగా ఫలించునుగాక ...... ,, 27: 28.
   (2) రాష్ట్రములు నీ సహోదరులు నిన్ను సేవింతురుగాక ...... ,, 27: 29.
   (3) నిన్ను దీవించువారికి దీవెన, శపించువారికి శాపము, గలుగుగాక ...... ,, 27: 29.
(5) ఏశావు జింకమాంసము దెచ్చి మోసము దెలిసికొని దీవెనకై యేడ్చుట ...... ,, 27: 30—38.
(6) ఈసాకు ఏశావునకిచ్చిన దీవెనలు ......
   (1) నీ పంటలు ఫలించునుగాక. (బైబిలులో పుటక్రింద జూడుము.) ...... ,, 27: 38—39.
   (2) నీ సహోదరుని సేవించినపిమ్మట అతని యధికారము త్రోసివేయుదువుగాక ...... ,, 27: 40.
(7) ఏశావు చంపగోరినందున యాకోబు తల్లిచే పద్దనరామున కంపబడుట ...... { ,, 27: 41—46. ,, 28: 1—5.

## 3. యాకోబునకు త్రోవలో గలిగిన దర్శనము.

(1) పాటిపోవుచు రాయి తలగడగా జేసికొని లూజులో నిద్రించుట ...... ఆది. 28: 11, 20.
(2) ఆకాశమునకు వేయబడిన నిచ్చెనను, దూతలను, దేవునిని, జూచుట ...... ,, 28: 12—13.
(3) దేవుడు నిచ్చెనపై నిలిచి యిచ్చిన వాగ్దానములు ......
   (1) నీవు పండుకొనియున్న భూమిని నీకును నీ సంతానమునకు నిచ్చెదను ...... ,, 28: 13.
   (2) ఇసుకవలె నీ సంతానమును విస్తరింపజేసెదను ...... ,, 28: 14
   (3) నీ వంశమందు పుట్టబోవు మెస్సీయాచే జనులందఱు దీవింపబడుదురు ...... ,, 28: 14.
   (4) నేను నీకు తోడైయుందును ...... ,, 28: 15.
(4) యాకోబు మేల్కొని తలగడరాతిని నూనెతో నభిషేకించుట ...... ,, 28: 16—19.
(5) దేవుని వాగ్దానములు నెఱవేరినయెడల దశమభాగమిచ్చి సేవించెదననుట ...... ,, 28: 20—22.

## 4. పెండ్లిండ్లు, సంతానము.

(1) యాకోబు పద్దనరాము జేరి బావియొద్ద బసచేయుట .................... ఆది. 29: 1—2.
(2) గొల్లలచే లాబానుయొక్క క్షేమమును రాహేలుయొక్క రాకను దెలిసికొనుట .................... ,, 29: 3—8.
(3) లాబానుయొక్క మందలకు నీళ్లు త్రాగించి తన్ను రాహేలునకు దెలుపుకొనుట .................... ,, 29: 9—12.
(4) రాహేలును పెండ్లియాడ లాబానింట 7 సంవత్సరములు గొఱ్ఱెలగాయుట.................... ,, 29: 13—20.
(5) లాబాను విందుజేసి కండ్లజబ్బుగల లేయాను యాకోబునకిచ్చుట .................... ,, 29: 17, 21—24.
(6) యాకోబు మఱి 7 సంవత్సరములు గొఱ్ఱెల గాసి రాహేలును బొందుట .................... ,, 29: 25—29.
(7) లేయా, రూబేను షిమ్యోను లేవి యూదా ఇశ్శాకారు జబులూను దీనాలను గనుట .................... { ,, 29: 30—35. / ,, 30: 17—21.
(8) లేయాయొక్క దాసియగు జిల్పా, గాదు ఆషేరులను గనుట .................... ,, 30: 9—13.
(9) గొడ్రాలైన రాహేలు దేవుని దయనొంది యోసేపును బెన్యామీనును గనుట .................... { ,, 30: 22—24. / ,, 35: 16—18.
(10) రాహేలుయొక్క దాసియగు బిల్హా, దాను నఫ్తాలిలను గనుట.................... ,, 30: 1—8.

## 5. యాకోబు వృద్ధిపొందుట. లాబాను ఓర్వలేకపోవుట.

(1) 14 సంవత్సరములు లాబానుయొక్క యింట నివసించి స్వదేశముబోవ సెలవడుగుట .................... { ఆది. 30: 25—30. / ,, 31: 41.
(2) మచ్చలు చారలుగలవియు, నల్లనివియునైన మందకొఱకింక సేవించుట కొప్పుకొనుట .................... ,, 30: 31—36.
(3) మచ్చలుగలవి యెక్కువగుటకు జేసిన యుపాయములు ....................
 (1) మందలు చూలుకట్టునపుడు చారలను జూచి చారలుగలవానిని ఈనునట్లు జేయుట ...... ,, 30: 37—39.
 (2) చారలుగలిగి పుట్టినవానిని మందకు ముందుగానుంచుట .................... ,, 30: 40.
 (3) బలమైనవి పుట్టునట్లు బలముగలవానికే చారలను జూపించుట .................... ,, 30: 41—42.
(4) ఆరేండ్లలో లాబాను అతని కుమాళ్లు అసూయతో పదిమారులు యాకోబుజీతము మార్చుట ...... ,, 31: 1—2, 41.

## 6. లాబానుయొద్దనుండి పాఱిపోవుట.

(1) అసూయపడిన లాబాను చెంతనుండి పొమ్మని దేవుడు యాకోబునకు స్వప్నమందు జెప్పుట.................... ఆది. 31: 1—3.
(2) యాకోబు లాబానుమోసమును తనస్వప్నమును లేయారాహేలులకు దెలుపుట .................... ,, 31: 4—13.
(3) లాబాను లేనప్పుడు తన యాస్తిని దీసికొని కుటుంబముతో బైలువెడలుట .................... ,, 31: 14—21.
(4) లాబాను తరుముచు దేవునిచే హెచ్చరింపబడి గిలాదుకొండపై యాకోబును గలియుట .................... ,, 31: 22—25.
(5) గృహదేవతలను దొంగిలి మోసముగా బైలుదేరెనని లాబాను యాకోబుపై నేరముమోపుట ...... ,, 31: 26—32.
(6) లాబాను తన విగ్రహములకై యాకోబుయొక్క ఆస్తిని శోధించి కనుగొనలేకపోవుట .................... ,, 31: 33—35.
(7) రాహేలు విగ్రహముల దెచ్చెనని తెలియక యాకోబు లాబానుతో కఠినముగా మాటలాడుట ...... ,, 31: 36—42.
(8) యాకోబు లాబానుతో సమాధానపడి నిబంధనపురాతియొద్ద విందుబెట్టి పంపుట.................... ,, 31: 43—55.
(9) నిబంధనపురాతికి, గలేదు మిస్పాలను పేళ్లు పెట్టబడుట .................... ,, 31: 47—49.

## 7. ఏశావుతో గలిసి సమాధానపడుట.

### (1) ఏశావుతో సమాధానపడుటకు జేసిన ప్రయత్నములు.

(1) తన యాస్తినిగూర్చియు రాకనుగూర్చియు ఏశావునకు వినయ భయభక్తులతో వార్త బంపుట .................... ఆది. 32: 3—5.
(2) ఏశావు 400 మందితో వచ్చుచున్నాడని విని తన మందను రెండుగా భాగించుట .................... ,, 32: 6—8.

(3) ఏశావుయొక్క కోపమును చల్లార్చుమని దేవుని ప్రార్థించుట ........ ఆది. 32: 9—12.
(4) 5 జాతులలో జేరిన 580 జంతువులను వేలువేలు కానుకలుగా ఏశావునకంపుట ........ ,, 32: 13—20.
(5) భార్యపుత్రాదులను యబ్బోకు రేవు దాటించి రక్షణకొఱకు దేవునితో బోరాడుట ........ ,, 32: 21—27.
(6) గెలిచి ఇశ్రాయేలను పేరునుబొంది యచ్చోటిని పెనీయేలనుట ........ ,, 32: 28—32.
(7) భార్యపుత్రాదులకు ముందుగానుండి 7 మారులు ఏశావునకు సాగిలపడుట ........ ,, 33: 1—3.
(2) ఏశావు జాలిపడి యాకోబును కౌగిలించి ముద్దుపెట్టుకొని యేడ్చుట ........ ,, 33: 4—5.
(3) యాకోబు బలవంతము చేయుటచే కానుకలను పుచ్చుకొని ఏశావు శెయీర్యారునకు వెళ్లుట ........ ,, 33: 8—16.
(4) యాకోబు షెకెములోను బేతేలులోను యజ్ఞవేదికల గట్టి హెబ్రోనుకు బోయి నివసించుట... ........ ,, 33: 18—20. ,, 35: 1—7. ,, 37: 14.

## 8. యోసేపు అమ్మబడి శోధింపబడి చెఱనుంచబడుట.

(1) 17 సంవత్సరములు గలవాడై సహోదరుల చెడునడతనుగూర్చి తండ్రికి జెప్పుట ........ ఆది. 37: 1—2.
(2) తండ్రి మిక్కిలి ప్రేమించి, చిత్రమైన యంగిని యోసేపున కిచ్చినందున సహోదరు లోర్వలేకపోవుట ... ,, 37: 3—4.
(3) యోసేపు 2 కలలను గనుట ........
 (1) చేలో తన పనకు అన్నల పనలు సాగిలపడుట ........ ,, 37: 5—7.
 (2) సూర్యచంద్రులు 11 నక్షత్రములు యోసేపునకు సాగిలపడుట ........ ,, 37: 9.
(4) కలనుగూర్చి తండ్రిచే గద్దింపబడి అన్నలచే విరోధింపబడుట ........ ,, 37: 8, 10—11.
(5) తండ్రివలన హెబ్రోనునుండి దోతానుకు పంపబడుట ........ ,, 37: 12—17.
(6) అన్నలు తమయొద్దకు వచ్చుచున్న యోసేపును జూచి చంప నాలోచించుట ........ ,, 37: 18—20.
(7) సహోదరులు రూబేనుయొక్క ఆలోచనచొప్పున అంగి తీసి యోసేపును గుంటలో ద్రోయుట........ ,, 37: 21—24.
(8) యూదా సోదరులను ప్రేరేపించి, యోసేపును 20 షెకెలులకు ఇష్మాయేలీయులకమ్ముట ........ ,, 37: 25—28.
(9) యోసేపు గుంటలో లేనందున రూబేను బట్టల జించుకొని యేడ్చుట ........ ,, 37: 29—30.
(10) సహోదరులు యోసేపుయొక్క అంగిని మేకరక్తమున ముంచి తండ్రికి జూపించుట ........ ,, 37: 31—32.
(11) యోసేపును మృగములు తినెనని తండ్రి యోదార్పునొందజాలక దుఃఖించుట ........ ,, 37: 33—35.
(12) యోసేపు ఐగుప్తులో పోతీఫరున కమ్మబడుట ........ ,, 39: 1.
(13) దేవుడు తోడైయున్నందున యోసేపు పోతీఫరుయొక్క గృహవిచారణకర్తయగుట ........ ,, 39: 2—6.
(14) పోతీఫరుభార్యచే అన్యాయముగా నేరము మోపబడి చెఱనుంచబడుట ........ ,, 39: 7—20.
(15) చెఱసాలాధికారియొక్క దయనుబొంది ఖైదీలమీద నుంచబడుట ........ ,, 39: 21—23.
(16) ఫరోయొక్క పానదాయకుడు భక్ష్యకారుడు చెఱలో కలలగనుట ........ ,, 40: 1—5.
(17) యోసేపు చెప్పినప్రకారము పానదాయకుడు పనినిబొంది, భక్ష్యకారు డురివేయబడుట ........ ,, 40: 6—23.

## 9. ప్రధానమంత్రియై ఐగుప్తును రక్షించుట.

(1) రాజైన ఫరో కనిన రెండు కలలు ........
 (1) ఏటియొద్ద చిక్కియున్న 7 ఆవులు బలిసియున్న 7 ఆవులను మ్రింగుట ........ ఆది. 41: 1—4.
 (2) 7 పీలకంకులు పుష్టిగల 7 కంకులను మ్రింగుట ........ ,, 41: 5—7.
(2) యోసేపు చెఱనుండి పిలువబడి కలలను వివరించుట ........ ,, 41: 8—36.
 (1) 7 సంవత్సరముల మంచిపంటలు, రాబోవు 7 సంవత్సరముల కరువువలన వ్యర్థమగుననుట ........ ,, 41: 25—31.
 (2) మంచికాలములో ఐదవ వంతు ధాన్యము కరువుకొఱకు దాచిపెట్టుమనుట ........ ,, 41: 32—36.
(3) ధాన్యము కూర్చుట కేర్పఱుపబడి ప్రధానమంత్రిగా నూరేగింపబడుట ........ ,, 41: 37—43.
(4) మంచియేండ్లలో పట్టణములం దతివిస్తారముగా ధాన్యము పోగుచేయించుట ........ ,, 41: 47—49.
(5) జనులు ధాన్యముకొఱకు ద్రవ్యమును పశువులను భూముల నిచ్చి తుదకు తమ్మునుతామే యమ్ముకొనుట. ... ,, 47: 13—23.
(6) జనులు తమకు గలిగినదంతయు నిచ్చినపుడు పంటలో ఐదవ భాగము నిచ్చునట్లు వ్రాయించుకొని కరువులో యోసేపు వారిని పోషించుట ........ ,, 47: 23—26.

## 10. యోసేపు తన తండ్రితో సహోదరులతో తిరిగి కలియుట.

(1) ధాన్యమునకై వచ్చిన యన్నలను గురుతుపట్టినను అన్యునివలె నటించుట ...... ఆది. 42: 1—8.
(2) వేగులవారని నేరము మోపి మూడు దినములు చెఱనుంచుట ...... ,, 42: 9—17.
(3) వేగులవారు కారని ఋజుపఱుచుటకు షిమ్యోనునుంచి తమ్ముని దెమ్మనుట ...... ,, 42: 18—20.
(4) సహోదరులిచ్చిన సొమ్మును వారివారి సంచులలో వేయించుట ...... ,, 42: 25.
(5) మార్గమందొక సంచిలోను, ఇంటియొద్ద తక్కినవానిలోను, రూకలు కనుగొనబడుట ...... ,, 42: 26—28, 35.
(6) సోదరులు కానాను జేరి జరిగిన వృత్తాంతము తండ్రికి దెలుపుట ...... ,, 42: 29—34.
(7) రూబేనుయూదాలప్రోత్సాహముచే యాకోబు బెన్యామీనును బంపనొప్పుట ...... ,, 42: 36—38. ,, 43: 1—11.
(8) యాకోబుపుత్రులు బెన్యామీనుతో రెండంతల ద్రవ్యముతో కానుకలతో తిరిగి ఐగుప్తునకు బోవుట ... ,, 43: 11—15.
(9) సోదరులు భయపడుచుండగా యోసేపుయింటిపెద్దవారిని ధైర్యపఱచి షిమ్యోను నప్పగించుట ...... ,, 43: 16—23.
(10) యోసేపు సోదరుల కానుకలంగీకరించి తండ్రిక్షేమమడిగి గదిలోకి వెళ్లి యేడ్చుట ...... ,, 43: 29—30.
(11) యోసేపు తన సహోదరులకు విందుజేసి బెన్యామీనునకైదంత లెక్కువబెట్టుట ...... ,, 43: 31—34.
(12) ధాన్యపుసంచులలో వారివారి రూకలను బెన్యామీను సంచిలో వెండిగిన్నెనుగూడ బెట్టించుట ... ,, 44: 1—2.
(13) వెండిగిన్నెకై సోదరులను బిలిపించి తన్నెఱింగించి తండ్రితో రండనుట ...... ,, 44: 3—34. ,, 45: 1—15.
(14) ఆహారమును, ప్రతివానికి 2 దుస్తులను బెన్యామీనుకు 300 షెకెలులను 5 దుస్తులనిచ్చుట ...... ,, 45: 16—22.
(15) తండ్రికొఱకు బండ్లను 20 గాడిదెలమీద మంచి వస్తువులను బంపుట ...... ,, 45: 23—24.
(16) యాకోబు బెయేర్షెబాలో యాగముజేసి ఐగుప్తునకు బోవుటకు ధైర్యపఱుపబడుట ...... ,, 45: 25—28. ,, 46: 1—4.
(17) బండ్లమీద తన కుటుంబమునంత నెక్కించుకొని యాకోబు యావదాస్తితో నైగుప్తునకు బోవుట...... ,, 46: 5—7, 27.
(18) యోసేపు రథమెక్కి గోషానులో తండ్రి నెదుర్కొని కౌగిలించుకొని యేడ్చుట ...... ,, 46: 28—34.
(19) యాకోబు ఫరోను దీవించి గోషానులో నుండుటకు సెలవొందుట ...... ,, 47: 1—12.

## 11. యాకోబు యోసేపుల అంత్యము.

(1) యాకోబు తనను మక్పేలాలో పాతిపెట్టుడని కుమాళ్లతో ప్రమాణముజేయించుకొనుట ...... ఆది. 47: 29—31. ,, 49: 29—30.
(2) యాకోబు యోసేపుయొక్క ఇద్దఱు కుమాళ్లకు తన కుమాళ్లతో సమానముగా 2 భాగములిచ్చుట ... ,, 48: 8—22.
(3) యాకోబు యోసేపుపుత్రులకిచ్చిన దీవెనలు......
 (1) మీరు బహుగా విస్తరించుదురుగాక ...... ,, 48: 16.
 (2) దేవుడు మిమ్మును మీ పితరులదేశము జేర్చుగాక ...... ,, 48: 21.
(4) యాకోబు తన కుమాళ్లకు రాబోవుసంగతులను దెలుపుచు దీవించుట ...... ,, 49: 1—28.
(5) యాకోబు 147 సంవత్సరములు జీవించి నెమ్మదిగా చనిపోవుట ...... ,, 47: 28. ,, 49: 33.
(6) యోసేపు తన తండ్రిదేహము జెడకుండునటుల 40 దినములు సుగంధములతో సిద్ధపఱుచుట ...... ,, 50: 1—3.
(7) యోసేపు ఫరోయొక్క సెలవునుబొంది యాకోబును మక్పేలాకు దీసికొనిపోయి పాతిపెట్టుట...... ,, 50: 4—14.
(8) తండ్రి చనిపోయినతరువాత భయపడిన సహోదరులను యోసేపు ఆదరించుట ...... ,, 50: 15—21.
(9) యోసేపు తనను మక్పేలాలో పాతిపెట్టుడని సోదరులతో ప్రమాణము జేయించుకొనుట ...... ,, 50: 24—25.
(10) 110 యేండ్లుబ్రదికి చనిపోయి సుగంధములతో సిద్ధపఱుపబడి పెట్టెలో భద్రముజేయబడుట ... ,, 50: 22—26.
(11) యోసేపుయెముకలు ఇశ్రాయేలీయులతో దేబడి షెకెములో పాతిపెట్టబడుట ...... నిర్గ. 13: 19. యెహో. 24: 32.

# మోషే యహరోనుల చరిత్రలు.

3. అధ్యాయము.

## 1. ఐగుప్తులో ఇశ్రాయేలీయులు బాధపడుట.

(1) బాధకారణములు.

(1) యోసేపునెఱుగని ఫరో రాజ్యమేలుట ........ నిర్గ. 1: 8
(2) ఐగుప్తీయులకంటె ఇబ్రీయులు విస్తార బలిష్ఠులైయుండుట ........ ,, 1: 9.
(3) యుద్ధకాలమున శత్రుపక్షమున జేరుదురని యైగుప్తీయులు భయపడుట ........ ,, 1: 10.

(2) బాధల వివరము.

(1) బరువులు మోయించుట ........ ,, 1: 11.
(2) పితోము రామ్సేసులను పట్టణములను గట్టించుట ........ ,, 1: 11.
(3) ఇటికలను జేయించుట ........ ,, 1: 13—14.
(4) పొలములందు పనులు చేయించుట ........ ,, 1: 14.
(5) మగపిల్లలు పుట్టినపుడు, నైలునదిలో పారవేయించుట ........ ,, 1: 15—22.

## 2. మోషే పెంచబడుట, పాఱిపోయి పెండ్లియాడుట.

(1) మోషే పుట్టి తల్లియైన యోకెబెదుచే 3 నెల లింట దాచబడియుండుట ........ { నిర్గ. 2: 1—2. / ,, 6: 20. }
(2) నైలునదియొద్దున జమ్ముపెట్టెలో దాచబడుట ........ ,, 2: 3—4.
(3) పరోకుమార్తెచే గనుగొనబడుట ........ ,, 2: 5—6.
(4) పసితనములో తల్లివలన బెంచబడుట ........ ,, 2: 7—10.
(5) పెద్దవాడై పరోకుమార్తె నగరునందుండుట ........ ,, 2: 10.
(6) మోషే యైగుప్తీయుని జంపి యిసుకలో దాచుట ........ ,, 2: 11—12.
(7) ఇబ్రీయునికి బుద్ధి చెప్పి వానిమాటకు భయపడి మిద్యానుకు పాఱిపోవుట ........ ,, 2: 13—15.
(8) ఇత్రోకుమార్తెల మందలకు ముందుగ నీళ్లు త్రాగించుట ........ ,, 2: 16—17.
(9) ఇత్రోవలన జేర్చుకొనబడి యతనితోనుండ సమ్మతించుట ........ ,, 2: 18—21.
(10) సిప్పోరాను పెండ్లియాడి గెర్షోము యెలియేజరులను గనుట ........ { ,, 2: 21—22. / ,, 18: 4. }

## 3. యెహోవాచే నైగుప్తున కంపబడుట.

(1) హోరేబుదగ్గఱ మందలమేపుచు మండెడి పొదను జూచుట ............ నిర్గ. 3: 1–6.
(2) ఇబ్రీయులరక్షింప నైగుప్తునకు బోవ నాజ్ఞబొందుట ............ ,, 3: 7–10.
(3) మోషే భయపడి పలికిన సాకులు, దేవుడు చెప్పిన యుత్తరములు ............
  (1) సా॥ పరోయెదుటికిబోవ నేనేపాటివాడను ............ ,, 3: 11.
    ఉ॥ నేను నీకు తోడైయుందును ............ ,, 3: 12.
  (2) సా॥ మీ పేరేమనిన నేనేమి చెప్పుదును ............ ,, 3: 13.
    ఉ॥ నేను ఉన్నాననను దేవుడను ............ ,, 3: 14.
  (3) సా॥ నా మాట నమ్మనియెడల నేనేమి చేయుదును ............ ,, 4: 1.
    ఉ॥ కఱ్ఱ సర్పముగా, చెయ్యి కుష్ఠువుగలదిగా, నీళ్లు రక్తముగా మార్చుము ............ ,, 4: 2–9.
  (4) సా॥ నేను మందభాషగలవాడను ............ ,, 4: 10.
    ఉ॥ నేను నీ నోటికి తోడైయుందును ............ ,, 4: 11–12.
  (5) సా॥ మఱియొకరినైనను పంపుము ............ ,, 4: 13.
    ఉ॥ నీ అన్నయగు అహరోనును నీకు సహాయముగా దీసికొనిపొమ్ము ............ ,, 4: 14–17.
(4) ఇత్రోయొద్ద సెలవుపుచ్చుకొని యైగుప్తునకు బైలుదేఱుట ............ ,, 4: 18–20.
(5) గెర్షోమునకు మార్గమున ఛేదనసంస్కృతి చేయించుట ............ ,, 4: 24–26.
(6) దేవప్రేరేపితుడై వచ్చుచున్న అహరోనును సంధించుట ............ ,, 4: 27–28.

## 4. ఇశ్రాయేలీయులను ప్రేరేపించి పరోను సెలవడుగుట.

(1) ఇబ్రీయులకు మూడద్భుతములు చూపి నమ్మించుట ............ నిర్గ. 4: 29–31.
(2) పరోకు దేవునివార్త దెలిపి గద్దింపబడుట ............ ,, 5: 1–5
(3) పరో ఇశ్రాయేలీయులకు గడ్డినియ్యక మిగుల కష్టపెట్టుట ............ ,, 5: 6–18.
(4) మిక్కిలి కష్టపడుచున్న యిబ్రీయులచే నిందింపబడి మోషే దేవుని మొఱబెట్టుట ............ ,, 5: 19–23.
(5) దేవునిచే నాదరింపబడి పరోయొద్దికి మరల పోవుట ............ ,, 6: 1–13.
(6) ఐగుప్తుమాంత్రికులు మోషేవలె సర్పములజేయుట ............ ,, 7: 8–12.
(7) పరో లక్ష్యపెట్టనందున 10 తెగుళ్లు గలుగుట ............ { ,, 3: 19–20. / ,, 7: 13. }

## 5. పది తెగుళ్లు.

(1) నైలునది రక్తమగుట (మాంత్రికులును జేయగలుగుట.) ............ నిర్గ. 7: 14–24.
(2) కప్పలు (మాంత్రికులును జేయగలుగుట.) ............ ,, 8: 1–15.
(3) పేలు. లేక దోమలు (మాంత్రికుల శక్తికి మించుట. 1–3 తెగుళ్లు హెబ్రీయులకుకూడ కలుగుట.) ............ ,, 8: 16–19.
(4) జోరీగలు (పరో అడవికి పొమ్మనియు పోనివ్వకుండుట.) ............ ,, 8: 20–32.
(5) పశువులదొమ్మ (ఐగుప్తీయుల పశులన్నియు జచ్చుట.) ............ ,, 9: 1–7.
(6) పొక్కులు, పొక్కుదద్దురులు. (మాంత్రికులుగూడ బాధజెందుట.) ............ ,, 9. 8–12.
(7) వడగండ్లు (పురుషులొంటరిగా బోనొల్లకుండుట.) ............ { ,, 9: 13–35. / ,, 10: 1–11. }
(8) మిడతలు (వడగండ్లచే జెడక మిగిలిన కూరగాయలు తినబడుట.) ............ ,, 10: 12–20.
(9) కటికచీకటి (పశువులను విడిచి యజ్ఞమునకు బోనొల్లకుండుట.) ............ ,, 10: 21–29.
(10) తొలుచూలులు చచ్చుట (అందఱు యూవదాస్తులతో బోవ సెలవొందుట) ............ ,, 12: 29–32.

## 6. పస్కాపండుగ, దాని యాచారములు.

(1) నిర్దోషమైన యేడాది మగగొఱ్ఱెపిల్లను లేక మేకపిల్లను సిద్ధపఱుచుట ............ నిర్గ. 12: 1–6.
(2) ద్వారపు నిలువులకును పైపట్టెకును రక్తము పూయుట ............ 12: 7, 22.

(3) ఎముకలు విరవక మాంసమంతయు కాల్చి భక్షించుట ...... నిర్గ. 12: 8, 46.
(4) పులియనిరొట్టెలతో భుజించుట ...... ,, 12: 15—20.
(5) చేదైనకూరలతో భోజనముచేయుట ...... ,, 12: 9.
(6) నడుము కట్టుకొని చెప్పులు తొడుగుకొని కఱ్ఱల బట్టుకొని త్వరగా తినుట ...... ,, 12: 11.

## 7. ఐగుప్తునుండి బైలుదేఱి సముద్రము దాటుట.

(1) వెట్టిపనులు చేసినందున ఐగుప్తీయులనగలు ఎరువుగా దీసికొనుట ...... నిర్గ. 12: 35—36.
(2) 430 సంవత్సరముల తరువాత 6 లక్షలమంది, తొట్లతో పిండిముద్దలు దీసికొని, యావదాస్తులతో బైలు వెడలుట. ,, 12: 33—41.
(3) షెకెములో పాతిపెట్టుటకు యోసేపుయొక్క యెముకలను దీసికొనిపోవుట ...... { ,, 13: 19. / యెహో. 24: 32. }
(4) మేఘాగ్ని స్తంభములచే త్రోవ దెలిసికొనుట ...... నిర్గ. 13: 21—22.
(5) ఫరో తన సైన్యముతో 600 రథములతో ఇశ్రాయేలీయులను పీహహీరోతునకు దరుముట ...... ,, 14: 1—9.
(6) దూతయు మేఘమును వెనుకకు బోయి యైగుప్తీయుల నడ్డగించుట ...... ,, 14: 10—20.
(7) మోషే తన కఱ్ఱను చాపినపుడు, ఎఱ్ఱనిసముద్రము పాయలగుట ...... ,, 14: 21.
(8) ఇశ్రాయేలీయులు రాత్రిలో సముద్రము దాటుట ...... ,, 14: 22, 29.
(9) దేవుడు సముద్రమధ్యమందు ఫరో రథచక్రములు పీడిపడునట్లు జేయుట ...... ,, 14: 23—25.
(10) మోషే తిరిగి తన కఱ్ఱను చాపినపుడు ఐగుప్తీయులందఱు మునిగి చచ్చుట ...... ,, 14: 26—28.
(11) కృతజ్ఞతతో మోషే మిర్యాములు పాడిన కీర్తన ...... ,, 15: 1—21.

## 8. నలుబది సంవత్సరముల ప్రయాణము, తప్పులు, శిక్షలు.

### 8/1. అద్భుతముగ నీళ్లుదొరికిన స్థలములు.

(1) షూరు అరణ్యములోని మారా.
(1) చేదునీళ్లు కొమ్మవేయుటచే తీపగుట ...... నిర్గ. 15: 22—26.
(2) సీను అరణ్యములోని రెఫీదీముమెరీబా లేక మస్సా.
(1) మోషే బండను గొట్టగా నీళ్లు వచ్చుట ...... ,, 17: 1—7.
(3) త్సీను పారానులమధ్యనున్న కాదేషుమెరీబా.
(1) మోషే కోపముతో బండను గొట్టగా నీళ్లు వచ్చుట ...... సంఖ్య. 20: 1—11.
(4) మృతసముద్రమునకు కుడివైపుననున్న బేయరు.
(1) త్రవ్వినపుడు బావినుండి నీళ్లుబుకుట ...... ,, 21: 16—18.

### 8/2. అద్భుతముగ ఆహారమునుబొందిన స్థలములు.

(1) సీను అరణ్యము. (మన్నా, లావుకలు.)
(1) ఇశ్రాయేలీయులు సణిగినందున ప్రత్యుషయమున మన్నా కురిపింపబడుట ...... నిర్గ. 16: 1—8.
(2) మన్నా తెల్లని ధనియాలనుపోలి తేనెవంటి రుచిగలిగియుండుట ...... ,, 16: 31.
(3) ప్రతిదినము 1 ఓమెరు ($\frac{1}{16}$ శేరు) శుక్రవారము 2 ఓమెరులు కూర్చుకొనుట ...... { ,, 16: 4, 16. / ,, 16: 22—30. }
(4) మఱునాటివఱకు నుంచబడిన మన్నా కంపుగొట్టుట ...... ,, 16: 19—20.
(5) మన్నా సూర్యుని కాకవలన కరిగిపోవుట ...... ,, 16: 21.
(6) మన్నాను తిఱుగట విసరి, లేక రోట దంచి, రొట్టెల గాల్చుట ...... సంఖ్య. 11: 8.
(7) జ్ఞాపకార్థముగా 1 ఓమెరు మన్నా నిబంధనపుపెట్టెలో దాచబడుట ...... నిర్గ. 16: 33—34.
(8) సాయంకాలమున పూరేళ్లు ఇశ్రాయేలీయుల పాలెముచుట్టు పడియుండుట ...... ,, 16: 8—13.

(2) పారాను అరణ్యములోని కిబ్రోతుహత్తావా.

(1) మన్నామాత్రముండుటచేత జనులు మాంసముకొఱకు సణుగుట ........ సంఖ్య. 11: 4—6.
(2) దేవుడు శిక్షకొఱకు జనుల అత్యాశకు దగినట్లుగా, లావుకలనంపుట ........ ,, 11: 18—23, 31.
(3) లావుకలు ఒక దినప్రయాణము (30 మైళ్లు) పొడుగున నొక గజమెత్తు పడియుండుట ........ ,, 11: 31.
(4) అత్యాశతో జనులు 10 హోమెరుల (300 శేర్ల) కంటె తక్కువ గూర్చుకొనకుండుట ........ ,, 11: 32.
(5) కృతజ్ఞతలేక మాంసము నోటనుంచగా బాధకలిగి చనిపోవుట ........ ,, 11: 33—34.

8/3. సీనాయి కొండక్రిందను మీదను జరిగిన సంగతులు.

(1) మోషే తన మామను భార్యను ఇద్దఱు కుమాళ్లను గలియుట.

(1) ఇత్రో మిద్యానునుండి సిప్పోరా గెర్షోము యెలియేజరులతో వచ్చుట........ నిర్గ. 18: 1—4.
(2) మోషే వారి నెదుర్కొని దేవుని మేళ్లను వివరించుట........ ,, 18: 5—11.
(3) ఇశ్రాయేలీయులపెద్దలు మోషేమామతో దేవునిసన్నిధిని భోజనముజేయుట ........ ,, 18: 12.
(4) మోషే ఇత్రోయాలోచనప్రకారము న్యాయాధిపతుల నేర్పఱచుట ........ ,, 18: 13—26.
(5) బసలు చూపించినయెడల కానానులో స్వాస్థ్యమిచ్చెదనని మోషే ఇత్రోతో జెప్పుట ........ సంఖ్య. 10: 29—32.
(6) ఇత్రో సమ్మతింపక తిరిగి మిద్యానునకు బోవుట ........ ,, 10: 30.

(2) పదియాజ్ఞలగల రెండు పలకలు, విగ్రహారాధన.

(1) దైవాజ్ఞచొప్పున మోషే జనులను పరిశుద్ధపఱచుట ........ నిర్గ. 19: 1—15.
(2) దేవుడు మోషేతో ప్రజల రాకనుగుఱించి హెచ్చరించుట........ ,, 19: 16—25.
(3) జనులు భయపడి మోషేను మధ్యవర్తిగానుండుమని వేడుకొనుట ........ ,, 20: 18—20.
(4) ఆజ్ఞలుగల పలకలను బొందుటకు దేవుడు మోషేను కొండకు రమ్మనుట ........ ,, 24: 12.
(5) మోషే అహరోనుహూరులను న్యాయముదీర్చుట కేర్పఱచి కొండనెక్కుట ........ ,, 24: 13—14.
(6) దేవుడు ముందు వివరించిన 10 యాజ్ఞలను వ్రాసి మోషేకిచ్చుట ........ { ,, 20: 1—17. / ద్వితీ. 9: 10. }
(7) మోషే 40 దినములు కొండమీదనున్నందున బొమ్మను జేయుమని జనులు అహరోను నడుగుట........ { నిర్గ. 24: 18. / ,, 32: 1. }
(8) అహరోను ప్రజలయొక్క బంగారుపోగులతో విగ్రహముజేయుట ........ ,, 32: 2—6.
(9) దేవుడు బొమ్మకు మ్రొక్కినవారిని నశింపజేసెదనని మోషేతో జెప్పుట ........ ,, 32: 7—10.
(10) మోషే ప్రజలకొఱకు దేవుని వేడుకొని కొండ దిగి వచ్చుట ........ ,, 32: 11—15.
(11) మోషే 10 ఆజ్ఞలుగల రెండు రాతిపలకలను పగులగొట్టుట........ ,, 32: 15—19.
(12) మోషే బొమ్మను పొడిజేసి నీట గలిపి జనులకు త్రాగించుట ........ ,, 32: 20.
(13) మోషే మాటచొప్పున లేవీయులు 3 వేలమందిని హతముజేయుట ........ ,, 32: 21—29.
(14) మోషే తిరిగి కొండనెక్కి జనులకొఱకును అహరోనుకొఱకును ప్రార్థించుట ........ { ,, 32: 30—34. / ద్వితీ. 9: 20. }
(15) దేవుడు తిరిగి వ్రాసియిచ్చిన 10 ఆజ్ఞలుగల పలకలను మోషే నిబంధనపుపెట్టెలో నుంచుట ........ ,, 10: 4—5.
(16) మోషే దేవుని జూడగోరి వెనకతట్టుమాత్రము జూచుట ........ నిర్గ. 33: 12—23.
(17) 40 దివారాత్రము లుపవాసముండియు మోషే ప్రకాశముఖముతో వచ్చుట ........ ,, 34: 28—35.
(18) తన ముఖప్రకాశమును జనులు చూడజాలందున మోషే ముసుకువేసికొనుట ........ ,, 34: 33, 35.

8/4. మోయాబు, వ్యభిచారము, విగ్రహారాధన, తెగులు.

(1) ఇశ్రాయేలీయులు షిత్తీములో మోయాబు స్త్రీలనుంచుకొని బయల్పెయోరునకు మ్రొక్కుట........ సంఖ్య. 25: 1—3.
(2) మోషే బొమ్మకు మ్రొక్కినవారిని జంపుడని న్యాయాధిపతుల కాజ్ఞాపించుట ........ ,, 25: 4—5.
(3) పశ్చాత్తాపపడుచున్న జనులయెదుట జిమ్రి మిద్యానీయురాలైన కొజ్బీని దీసికొనిపోవుట ........ ,, 25: 6, 14.
(4) 24 వేలమంది చచ్చినతరువాత పీనెహాసు కొజ్బీని జిమ్రిని జంపినందున తెగులు నిలుచుట ........ ,, 25: 7—9.
(5) పీనెహాసువంశమందు యాజకత్వము స్థిరపఱుపబడుట ........ ,, 25: 10—13.

### 8/5. రెఫీదీము, అమాలేకీయులయొక్క శిక్ష.

(1) అమాలేకీయులతో యుద్ధముచేయుటకు యెహోషువ యేర్పాటుపబడుట .................... నిర్గ. 17: 8—9.
(2) కొండమీద అహరోనుహూరులు మోషే చేతులనెత్తగా అమాలేకీయు లోడిపోవుట .......... ,, 17: 10—13.
(3) దేవుడు అమాలేకీయులను బొత్తిగా నాశనముచేయుటకు ప్రమాణముచేయుట .......... ..... ,, 17: 14—16.
(4) అమాలేకీయులను బొత్తిగా నాశనముచేయుమని సమూయేలు సౌలున కాజ్ఞాపించుట ............ 1సమూ. 15: 1—3.
(5) సౌలు అమాలేకీయులను జంపి, రాజైన అగగును, మంచి జంతువులను, బ్రదుకనిచ్చుట .......... ,, 15: 4—9.
(6) సమూయేలు సౌలునకు రాబోవు శిక్షను దెలిపి, అగగును ఖండించుట .................... ,, 15: 10—33.

### 8/6. హాస్సేరోతు, మిర్యామునుయొక్క శిక్ష.

(1) మోషేయొక్క కూషుదేశపు భార్యనుగూర్చి అహరోను మిర్యాములు సణుగుట................ సంఖ్యా. 12: 1—2.
(2) దేవుడు వారిని సంకేతశాలకు బిలిచి మోషేనుగూర్చి సాక్ష్యమిచ్చుట .................... ,, 12: 3—8.
(3) మిర్యాము కుష్ఠరోగియైనందున అహరోను మోషేను వేడుట ........................ ,, 12: 9—12.
(4) మోషే దేవుని ప్రార్థించి మిర్యామును 7 దినములు పాలెమువెలుపటనుంచుట ................ ,, 12: 13—15.
(5) మిర్యాము స్వస్థపడువఱకు జనులు హాస్సేరోతులోనుండుట ........................ ,, 12: 15—16.

### 8/7. కాదేషు.

#### (1) వేగులవారిని బంపుట.

(1) మోషే 12 మంది వేగులవారిని కానానును పరిశోధింప బంపుట .................... సంఖ్యా. 13: 1—20.
(2) వేగులవారు 40 దినములు సంచరించి హెబ్రోనులో అనాకువంశస్థులను జూచుట .............. ,, 13: 21—22, 25.
(3) ఎష్కోలు లోయనుండి వేగులవాండ్రు ద్రాక్షగెలను అంజూరపుపండ్లను దానిమ్మపండ్లను దెచ్చుట ... ,, 13: 23—24.
(4) 10 మంది వేగులవారు చెడ్డవార్త జెప్పి జనులను భయపఱచుట.................... ,, 13: 26—33.
(5) ఇశ్రాయేలీయులు భయపడి సణిగి యైగుప్తునకు బోదలంచుట ........................ ,, 14: 1—4.
(6) అహరోను మోషేలు, సాగిలపడునపుడు వేగులవారగు యెహోషువాకాలేబులు జనులను ధైర్యపఱచుట... ,, 14: 5—9.
(7) దేవుడు అవిశ్వాసులైన జనులను హతముచేసి మోషేను గొప్పరాష్ట్రముగా జేసెదననుట .......... ,, 14: 10—12.
(8) మోషే ప్రజలకొఱకు పట్టుదలతో ప్రార్థించుట ................................ ,, 14: 13—19.
(9) సణిగినందున పెద్దలు చచ్చువఱకు దేవుడు 40 సంవత్సరములు అడవిలో జనులను త్రిప్పెదననుట ... ,, 14: 20—35.
(10) వేగులవారిలో యెహోషువాకాలేబులు వాగ్దానముపొందుట. కడమ 10 మంది తెగులుచే జచ్చుట ... ,, 14: 30, 36—38.

#### (2) కోరహు తన జట్టుతో నశించుట.

(1) కోరహు మొదలైనవారు 250 మంది లేవీయులు యాజకత్వమునుగూర్చి సణుగుట ............ సంఖ్యా. 16: 1—3, 10.
(2) మోషే సణుగుచున్నవారందఱిని ధూపార్తులతో దేవునిసన్నిధికి రమ్మనుట ................ ,, 16: 4—11.
(3) మోషే అహరోనులు, కోరహు మొదలైనవారు, ధూపార్తులు తెచ్చి యెదుట నిలుచుట ...... ,, 16: 13—19.
(4) కోరహు దాతాను అబీరాములు, కుటుంబయుక్తముగా భూమిచే మ్రింగబడుట ............ ,, 16: 23—34.
(5) ధూపార్తులదెచ్చిన 250 మంది లేవీయులు కాల్చబడుట .......................... ,, 16: 35.
(6) 250 ధూపార్తులు వేదికగప్పుట కుపయోగింపబడుట .......... ................ ,, 16: 36—40.
(7) అహరోనువంశమందు యాజకత్వము స్థిరపఱుపబడుట ........................ ,, 16: 39.
(8) లేవీయులనుగూర్చి సణుగుటచేత 14.700 మంది తెగులువలన జచ్చుట .................. ,, 16: 41—46, 49.
(9) అహరోను ధూపార్తితో మధ్య నిలువగా తెగులు నిలుచుట ........................ ,, 16: 47—50.

#### (3) అహరోనుయొక్క కఱ్ఱ.

(1) మోషే 12 గోత్రముల 12 కఱ్ఱలు నిబంధనపుపెట్టెలో నుంచుట ............ ........ సంఖ్యా. 17: 1—7.
(2) మఱునాడు అహరోనుకఱ్ఱ చిగిర్చి పుష్పించి బాదామిపండ్లుగలదై యుండుట .............. ,, 17: 8—9.
(3) జ్ఞాపకార్థముగా అహరోనుకఱ్ఱ తిరిగి నిబంధనపుపెట్టెలో నుంచబడుట .................. ,, 17: 10—11.

8/8. ఇత్తడిసర్పము.

(1) అన్నోదకములను ప్రయాణమునుగుఱించి ఇశ్రాయేలీయులు సణుగుట ..... సంఖ్య. 21: 4—5.
(2) శిక్షగా సర్పములచే కరవబడి అనేకులు చనిపోవుట ..... ,, 21: 6.
(3) ప్రజలు శిక్ష దొలగించుకొనుటకు మోషేను ప్రార్థించుమనుట ..... ,, 21: 7.
(4) మోషే ప్రార్థించి స్తంభముమీద ఇత్తడిసర్పమును నిలుపుట ..... ,, 21: 8—9.
(5) ఇత్తడిసర్పమును జూచినవారందరు బ్రదుకుట ..... ,, 21: 9.

# 9. బాలాకు, బిలాము.

(1) ఇశ్రాయేలీయులను శపించుటకై బాలాకు బిలామును పిలువబంపుట ..... సంఖ్య. 22: 1—7.
(2) బిలాము దేవునిమాటచొప్పున పోనందున బాలాకు తిరిగి ఘనులను బంపుట ..... ,, 22: 8—17.
(3) దేవునిమాటలను బలుకుటకు గాడిద నెక్కి బిలాము ఇద్దరు సేవకులతో వెళ్లుట ..... ,, 22: 18—20.
(4) దూతను జూచి దారి తొలిగినందున బిలాము తన గాడిదెను గొట్టుట ..... ,, 22: 22—23.
(5) దూతను జూచి కాలు గోడకదిమిన గాడిదెను బిలాము తిరిగి కొట్టుట ..... ,, 22: 24—25.
(6) దూతను జూచి కూలబడిన గాడిదెను బిలాము మూడవమారు గొట్టుట ..... ,, 22: 26—27.
(7) బిలాము తనతో మొఱపెట్టిన గాడిదెను జంపెదనని బెదరించుట ..... ,, 22: 28—30.
(8) బిలాము కత్తిగల దూతను జూచి సాగిలపడి గద్దింపబడుట ..... ,, 22: 31—33.
(9) దేవుని మాటలనే బలుకుటకు బిలాము బాలాకుచెంతకు సాగిపోవుట ..... ,, 22: 34—40.
(10) బాలాకు బయలుయొక్క స్థలమున 7 వేదికలపై 7 కోడెలను 7 పొట్టేళ్లనర్పించుట ..... ,, 22: 41. ,, 23: 1—2.
(11) బిలాము దేవుని మాటచొప్పున ఇశ్రాయేలీయుల నాశీర్వదించుట ..... ,, 23: 3—12.
(12) బాలాకు పిస్గాశిఖరముమీద 7 వేదికలను గట్టించి 7 కోడెలను 7 పొట్టేళ్లనర్పించుట ..... ,, 23: 13—15.
(13) బిలాము దేవుని మాటచొప్పున ఇశ్రాయేలీయులను రెండవసారి దీవించుట ..... ,, 23: 16—26.
(14) బాలాకు పెయోరుశిఖరమున 7 వేదికలు గట్టించి 7 కోడెలను 7 పొట్టేళ్లనర్పించుట ..... ,, 23: 27—30.
(15) బిలాము ఇశ్రాయేలీయులను జూచి పరవశుడై మూడవమారు దీవించుట ..... ,, 24: 1—25.
(16) ఇంటికి పొతిపోయి బిలాము ఇశ్రాయేలీయులచే మిద్యానీయులతో జంపబడుట ..... ,, 24: 25. ,, 31: 8.

# 10. మిర్యాము అహరోను మోషేల అంత్యము.

(1) మిర్యాము చనిపోయి కాదేషులో పాతిపెట్టబడుట ..... సంఖ్య. 20: 1.
(2) కాదేషు మెరీబాలో మాటమీరినందున అహరోను కానాను చేరకుండుట ..... ,, 20: 22—24.
(3) దైవాజ్ఞచొప్పున మోషే, అహరోను ఎలాజరులతో, హోరుకొండమీదికి బోవుట ..... ,, 20: 25—27.
(4) మోషే అహరోను వస్త్రములను ఎలాజరునకు దొడిగించుట ..... ,, 20: 28.
(5) 123 సంవత్సరముల ప్రాయమందు అహరోను హోరను కొండమీద చనిపోవుట ..... ,, 33: 39.
(6) అహరోనునిమిత్తము జనుల 30 దినములు దుఃఖించుట ..... ,, 20: 29.
(7) మోషే కాదేషుమెరీబాయొద్ద ఆజ్ఞమీరినందున కానాను చేరకుండుట ..... ,, 20: 7—12.
(8) మోషే ఇశ్రాయేలీయులకొక కాపరి నేర్పఱుచుమని దేవుని ప్రార్థించుట ..... ,, 27: 15—17.
(9) దైవాజ్ఞచొప్పున మోషే యెహోషువ నేర్పఱచుట ..... ,, 27: 18—23.
(10) మోషే నెబోయొక్క పిస్గాశిఖరమెక్కి వాగ్దత్తభూమి జూచుట ..... ద్వితీ. 34: 1—4.
(11) మోషే 120 సంవత్సరముల వయస్సునందు బెత్పెయోరుకెదుటనున్న మోయాబులో దేవునిచే పాతిపెట్టబడుట. ,, 34: 5—7.
(12) జనులు 30 దినములు మోషేకొఱకు ప్రలాపించుచుట ..... ,, 34: 8.

# యెహోషువ చరిత్ర.

## 1. అమాలేకీయుల నెదిరించుట.

(1) మోషే ఎఫ్రాయిము గోత్రికుడైన నూను కుమారుడగు యెహోషువ నేర్పఱచుట ..... సంఖ్య. 13: 8.; నిర్గ. 17: 8—9.

(2) అమాలేకీయులను పూర్ణముగా నాశనము చేసెదనని దేవుడు ప్రమాణముజేయుట ..... ,, 17: 10, 16.

(3) అమాలేకీయులను బొత్తిగా నాశనముచేయుమని సమూయేలు సౌలు కాజ్ఞచేయుట ..... 1సమూ. 15: 1—3.

(4) సౌలు అమాలేకీయులను జంపి, రాజైన అగగును, మంచి జంతువులను, బ్రదుకనిచ్చుట ..... ,, 15: 4—9.

(5) సమూయేలు, సౌలునకు రాబోవు శిక్షను దెలిపి, అగగును ఖండించుట ..... ,, 15: 10—33.

## 2. మోషేకు పరిచారకుడై యుండుట.

(1) హోషేయ మోషేచే యెహోషువయను క్రొత్తపేరును బొందుట ..... సంఖ్య. 13: 16.

(2) మోషే వెంట పరిశుద్ధమైన సీనాయికి వెళ్లుట ..... నిర్గ. 24: 13.

(3) కొండదిగుచు బొబ్బకొలుపు విని మోషేతో జెప్పుట ..... ,, 32: 17—18.

(4) ప్రవచించినవారిని నిషేధింపుమని మోషేతో జెప్పుట ..... సంఖ్య. 11: 26—29.

## 3. కానానును వేగుజూచి వాగ్దత్తముబొందుట.

(1) కాదేషునుండి కానానును వేగుజూడ బంపబడుట ..... సంఖ్య. 13: 8, 17, 26.

(2) ఎష్కోలు లోయనుండి ద్రాక్షగెల, అంజూరపుపండ్లు, దానిమ్మపండ్లు దెచ్చుట ..... ,, 13: 21—25.

(3) సణుగుచున్న జనులను కానాను జేరుదమని ధైర్యపఱచుట ..... ,, 14: 1—9.

(4) కానాను చేరుటకు వాగ్దత్తముబొందుట ..... ,, 14: 30.

## 4. మోషేకు బదులుగా నేర్పఱుపబడుట.

(1) ఇశ్రాయేలీయుల కొక కాపరి నేర్పఱచుమని మోషే దేవుని ప్రార్థించుట ..... సంఖ్య. 27: 15—17.

(2) యెహోషువ దేవునిచే నేర్పఱచుకొనబడి సంఘమెదుట నభిషేకింపబడుట ..... ,, 27: 18—23.

(3) మోషే చనిపోయినతరువాత దేవునిచే ధైర్యపఱుపబడుట ..... యెహో. 1: 1—9.

(4) ప్రజలవలన సన్మానింపబడుట ..... ,, 1: 16—18.

## 5. షిత్తీము, యొర్దాను, గిల్గాలు.

(1) షిత్తీమునుండి ఇద్దఱు వేగులవారు యెరికోకు బంపబడుట ..... యెహో. 2: 1.

(2) ఎరికోరాజు వేగులవారిని బట్టుకొన యత్నించుట ..... ,, 2: 2—5.

(3) రాహాబు వేగులవారిని దాచిపెట్టి నిబంధనజేసికొని రహస్యముగా బంపుట ..... ,, 2: 6—21.

(4) వేగులవారు 3 దినములు కొండలలో దాగి షిత్తీములోనున్న యెహోషువయొద్దకు వచ్చుట ..... ,, 2: 22—24.

(5) అద్భుతముగ నదిని దాటుటకు జనులు శుద్ధిపఱచుకొనుట ..... ,, 3: 5.

(6) కోతకాలమున యొర్దాను అర్ధమైలు వెడల్పు పొర్లి పాఱుట ..... ,, 3: 15.

(7) జనులు నిబంధనపు పెట్టెకు 2,000 మూరలు దూరమునుండి నడుచుట ..... ,, 3: 3—4.

(8) యాజకులు నిబంధనపు పెట్టెతో దాకినంతట నది పాయలగుట ..... ,, 3: 13, 16.

(9) ఎగువనుండి పాఱు నీళ్లు ఆదాము పట్టణమునకు దూరమున కుప్పగా నిలుచుట ..... ,, 3: 16.

(10) పెట్టె మధ్యనుండగా రూబేను, గాదు, అర్ధమనష్షె గోత్రములలోని 40 వేల యోధులు మొదట దాటుట ..... ,, 4: 12—13.

(11) యోధులవెంట జనులందఱు దాటుట ..... ,, 4: 10—11.

(12) పెట్టె నిలిచినచోట, జ్ఞాపకార్థముగా యోషువ 12 రాళ్లు నిలువబెట్టించుట.................. యోషు. 4: 9.
(13) నదియొక్క 12 రాళ్లను జ్ఞాపకార్థముగా గిల్గాలులో బెట్టించుట .................... ,, 4: 20—24.
(14) నిబంధనపుపెట్టె బైటికి వచ్చినంతట నది మునుపటివలె ప్రవహించుట .................... ,, 4: 15—18.
(15) గిల్గాలులో రాతికత్తులతో ఛేదనసంస్కారము జేయించుట .................... ,, 5: 2—9
(16) గిల్గాలులో పస్కాపండుగ నాచరించుట.................... ,, 5: 10.
(17) గిల్గాలుపంటను తినిన దినమున మన్నా నిలిచిపోవుట .................... ,, 5: 11—12.

## 6. ఎరిఖోను బట్టుకొనుట.

(1) యెహోవాయొక్క సేనాధిపతి యోషువాకు దర్శనమిచ్చుట.................... యోషు. 5: 13—15.
(2) సేనాధిపతిచే బోధింపబడి యెరిఖోను బట్టుకొనిన విధము ....................
 (1) యోధులు, బూరలూదువారు, పెట్టెను మోయుచున్నవారు, జనులు వరుసగా పట్టణముచుట్టు దిరుగుట. ,, 6: 1—13.
 (2) ఆఱు దినములు ఒక్కొక్కమారు బూరలూదుచు మాటలాడకుండ తిరుగుట.................... ,, 6: 12—14.
 (3) ఏడవదినమున బూరలూదుచు 7 మారులు తిరిగి కేకలువేసి గోడలగూల్చుట .................... ,, 6: 15—20.
 (4) రాహాబుకుటుంబమును రక్షించి పశువులను మనుష్యులను జంపుట .................... ,, 6: 21—23, 25.
 (5) బంగారము, వెండి, యిత్తడిపాత్రలు, ఇనుపపాత్రలు, గుడికొఱకు దాచుట .................... ,, 6: 19, 24.
 (6) ఆకా నాజ్ఞమీరి షిణ్యారు పైవస్త్రము, 200 షెకెలుల వెండి, 50 షెకెలుల బంగారము దొంగిలుట... ,, 7: 1, 21.
(3) యోషువ ఎరిఖోను తిరిగి కట్టువానిని శపించుట .................... ,, 6: 26.
(4) హీయేలు పునాదులువేసి గవునులెత్తినందున అతనియొక్క పెద్ద చిన్న కుమారులిద్దఱు చనిపోవుట ... 1రాజు. 16: 34.

## 7. ఆయి, ఆకాను.

### (1) ఆయియుద్ధములో ఇశ్రాయేలీయులు ఓడిపోవుట.

(1) ఎరిఖోనుండి వేగులవారిని ఆయికి బంపుట .................... యోషు. 7: 2.
(2) వేగులవారి ఆలోచనప్రకారము 3 వేలమందిని ఆయిమీదికి బంపుట .................... ,, 7: 3—4.
(3) మూడు వేలమంది పాఱిపోవుచుండగా ముప్పదియాఱుగురు చంపబడుట .................... ,, 7: 4—5.
(4) ఓడిపోయినందున యోషువయు పెద్దలు దుఃఖించి దేవుని ప్రార్థించుట .................... ,, 7: 6—9.
(5) ఇశ్రాయేలీయులు ఆజ్ఞమీరిరని దేవుడు యోషువాకు దెలుపుట .................... ,, 7: 10—15.
(6) దొంగిలించిన ఆకాను చీట్లవలన పట్టుబడుట .................... ,, 7: 16—23.
(7) ఆకాను తన కుటుంబముతో ఆకోరులోయలో జంపబడుట .................... ,, 7: 24—26.

### (2) ఆయియుద్ధములో ఇశ్రాయేలీయులు గెలుచుట.

(1) ఊరివెనుక 5 వేలమందిని పొంచియుండజేయుట (30 వేలు పొరబాటని తోచుచున్నది.) .................... యోషు. 8: 1—13.
(2) యోషువ సైన్యముతో నెదురుగా వచ్చి మోసముగా పాఱిపోవుట .................... ,, 8: 14—15.
(3) ఆయివారు తరుముచుండ పొంచియున్నవారు ఊరిని దగలబెట్టుట.................... ,, 8: 16—20.
(4) ఇశ్రాయేలీయులు 12 వేలమందిని జంపి రాజు నురివేయుట .................... ,, 8: 21—29.
(5) పశువులను, సొమ్మును, ప్రజలు తమకొఱకు దోచుకొనుట.................... ,, 8: 2, 27.

## 8. గిబోనీయులను రక్షించుట, ఐదుగురురాజుల గెలుచుట.

### (1) గిబోనీయుల (హివీయుల) కపటోపాయములు.

(1) గాడిదెలమీద పాతగోనెలను సిద్దెలను వేయుట .................... యోషు. 9: 3—4.
(2) పాతచెప్పులు తొడుగుకొని పాతబట్టలు ధరించుట .................... ,, 9: 5.
(3) తినుటకై యెండిపోయిన రొట్టెముక్కల దీసికొనుట.................... ,, 9: 5.
(4) దూరదేశస్థులమని ఇశ్రాయేలీయులతో జెప్పుట.................... ,, 9: 6.
(5) సమాధానము జేసికొనుటకు పెద్దలచే బంపబడితిమనుట .................... ,, 9: 7—13.

(2) దేవుని నడుగక ఇశ్రాయేలీయుల పెద్దలు గిబోనుతో నిబంధన జేసికొనుట ........ యోషు. 9: 14—15.
(3) మూడు దినములకు ఇశ్రాయేలీయులు మోసము దెలిసికొని పెద్దలమీద సణుగుట ........ ,, 9: 16—18.
(4) యోషువ గిబోనీయులను సేవకులనుగా జేయుట ........ ,, 9: 19—27.
(5) గిబోనీయుల శత్రువులగు ఐదుగురు రాజులను జయించుట ........ ,,
  (1) అమోరీయుల ఐదుగురు రాజులు యోషువతో సమాధానపడిన గిబోనీయులతో యుద్ధముచేయుట ........ ,, 10: 1—5.
  (2) గిబోనీయులు యోషువను సహాయమడుగుట ........ ,, 10: 6.
  (3) యోషువ రాత్రిలో వచ్చి గిబోనులో అమోరీయులను జయించుట ........ ,, 10: 7—10.
  (4) పారిపోవునపుడు వడగండ్లచే అమోరీయుల సేనలు చంపబడుట ........ ,, 10: 11.
  (5) సూర్యచంద్రులను నిలిపి దినమంత శత్రువులను దరిమి చంపుట ........ ,, 10: 12—21.
  (6) మక్కేదాగుహలోనున్న ఐదుగురు రాజులను బైటికి దీయించుట ........ ,, 10: 22—23.
  (7) అధిపతులచే రాజుల మెడలను త్రొక్కించి చంపి యురివేయించుట ........ ,, 10: 24—26.
  (8) శవములను గుహలో వేయించి దానిని రాళ్లతో మూయించుట ........ ,, 10: 27.

## 9. కానాను దేశమును బంచిపెట్టుట.

### (1) యోర్దానుయొక్క తూర్పుదేశము.

(1) యోషువ, యెలాజరు, పితృకుటుంబములోని ముఖ్యులు దేశమును భాగించుట ........ యోషు. 14: 1—2. సంఖ్య. 34: 16—29.
(2) ఉత్తరభాగము మనష్షే అర్ధగోత్రమునకీయబడుట ........ యోషు. 13: 29—31.
(3) మధ్యభాగము గాదుగోత్రమునకీయబడుట ........ ,, 13: 24—28.
(4) దక్షిణభాగము రూబేను గోత్రమునకీయబడుట ........ ,, 13: 15—23.

### (2) యోర్దానుయొక్క పడమటిదేశము.

(1) మధ్యభాగము ఎఫ్రాయిము అర్ధమనష్షే గోత్రములకీయబడుట ........ యోషు. 16: 1—4.
(2) దక్షిణభాగములో యూదాగోత్రమునకు స్వాస్థ్యమీయబడుట ........ ,, 18: 5.
(3) షిలోహులో 7 గోత్రములకు చీట్లవలన స్వాస్థ్యమీయబడుట ........ ,, 18: 1—10.
(4) మిగిలినదేశమును 7 భాగములు జేయుటకు గోత్రమునకు ముగ్గురేసి పంపబడుట ........ ,, 18: 1—8.
(5) ఉత్తరభాగము ఇశ్శాఖారు జెబులూను ఆషేరు నఫ్తాలీలకీయబడుట ........ ,, 19: 51.
(6) మిగత దక్షిణభాగము షిమ్యోను, దాను, బెన్యామీనులకీయబడుట ........ ,, 19: 51.

### (3) ఆరు ఆశ్రయపట్టణములు, వాని యేర్పాటులు.

(1) యోర్దానునదియొక్క రెండుప్రక్కలను మూడేసి కట్టబడుట ........ యోషు. 20: 7—8.
(2) పొరబాటున జంపినవాని రక్షణకై యేర్పఱుపబడుట ........ ,, 20: 1—5.
(3) ప్రధానయాజకుడు చనిపోయినపిమ్మట పరాకున జంపినవాడు విడుదలనొందుట ........ ,, 20: 6.

(4) లేవీయులకు 48 పట్టణములీయబడుట ........ ,, 21: 41—42.
(5) కాలేబునకు హెబ్రోను స్వాస్థ్యమగుట ........ ,, 14: 6—15.
(6) యోషువ తిమ్నత్సెరహును తనకొఱకేర్పఱచుకొనుట ........ ,, 19: 49—50.

## 10. యోషువయొక్క అంత్యము.

(1) ఇశ్రాయేలీయులందఱిని షెకెమునకు రప్పించుట ........ యోషు. 24: 1.
(2) దేవుడుచేసిన మేళ్లను ప్రజలకు వివరించుట ........ ,, 24: 2—13.
(3) యెహోవానే సేవింపుడని ప్రజలను హెచ్చరించుట ........ ,, 24: 14—15.
(4) జనులు యెహోవాను సేవించుట కొప్పుకొనుట ........ ,, 24: 16—18.
(5) జనుల యొప్పందమునకు సాక్ష్యముగా ఏలాచెట్టుక్రింద రాతిని నిలుపుట ........ ,, 24: 19—27.
(6) ప్రజలకు సెలవిచ్చి 110 సంవత్సరముల ప్రాయమందు చనిపోవుట ........ ,, 24: 28—29.
(7) గాయషుకొండకు ఉత్తరదిక్కుననున్న తిమ్నత్సెరహులో పాతిపెట్టబడుట ........ ,, 24: 30.
(8) ప్రధానయాజకుడైన యెలాజరు చనిపోయి ఫీనెహాసుగిరిలో పాతిపెట్టబడుట ........ ,, 24: 33.

# కాలేబు చరిత్ర.

## 1. కాలేబుయొక్క కుటుంబము.

(1) తండ్రి:—యూదాగోత్రికుడైన యెఫున్నె ........................ సంఖ్య. 13: 6.
(2) కుమారులు:—ఈరూ, యేలా, నయము ........................ దిన. 4: 15.
(3) కూతురు:—అక్సాను ........................ యెహొషు. 15: 16.

## 2. కానానును వేగుజూచి వాగ్దత్తముపొందుట.

(1) నలుబది సంవత్సరముల ప్రాయమందు కానాను వేగుజూడ బంపబడుట ........................ యెహొషు. 14: 7.
(2) నలుబది దినములు తిరుగుచు హెబ్రోనులో ఆనాకువంశస్థులను జూచుట ........................ సంఖ్య. 13: 21—22, 25.
(3) ఎష్కోలులోయనుండి ద్రాక్షపండ్లను అంజూరపుపండ్లను దానిమ్మపండ్లను దెచ్చుట ........................ ,, 13: 23—25.
(4) పది మంది వేగులవారు చెడ్డవార్త జెప్పి జనులను భయపరచుట ........................ ,, 13: 26—33.
(5) కాలేబు బట్టలు చించుకొని, భయపడి సణుగుచున్న జనులను, ధైర్యపఱచుట ........................ ,, 14: 1—9.
(6) జనులను భయపరిచిన పది మంది వేగులవారు తెగులువలన జచ్చుట ........................ ,, 14: 37.
(7) దేవుడు మెచ్చుకొని కాలేబునకు హెబ్రోను నిచ్చెదననుట ........................ ద్వితీ. 1: 35—36.

## 3. హెబ్రోనును స్వాస్థ్యముగా పొందుట. (కిర్యతార్బా)

(1) కానానును పంచుటకై యేర్పఱుపబడిన పెద్దలలో నొకడైయుండుట ........................ { సంఖ్య. 34: 17—19. / యెహొషు. 14: 1—2. }
(2) కానాను చేరి యెహొషువాకు దేవునివాగ్దానము జ్ఞాపకముజేయుట ........................ ,, 14: 6—9.
(3) యెహొషువను మనవిచేసి 85 సంవత్సరముల ప్రాయమందు హెబ్రోను స్వాస్థ్యముగా బొందుట........................ ,, 14: 10—15.
(4) హెబ్రోనులోనున్న ఆనాకుకుమారులను దరిమి వెళ్లగొట్టుట ........................ ,, 15: 13—14.

## 4. దెబీరును స్వాధీనపఱచుకొనుట. (కిర్యత్సెపెరు)

(1) దెబీరును జయించినవానికి అక్సాను నిచ్చెదననుట ........................ యెహొషు. 15: 15—16.
(2) ఒత్నీయేలు దెబీరును గెలిచి అక్సానును (సోదరిని) బొందుట........................ ,, 15: 17.
(3) అక్సాను దెబీరునుబొంది నీటిమడుగులనిమ్మని తండ్రినడుగుట ........................ ,, 15: 18—19.
(4) కాలేబు అక్సానుకు మెరకపల్లములందలి నీటిమడుగులగూడ నిచ్చుట ........................ ,, 15: 19.

# గిదోను చరిత్ర.

## 4. అధ్యాయము.

### 1. ఇశ్రాయేలీయులు, మిద్యానీయులు.

(1) ఇశ్రాయేలీయులు విగ్రహారాధనలజేయుట .................................... న్యాయా. 6: 10.

(2) ఇశ్రాయేలీయులు 7 సంవత్సరములు మిద్యానీయులచేత బాధింపబడుట .................... ,, 6: 1.

(3) ఇశ్రాయేలీయులు, భయపడి కొండగడ్డలను గుహలను కోటలను సిద్ధపరుచుకొనుట ................ ,, 6: 2.

(4) మిద్యానీయులు పశువులతో గుడారములతో ఒంటెలతో దండెత్తివచ్చుట....... ............ ,, 6: 5.

(5) మిద్యానీయులు పంటలను గొఱ్ఱెలను ఎద్దులను గాడిదెలను దోచుకొనుట ...................... ,, 6: 3—4.

(6) ఇశ్రాయేలీయులు కష్టమోర్వలేక దేవుని మొఱపెట్టుట ................................ ,, 6: 6.

### 2. గిదోను ఇశ్రాయేలీయుల రక్షింప నేర్పరుపబడుట.

(1) గిదోను ఒఫ్రాలోని మనస్సే గోత్రికుడైన యోయాషు కుమారుడు .......................... న్యాయా. 6: 11, 15.

(2) గిదోను మరుగుగా గోధుమలను గానుగలో దుళ్లగొట్టుట ................................ ,, 6: 11.

(3) దేవుడు గిదోనునకు కనబడి ఇశ్రాయేలును రక్షించుటకాజ్ఞాపించుట ........................ ,, 6: 12—14.

(4) ఒక్కమనుష్యునివలె మిద్యానుదండును (1,35,000) జంపెదవని దేవుడు గిదోనును ధైర్యపరుచుట ...... ,, 6: 16. / ,, 8: 10.

(5) గిదోను సందేహించి గుర్తును జూడగోరుట ...................................... ,, 6: 15, 17—18.

(6) గిదోను మాంసమును చారును రొట్టెలను దేవుని కర్పించుట... ................ ........ ,, 6: 19.

(7) ఆజ్ఞచొప్పున గిదోను బండమీద మాంసమును రొట్టెలను పెట్టి చారుపోయుట .................. ,, 6: 20.

(8) దేవుడు కఱ్ఱతో తాకగా, అర్పణ దహింపబడుట ........................................ ,, 6: 21.

(9) దేవుని జూచి భయపడుచున్న గిదోను ధైర్యపరుపబడుట ................................ ,, 6: 22—23.

(10) రాతిమీద వేదికనుగట్టి యెహోవాషాలోమను పేరుపెట్టుట ............................ ,, 6: 24.

(11) ఇశ్రాయేలును రక్షింప నేర్పరుపబడెననుటకు బొందిన రెండు గుర్తులు .................. ........

- (1) నేలంతయు ఎండియుండగా బొచ్చు మంచుతో నిండియుండుట .......................... ,, 6: 36—38.
- (2) బొచ్చంతయు ఎండియుండగా భూమి మంచుతో దడిసియుండుట .......................... ,, 6: 39—40.

### 3. బయలుదేవత, యెరుబ్బయలను పేరు.

(1) దైవాజ్ఞచొప్పున రాత్రిలో గిదోను బయలువేదికను బడగొట్టి, ఆషేరాచెట్టును నరుకుట ............ న్యాయా. 6: 25, 28.

(2) బండ (కోట) కొనయందు దేవునికి యజ్ఞవేదిక గట్టుట................ ................ ,, 6: 26—28.

(3) ఆషేరకఱ్ఱలతో వేదికపై 7 సంవత్సరములుగల యెద్దు నర్పించుట .......................... ,, 6: 25, 28.

(4) ఒఫ్రావాండ్రు గిదోనును జంప యత్నించుట.................... .. ................ ,, 6: 29—30.

(5) యోయాషు గిదోనుపక్షమున వాదించి అతనికి యెరుబ్బయలను పేరునిచ్చుట ...................... ,, 6: 31—32.

## 4. గిదోను మిద్యానీయులను జయించుట.

(1) మిద్యానీయులు దండెత్తి వచ్చి యిశ్రాయేలు మైదానములో దిగుట ..... న్యాయా. 6: 33.
(2) గిదోను ఆత్మనుబొంది బూరనూదగా, అబియెజ్రీయులు వచ్చుట ..... ,, 6: 34.
(3) మనష్షే, ఆషేరు, జెబూలూను, నఫ్తాలీ గోత్రికులను యుద్ధమునకు గూర్చుట ..... ,, 6: 35.
(4) జయము దేవునిదనుటకు 32.000 సైన్యము తగ్గింపబడుట .....
  (1) భయపడిన 22 వేలమంది గిలాదుకొండనుండి పంపివేయబడుట ..... ,, 7: 1—3.
  (2) అత్యాశతో నీళ్లు త్రాగిన 9700 మంది పంపివేయబడుట ..... ,, 7: 4—8.
(5) జాగ్రతగా నీళ్లు త్రాగిన 300 మందితో యుద్ధము జేయబోవుట ..... ,, 7: 7, 9.
(6) మిద్యానీయుని కల విని ధైర్యమునొందుట .....
  (1) దైవాజ్ఞచొప్పున, పూరాతో మిద్యాను దండునకు బోవుట ..... ,, 7: 9—12.
  (2) రొట్టె మిద్యాను గుడారమును బడగొట్టెనని మిద్యానీయుడు కలగనుట ..... ,, 7: 13.
  (3) కలవివరమును విని జయముగలుగునని గిదోను ధైర్యపడుట ..... ,, 7: 14—15.
(7) 300 మంది బూరలతో కుండలతో మూడు గుంపులుగా బోవుట ..... ,, 7: 16—18.
(8) కుండలను పగులగొట్టి అకస్మాత్తుగా దివిటీల నగపరుచుట ..... ,, 7: 19—20.
(9) దివిటీలతో బూరలతో పెద్దకేకలతో 3 శత్రుసైన్యములవలె గనబడుట ..... ,, 7: 19—21.
(10) మిద్యానీయులు అమాలేకీయులు తెలియకకొట్టుకొనుటచే, 120 వేలమంది చచ్చుట ..... ,, 7: 22. ,, 8: 10.
(11) మనష్షే, ఆషేరు, నఫ్తాలీ గోత్రికులను రప్పించి, గిదోను మిద్యానీయులను తరుముట ..... ,, 7: 23.
(12) ఎఫ్రాయీము గోత్రికులు, యొర్దాను రేవునుండి ఓరేబుజెయేబులను జంపి వారి తలలను దెచ్చుట ..... ,, 7: 24—25.
(13) రాజపుత్రులను బట్టుకొన్నందున మెచ్చుకొని గిదోను ఎఫ్రాయీమువారిని సమాధానపరుచుట ..... ,, 8: 1—3.
(14) 300 మంది అలసిపోయినను తరిమి జెబహుసల్మున్నాలను బట్టుకొనుట ..... ,, 8: 10—12.
(15) తరుమునపుడు భోజనమియ్యని సుక్కోతుమనుష్యులను ముండ్లచేశిక్షించుట ..... ,, 8: 4—7, 13—16.
(16) సుక్కోతువారివలె భోజనమియ్యని పెనూయేలువారిని జంపి గోపురము పడగొట్టుట ..... ,, 8: 8—9, 17.
(17) గిదోను తన సహోదరులను జంపిన జెబహు సల్మున్నాలను జంపుట ..... ,, 8: 18—21.
(18) రాజుగా నుండనొప్పక పొందిన సొమ్ములు .....
  (1) దోపుడుంగరములు (2) ఒంటెల హారములు (3) రాజుల బట్టలు, హారములు పోగులు ..... ,, 8: 22—26.
(19) 1700 బంగారపు షెకెలులతో (51.000 రూ.) ఏఫోదునుజేసి ఒఫ్రాలోనుంచుట ..... ,, 8: 26—27.

## 5. గిదోనుయొక్క అంత్యము.

(1) గిదోనునేక భార్యలుగలవాడై 70 మంది కుమారులను గనుట ..... న్యాయా. 8: 29—31.
(2) గిదోను గెలిచినతరువాత 40 సంవత్సరములు దేశము నెమ్మదిగానుండుట ..... ,, 8: 28.
(3) గిదోను నిండుముసలితనమున చనిపోయి యోయాషుయొక్క సమాధిలో పాతిపెట్టబడుట ..... ,, 8: 32.

# షిమ్షోను చరిత్ర.

## 1. ఇశ్రాయేలీయుల రక్షణకై షిమ్షోను పుట్టుట.

(1) ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులచే 40 సంవత్సరములు బాధింపబడుట .......... న్యాయా. 13: 1.
(2) సొరాలో దాను గోత్రికుడగు మానోహుభార్య గొడ్రాలైయుండుట .......... ,, 13: 2.
(3) మానోహుభార్యకు దూత దర్శనమిచ్చి చెప్పిన సంగతులు ..........
    (1) కుమారుని గందువు గనుక మద్యమును ద్రాక్షసంబంధమేమియును పుచ్చుకొనకుము .......... ,, 13: 3—4.
    (2) అపవిత్రమైనది తినకుము .......... ,, 13: 4.
    (3) నీకు పుట్టు కుమారుని దేవునికి నాజీరుగా నుంచవలెను .......... ,, 13: 5.
(4) నాజీరుని వ్రతము ..........
    (1) మద్యమును ద్రాక్షసంబంధమేమియు పుచ్చుకొనదగదు .......... సంఖ్యా. 6: 1—4.
    (2) క్షౌరము చేసికొనకూడదు .......... ,, 6: 5.
    (3) వెండ్రుకలు పెరుగనీయవలెను .......... ,, 6: 5.
    (4) పీనుగల నంటగూడదు .......... ,, 6: 6—8.
(5) మానోహుభార్య తాను కను కుమారుడు ఫిలిష్తీయులను గెలుచునని తెలిసికొనుట .......... న్యాయా. 13: 5.
(6) మానోహు తన భార్యచే దూతవార్త దెలిసికొనుట .......... ,, 13· 6—7.
(7) మానోహు దూతను దర్శించుట ..........
    (1) మానోహు దూత దర్శనమునకై ప్రార్థించుట .......... ,, 13: 8.
    (2) దూత పొలములో మానోహుభార్యకు గనబడుట .......... ,, 13: 9.
    (3) భార్యచే పిలువబడి మానోహు దేవదూతను గలియుట .......... ,, 13: 10—14.
    (4) మానోహు దూతపేరద్భుతమైనదని తెలిసికొనుట .......... ,, 13: 17—18.
    (5) మానోహు మేకపిల్లను నైవేద్యమును దేవునికర్పించుట .......... ,, 13: 15—16, 19.
    (6) దూత యద్భుతములను జేసి మంటలో ప్రవేశించి అదృశ్యుడగుట .......... ,, 13: 20—21.
    (7) మానోహు భయపడి తన భార్యవలన ధైర్యపరుపబడుట .......... ,, 13: 22—23.
(8) షిమ్షోను పుట్టి దేవుని దీవెనతో పెరుగుట .......... ,, 13: 24—25.

## 2. పెండ్లికథలు.

### (1) పెండ్లికూతురును, సింహము.

(1) తిమ్నాకు వెళ్లి ఫిలిష్తీయురాలిని జూచి యిష్టపడుట .......... న్యాయా. 14: 1—2.
(2) అన్యవివాహమునుగూర్చి తల్లిదండ్రులచే గద్దింపబడుట .......... ,, 14: 3.
(3) మాటవినక తల్లిదండ్రులను తిమ్నాకు దీసికొనిపోవుట .......... ,, 14: 4—5.
(4) ఆత్మబలముచే తిమ్నా ద్రాక్షతోటలయొద్ద సింహమును జీల్చుట .......... ,, 14: 5—6.
(5) తిమ్నాకు వెళ్లి మొదటజూచిన స్త్రీని కుదుర్చుకొని యింటికిబోవుట .......... ,, 14: 7.

### (2) విందు, కథ, మోసము, కోపము.

(1) తిరిగి వచ్చుచు సింహమందుండిన తేనెను దిని కొంత తలిదండ్రులకిచ్చుట .......... న్యాయా. 14: 8—9.
(2) షిమ్షోను 30 మంది స్నేహితులకు విందుజేయుట .......... ,, 14: 10—11.
(3) 30 మందికి పొడుపుడుకథ వేయుట .......... ,, 14: 11—12.
(4) బలమైనదానినుండి తీపి, తినుదానినుండి తిండి, యెట్లు బైలుదేరుననుట .......... ,, 14: 14.
(5) కథవిప్పినవారు 30 నారబట్టలు 30 దుస్తులు పొందవలసినదనుట .......... ,, 14: 12—13.
(6) 30 మంది స్నేహితులు షిమ్షోనుభార్యను భయపెట్టి కథ దెలిసికొనుట .......... ,, 14: 15—17.
(7) బలమైనది తినునది సింహమనియు, తీపియు తిండియు తేనె యని, వివరించుట .......... ,, 14: 18.
(8) షిమ్షోను మోసము దెలిసికొని 30 మంది ఫిలిష్తీయులను జంపి బట్టలు దెచ్చియిచ్చుట .......... ,, 14: 19.
(9) షిమ్షోను తన భార్యమీద కోపపడి విడిచిపెట్టి యింటికిబోవుట .......... ,, 14: 20.

(3) షిమ్షోను పిలిష్తీయులు తమ పగలను దీర్చుకొనుట.

(1) కోపము చల్లారినపిమ్మట మేకపిల్లను దీసికొని భార్యను జూడవెళ్లుట .......... న్యాయా. 15: 1.
(2) తన భార్య ఆమె తండ్రిచే వేరొకనికియ్యబడినదని తెలిసికొనుట .......... ,, 14: 20. ,, 15: 2.
(3) మఱదలను జేసికొన నొప్పుకొనకపోవుట .......... ,, 15: 2.
(4) 300 నక్కలను బట్టుకొని రెండేసి తోకలమధ్య దివిటీలు కట్టి వెలిగించుట .......... ,, 15: 3—4.
(5) నక్కలచే పిలిష్తీయుల గోధుమకుప్పలు, చేలు, ద్రాక్షతోటలు. ఒలీవతోటలు. కాల్పించుట .......... ,, 15: 5.
(6) పిలిష్తీయులు కోపపడి షిమ్షోనుయొక్క మామను భార్యను గాల్చుట .......... ,, 15: 6.
(7) షిమ్షోను పిలిష్తీయులను విస్తారముగ జంపి ఏతాముగుట్టలో దాగుట .......... ,, 15: 7—8.

## 3. ఏతాము, లేహీ, గజా.

(1) ఏతాము.

(1) పిలిష్తీయులు షిమ్షోనునుగురించి యూదాజనులను బెదరించుట .......... న్యాయా. 15: 9—10.
(2) మూడువేల యూదాజనులు ఏతామునకు వెళ్లి షిమ్షోనునకు మొఱబెట్టుట .......... ,, 15: 11.
(3) ఒప్పుకొనిన షిమ్షోనును బంధించి లేహీలోని పిలిష్తీయులయొద్దకు దెచ్చుట .......... ,, 15: 12—13.

(2) లేహీ.

(1) పిలిష్తీయులు కేకలువేసినంతట షిమ్షోనుబంధకము లూడిపోవుట .......... న్యాయా. 15: 1'.
(2) గాడిద దవడయెముకతో వెయ్యిమంది పిలిష్తీయులను జంపుట .......... ,, 15: 15—17.
(3) దప్పిగొని ప్రార్థించి అద్భుతముగా నీళ్లుపొందుట .......... ,, 15: 18—19.
(4) పై రెండుస్థలములకు క్రమముగా రామత్లేహీ ఏన్హక్కోరెలను పేరులుపెట్టుట .......... ,, 15: 17, 19.

(3) గజా.

(1) గజాలోని గణిక (వేశ్య)యొద్దకు జేరుట .......... న్యాయా. 16: 1.
(2) షిమ్షోనుకై గజావారు పురద్వారములయొద్ద కావలిగాచుట .......... ,, 16: 2.
(3) మధ్యరాత్రిలో షిమ్షోనుద్వారముల నెత్తుకొని హెబ్రోనుకొండకు బోవుట .......... ,, 16: 3

## 4. షిమ్షోను పట్టుబడి చనిపోవుట.

(1) 20 సంవత్సరములు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై యుండుట .......... న్యాయా. 15: 20.
(2) షిమ్షోను శోరేకులోని దెలీలాను మోహించుట .......... ,, 16: 4.
(3) పిలిష్తీయుల ఐదుగురు అధికారులు దెలీలద్వార షిమ్షోనును బట్ట యత్నించుట .......... ,, 16: 5. ,, 3: 1—2.
(4) షిమ్షోనుమర్మము దెల్పినయెడ ఒక్కొక్కడు 1100 షెకెలులు దెలీలాకిచ్చెదమనుట .......... ,, 16: 5.
(5) దెలీలాయొక్క ప్రయత్నములు..........
 (1) దెలీలా కట్టిన యేడు పచ్చినారతడపలను దెంపుట .......... ,, 16: 6—9
 (2) దెలీలా కట్టిన క్రొత్త త్రాళ్లను దెంపుట .......... ,, 16: 10—12.
 (3) తన యేడు జడలు అల్లబడిన మగ్గము నెత్తుకొనిపోవుట .......... ,, 16: 13—14.
 (4) దెలీలా తొందరచేసినందున ప్రాణము విసికి మర్మముజెప్పుట .......... ,, 16: 15—17.
 (5) దెలీలా క్షౌరము చేయించినందున ఆత్మబలములేక పట్టబడుట .......... ,, 16: 18—20.
 (6) పిలిష్తీయుల ఐదుగురు ప్రభువులు 1100×5 షెకెలులు (11,000 రూ.) దెలీలాకిచ్చుట .......... ,, 16: 5, 18. ,, 3: 1—2.
(6) పిలిష్తీయులు షిమ్షోనుయొక్క కన్నులూడదీసి అతనిని యిత్తడి సంకెళ్లతో బంధించుట .......... ,, 16: 21.
(7) షిమ్షోను గజాపట్టణపు చెరసాలలో తిరుగల్లు విసరుట .......... ,, 16: 22.
(8) దాగోనుయొక్క గుడికి వేడుకకొఱకు షిమ్షోను పిలువబడుట .......... ,, 16: 23—25.
(9) దైవబలముచే రెండు స్తంభములను పడగొట్టి పిలిష్తీయప్రభువులు మొదలగువారితో జచ్చుట .......... ,, 16: 26—30.
(10) సోరాకు ఎష్తాయోలునకు మధ్యనుండు తన తండ్రిసమాధిలో పాతిపెట్టబడుట .......... ,, 16: 31.

# రూతు చరిత్ర.

## 1. ఎలీమెలెకు మోయాబునకు వెళ్లుట.

(1) న్యాయాధిపతులకాలమున కానానులో కరువు కలుగుట ........ రూతు. 1: 1.
(2) ఎలీమెలెకు నాయొమితోను, ఇద్దరు కుమాళ్లతోను, మోయాబునకు వెళ్లుట ........ ,, 1: 1—2.
(3) ఎలీమెలెకు మోయాబులో మృతిబొందుట ........ ,, 1: 3.
(4) మోయాబులో మహ్లోను రూతును, కిల్యోను ఓర్పాను, పెండ్లియాడుట ........ { ,, 1: 4. ,, 4: 10. }
(5) మహ్లోను కిల్యోనులు 10 సంవత్సరములు మోయాబులో నివసించి చనిపోవుట ........ ,, 1: 5.

## 2. నాయొమి రూతుతో తిరిగి వచ్చుట.

(1) కఱవుపోయినందున, బేత్లెహేమునకు బైలుదేరుట ........ రూతు. 1: 6.
(2) నాయొమి తన కోడండ్రను దీవించి వారి యిండ్లకు బొమ్మనుట ........ ,, 1: 7—13.
(3) ఓర్పా యేడ్చి అత్తను ముద్దుబెట్టుకొని యింటికి బోవుట ........ ,, 1: 14.
(4) రూతు తన అత్తను మరణముమట్టుకు వెంబడించెదననుట ........ ,, 1: 15—17.
(5) నాయొమిరూతులు కోతకాలమందు బేత్లెహేము జేరుట ........ ,, 1: 18, 22.
(6) బేత్లెహేమువారు నాయొమిని గుర్తించి జాలిపడుట ........ ,, 1: 19.
(7) దుఃఖము పొందినందున నాయొమి మారాయని పిలువుడనుట ........ ,, 1: 20—21.

## 3. రూతు బోయజుపొలములో ఏరుకొనుట.

(1) రూతు ఎలీమెలెకువంశస్థుడైన బోయజుపొలములో ఏరుకొనుట ........ రూతు. 2: 1—3.
(2) బోయజు తన పొలము కోయుచున్నవారియొద్దకు వచ్చుట ........ ,, 2: 4.
(3) బోయజు తన సేవకునిచే రూతునుగూర్చి తెలిసికొనుట ........ ,, 2: 5—7.
(4) బోయజు రూతుయెడల దయ కనపఱచుట ........
   (1) రూతును ముట్టకుడని కోతకోయువారి కాజ్ఞాపించుట ........ ,, 2: 9.
   (2) తన పొలములోనే తుదవఱకు ఏరుకొన సెలవిచ్చుట ........ { ,, 2: 8—9. ,, 2: 21—23. }
   (3) దప్పికైనపుడు చేదిన నీళ్లు త్రాగుమనుట ........ ,, 2: 9.
   (4) అత్తను బాగుగా జూచినందున దేవుని దీవెన బొందుదువనుట ........ ,, 2: 10—12.
   (5) రొట్టెను, చిరకను, పేలాలను దయచేయుట ........ ,, 2: 13—14.
   (6) పిడికెడేసి ఏరుటకు విడువబడునట్లు చేయుట ........ ,, 2: 15—16.
   (7) రూతు ఏఫా (3 శేరుల) యవలను పేలాలను అత్తయొద్దకు దెచ్చుట ........ ,, 2: 17—20.

## 4. రూతుయొక్క రెండవ వివాహము.

(1) అత్త యిష్టముచొప్పున స్నానముజేసి, తైలము బూసికొని, బట్టలగట్టుకొనుట ........ రూతు 3: 1—6.
(2) కళ్లములో నిద్రించుచున్న బోయజుపాదములయొద్ద పండుకొనుట ........ ,, 3: 7.
(3) ఉలికిపడిన బోయజుతో తనదగ్గరి బంధుత్వము దెలుపుట ........ ,, 3: 8—9.
(4) సమీపబంధువు సమ్మతింపనియెడ బోయజు విమోచించెదననుట ........ ,, 3: 10—13.
(5) బోయజిచ్చిన 6 కొలల (6 ఏఫాలు=18 శేరులు) యవలు రూతు తన యింటికి దెచ్చుట ........ ,, 3: 14—18.
(6) బోయజు పదిమంది పెద్దలయెదుట తనకంటె దగ్గరిబంధువును బిలుచుట ........ ,, 4: 1—4.
(7) దగ్గరిబంధువుడు భూమినిగూర్చి విని రూతును విమోచింపలేననుట ........ ,, 4: 4—6.
(8) ప్రమాణముచొప్పున తన చెప్పును దీసి బోయజునకిచ్చుట ........ ,, 4: 7—8.
(9) బోయజు భూమిని గొని రూతును తనయింట జేర్చుకొనుట ........ ,, 4: 9—10.
(10) బేత్లెహేముయొక్క పెద్దలు బోయజు రూతులను దీవించుట ........ ,, 4: 11—12.
(11) బోయజు రూతువలన ఓబేదును గనుట ........ ,, 4: 13—15, 17.
(12) నాయొమి ఓబేదునకు దాదియైయుండుట ........ ,, 4: 16.
(13) ఓబేదునకు యిషై, యిషైకి దావీదు, దావీదువంశమందు ప్రభువైన క్రీస్తు పుట్టుట ........ { ,, 4: 21. లూకా. 2: 4—7. }

# సమూయేలు సౌలు దావీదు సొలొమోనుల చరిత్రలు.

5. అధ్యాయము.

## 1. సమూయేలుయొక్క పుట్టుక.

(1) లేవీగోత్రికుడైన ఎల్కానా ఎఫ్రాయీములోని రామాలోనుండుట ........ 1 సమూ. 1: 1, 19.
(2) ఎల్కానా తన యిద్దఱు భార్యలతో షీలోలో కానుకలర్పించుట ........ ,, 1: 2—5.
(3) పెనిన్నా వెక్కిరించినందున గొడ్రాలయిన హన్నా దుఃఖించుట ........ ,, 1: 6—7.
(4) ఎల్కానా హన్నాను ప్రేమించి యోదార్చుట ........ ,, 1: 8.
(5) గొడ్రాలయిన హన్నా సంతానమునకై దుఃఖముతో ప్రార్థించుట ........ ,, 1: 9—10.
(6) హన్నా తనకు కుమారుడు పుట్టినయెడ వానిని దేవునికి నాజీరుగా నుంచెదననుట ........ ,, 1: 11.
(7) హన్నా మత్తురాలైయున్నదని యెంచి ఏలీ గద్దించుట ........ ,, 1: 12—14.
(8) హన్నా తన దుఃఖమును ఏలీకి తెలియజేయుట ........ ,, 1: 15—16.
(9) హన్నా మనవిని దేవుడంగీకరించుగాక యని ఏలీ పలుకుట ........ ,, 1. 17—18.
(10) హన్నా గర్భవతియై సమూయేలును గనుట ........ ,, 1: 19—20.

## 2. హన్నా సమూయేలును దేవునికి సమర్పించుట.

(1) సమూయేలు పాలు విడుచువఱకు హన్నా షీలోకు బోకుండుట ........ 1 సమూ. 1: 21—23.
(2) మూడు ఎద్దులను ఏఫాపిండిని సిద్దెడు ద్రాక్షారసమును దీసికొని హన్నా షీలోకు బోవుట ........ ,, 1: 24.
(3) హన్నా సమూయేలును దేవుని సేవకొఱకు ఏలీకి అప్పగించుట ........ ,, 1: 25—28.
(4) హన్నా కృతజ్ఞతతో దేవుని స్తుతించుట ........ ,, 2: 1—10.
(5) ఏలీయొద్ద సమూయేలు దేవుని సేవించుట ........ ,, 2: 11—18.
(6) హన్నా ప్రతిసంవత్సర మొకయంగీని తన కుమారునికిచ్చుట ........ ,, 2: 19.
(7) హన్నా ఏలీచే దీవింపబడి ముగ్గురు కుమాళ్లను ఇద్దఱు కూతుళ్లను గనుట ........ ,, 2: 20—21.

## 3. కుమాళ్లనిమిత్తము ఏలీ శపింపబడి చనిపోవుట.

(1) ఏలీయొక్క కుమారులు దుర్మార్గులై ప్రవర్తించుట ........ 1 సమూ. 2: 12—17, 22.
(2) ఏలీయొక్క కుమారులు తండ్రిబోధను నిరాకరించుట ........ ,, 2: 23—25.
(3) కుమాళ్ల దుర్మార్గతనుబట్టి ఏలీ గద్దింపబడుట ........ ,, 2: 27—30.
(4) ఏలీ ఒక ప్రవక్తచే దేవుడిచ్చు శిక్షను దెలిసికొనుట ........
  (1) ఏలీ మరణదినములు సమీపించుట ........ ,, 2: 31.
  (2) వృద్ధులు ఏలీయొక్క కుటుంబములో నుండకుండుట ........ ,, 2: 31—32.
  (3) ఏలీపిల్లలు యౌవనకాలములోనే చచ్చుట ........ ,, 2; 33.
  (4) ఒక్కదినమందే హొఫ్నీ ఫీనెహాసులు చనిపోవుట ........ ,, 2: 34.
  (5) ఏలీపిల్లలు దరిద్రులై జీవించుట ........ ,, 2: 36.
  (6) నమ్మకమైన వేరొక యాజకు డేర్పఱుపబడుట ........ ,, 2: 35.

(5) ఏలీ సమూయేలువల్ల దైవశాపము తెలియుట ........

(1) సమూయేలు దేవునిచే ముమ్మారు పిలువబడి యేలీ పిలిచెనని యెంచుట ........ 1 సమూ. 3: 1—9.

(2) నాల్గవమారు పిలువబడి సమూయేలు ఏలీపాపమును శిక్షను దెలిసికొనుట ........ ,, 3: 10—14.

(3) సమూయేలు దేవునిమాటలు ఏలికి దెలుప భయపడుట ........ ,, 3: 15.

(4) భయపెట్టబడినందున సమూయేలు దేవునిమాటలు ఏలీకి దెలుపుట ........ ,, 3: 16—18

(6) ఏలీ 40 సంవత్సరములు న్యాయాధిపతియై యుండుట ........ ,, 4: 18.

(7) ఏలీ పొందిన శాపముల నెఱవేర్పు ........

(1) ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో యుద్ధముజేయుట ........ ,, 4: 1.

(2) యుద్ధమందు 4 వేల ఇశ్రాయేలీయులు చంపబడుట ........ ,, 4: 2.

(3) జయము కలుగునట్టుల నిబంధనపుపెట్టె యుద్ధభూమికి రప్పింపబడుట ........ ,, 4: 3—4.

(4) దేవుని పెట్టెయొద్ద హొఫ్నీపీనెహాసులుండుట ........ ,, 4: 4.

(5) పెట్టెను జూచి ఇశ్రాయేలీయులు ధైర్యమును ఫిలిష్తీయులు అధైర్యమును బొందుట ........ ,, 4: 5—8.

(6) ఫిలిష్తీయులు తుదకు ధైర్యము దెచ్చుకొని కలహించుట ........ ,, 4: 9.

(7) ఫిలిష్తీయులు 30 వేల ఇశ్రాయేలీయులను జంపుట ........ ,, 4: 10.

(8) ఏలీకుమారులగు హొఫ్నీపీనెహాసులు హతులగుట. ........ ,, 4: 11.

(9) దేవునిపెట్టె ఫిలిష్తీయులవలన పట్టబడుట ........ ,, 4: 11.

(10) బెన్యామీనీయుడు యుద్ధపుసంగతులు ఏలీకి దెలుపుట ........ ,, 4: 12—17.

(11) ఏలీ 98 సంవత్సరములు గలవాడై కూర్చుండిన స్థలమునుండి మెడ విరుగబడి చనిపోవుట ........ ,, 4: 18.

(12) పీనెహాసుభార్య కుమారుని కని వానికి ఈకాబోదను పేరుపెట్టి చనిపోవుట ........ ,, 4: 19—22.

(13) ఏలీసంతానమగు నోబుపట్టణపు యాజకులు సౌలుచే జంపబడుట ........ { ,, 14: 3. ,, 22: 18—20.

(14) ఏలీసంతానములోజేరిన అబ్యాతారు సొలొమోనుచే వెళ్లగొట్టబడుట ........ 1 రాజు. 2: 27.

## 4. సమూయేలు న్యాయాధిపతియగుట.

(1) జనులందఱిచే ప్రవక్తగా నెంచబడుట ........ 1 సమూ. 3: 19—21.

(2) మిస్పేలో జనులు పశ్చాత్తప్తులగునట్లు జేయుట ........ ,, 7: 3—6.

(3) ఫిలిష్తీయులను గెలుచుటకు దేవునికి హోమబలినర్పించుట ........ ,, 7: 7—10.

(4) దేవుడు ఉరుముల బంపినందున ఫిలిష్తీయులు భయపడి పాఱిపోవుట ........ ,, 7: 10—11.

(5) దేవుని సహాయమునకు గుర్తుగా ఎబెనెజరను రాతిని నిలువబెట్టుట ........ ,, 7: 12.

(6) బేతేలు గిల్గాలు మిస్పేలలో న్యాయముదీర్చుచు రామాలో నివసించుట ........ ,, 7: 15—16.

(7) రామాలో నొక బలిపీఠము గట్టుట ........ ,, 7: 17.

(8) కుమారులైన యోవేలు అబీయాలచే బెయేర్షెబాలో న్యాయము దీర్పించుట ........ ,, 8: 1—2.

## 5. ఇశ్రాయేలీయులు రాజును గోరుట.

(1) సమూయేలుయొక్క పుత్రులు అన్యాయవిచారణచేయుట ........ 1 సమూ. 8: 2—3.

(2) న్యాయవిమర్శకొఱకు ఇశ్రాయేలీయులపెద్దలు రాజును గోరుట ........ ,, 8: 4—5.

(3) సమూయేలు సమ్మతింపక దేవుని ప్రార్థించుట ........ ,, 8: 6.

(4) సమూయేలు ప్రజలకు దెలిపిన రాజువలని కీడులు ........

(1) మీరును మీ పిల్లలును రాజసేవకులగుదురు ........ ,, 8: 11—13.

(2) మీ మంచిపొలములను రాజు దీసికొనును ........ ,, 8: 14.

(3) రాజు మీ పనివాండ్రను మీ గాడిదెలను దీసికొనును ........ ,, 8: 16.

(4) మీకు గలిగినదానిలో దశమభాగము రాజు పుచ్చుకొనును ........ ,, 8: 15, 17

(5) హెచ్చరికను లక్ష్యపెట్టక రాజుకొఱకు ప్రజలు మఱల వేడుట ........ ,, 8: 18—20

(6) రాజు నేర్పఱచుమని దేవుడు సమూయేలునకు సెలవిచ్చుట ........ ,, 8: 21—22.

## 6. సౌలు రాజుగా నభిషేకింపబడుట.

(1) సౌలు గిబాలోనుండు బెన్యామీనుగోత్రికుడైన కీషుయొక్క కుమారుడు ........ 1 సమూ. 9: 1. / ,, 10: 26.

(2) మిగుల చక్కనివాడును 7 అడుగుల యెత్తుగలవాడైయుండుట ........ ,, 9: 2.

(3) తప్పిపోయిన తన తండ్రి గాడిదెలను వెదుకబోవుట ........ ,, 9: 3.

(4) సేవకునితో వెదికి విసికి యింటికి బోదలచుట ........ ,, 9: 3—5.

(5) సేవకుని యాలోచనచొప్పున రామాలోని సమూయేలును దర్శించుట ........ ,, 9: 6 14.

(6) సౌలు నభిషేకింపుమని దేవుడు సమూయేలుతో జెప్పుట ........ ,, 9: 15—17.

(7) సమూయేలు 30 మందితో సౌలునకు భోజనముపెట్టుట ........ ,, 9: 18—24.

(8) సమూయేలు నిలిచి సౌలుతో మాటలాడుచుండగా సేవకుడు ముందువెళ్లుట ........ ,, 9: 25—27.

(9) సమూయేలు తైలముతో సౌలు నభిషేకించి ముద్దుపెట్టుకొనుట ........ ,, 10: 1.

(10) సౌలు సమూయేలుచే పొందిన మూడు గుర్తులు ........

- (1) గాడిదెలు దొరికెనని రాహేలు సమాధిదగ్గిర వినుట ........ 1 సమూ. 10: 2.
- (2) బేతేలునకు బోవు ముగ్గురిచే సన్మానింపబడి రెండు రొట్టెలబొందుట ........ ,, 10: 3—4.
- (3) వాద్యములతో వచ్చుచున్న దీర్ఘదర్శులతో గలిసి ప్రవచించుట ........ ,, 10: 5—6.

(11) దేవునిచే మంచి హృదయమునుబొంది సమూయేలు మాటచొప్పున 3 గుర్తుల జూచుట ........ ,, 10: 9—16.

(12) జనుల మనవిచొప్పున సమూయేలు రాజు నేర్పఱచుట ........

- (1) సమూయేలు జనులను మిస్పేలో గూర్చుట ........ 1 సమూ. 10: 17—19.
- (2) చీట్లవలన సౌలు రాజుగా పట్టుబడుట ........ ,, 10: 20—21.
- (3) సౌలు సామానులో దాగియున్నాడని దేవుడు తెలుపుట ........ ,, 10: 22.
- (4) సమూయేలు సౌలును జనులకు జూపించి మెచ్చుకొనుట ........ ,, 10: 23—24.
- (5) జనులు సంతోషముతో సౌలును రాజుగా నంగీకరించుట ........ ,, 10: 24, 26.
- (6) సమూయేలు జనులకు రాజ్యపద్ధతిని వివరించుట ........ ,, 10: 25.
- (7) సమూయేలు రాజ్యపద్ధతి నొక గ్రంథములో వ్రాసి దానిని నిబంధనపుపెట్టెలో నుంచుట ........ ,, 10: 25.
- (8) దుర్మార్గులు సౌలునకు కానుకలీయకుండుట ........ ,, 10: 27.
- (9) సమూయేలు జనులకు సెలవిచ్చి పంపుట ........ ,, 10: 25.

## 7. సౌలు చేసిన మొదటి యుద్ధము.

(1) అమ్మోనీయులరాజగు నాహాషు ఇశ్రాయేలీయులపైకి వచ్చుట ........ 1 సమూ. 11: 1.

(2) యాబేషువారు నాహాషుతో సమాధానపడగోరుట ........ ,, 11: 1.

(3) నాహాషు సమాధానమునకై ఇశ్రాయేలీయుల కుడికన్నులిమ్మనుట ........ ,, 11: 2.

(4) యాబేషువారు 7 దినములు సెలవుగోరి తమ జనులకు వార్త బంపుట ........ ,, 11: 3—4.

(5) వార్త విని గిబాజనులు భయపడి యేడ్చుట ........ ,, 11: 4.

(6) సౌలు జనులను భయపెట్టినందున 3,30,000 మంది బెజెకులో కూడుట ........ ,, 11: 5—8.

(7) యాబేషువారికి సహాయము గలుగునని సౌలు వార్త బంపుట ........ ,, 11: 9.

(8) సౌలు తన సేనను 3 భాగములుచేసి అమ్మోనీయులను జంపుట ........ ,, 11: 11.

(9) పూర్వము సౌలును లక్ష్యపెట్టనివారిని జనులు చంపదలచుట ........ ,, 11: 12.

(10) సౌలు జనులను శాంతిపఱచి చంపనీయకపోవుట ........ ,, 11: 13—14.

(11) గిల్గాలులో సౌలు మరల నభిషేకింపబడుట ........ ,, 11: 15.

## 8. సౌలు రాజ్యమును బోఁగొట్టుకొనుట.

(1) ఫిలిష్తీయుల నెదిరించుటకు సౌలు మిక్మషులోను, యోనాతాను గిబాలోను, గనిపెట్టియుండుట ......... 1 సమూ. 13: 1—2.

(2) ఫిలిష్తీయులమీద యోనాతాను పొందిన జయము జనులకు ప్రకటింపబడుట .................... ,, 13: 3—4.

(3) ఫిలిష్తీయులు గొప్ప సైన్యముతో మిక్మషు నాక్రమించుకొనుట .......................... ,, 13: 5.

(4) ఇశ్రాయేలీయులు తొందరపడి భయపడుట.......................................... ,, 13: 6—7.

(5) సమూయేలుకొఱకు సౌలు గిల్గాలులో 7 దినములు కనిపెట్టుట................................ ,, 13: 8.

(6) సౌలు త్వరపడి హోమబలి చెల్లించి సమూయేలు నెదుర్కొనుట ............................ ,, 13: 9—10.

(7) బలి చెల్లించినందుకు సౌలు చెప్పిన కారణములు ..........................................

(1) ఇశ్రాయేలీయులు భయపడి చెదిరిపోవుట ..................................... 1 సమూ. 13: 11.

(2) నిర్ణయకాలమున సమూయేలు రాకపోవుట ...................................... ,, 13: 11.

(3) ఫిలిష్తీయులు మిక్మషు నాక్రమించుకొనుట ................................... ,, 13: 11.

(4) ఫిలిష్తీయులు గిల్గాలునకు వచ్చి సౌలుపైబడనై యుండుట ........................ ,, 13: 12.

(5) ఫిలిష్తీయులు రాక పూర్వము దేవుని వేడుకొనకయుండుట ............................ ,, 13: 12.

(8) సమూయేలు సౌలును గద్దించి తెలిపిన సంగతులు .......................................

(1) దేవుడు మొదట సౌలుయొక్క రాజ్యమును స్థిరపరుపగోరెను ........................ 1 సమూ. 13: 13.

(2) సౌలు రాజ్యమిప్పుడు నిలవకపోవును ........................................... ,, 13: 13.

(3) మఱియొకడు జనుల కధిపతిగా నిర్ణయింపబడెను ................................... ,, 13: 14.

(9) యోనాతాను ఫిలిష్తీయులను జయించుట ...............................................

(1) ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులదేశములో కంసాలులను లేకుండజేయుట ................... 1 సమూ. 13: 16—23

(2) యోనాతాను తన సేవకునితో ఫిలిష్తీయులమీదికి బోవుట ............................. ,, 14: 6—10.

(3) యోనాతాను 20 మంది ఫిలిష్తీయులను జంపుట ...................................... ,, 14: 11—14.

(4) యోనాతాను యుద్ధము చేయుచున్నాడని సౌలు తెలిసికొనుట ............................ ,, 14: 15—17.

(5) సౌలు యోనాతానుతో గలిసి ఫిలిష్తీయులను తరుముట ................................. ,, 14: 18—23.

(6) యుద్ధకాలమందు భుజింపగూడదని సౌలు తన సైనికులకాజ్ఞాపించుట.......................... ,, 14: 24.

(7) ఆజ్ఞ దెలియక యోనాతాను తేనె దినుట ...... ........................................ ,, 14: 25—30.

(8) సౌలు తన సైనికులు రక్తముతో దినకుండునటుల జేయుట ................................ ,, 14: 31—35.

(9) సౌలు, చీట్లలన పట్టబడిన యోనాతానును, జంపగోరుట ................................. ,, 14: 36—44.

(10) జనులు యోనాతానును మరణశిక్షనుండి తప్పించుట ..................................... ,, 14: 45.

(10) సౌలుచేసిన రెండవ పాపము ...........................................................

(1) అమాలేకీయులందఱు చంపబడవలెనని దేవుడు మోషేకాలములో జెప్పుట.................... నిర్గ. 17: 10—16.

(2) దేవుని మాటచొప్పున అమాలేకీయులను జంపుమని సమూయేలు సౌలుతో జెప్పుట ............ 1 సమూ. 15: 1—3.

(3) ఆజ్ఞ మీరి సౌలు రాజైన అగగును మంచి జంతువులను బ్రదుకనిచ్చుట ........................ ,, 15: 4—9.

(4) దేవుడు సౌలుయొక్క పాపమును సమూయేలునకు దెలుపుట ............................. ,, 15: 10—11.

(5) సమూయేలు రాత్రియంతయు సౌలుకొఱకు దేవుని మొఱబెట్టుట .......................... ,, 15: 11.

(6) సౌలు ఒక రాతిని జ్ఞాపకార్థముగా కర్మెలుపై నిలుపుట.................................. ,, 15: 12.

(7) జనులు బలులకొఱకు జంతువులనుంచిరని సౌలు సమూయేలుతో జెప్పుట ...................... ,, 15: 13—15.

(8) దేవునిచే రాజ్యమునుండి తొలగింపబడితినని సౌలు తెలిసికొనుట ....... ..................... ,, 15: 16—23.

(9) సౌలు క్షమాపణకొఱకు దేవుని నారాధించుట .......................................... ,, 15: 24—31.

(10) సమూయేలు రాజైన అగగును శపించి ఖండించుట ...................................... ,, 15: 32—33

(11) సమూయేలు తన యింటికి బోయి సౌలును మళ్లి యెప్పుడును జూడకుండుట ................... ,, 15: 34—35.

## 9. దావీదు సమూయేలుచే నభిషేకింపబడుట.

(1) యెష్షయి బెత్లెహేములోనుండిన రూతు బోయజుల మనుమడు … రూతు. 4: 13—17.
(2) యెష్షయియొక్క కుమారుడగు దావీదు బెత్లెహేమున గొఱ్ఱెలగాయుట … 1 సమూ. 16: 1—11.
(3) దావీదు గొఱ్ఱెల గాయునపుడు ఎలుగుబంటిని సింహమును జంపుట … ,, 17: 36.
(4) యెష్షయి కుమారు నభిషేకింపుమని దేవుడు సమూయేలునకు సెలవిచ్చుట … ,, 16: 1.
(5) సమూయేలు బలి చెల్లించుటకు బెత్లెహేమునకు బోవుట … ,, 16: 2—4.
(6) జనులు భయపడి, సమూయేలు సమాధానముతో వచ్చుచున్నాడని, కనుగొనుట … ,, 16: 4—5.
(7) సమూయేలు యెష్షయిని అతని కుమాళ్లను పరిశుద్ధపఱచి బలికి బిలుచుట … ,, 16: 5.
(8) సమూయేలు అభిషేకింపదలచిన ఏడుగురిని దేవుడొప్పుకొనకుండుట … ,, 16: 6—10.
(9) గొఱ్ఱెలగాయుచున్న దావీదు రప్పింపబడి అభిషేకింపబడుట … ,, 16: 11—13.
(10) చిన్నవాడును సుందరుడును ఎఱ్ఱనివాడునగు దావీదు దేవుని యాత్మనుబొందుట … ,, 16: 12—13.

## 10. దావీదు దురాత్మపట్టిన సౌలును శాంతిపఱచుట.

(1) దేవుని ఆత్మ సౌలును విడిచిపెట్టుట … 1 సమూ. 16: 14.
(2) దురాత్మ సౌలునుబట్టి బెదిరించుట … ,, 16: 14.
(3) వీణగానముచే దురాత్మ పోవునని సేవకులు సౌలునకు బోధించుట … ,, 16: 15—16.
(4) కిన్నెర వాయించుటకు దావీదు రప్పింపబడుట … ,, 16: 17—19.
(5) దావీదు 3 కానుకలతో రాజసన్నిధికి బంపబడుట … ,, 16: 20—21.
(6) దావీదు వాయించినందున దురాత్మ సౌలును వదలిపోవుట … ,, 16: 22—23.
(7) సౌలు దావీదును ప్రేమించి తన ఆయుధములు మోయుట కేర్పఱచుకొనుట … ,, 16. 21.
(8) దావీదు గొఱ్ఱెలను మేపుటకు తిరిగి యింటికి బోవుట … ,, 17: 15.

## 11. దావీదు గొల్యాతును జంపుట.

(1) ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులు యుద్ధమునకు సిద్ధపడుట … 1 సమూ. 17: 1—3.
(2) గొల్యాతు ఇశ్రాయేలీయులను 40 దినములు యుద్ధమునకు బిలుచుట … ,, 17: 4—10, 16.
(3) ఇశ్రాయేలీయులు గొల్యాతుయొక్క కేకలు విని భయపడుట … ,, 17: 11.
(4) యెష్షయియొక్క ముగ్గురుపుత్రులు సౌలుసేనలో నుండుట … ,, 17: 13.
(5) యెష్షయి తన కుమాళ్లకు దావీదుచే భోజనము పంపుట … ,, 17: 17—20.
(6) దావీదు పరుగెత్తిపోయి యన్నల క్షేమము దెలిసికొనుట … ,, 17: 21—22.
(7) ఇశ్రాయేలీయులు గొల్యాతునకు భయపడి పారిపోవుటను దావీదు చూచుట … ,, 17: 23—24.
(8) గొల్యాతును జంపినవానికీయబడు 3 బహుమానములు దావీదు తెలిసికొనుట …
    (1) విస్తారధనము (2) రాచకుమార్తె (3) కుటుంబ స్వతంత్రము … ,, 17: 25—27.
(9) పెద్దన్నయగు ఏలీయాబుచే దావీదు గద్దింపబడుట … ,, 17: 28.
(10) దావీదు గొల్యాతును జంపుట కొప్పుకొనెనని రాజునకు దెలుపబడుట … ,, 17: 29—37.
(11) దావీదు సౌలుచే దీవింపబడి కవచము ధరించుట … ,, 17: 38.
(12) ఆయుధాభ్యాసములేక కఱ్ఱ వడిసెల 5 రాళ్లతో దావీదు గొల్యాతును సంధించుట … ,, 17: 39—40.
(13) గర్వపడుచున్న గొల్యాతునకు దావీదు విశ్వాస ధైర్యముల జూపుట … ,, 17: 41—47.
(14) దావీదు వడిసెలతో గొట్టుటచే గొల్యాతు నేల గూలుట … ,, 17: 48—49.
(15) దావీదు గొల్యాతుయొక్క కత్తితో వాని శిరస్సు దెగగోయుట … ,, 17: 50—51.

(16) ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల గుడారములను దోచుకొనుట ........ 1 సమూ. 17: 52—53.
(17) దావీదు గొల్యతుయొక్క శిరస్సును యెరూషలేమునకు దెచ్చుట ........ ,, 17: 51.
(18) గొల్యతుయొక్క ఆయుధములు దావీదు తన గుడారమందుంచుట ........ ,, 17: 54.
(19) దావీదు గొల్యతుయొక్క శిరస్సుతో సౌలుయొద్దకు రప్పింపబడుట ........ ,, 17: 55—57.
(20) దావీదు ముందు వీణవాయించినవాడని సౌలు కనుగొనుట ........ ,, 17: 58.
(21) దావీదు సౌలుయొక్క యింట జేర్చుకొనబడి సైన్యాధిపతియగుట ........ ,, 18: 2, 5.

## 12. దావీదు సౌలుచే ద్వేషింపబడుట.

(1) స్త్రీలు దావీదు నెక్కువ ఘనపఱిచినందున సౌలు అసూయపడుట ........ 1 సమూ. 18: 6—9.
(2) సౌలుమీద దురాత్మరాగా దావీదు వీణవాయించుట ........ ,, 18: 10.
(3) దావీదు సౌలు విసరిన ఈటెను రెండు మాఱులు తప్పించుకొనుట ........ ,, 18: 11—13.
(4) మాటమీరి సౌలు తన పెద్దకూతురును అద్రియేలునకిచ్చుట ........ ,, 18: 14—19.
(5) దావీదు 200 ఫిలిష్తీయులను జంపి మీఖాలును బొందుట ........ ,, 18: 20—30.
(6) దావీదును జంపుడని సౌలు తన సేవకులకాజ్ఞాపించుట ........ ,, 19: 1.
(7) యోనాతాను దావీదును హెచ్చరించి తండ్రిని సమాధానపఱచుట ........ ,, 19: 2—7.
(8) సౌలుయొక్క యీటెను దప్పించుకొని దావీదు రాత్రిలో బాఱిపోవుట ........ ,, 19: 9—10.
(9) మీఖాలు దావీదును బట్టవచ్చినవారిని మోసపుచ్చుట ........ ,, 19: 11—16.

## 13. దావీదు భయపడి పాఱిపోయినస్థలములు.

### (1) నాయోతుపట్టణము.

(1) రామాలో సమూయేలునకు సౌలుయొక్క ద్వేషమును దెలుపుట ........ 1 సమూ. 19: 18.
(2) సమూయేలుతో నాయోతునకు బోయి నివసించుట ........ ,, 19: 18.
(3) దావీదును బట్టుకొనుటకు సౌలుచే ముమ్మారు పంపబడినవారు ప్రవచించుట ........ ,, 19: 19—21.
(4) సౌలు రామాకు వెళ్లి దావీదు నాయోతులో నున్నాడని దెలిసికొనుట ........ ,, 19: 22.
(5) దావీదును బట్టుకొనుటకు సౌలు బైలుదేరి నాయోతువరకు ప్రవచించుట ........ ,, 19: 23.
(6) సౌలు ప్రవచించుచు దినమంతయు నాయోతులో దిగంబరిగా బడియుండుట ........ ,, 19: 24.

### (2) నోబు (యాజకులపట్టణము.)

(1) దావీదు అహీమెలెకుచే పరిశుద్ధమైన రొట్టెలను గొల్యతుయొక్క కత్తినిబొందుట ........ 1 సమూ. 21: 1—9.
(2) సౌలుయొక్క పశువులకాపరియగు దోయేగు దావీదును జూచుట ........ ,, 21: 7.
(3) దావీదు అహీమెలెకుచే ఆదరింపబడెనని దోయేగు సౌలునకు దెలుపుట ........ ,, 22: 9—10.
(4) సౌలు కోపముతో నోబులోని యాజకులను సమకూర్చుట ........ ,, 22: 11.
(5) సౌలుయొక్క పరిచారకులు యాజకులను జంపమనుట ........ ,, 22: 12—17.
(6) సౌలు దోయేగుచే 85 యాజకులను జంపించి నోబును నాశనముజేయించుట ........ ,, 22: 18—19.
(7) అహీమెలెకుయొక్క పుత్రుడగు అబ్యాతారు దావీదునొద్దకు పాఱిపోవుట ........ ,, 22: 20.

### (3) గాతుపట్టణము.

(1) దావీదు సౌలునకు భయపడి రాజైనఆకీషుయొక్క శరణుజొచ్చుట ........ 1 సమూ. 21: 7—10.
(2) దావీదు ఆకీషునకు వానిసేవకులకు భయపడి వెఱ్ఱివానివలె నటించుట ........ ,, 21: 11—15.
(3) దావీదు తప్పించుకొని అదుల్లామునకు పాఱిపోవుట ........ ,, 22: 1.

(4) అదుల్లాము గుహ.

(1) దావీదు తల్లిదండ్రులను సహోదరులను గలిసికొనుట ........ 1 సమూ. 22: 1.
(2) ప్రాణము విసికివచ్చిన 400 మందికి దావీదు అధిపతియగుట ........ ,, 22: 2.
(3) దావీదు తన తలిదండ్రులను మోయాబురాజున కప్పగించుట ........ ,, 22: 3—4.
(4) దావీదు గాదుచే బోధింపబడి హారేతను అరణ్యమునకు బోవుట ........ ,, 22: 5.

(5) కెయీలాపట్టణము.

(1) దావీదు యాజకుడగు అబ్యాతారును జేర్చుకొనుట ........ 1 సమూ. 23: 6.
(2) సౌలు అర్చకులందఱిని జంపించెనని దావీదు అబ్యాతారుచే దెలిసికొనుట ........ ,, 22: 21.
(3) దావీదు అబ్యాతారును ఆదరించి ధైర్యపఱుచుట ........ ,, 22; 22—23.
(4) ఫిలిష్తీయులు కెయీలాను దోచుకొనిరని దావీదు వినుట ........ ,, 23: 1.
(5) దావీదు దైవాలోచన నడిగి వెళ్లి కెయీలాను రక్షించుట ........ ,, 23: 2—5.
(6) కెయీలా జనులచే సౌలున కప్పగింపబడుదుననుకొని దావీదు 600 మందితో పాఱిపోవుట ........ ,, 23: 6—13.

(6) జీఫులోని హకీలాకొండ.

(1) దావీదును బట్టుకొందుమని జీఫీయులు సౌలునకు దెలుపుట ........ 1 సమూ. 23: 19—20.
(2) సౌలు జీఫీయులతో దావీదు మాటుస్థలములు గనుగొనుమనుట ........ ,, 23: 21—23.
(3) సౌలు వచ్చుచున్నాడని విని దావీదు మాయోను అరణ్యమునకు బోవుట ........ ,, 23: 24—25.

(7) మాయోను అరణ్యము.

(1) దావీదు సౌలు సైన్యముచే జుట్టుకొనబడుట ........ 1 సమూ. 23: 26.
(2) ఫిలిష్తీయులు తన స్వంతదేశముపై వచ్చిరని సౌలు వినుట ........ ,, 23: 27.
(3) సౌలు దావీదును విడిచి ఫిలిష్తీయులను దరుమబోవుట ........ ,, 23: 28.
(4) దావీదు ఏన్గెదియను గుహకు పాఱిపోవుట ........ ,, 23: 29.

(8) ఏన్గెది గుహ.

(1) సౌలు 3 వేలమందితో దావీదును వెదుకవచ్చుట ........ 1 సమూ. 24: 1—2.
(2) సౌలు అలసి ఏన్గెదిగుహలో నిద్రించుట ........ ,, 24: 3.
(3) దావీదు సౌలును జంపుటకు ప్రేరేపింపబడుట ........ ,, 24: 4.
(4) సౌలుయొక్క వస్త్రపుచెంగును దావీదు కోసి విచారపడుట ........ ,, 24: 4—6.
(5) చంపక విడిచితినని దావీదు సౌలునకు భయభక్తులతో దెలుపుట ........ ,, 24: 7—15.
(6) సౌలు కన్నీళ్లతో తన పాపమొప్పుకొని దావీదుతో సంధి జేసికొనుట ........ ,, 24: 16—21.

(9) పారాను అరణ్యము.

(1) దావీదు పారానులో నాబాలుయొక్క గొఱ్ఱెలకాపరులకు సహాయమిచ్చుట ........ 1 సమూ. 25: 14—16.
(2) దావీదు తన 10 మంది సేవకులను బహుమానమునకై నాబాలుదగ్గిరకు బంపుట ........ ,, 25: 4—8.
(3) కానుకలీయనందున దావీదు 400 మందితో నాబాలుపైకి బోవుట ........ ,, 25: 9—13.
(4) 6 విధములైన కానుకలను నాబాలుభార్య యెదురుగా దెచ్చినందున దావీదు సమాధానపడుట ........ ,, 25: 14—35.
(5) దావీదునకు భయపడి నాబాలు 10 దినములు రోగియై చనిపోవుట ........ ,, 25: 36—38.
(6) దావీదు నాబాలుభార్యయైన అబీగయీలును దెప్పించుకొనుట ........ ,, 25: 39—42.

(10) జీఫులోని హకీలాయను కొండ. (రెండవసారి.)

(1) దావీదు హకీలాకొండలో దాగెనని సౌలునకు దెలుపబడుట ........ 1 సమూ. 26: 1.
(2) సౌలు మూడువేలమందితో దావీదును జంప వెదుకుట ........ ,, 26: 2.

(3) సౌలు హకీలాయొద్ద సేనమధ్య నిద్రించుట .... 1 సమూ. 26: 3—5.

(4) దావీదు రాత్రిలో అబీషైతో సౌలుదగ్గిరకు బోవుట .... ,, 26: 6—7.

(5) అబీషై సౌలును జంపుటకు దావీదును సెలవడుగుట .... ,, 26: 8.

(6) సమ్మతింపక దావీదు సౌలుదగ్గిరనున్న ఈటెను నీళ్లబుడ్డిని దెప్పించుకొనుట .... ,, 26: 9—12.

(7) దావీదు కొండెక్కి అజాగ్రతతో నిద్రించిన అబ్నేరును గద్దించుట .... ,, 26: 13—16.

(8) దావీదు తాను నిరపరాధినని సౌలునకు దెలుపుట .... ,, 26: 17—20.

(9) సౌలు తన పాపమొప్పుకొని దావీదునకిక హానిచేయననుట .... ,, 26: 21.

(10) దావీదు సౌలుయొక్క యీటెను బంపించుట .... ,, 26: 22—24.

(11) సౌలు దావీదు నాశీర్వదించి యింటికి బోవుట .... ,, 26: 25.

### (11) సిక్లగు.

(1) దావీదు తన జనులతో ఆకీషు శరణుజొచ్చుట .... 1 సమూ. 27: 1—3.

(2) దావీదు తనకొఱకు సిక్లగును బొందుట .... ,, 27: 5—8.

(3) దావీదు ఆకీషుయొక్క శత్రువులను జయించుచు దోపుడుసొమ్ము దెచ్చుట .... ,, 27: 8—12.

(4) ఆకీషు ఇశ్రాయేలీయులతో యుద్ధముజేయబోవుట .... ,, 28: 1.

(5) దావీదు రాజుయొక్క రక్షణసైన్యమున కధిపతియైయుండుట .... ,, 28: 2.

(6) దావీదు ఇశ్రాయేలీయుల పక్షమగునని గాతుదేశాధికారులు భయపడుట .... ,, 29: 1—5.

(7) దావీదు అధికారులనిమిత్తము సిక్లగుపట్టణమునకు తిరిగి పంపబడుట .... ,, 29: 6—11.

(8) దావీదు లేనప్పుడు అమాలేకీయులు సిక్లగును దోచుకొని జనులను చెరబట్టుట .... ,, 30: 1—3.

(9) దావీదు సిక్లగు కాల్చబడినందున తన జనులతో దుఃఖించుట .... ,, 30: 4—6.

(10) దావీదు అబ్యాతారుయొక్క ఏఫోదువలన దేవుని చిత్తమును దెలిసికొనుట .... ,, 30: 7—8.

(11) దావీదు 400 మందితో శత్రువులను తరుముట .... ,, 30: 9—10.

(12) దావీదు మిస్రీయునిద్వార శత్రువులు దిగినచోటు గనుగొనుట .... ,, 30: 11—16.

(13) దావీదు ఒంటెలమీద పాఱిపోయి 400 మందినిగాక తక్కినవారిని జంపుట .... ,, 30: 17.

(14) దావీదు తన జనులను వారి యాస్తులతో విడిపించుకొనుట .... ,, 30: 18—19.

(15) దావీదు కొల్లసొమ్మును సైనికులందఱికి సమభాగములుగా బంచుట .... ,, 30: 20—25.

(16) దావీదు దోపుడుసొమ్ములో కొంత స్నేహితులకిచ్చుట .... ,, 30: 26—31.

## 14. యోనాతాను దావీదుల స్నేహము.

(1) యోనాతాను దావీదును మిగుల ప్రేమించుట .... 1 సమూ. 18: 1.

(2) యోనాతాను దావీదునకు దుప్పటి కత్తి విల్లు మొలత్రాడులనిచ్చుట .... ,, 18: 3—4.

(3) యోనాతాను దావీదువిషయమై తండ్రిని సమాధానపఱుచుట .... ,, 19: 1—8.

(4) తండ్రిమనస్సు తెలిసికొనుమని దావీదు యోనాతానును వేడుకొనుట .... ,, 20: 1—10.

(5) యోనాతానుయొక్క గుర్తుకై, దావీదు 3 దినములు ఏస్సేలుదగ్గిర గనిపెట్టుట .... ,, 20: 11—24.

(6) సౌలు దావీదునిమిత్తము యోనాతానుపై ఈటె విసరుట .... ,, 20: 25—33.

(7) యోనాతాను బాణమువేసి తండ్రి కోపమును దావీదునకు దెలుపుట .... ,, 20: 34—39.

(8) రాతిదగ్గిర ఇద్దఱు గలిసి యేడ్చి ప్రమాణముచేసికొని యెడబాయుట .... ,, 20: 40—42.

(9) యోనాతాను కొంతకాలమునకు జీఫులో దావీదును గలసికొని తిరిగి నిబంధనచేసికొనుట .... ,, 23: 16—18.

(10) మఱి కొంతకాలమునకు యోనాతానుయొక్క చావునుగూర్చి విని దావీదు దుఃఖించుట .... 2 సమూ. 1: 12.

(11) దావీదు సౌలు యోనాతానుల జ్ఞాపకార్థముచేసిన కీర్తన .... ,, 1: 19—27.

(12) దావీదు యోనాతానుయొక్క కుంటికుమారుడైన మెఫీబోషెతును తనయింట జేర్చుకొనుట .... ,, 9: 1—13.

(13) యోనాతాను ఎముకలను కీషుసమాధియొద్ద పాతిపెట్టించుట .... ,, 21: 12—14.

## 15. సౌలుయొక్క చివరియుద్ధము, మరణము.

(1) యుద్ధముజేయ ఆఖీషు షూనేములోను, సౌలు గిల్బోవలోను గనిపెట్టుట ........ 1 సమూ. 28: 1—4.

(2) సౌలు యుద్ధమునుగూర్చి సోదెకత్తెను విచారించుట ........

- (1) సోదెకత్తెలను పూర్వము దేశమునుండి వెళ్లగొట్టించియుండుట ........ ,, 28: 3.
- (2) మాఱువేషములో ఎన్దోరు సోదెకత్తెయొద్దకు బోవుట ........ ,, 28: 5—8.
- (3) చనిపోయిన సమూయేలును రప్పింపుమనుట ........ ,, 28: 9—11.
- (4) సమూయేలు దుప్పటితో ఎచ్చుచున్నాడని విని భయపడుట ........ ,, 28: 12—14.
- (5) కుమాళ్లతో యుద్ధమందు చనిపోవునని సమూయేలుచే దెలిసికొనుట ........ ,, 28: 15—20.
- (6) సోదెకత్తెయింట భుజించి రాత్రిలో తన సేనయొద్దకు బోవుట ........ ,, 28: 21—25.

(3) ఓడిపోయి సౌలు తన్నుతాను జంపుకొనుట ........

- (1) ఇశ్రాయేలీయు లోడిపోయి గిల్బోవపై జంపబడుట ........ ,, 31: 1.
- (2) యుద్ధమందు సౌలుయొక్క ముగ్గురు కుమాళ్లు చంపబడుట ........ ,, 31: 2.
- (3) గాయములబొంది తనను చంపుమని సేవకునితో జెప్పుట ........ ,, 31: 3—4.
- (4) శత్రువులచే జంపబడకుండునటుల కత్తిమీదబడి చచ్చుట ........ ,, 31: 4.
- (5) సౌలుయొక్క కిరీటము చేతికంకణములు అమాలేకీయుడొకడు దావీదునొద్దకు దీసికొనిపోవుట ... 2 సమూ. 1: 10.
- (6) ఫిలిష్తీయులు చచ్చిపడియున్న ఇశ్రాయేలీయులను దోచుకొనుట ........ 1 సమూ. 31: 7—8.
- (7) సౌలుయొక్క ఆయుధములు అష్తారోతులో నుంచబడుట ........ ,, 31: 9—10.
- (8) సౌలుయొక్క అతని ముగ్గురు కుమాళ్లయొక్క మొండెములు బెత్షెయానుగోడకు తగిలింపబడుట ... ,, 31: 10, 12.

(4) యాబేష్గిలాదువారు చనిపోయిన సౌలును ఘనపఱుచుట ........

- (1) యాబేషువారు రాత్రిలో 4 మొండెములను తమ పట్టణమునకు దెచ్చుకొనుట ........ ,, 31: 11—12.
- (2) మొండెములను దహనముజేసి యెముకలను యాబేషులో పాతిపెట్టుట ........ ,, 31: 12—13.
- (3) సౌలుకొఱకు 7 దినము లుపవాసముజేయుట ........ ,, 31: 13.

(5) దావీదు సౌలు యోనాతానులకొఱకు దుఃఖించుట ........

- (1) అమాలేకీయుడొకడు దావీదునకు సౌలుయొక్క చావువార్త దెలుపుట ........ 2 సమూ. 1: 1—4.
- (2) సౌలును అతని యిష్టముచొప్పున చంపితినని అమాలేకీయుడనుట ........ ,, 1: 5—10.
- (3) సౌలుయొక్క కిరీటము చేతికంకణములు అమాలేకీయుడు దావీదుకు జూపుట ........ ,, 1: 10.
- (4) దావీదు తన సేవకులతో దుఃఖించి యుపవాసముజేయుట ........ ,, 1: 11—12.
- (5) అమాలేకీయుడు సౌలును జంపితినని చెప్పినందున చంపబడుట ........ ,, 1: 13—16.
- (6) దావీదు సౌలుయోనాతానుల జ్ఞాపకార్థముచేసిన కీర్తన ........ ,, 1: 19—27.
- (7) సౌలును పాతిపెట్టిన యాబేష్గిలాదువారికి దావీదు మేలుజేయ దలచుట ........ ,, 2: 5—7.
- (8) సౌలుయోనాతానుల యెముకలు కీషు సమాధియొద్ద పాతిపెట్టించుట ........ ,, 21: 12—14.

## 16. దావీదు రాజగుట.

### (1) యూదా రాజగుట.

- (1) దేవుని సెలవొంది హెబ్రోనుకు తన జనులతో వెళ్లుట ........ 2 సమూ. 2: 1—3.
- (2) యూదాజనులవలన రాజుగా నభిషేకింపబడుట ........ ,, 2: 4.
- (3) 7½ సం॥ హెబ్రోనులో రాజ్యమేలుట ........ ,, 2: 11.

### (2) ఇశ్రాయేలీయుల రాజగుట.

- (1) ఇష్బోషెతు ఇశ్రాయేలీయులపై రాజుగా నభిషేకింపబడుట ........ 2 సమూ. 2: 8—10.
- (2) అబ్నేరు ఇష్బోషెతుచే గద్దింపబడినందున దావీదుపక్షమగుట ........ ,, 3: 7—21.

(3) బయనా రేఖాబులు యిష్బోషెతును జంపి వాని శిరస్సును దావీదునకు గనపలుచుట ....... 2 సమూ. 4: 5—8.

(4) నిరపరాధిని జంపిన బయనా రేఖాబులను దావీదు జంపించుట ....... ,, 4: 9—12.

(5) దావీదు ఇష్బోషెతుయొక్క శిరస్సును హెబ్రోనులో పాతిపెట్టించుట ....... ,, 4: 12.

(6) ఇశ్రాయేలీయుల పెద్దలు హెబ్రోనులోనున్న దావీదుతో సమాధానపడుట ....... ,, 5: 1—3.

(7) ఇశ్రాయేలీయుల రాజుగా దావీదు అభిషేకింపబడుట ....... ,, 5: 3—5.

(3) రాజ్యమునుగూర్చిన యేర్పాటులు.

(1) సేనాధిపతి—దావీదు సోదరియైన సెరూయా కుమారుడగు యోవాబు ....... { 2 సమూ. 8: 16. / 1 దిన. 2: 15—16.

(2) కాపుదల సైన్యాధిపతి—బేనయ్యా ....... 2 సమూ. 8: 18.

(3) యాజకులు—సాదోకు, అహీమెలెఖు ....... ,, 8: 17.

(4) కరణము—శెరాయా ....... ,, 8: 17.

(5) ఇశ్రాయేలీయులనందఱిని 33 సంవత్సరములు ఏలుట ....... ,, 5: 5.

## 17. దావీదు పొందిన జయములు.

(1) యెబూసును (యెరూషలేమును) పట్టుకొనుట.

(1) యెబూసీయులు తమ కోట జయింపబడదని గర్వపడుట ....... 2 సమూ. 5: 6.

(2) కోటను లోపఱచుకొనువాడు సేనాధిపతియగునని దావీదు చెప్పుట ....... ,, 5: 7—9.

(3) యోవాబు కోటను బట్టుకొని ముఖ్యసేనాధిపతియగుట ....... { ,, 8: 16. / 1 దిన. 2: 16—17.

(4) యెబూసీయులకోట దావీదు పురమనబడుట ....... 2 సమూ. 5: 9.

(2) ఫిలిష్తీయులను జయించుట.

(1) దావీదు రాజయ్యెనని విని ఫిలిష్తీయులు చంప వెదకుట ....... 2 సమూ. 5: 17.

(2) దావీదు బైలుదేరి ఫిలిష్తీయులను దఱిమి చంపుట ....... ,, 5: 18—20.

(3) ఫిలిష్తీయులు విడిచిపెట్టిపోయిన బొమ్మలను దావీదు కాల్పించుట ....... ,, 5: 21.

(4) ఫిలిష్తీయులు తిరిగి రెఫాయీములోయకు వచ్చుట ....... ,, 5: 22.

(5) దైవాలోచనచొప్పున దావీదు చుట్టు తిరిగిపోయి ఫిలిష్తీయులను తఱిమి కొట్టుట ....... ,, 5: 23—25.

(3) సోబారాజైన హదదెజరును గెలుచుట.

(1) యూఫ్రాతునదియొద్దనున్న తన సరిహద్దును తిరిగి స్వాధీనపఱచుకొనగోరుట ....... 2 సమూ. 8: 3.

(2) యుద్ధమందు వేయి రథములను, 700 గుఱ్ఱపురౌతులను, 20 వేల సైన్యమును, బట్టుకొనుట ....... ,, 8: 4.

(3) వెయ్యి రథములకై గుఱ్ఱములుంచుకొని తక్కినవాని తొడనరములు కోయించుట ....... ,, 8: 4.

(4) సోబారాజునకు సహాయమిచ్చిన 22 వేల అరామీయులను జంపుట ....... ,, 8: 5.

(5) అరామీయులు లోబడి రాజైన దావీదునకు కానుకలిచ్చుట ....... ,, 8: 6.

(6) సోబావారి బంగారపుడాళ్లను విస్తారమైన ఇత్తడిని పుచ్చుకొనుట ....... ,, 8: 7—8.

(7) సోబాశత్రువైన తోయి తన కుమారునితో దావీదునకు కానుకలంపుట ....... ,, 8: 9—12.

(8) దావీదు 18 వేల అరామీయులను ఉప్పులోయలలో జంపుట ....... ,, 8: 13.

(4) అమ్మోనీయులను అరామీయులను గెలుచుట.

(1) దావీదు తనకు మేలుచేసిన నాహాషు చనిపోయెనని వినుట ....... 2 సమూ. 10: 1—2.

(2) దావీదు నాహాషు కుమారుడైన హానూను నోదార్చుటకు కానుకలను బంపుట ....... ,, 10: 2.

(3) హానూను కానుకలదెచ్చినవారిని వేగులవారని యెంచుట ....... ,, 10: 3.

(4) హానూను కానుకలదెచ్చినవారిని సగము గడ్డములు గొరిగించి సగము బట్టలతో బంపుట ....... ,, 10: 4.

(5) గడ్డములు పెరుగువఱకు అవమానముపొందినవారు యెరిఖోలో నుండుట........ 2 సమూ. 10: 5.
(6) హానూను తనకు సహాయముగా 33 వేలమందిని కూలికి పిలిపించుకొనుట........ ,, 10: 6.
(7) అబీషై అమ్మోనీయులను, యోవాబు శత్రుసైన్యములను, ఎదిరించుట........ ,, 10: 7—13.
(8) అమ్మోనీయుల నోడించి యోవాబు అబీషైలు, యెరూషలేమునకు వచ్చుట........ ,, 10: 14.
(9) అరామీయులు ఓడిపోయి తిరిగి యుద్ధము జేయదలచుట........ ,, 10: 15.
(10) అరామీయులు హదదెజరు సైన్యాధిపతితోగలిసి యుద్ధమునకువచ్చుట........ ,, 10: 16.
(11) దావీదు నదిని దాటి అరామీయులను జయించి సేనాధిపతిని జంపుట........ ,, 10: 17—18.
(12) అరామీయులు దావీదుతో సమాధానపడుట........ ,, 10: 19.
(13) అమ్మోనీయుల ముఖ్యపట్టణమగు రబ్బాను యోవాబు ముట్టడించుట........ ,, 11: 1.
(14) రాజాజ్ఞచొప్పున యోవాబు ఊరియాను యుద్ధమందు జంపించుట........ ,, 11: 14—17.
(15) ఊరియా చంపబడెనని యోవాబు రాజునకు వార్తబంపుట........ ,, 11: 18—24.
(16) యోవాబు రాజుచే ధైర్యపఱుపబడుట........ ,, 11: 25.
(17) యోవాబు రబ్బాను పట్టుకొనుటకు రాజును బిలిపించుకొనుట........ ,, 12: 26—29.
(18) దావీదు యుద్ధముజేసి రబ్బాను పట్టుకొనుట........ ,, 12: 29.
(19) దావీదు బంగారపు కిరీటమునుబొంది రబ్బాను దోచుకొనుట........ ,, 12: 30.
(20) దావీదు జనులను క్రూరముగా జంపి యెరూషలేమునకు వచ్చుట........ ,, 12: 31.

## 18. దేవుని పెట్టెను యెరూషలేమునకు దెచ్చుట.

(1) దేవుని పెట్టెను దెచ్చుటకు 3 వేలమందిని గిబాకు పంపుట........ 2 సమూ. 6: 1—3.
(2) దేవుని పెట్టెను క్రొత్త బండిపై పెట్టి, ఉజ్జాయును అహ్యోయును దానిని నడిపించుట........ ,, 6: 3—4.
(3) వాద్యములతో వచ్చుచుండ, నాఖాను కళ్లముదగ్గిర బండి తొట్రిల్లుట........ ,, 6: 5—6.
(4) ఉజ్జా దేవునిపెట్టెను బట్టుకొనినందున, చనిపోవుట (పెరెస్సుజ్జా)........ ,, 6: 6—8.
(5) దావీదు భయపడి దేవుని పెట్టెను ఓబెదెదోముయొక్క యింటిలోనుంచుట........ ,, 6: 9—10.
(6) దావీదు సంబరముతో దేవుని పెట్టెను తిరిగి తేబోవుట........ ,, 6: 11—12.
(7) దేవుని పెట్టెను మోయువారు 6 అడుగులు నడిచినప్పుడెల్లను బలులర్పింపబడుట........ ,, 6: 13.
(8) దావీదు నారబట్టను ఏఫోదును గట్టుకొని పెట్టెముందర నాట్యమాడుట........ ,, 6: 14—15.
(9) నాట్యమాడి, భార్యయైన మీఖాలుచే హీనముగా నెంచబడుట........ ,, 6: 16.
(10) క్రొత్తగుడారపు మధ్యమందు దేవుని పెట్టెనుంచి బలులర్పించుట........ ,, 6: 17.
(11) జనుల నాశీర్వదించి, బహుమానముల నిచ్చిపంపుట........ ,, 6: 18—19.
(12) రాజు నపహసించిన మీఖాలు శపింపబడి గొడ్రాలగుట........ ,, 6: 20—23.
(13) గుడి కట్టదలచి నాతానుతో నాలోచించుట........ ,, 7: 2.
(14) గుడి కట్టుమని నాతాను రాజును మొదట ప్రోత్సాహపఱుచుట........ ,, 7: 3.
(15) దావీదు రక్తము చిందించినందున దేవుడు సెలవీయకుండుట........ 1 దిన. 22: 7—8.
(16) దావీదుసంతతిలో నొకడు కట్టునని దేవుడు నాతానునకు దెలుపుట........ 2 సమూ. 7: 4—17.
(17) దావీదు నాతానుమాటలు విని దేవుని స్తుతించి ప్రార్థించుట........ ,, 7: 18—29.

## 19. పాపములు, ప్రతిఫలములు.

### (1) ఊరియాను జంపించి బత్షెబాను పెండ్లియాడుట.

(1) ఊరియాభార్యను మోహించి ఆమెను తన యింట జేర్చుకొనుట........ 2 సమూ. 11: 1—4.
(2) బత్షెబా గర్భవతియైనందున యుద్ధమునుండి ఊరియాను పిలిపించుట........ ,, 11: 5—6.

(3) మత్తు గలుగజేసి ఊరియాను వానియింటికి బంపగోరుట ........ 2 సమూ. 11: 7–13.
(4) ఊరియా తన యింటికి బోనందున రబ్బా యుద్ధమునందు చంపింపబడుట ........ ,, 11: 13–25.
(5) దుఃఖదినములు గడిచినతరువాత బత్షెబాను చేసికొనుట ........ ,, 11: 26–27.
(6) బత్షెబా కుమారుని గనుట ........ ,, 11: 27.
(7) నాతాను దావీదును శపింప బంపబడుట ........ ,, 12: 1.
(8) నాతాను రాజుతో ఆడ గొఱ్ఱెపిల్లనుగూర్చిన యుపమానము చెప్పుట ........ ,, 12: 2–4.
(9) గొఱ్ఱెపిల్లను దొంగిలించినవాడు మరణపాత్రుడని రాజనుట ........ ,, 12: 5–6.
(10) శిక్షార్థము బత్షెబాకు పుట్టినపిల్ల చచ్చునని తెలిసికొనుట ........ ,, 12: 13–14.
(11) కుమారుడు రోగియైనందున దుఃఖముతో 7 దినములు ఉపవాసముజేయుట ........ ,, 12: 15–17.
(12) కుమారుడు చనిపోయినందున దుఃఖముమాని భోజనముచేయుట ........ ,, 12: 18–23.

(2) జనులను లెక్కించుట

(1) యోవాబువలన జనులను లెక్కించుటకు నిశ్చయించుట ........ 2 సమూ. 24: 1–2.
(2) యోవాబు అయిష్టముతో ప్రజలను లెక్కించుట ........ ,, 24: 3–8.
(3) ఇశ్రాయేలీయులలో 8 లక్షలు యూదాలో 5 లక్షల సైనికులుండుట ........ ,, 24: 9.
(4) లెక్కించినందున దావీదు విచారపడి దేవుని క్షమాపణగోరుట ........ ,, 24: 10.
(5) దేవుడేర్పఱచిన 3 శిక్షలను గాదు దావీదునకు దెలుపుట ........ ,, 24: 11–13.
(1) 7 సంవత్సరముల కఱవు (2) 3 మాసముల అపజయము (3) 3 దినముల తెగులు ........ ,, 24: 13.
(6) దావీదు 3 దినములు తెగులు నేర్పఱచుకొనుట ........ ,, 24: 14.
(7) తెగులుచే 70 వేలమంది చనిపోవుట ........ ,, 24: 15.
(8) దేవుడు జాలిపడినందున అరౌనాకళ్లముదగ్గిర తెగులు నిలుచుట ........ ,, 24: 16.
(9) దావీదు ప్రజలకొఱకు ప్రార్థించి కళ్లము కొని వేదికను గట్టించుట ........ ,, 24: 17–25.
(10) దావీదు బలులు చెల్లించినందున తెగులు నిలుచుట ........ ,, 24: 25.

## 20. దావీదు కుటుంబపు తొందఱలు.

### (1) అబ్షాలోము అమ్నోనును జంపి పాఱిపోవుట.

(1) అబ్షాలోము రాజపుత్రులనందఱిని విందునకు బిలుచుట ........ 2 సమూ. 13: 23–27.
(2) అమ్నోను మత్తుగానున్నప్పుడు, ఆజ్ఞచొప్పున అబ్షాలోము సేవకులచే చంపబడుట ........ ,, 13: 28–29.
(3) రాజకుమారులందఱు కంచరగాడిదెల నెక్కి పాఱిపోవుట ........ ,, 13: 29.
(4) దావీదు అమ్నోనుకొఱకు దుఃఖించుట ........ ,, 13: 30–37.
(5) అబ్షాలోము పాఱిపోయి 3 సంవత్సరములు గెషూరులోనుండుట ........ ,, 13: 38–39.

### (2) అబ్షాలోము తన తండ్రితో సమాధానపఱుపబడుట.

(1) దావీదు బుద్ధిగల తెకోవస్త్రీ మాటలు విని అబ్షాలోమును రప్పింపగోరుట ........ 2 సమూ. 14: 1–21.
(2) యోవాబు గెషూరునుండి అబ్షాలోమును దీసికొనివచ్చుట ........ ,, 14: 22–23.
(3) అబ్షాలోము 2 సంవత్సరములవఱకు తండ్రిదర్శనము లేకుండుట ........ ,, 14: 24–28.
(4) అబ్షాలోము యోవాబును రెండుమాఱులు పిలిపించుట ........ ,, 14: 29
(5) యోవాబు రానందున అతని పొలములను అబ్షాలోము కాల్పించుట ........ ,, 14: 30.
(6) అబ్షాలోము యోవాబు ద్వార తండ్రితో సమాధానపడుట ........ ,, 14: 31–33.

### (3) అబ్షాలోముయొక్క తిరుగుబాటు, మరణము.

(1) రథములను గుఱ్ఱములను 50 మందిని అబ్షాలోము సిద్ధపఱుచుకొనుట ........ 2 సమూ. 15: 1.
(2) జనులను స్వాధీనపఱుచుకొనుటకు అబ్షాలోము ప్రియవచనములాడుట ........ ,, 15: 2–6.

| | | | |
|---|---|---|---|
| (3) | మ్రొక్కుబడి చెల్లించుటకు అబ్షాలోము 200 మందితో హెబ్రోనుకుబోవుట | 2 సమూ. | 15: 7–9, 11. |
| (4) | అబ్షాలోము హెబ్రోనులో రాజుగా ప్రకటించుకొనుట | ,, | 15: 10. |
| (5) | అబ్షాలోము తన తండ్రి మంత్రియగు అహీతోఫెలును బిలిపించుకొనుట | ,, | 15: 12. |
| (6) | అబ్షాలోమునకు భయపడి దావీదు పాఱిపోవుట | ,, | 15: 13—17. |
| (7) | 600 గిత్తీయులు రాజునకు ముందర నడుచుట | ,, | 15: 18. |
| (8) | జనులు దుఃఖముతో రాజును వెంబడించుట | ,, | 15: 23. |
| (9) | నిబంధనపు పెట్టెతోవచ్చిన యాజకులకు దావీదు సెలవిచ్చిపంపుట | ,, | 15: 24—29. |
| (10) | దావీదు జనులతో దుఃఖించుచు ఇప్పకొండకుబోవుట | ,, | 15: 30. |
| (11) | అహీతోఫెలుయొక్క ఆలోచన జెడగొట్టుటకు, దావీదు హూషైని బంపుట | ,, | 15: 31—37. |
| (12) | అబ్షాలోము యెరూషలేమునకు తిరిగి వచ్చుట | ,, | 16: 15. |
| (13) | సీబా దావీదునకు ఆహారపదార్థములను దెచ్చి యిచ్చుట | ,, | 16: 1—4. |
| (14) | దావీదు తన్ను శపించిన షిమీని క్షమించుట | ,, | 16: 5—13. |
| (15) | దావీదు స్నేహితుడైన హూషై అబ్షాలోమును మోసముగా సన్మానించుట | ,, | 16: 14—19. |
| (16) | అహీతోఫెలు దావీదును దరిమి పట్టెదననుట | ,, | 17: 1—3. |
| (17) | హూషై యుద్ధమునకు గొప్పసేనను కూర్చుకొనవలెననుట | ,, | 17: 4—13. |
| (18) | హూషైయొక్క ఆలోచనచొప్పున అబ్షాలోము సేనల గూర్చుకొనుట | ,, | 17: 14. |
| (19) | హూషై యాజకులకు అబ్షాలోముయొక్క ఆలోచన దెలుపుట | ,, | 17: 15—16. |
| (20) | యోనాతాను అహిమయస్సులు యెరూషలేముబైట గనిపెట్టియుండుట | ,, | 17: 17. |
| (21) | యాజకు లొక చిన్నదానిచే యోనాతానుకు వార్త బంపుట | ,, | 17: 17. |
| (22) | అబ్షాలోము యోనాతాను అహిమయస్సులను జట్టుకొన యత్నించుట | ,, | 17: 18. |
| (23) | యోనాతాను అహిమయస్సులు ఒక స్త్రీవలన దాచబడుట | ,, | 17: 18—20. |
| (24) | దావీదు అబ్షాలోముయొక్క యేర్పాటులను విని యొర్దాను దాటుట | ,, | 17: 21—22. |
| (25) | అహీతోఫెలు తన యాలోచన జెడిపోయెనని యురివేసికొని చచ్చుట | ,, | 17: 23. |
| (26) | అబ్షాలోము యొర్దానునదిని దాటి గిలాదులో దిగుట | ,, | 17: 24—25. |
| (27) | షోబీ మాఖీరు బర్జిల్లయిలు దావీదును ఆదరించుట | ,, | 17: 27—29 |
| (28) | దావీదు తన సేనను యోవాబు అభీషై ఇత్తయిలకు ఒప్పగించుట | ,, | 18: 1—2. |
| (29) | అబ్షాలోమును జంపకుడని దావీదు తన సేనాధిపతులకాజ్ఞాపించుట | ,, | 18: 3—5. |
| (30) | అబ్షాలోము సేనలో 20 వేలమంది చంపబడుట | ,, | 18: 6—7. |
| (31) | అబ్షాలోము పాఱిపోవుచు వెండ్రుకలు తగులుకొన్నందున చెట్టున వ్రేలాడుట | ,, | 18: 8—9. |
| (32) | యోవాబు అబ్షాలోమును జంపినవానికి 10 తులముల వెండిని మొలత్రాడు నిచ్చెదననుట | ,, | 18: 10—11. |
| (33) | అబ్షాలోమును జూచినవాడు చంపుటకు భయపడుట | ,, | 18: 10—12. |
| (34) | యోవాబు 3 బల్లెములతో అబ్షాలోముయొక్క గుండెలో బొడుచుట | ,, | 18: 13—14. |
| (35) | యోవాబుయొక్క 10 మంది సేవకులుకూడ అబ్షాలోమును పొడిచి చంపుట | ,, | 18: 15. |
| (36) | జనులందఱు కూడి అబ్షాలోమును గోతిలో వేసి దానిని రాళ్లతో మూయుట | ,, | 18: 17—18. |
| (37) | యోవాబు రాజునకు వార్తదెలుప కూషీ అహిమయస్సులను బంపుట | ,, | 18: 19—23. |
| (38) | అహిమయస్సు జయముకలిగెనని రాజునకు దెలుపుట | ,, | 18: 24—29. |
| (39) | కూషీ అబ్షాలోము చంపబడెనని రాజునకు దెలుపుట | ,, | 18: 30—32. |
| (40) | రాజు మేడగదిలోకిబోయి అబ్షాలోమునుగూర్చి యేడ్చుట | ,, | 18: 33. |

## (4) దావీదు తిరిగి రాజ్యమునకు వచ్చుట.

| | | | |
|---|---|---|---|
| (1) | దావీదు అబ్షాలోముకొఱకు దుఃఖించుటచే జనులు భయపడుట | 2 సమూ. | 19: 1—3. |
| (2) | జనులకు దర్శనమిచ్చునటుల యోవాబు దావీదును ప్రేరేపించుట | ,, | 19: 4—7. |

(3) ప్రజలు రాజును దర్శించి తమతమ యిండ్లకుబోవుట …… 2 సమూ. 19: 8.
(4) దావీదు వార్తబంపి యూదాజనులను ప్రేరేపించుట …… ,, 19: 9—14.
(5) యూదాజనులు దావీదును జేర్చుకొనుటకు యొర్దానువఱకు వచ్చుట …… ,, 19: 15.
(6) షిమీరాజు నెదుర్కొని క్షమాపణపొందుట …… ,, 19: 16—23.
(7) దావీదు తన వెంటరాని మెఫీబోషెతును క్షమించుట …… ,, 19: 24—30.
(8) బర్జిల్లయిని మర్యాదచేసి అతని కుమారుని తన వెంటనుంచుకొనుట …… ,, 19: 31—39.
(9) గిల్గాలునుండి జనులు రాజును దీసికొనిపోవుట …… ,, 19: 40.
(10) రాజునుగూర్చి యూదాజనులు ఇశ్రాయేలీయులు కలహించుట …… ,, 19: 41—43.
(11) రాజు యూదావారితో యెరూషలేమునకు వచ్చుట …… ,, 20: 2—3.

(5) షెబాయొక్క తిరుగుబాటు, మరణము.

(1) రాజు తిరిగి వచ్చుచుండగా షెబా ఇశ్రాయేలీయులను ప్రేరేపించుట …… 2 సమూ. 20: 1—2.
(2) షెబాను పట్టుకొనుటకు రాజు అమాశాకు ఆజ్ఞనిచ్చుట …… ,, 20: 4.
(3) అమాశా ఆలస్యముచేసినందున రాజు అబీషై నేర్పఱుచుట …… ,, 20: 5—6.
(4) యోవాబు మోసముగా అమాశాను జంపి, అబీషైతో షెబాను దరుముట …… ,, 20: 7—10.
(5) యోవాబు అబీషైలు ఆబేలును ముట్టడించుట …… ,, 20: 10—15.
(6) ఆబేలాలోని జనులు షెబాతలను నరికి బైట బారవేయుట …… ,, 20: 16—22.
(7) యోవాబు షెబాతలను జూచి ముట్టడిమానుట …… ,, 20: 22.

## 21. సొలొమోను రాజుగా నభిషేకింపబడుట.

(1) దావీదు కుమారుడైన అదోనియా సేనను సిద్ధముజేసికొనుట (1 రాజులు 1: 6. చివరిభాగము తప్ప.)… { 1 రాజు. 1: 5—6. / 2 సమూ. 3: 34.
(2) అదోనియ, యోవాబు అబ్యాతారులతో దురాలోచనజేసి, విందుజేయుట …… 1 రాజు. 1: 7—10.
(3) సొలొమోనుకొఱకు రాజ్యమడుగుమని నాతాను బత్షెబాను ప్రేరేపించుట …… ,, 1: 11—14.
(4) బత్షెబా తన కుమారునికి రాజ్యమిమ్మని రాజునడుగుట …… ,, 1: 15—21.
(5) నాతాను రాజుదగ్గిరకుబోయి బత్షెబాయొక్క మాటలను బలపఱుచుట …… ,, 1: 22—27.
(6) సొలొమోను నభిషేకించుడని రాజు, నాతాను సాదోకు బెనయ్యాలతో జెప్పుట …… ,, 1: 28—35.
(7) సొలొమోను గిహోనునలో సాదోకుచే పట్టాభిషేకము బొందుట …… ,, 1: 36—39.
(8) జనులు సంతోషముతో సొలొమోనును వెంబడించుట …… ,, 1: 39—40.
(9) సొలొమోను రాజయ్యెనని విని అదోనియా వేదికయొక్క శరణుజొచ్చుట …… ,, 1: 41—50.
(10) అదోనియాను వెంబడించినవారు భయపడి చెదిరిపోవుట …… ,, 1: 49.
(11) అదోనియా గుణపడినందున క్షమింపబడుట …… ,, 1: 51—53.

## 22. దావీదుయొక్క అంత్యము.

(1) దావీదు సొలొమోనుకిచ్చిన యాజ్ఞలు.

(1) బోధన ప్రమాణమునుబట్టి నడుచుకొనుము …… 1 రాజు. 2: 1—5.
(2) అబ్నేరు అమాశానులను జంపిన యోవాబును శిక్షింపుము …… ,, 2: 5—6.
(3) బర్జిల్లయి పుత్రులకు మేలుచేయుము …… ,, 2: 7.
(4) షిమీని నిర్దోషిగా నెంచకుము …… ,, 2: 8—9.
(5) ధైర్యముతో గుడిని గట్టింపుము …… 1 దిన. 22: 6—13.

(2) దావీదు గుడికై భద్రపఱచిన వెండి బంగారములను సొలొమోనుకిచ్చుట ..... 1 దిన. 22: 14—16.
(3) సొలొమోనుకు సహాయముచేయుడని దావీదు అధికారులతో జెప్పుట ..... ,, 22: 17—19.
(4) దావీదును ముసలితనమందు ఆదరించుటకు అబీషగు ఏర్పఱుచబడుట ..... 1 రాజు. 1: 1—3.
(5) $40\frac{1}{2}$ సంవత్సరములు రాజ్యముజేసి చనిపోయి యెరూషలేములో పాతిపెట్టబడుట ..... 2 సమూ. 5: 5. / 1 రాజు. 2: 10.

## 23. సొలొమోను రాజ్యమును స్వాధీనపఱచుకొనుట.

(1) అదోనియాను జంపించుట.

(1) అబీషగును పెండ్లికిప్పింపుమని అదోనియా బత్షెబాను నడుగుట ..... 1 రాజు. 2: 13—17.
(2) బత్షెబా అదోనియానుగూర్చి సొలొమోనునడిగి గద్దింపబడుట ..... ,, 2: 18—22.
(3) రాజాజ్ఞప్రకారము బేనాయ్యా అదోనియాను జంపుట ..... ,, 2: 23—25.

(2) అబ్యాతారును స్వగ్రామమునకు వెళ్లగొట్టుట.

(1) అబ్యాతారు అదోనియాతో దురాలోచనజేయుట ..... 1 రాజు. 1: 7.
(2) అబ్యాతారు స్వంతగ్రామమునకు బంపబడుట ..... ,, 2: 26—27.
(3) అబ్యాతారుయొక్క యాజకత్వము సాదోకున కీయబడుట ..... ,, 2: 35.

(3) యోవాబును జంపించుట.

(1) యోవాబు, అదోనియా అబ్యాతారులు శిక్షింపబడిరని తెలిసికొనుట ..... 1 రాజు. 2: 28.
(2) యోవాబు భయపడి యజ్ఞవేదిక శరణుజొచ్చుట ..... ,, 2: 28.
(3) రాజాజ్ఞచొప్పున బేనాయ్యా యోవాబును జంపుట ..... ,, 2: 29—34.
(4) యోవాబు అరణ్యమందలి తన యింటిలో పాతిపెట్టబడుట ..... ,, 2: 34.
(5) యోవాబునకు మారుగా బేనాయ్యా ముఖ్యసేనాధిపతియగుట ..... ,, 2: 35.

(4) షిమీని జంపించుట.

(1) షిమీని యెరూషలేములో విడిచెఱయందుంచుట ..... 1 రాజు. 2: 36—37.
(2) షిమీ, తన సేవకులనిమిత్తము ఆకీషుదగ్గిరకుబోవుట ..... ,, 2: 38—40.
(3) ఆజ్ఞమీరినందున షిమీ చంపబడుట ..... ,, 2: 41—46.

(5) రాజ్యమందలి యేర్పాటులు.

(1) ప్రధాని—సాదోకు కుమారుడైన అజర్యా ..... 1 రాజు. 4: 2.
(2) మంత్రి—నాతాను కుమారుడైన జాబూదు ..... ,, 4: 5
(3) సమాచారలేఖికుడు—యెహోషాఫాథు ..... ,, 4: 3.
(4) సైన్యాధిపతి—బేనాయ్యా ..... ,, 4: 4.
(5) పన్నుమీది అధికారి—అదోనీరాము ..... ,, 4: 6.
(6) కరిణములు—ఎలీహోరెపు, అహీయా ..... ,, 4: 3.
(7) యాజకులు—సాదోకు, అబ్యాతారు ..... ,, 4: 4.

## 24. సొలొమోనుయొక్క గొప్ప జ్ఞానము.

(1) జ్ఞానవరమును బొందుట.

(1) గిబోనుకు బోయి వేయి బలులర్పించుట ..... 1 రాజు. 3: 2—4.
(2) దేవుడు సొలొమోనుకు గనపడి కావలసిన వరమడుగుమనుట ..... ,, 3: 5.
(3) సొలొమోను న్యాయముదీర్చుటకు దగినబుద్ధిని గోరుట ..... ,, 3: 6—9.
(4) దేవుడు మెచ్చుకొని ఐశ్వర్యమును ఘనమును జ్ఞానమును సొలొమోనునకిచ్చుట ..... ,, 3: 10—13.

(5) ఆజ్ఞలు మీఱకుండినయెడ దీర్ఘాయువుకూడ దేవుడిచ్చెదననుట ... 1 రాజు. 3: 14.

(6) యెరూషలేములో బలులర్పించి సేవకులకు విందుజేయుట ... ,, 3: 15.

(2) జ్ఞానమును గనపఱుచుట.

(1) ఒకయింట ఇద్దరు స్త్రీలు కనిన కుమారులలో ఒకడు చనిపోవుట ... 1 రాజు. 3: 16—19.

(2) చనిపోయినవాని తల్లి రాత్రిలో పిల్లను మార్చుకొనుట ... ,, 3: 20.

(3) బ్రతికియున్న పిల్లవానికొఱకు స్త్రీలు కలహించి రాజుదగ్గిరకు బోవుట ... ,, 3: 21—22.

(4) పిల్లను సమభాగములుజేసి యిచ్చెదనని రాజు కత్తిని దెప్పించుట... ,, 3: 23—25.

(5) పిల్లవాని తల్లి మిగుల దుఃఖించుట... ,, 3: 26.

(6) రెండవ స్త్రీ సమభాగములు బొందుటకిష్టపడుట... ,, 3: 26.

(7) ఏడ్చుచున్నది తల్లిగా నెంచి రాజు పిల్లవాని నిప్పించుట ... ,, 3: 27.

(8) ప్రజలు రాజుయొక్క జ్ఞానమును మెచ్చుకొనుట ... ,, 3: 28.

(3) 3000 సామితెలు 1005 పాటలు వ్రాయుట ... ,, 4: 32.

(4) చెట్లను జంతువులనుగూర్చి గ్రంథములు వ్రాయుట ... ,, 4: 33.

(5) రాజుయొక్క జ్ఞానము వినుటకు రాజులు వచ్చుట ... ,, 4: 34.

(6) షెబాదేశపురాణి సొలొమోనును దర్శించుట ...

(1) రాణి గొప్ప కానుకలదీసికొని తన పరివారముతో వచ్చుట ... ,, 10: 1—2.

(2) రాణి అడిగిన కఠినమైన ప్రశ్నలను సొలొమోను వివరించుట ... ,, 10: 1—3.

(3) సొలొమోనుయొక్క జ్ఞానమును రాజ్యమును జూచి రాణి మూర్ఛబోవుట ... ,, 10: 4—5.

(4) రాణి సొలొమోనుకు కానుకలు సమర్పించుట ... ,, 10: 6—10.

(5) షెబారాణి కానుకలబొంది తిరిగిపోవుట ... ,, 10: 13.

## 25. యెరూషలేములో గుడి గట్టించుట.

(1) గుడినిగట్టుటకు చేసిన ప్రయత్నములు.

(1) 1,83,600 అన్యులను పనికొఱకేర్పఱుచుట ... 2 దిన. 2: 17—18.

(2) మంచి పనివారికొఱకు తురురాజైన హీరామునకు వ్రాయుట ... ,, 2: 3—10.

(3) హీరాము పనివాండ్రను దూలములను రాళ్లను పంప నిష్టపడుట... ,, 2: 11—16.

(4) సొలొమోను హీరామునకు గోధుమలు, నూనె, ద్రాక్షారసము పంపుట ... 1 రాజు. 5: 11.

(2) మొరియాకొండపై ఒర్నాను కళ్లమందు గుడిగట్ట నారంభించుట... 2 దిన. 3: 1—2.

(3) గుడి 60 మూరల పొడుగు 20 మూరల వెడల్పు 30 మూరల యెత్తుగలది ... { 2 దిన. 3: 3. / 1 రాజు. 6: 2. }

(4) మంటపము, పరిశుద్ధస్థలము, అతిపరిశుద్ధస్థలములుగా గుడి భాగింపబడుట ... 2 దిన. 3: 4—8.

(5) మంటపము ...

(1) 20 మూరల పొడవు 20 మూరల వెడల్పు 120 మూరల యెత్తుగలది ... ,, 3: 3—4.

(2) చిత్రమైన 2 స్తంభములు ముందుగలది ... ,, 3: 15—17.

(6) పరిశుద్ధస్థలము ...

(1) 40 మూరల పొడవుగలది ... 1 రాజు. 6: 17.

(2) చిత్రమైన మడత రెక్కలుగల తలుపులుగలది ... ,, 6: 34—36.

(3) బంగారు రేకులుగల ద్వారబంధములు గలది ... 2 దిన. 3: 7.

(7) అతిపరిశుద్ధస్థలము ...

(1) 20 మూరల పొడవు 20 మూరల వెడల్పు 20 మూరల యెత్తుగలది ... 1 రాజు. 6: 16—20.

(2) ఇప్పకఱ్ఱతో బంగారపు రేకులతో జేయబడిన 2 కెరూబులుగలది ... 2 దిన. 3: 10—13.

(3) ముందట ఊదా నీలి యెఱ్ఱని సన్నని నూళ్లతో నేయబడిన తెరగలది... ,, 3: 14.

(8) పనిముట్ల శబ్దములేకుండ గుడి కట్టబడుట ... 1 రాజు. 6: 7.
(9) గుడి యావత్తు బంగారముచే పొదిగింపబడియుండుట ... 1 రాజు. 6: 21—22.
(10) శ్రేష్ఠమైన రత్నములతో నలంకరింపబడియుండుట ... 2 దిన. 3: 6.
(11) గుడిచుట్టు మూడంతస్తులుగల యిండ్లు కట్టబడియుండుట ... 1 రాజు. 6: 5: 6.
(12) గుడి 7 సంవత్సరములలో గట్టబడుట ... ,, 6: 38.
(13) ఆలయప్రతిష్ఠ ...
 (1) ఆలయప్రతిష్ఠకు పెద్దలను యెరూషలేమునకు బిలిపించుట ... ,, 8: 1—3.
 (2) యాజకులు గుడారమందున్న దేవుని పెట్టెను, లేవీయులు పరిశుద్ధమైన వస్తువులను దెచ్చుట ... ,, 8: 3—4.
 (3) పెట్టె తేబడుచుండగా లెక్కలేని గొఱ్ఱెలు పశువులు అర్పింపబడుట ... ,, 8: 5.
 (4) యాజకులు పెట్టెను వాక్యస్థలములో కెరూబులక్రిందనుంచుట ... ,, 8: 6—9.
 (5) యాజకులు స్తుతించుచుండగా గుడి మహిమతో నింపబడుట ... 2 దిన. 5: 11—14.
 (6) సొలొమోను మందిరమును దేవునికి సమర్పించుట ... 1 రాజు. 8: 12—53.
 (7) వేదికముందర నిలువబడి జనుల నాశీర్వదించుట ... ,, 8: 54—61.
 (8) ఎడ్లను గొఱ్ఱెలను బలి యర్పించి గుడిని ప్రతిష్ఠజేయుట ... ,, 8: 62—64.
 (9) జనులు సంతోషముతో తమ యిండ్లకుబోవుట ... ,, 8: 66.
 (10) దేవుడు గిబోనులో సొలొమోనుకు గనబడి గుడి నంగీకరించితిననుట ... ,, 9: 1—9.

## 26. సొలొమోనుయొక్క ఇతరపనులు.

(1) తనకొఱకు నగరు గట్టించుకొనుట ... 1 రాజు. 7: 1.
(2) లెబానోను అరణ్యపు మందిరము గట్టించుట ... ,, 7: 2—8.
(3) తర్షీషునుండి బంగారము వెండి దంతములు కోతులు నెమళ్లు దెప్పించుట ... ,, 10: 22.
(4) ఎస్యోన్గెబెరులో ఓడలను సిద్ధముజేయించుకొనుట ... ,, 9: 26.
(5) ఓఫీరునుండి 420 బంగారపు తలాంతులను ఓడలమీద దెప్పించుకొనుట ... ,, 9: 27—28
(6) ఐగుప్తునుండి గుఱ్ఱములను నారనూళ్లను దెప్పించుకొనుట ... ,, 10: 28—29.

## 27. పాపములు ప్రతిఫలములు.

### (1) పాపములు.

(1) అన్యస్త్రీలను మోహించుట ... 1 రాజు. 11: 1—3.
(2) అన్యస్త్రీల ప్రేరేపణచే విగ్రహములకు మ్రొక్కుట... ... ,, 11: 4—6.
(3) విగ్రహములకు కొండమీద గుళ్లను గట్టించుట ... ,, 11: 7—9.

### (2) ప్రతిఫలములు.

(1) తన కుమారుడు ఒక గోత్రమునే యేలునని తెలిసికొనుట ... ,, 11: 10—13.
(2) యారొబాము 10 గోత్రముల నేలునని తెలిసికొనుట ... ,, 11: 26—40.

## 28. సొలొమోనుయొక్క అంత్యము.

(1) 40 సంవత్సరములు ఇశ్రాయేలీయుల నేలుట ... 1 రాజు. 11: 41—42.
(2) ఈ లోకపు బ్రతుకుయావత్తు మాయయని యొప్పుకొనుట ... ప్రసం. 1: 12—18
(3) చనిపోయి యెరూషలేములో పాతిపెట్టబడుట ... 1 రాజు. 11: 43.

# ఏలీయా చరిత్ర.

6. అధ్యాయము.

## 1. బయలుదేవత, కరువు.

(1) రాజైన అహాబు అన్యురాలగు యెజబెలును పెండ్లియాడుట ........................ 1 రాజు. 16: 28—31.

(2) యెజబెలు ప్రేరేపణచే అహాబు బయలునకు మ్రొక్కుట .................... ,, 16: 31—32.

(3) అహాబు ప్రేరేపణచే ఇశ్రాయేలు బయలును పూజించుట ........................ { ,, 16: 33. ,, 18: 18. }

(4) బయలును పూజించుటచే 3½ సంవత్సరములు కరువు గల్గునని తిష్బీయుడైన ఏలీయా ప్రవచించుట ...... { ,, 17: 1. లూకా. 4: 25. }

## 2. కెరీతు, సారెఫతు.

(1) ఏలీయా కెరీతను ఏటియొద్ద నివసించుట ........................................ 1 రాజు. 17: 2—5.

(2) కాకోలములచే నద్భుతముగా రొట్టెను మాంసమును బొందుట ........................ ,, 17: 6.

(3) ఏరెండిపోయినందున దైవాజ్ఞచొప్పున సారెఫతునకు వెళ్లుట ........................ ,, 17: 7—9.

(4) ఏలీయా అద్భుతముగ విధవచే పోషింపబడుట ........................................

(1) గవినియొద్ద కట్టెలేరు విధవను జూచుట .................................... ,, 17: 10.

(2) నీళ్లను రొట్టెను దెమ్మని విధవతో జెప్పుట .................................... ,, 17: 10—11.

(3) కొంచెము పిండి నూనె కలదని విధవ నిరాశతో బలుకుట ........................ ,, 17: 12.

(4) తనకు రొట్టెల జేసియిచ్చిన కరువులో పిండి తక్కువపడదని ఏలీయా విధవను ధైర్యపరచుట ...... ,, 17: 13—14.

(5) విధవ రొట్టెలిచ్చినందున కరువులో పిండి నూనె తక్కువగాకుండుట ........................ ,, 17: 15—16.

(6) విధవయొక్క కుమారుడు రోగియై చనిపోవుట ........................................ ,, 17: 17.

(7) ఏలీయా ప్రార్థించి అద్భుతముగా పిల్లవాని బ్రతికించుట ........................ ,, 17: 18—23.

(8) ఏలీయా నిజమైన దైవజనుడని విధవ నమ్ముట ........................................ ,, 17: 24.

## 3. బయలును, యెహోవాను పరీక్షించుట.

(1) అహాబు ఏలీయాకొరకు పెక్కుదేశములందు వెదకించుట ........................ 1 రాజు. 18: 10.

(2) అహాబు ఓబద్యాలు పశువులకై మేతవెదకుట ........................................ ,, 18: 3—6.

(3) ఏలీయా దైవాజ్ఞాచొప్పున అహాబుచెంతకు బైలువెడలుట ........................ ,, 18: 1—2.

(4) ఏలీయా ఓబద్యానుగలసి తన రాకను రాజునకు దెలుపుమనుట ........................ ,, 18: 7—11.

(5) ఓబద్యా భయపడి తన భక్తిని ఏలీయాకు దెలుపుట ........................................ ,, 18: 12—14.

(6) రాజునకు గనబడుదునని ఏలీయా వాగ్దానమిచ్చుట ........................................ ,, 18: 15.

(7) అహాబు ఏలీయాయొద్దకు వచ్చి శ్రమకారకుడవని నిందించుట ........................ ,, 18: 16—17.

(8) బయలును సేవించుటచే కరువు గలిగినదని ఏలీయా దెలుపుట ........................ ,, 18: 18.

(9) బయలును యెహోవాను పరీక్షింప ఏలీయా అహాబును కర్మెలుకొండకు రమ్మనుట ........................ ,, 18: 19—20.

(10) ఏలీయా బలులర్పింపవలసిన విధమును దెలుపుట ........................................ ,, 18: 21—25.

(11) బయలుయొక్క 850 మంది పూజారులు వ్యర్థముగా బలినర్పించుట ........................

(1) బయలుయొక్క పూజారులు కర్మెలుమీద వేదికను గట్టుట ........................ ,, 18: 20, 26.

(2) ఎద్దును ఖండించి యజ్ఞవేదికమీద కట్టెలపై బెట్టుట ........................ ,, 18: 23, 26.

(3) అగ్నికై బయలుదేవతను ఆసక్తితో ప్రార్థించుట ........................ ,, 18: 26—29

(4) అగ్నిని రప్పింపలేక 5 విధముల వెక్కిరింపబడుట ... 1 రాజు. 18: 27.
(5) కత్తులతో ప్రొద్దుగ్రుంకువఱకు గాయపఱచుకొనుట ... ,, 18: 28.

(12) ఏలీయా యజ్ఞము జయముగా దహింపబడుట ...
(1) పండ్రెండు రాళ్లతో వేదికను గట్టించి చుట్టు కందకము త్రవ్వించుట ... ,, 18: 30—32.
(2) ఎద్దును ఖండించి యజ్ఞవేదికమీద కఱ్ఱలపై బెట్టించుట ... ,, 18: 33.
(3) కందకము నిండి పాఱునట్లు వేదికపై (3×4) 12 తొట్ల నీళ్లు పోయించుట ... ,, 18: 33—35.
(4) అగ్నికై సాయంకాలమందు యెహోవాను వేడుట ... ,, 18: 36—37.
(5) యజ్ఞమును కఱ్ఱలను రాళ్లను బూడిదెను దహించి అగ్ని నీళ్ల నార్పుట ... ,, 18: 38.
(6) ప్రజలు యెహోవాయే దేవుడని యొప్పుకొని కేకలు వేయుట ... ,, 18: 39.
(7) బయలుయొక్క 850 మంది పూజారులు కీషోనునదియొద్ద జంపబడుట ... ,, 18: 40.

## 4. ఏలీయా ప్రార్థించి వర్షము రప్పించుట.

(1) విస్తార వర్షధ్వని యున్నదని అహాబునకు దెలుపుట ... 1 రాజు. 18: 41.
(2) కర్మెలు చివర వర్షమునకై 7 మాఱులు ప్రార్థించుట ... ,, 18: 42.
(3) ఆఱు మాఱులు సేవకుని బంపి మబ్బులేదని తెలిసికొనుట ... ,, 18: 43.
(4) చేతివలె మబ్బు సముద్రముపైనున్నదని యేడవమాఱు దెలిసికొనుట ... ,, 18: 44.
(5) వర్షము వచ్చునని దెలిసికొని అహాబు రథమెక్కిపోవుట ... ,, 18: 44—45.
(6) రథముముందు ఏలీయా 16 మైళ్లవఱకు పఱుగెత్తి ఇజ్రెయేలు జేరుట ... ,, 18: 46.

## 5. హోరేబునకు పాఱిపోయి చూచిన దర్శనములు.

(1) బయలుయొక్క పూజారులను జంపినందున యెజెబెలు ఏలీయాను జంప యత్నించుట ... 1 రాజు. 19: 1—2.
(2) ఏలీయా తన సేవకునితో బెయేర్షెబాకు పాఱిపోవుట ... ,, 19: 3.
(3) ఏలీయా రోతెముచెట్టుక్రింద ప్రాణవిరక్తుడై యొంటరిగా నిద్రించుట ... ,, 19: 3—5.
(4) దూతవలన రెండుమాఱులు రొట్టెను నీళ్లను బొందుట ... ,, 19: 5—7.
(5) భోజనబలముచే 40 దినములు నడిచి హోరేబు జేరుట ... ,, 19: 8.
(6) హోరేబుమీద బొందిన దర్శనములు ...
(1) నీవిక్కడేమి జేయుచున్నావని దేవుడు ఏలీయానడుగుట ... ,, 19: 9.
(2) ప్రాణభీతిచే నేనిక్కడ దాగితినని ఏలీయా చెప్పుట ... ,, 19: 10.
(3) మహా బలముగలవాయువులో దేవుని జూడకుండుట ... ,, 19: 11.
(4) భూకంపములో దేవుడు కనబడకుండుట ... ,, 19: 11.
(5) అగ్నియందు దేవుడు కనబడకుండుట ... ,, 19: 12.
(6) సన్నని శబ్దమును విని ముఖము మూసికొని గుహవాకిట నిలుచుట ... ,, 19: 12—13.
(7) హజాయేలు యెహూ ఎలీషాలను అభిషేకించుట కాజ్ఞనొందుట ... ,, 19: 14—17
(8) బయలుకు మ్రొక్కని 7 వేలమంది యున్నారని తెలిసికొనుట ... ,, 19: 18.
(7) కొండ దిగి షాపాతు కుమారుడైన ఎలీషామీద తన దుప్పటిని వేయుట ... ,, 19: 19.
(8) ఎలీషా విందుజేసి తన యింట సెలవొంది ఏలీయాను వెంబడించుట ... ,, 19: 20—21.

## 6. నాబోతును జంపిన అహాబును శపించుట.

(1) అహాబు కూరతోట నిమిత్తము నాబోతు ద్రాక్షతోటనడుగుట ... 1 రాజు. 21: 1—2.
(2) నాబోతు తండ్రుల స్వాస్థ్యముగుతోట నియ్యలేననుట ... ,, 21: 3.
(3) దుఃఖముతో పండుకొనిన అహాబును అతని భార్య యోదార్చి భోజనముపెట్టుట ... ,, 21: 4—7.

(4) నాబోతును జంప యెజబేలు రాజుపేర షోమ్రోను పెద్దలకాజ్ఞాపించుట .................. 1 రాజు. 21: 8-10.
(5) షోమ్రోను పెద్దలు నాబోతును జంపించుట ..............................
  (1) షోమ్రోను పెద్దలు ఆజ్ఞచొప్పున ఉపవాసము చాటించుట .................... ,, 21: 11—12.
  (2) నాబోతును ఉన్నతస్థలమందు గూర్చుండబెట్టుట.......................... ,, 21: 12.
  (3) రాజును దేవుని దూషించినటుల ఇద్దఱు దుర్మార్గులచే నేరము మోపించుట.......... ,, 21: 13.
  (4) ఊరిబయట నాబోతును రాళ్లతో గొట్టి చంపించుట ........................ ,, 21: 13.
  (5) నాబోతు చచ్చెనని రాణికి వార్తబంపుట ............................ ,, 21: 14.
(6) నాబోతు చావును విని అహాబుతోటను స్వాధీనపఱచుకొనబోవుట .................. ,, 21: 14—16.
(7) అహాబును శపింప దేవుడు ఏలీయాను తోటకు బంపుట ........................ ,, 21: 17—19.
(8) ఏలీయా అహాబునకిచ్చినశాపములు ....................................
  (1) అహాబురక్తమును కుక్కలు నాకును ................................ ,, 21: 19—22.
  (2) యెజబెలు కుక్కలవలన తినబడును ................................ ,, 21: 23, 25.
  (3) అహాబుసంతానము కుక్కలచేతను పక్షులచేతను తినబడును.................. ,, 21: 24, 26.
(9) ఏలీయా శాపముల నెఱవేర్పు ........................................
  (1) అహాబు పశ్చాత్తాపపడుటచే గొంతకాలము శాపము నిలుచుట .................. ,, 21: 27—29.
  (2) ఆరాముిరాజుతో జేసిన యుద్ధమున అహాబు గాయముబొంది చనిపోవుట.............. ,, 22: 30—37.
  (3) రథముమీదపడిన అహాబురక్తమును కుక్కలు నాకుట ........................ ,, 22: 38.
  (4) యెహూయొక్క యాజ్ఞప్రకారము ఇద్దఱు షండులు యెజబెలును కిటికీనుండి పడద్రోయుట ... 2 రాజు. 9: 30—33.
  (5) ఇజ్రెయేలులో యెజబెలు కుక్కలచే దినబడుట .......................... ,, 9: 34—37.
  (6) యెహూ షోమ్రోనుయొక్క పెద్దలచేత అహాబు 70 మంది కుమారులను జంపించుట .......... ,, 10: 1—7.
  (7) 70 మంది తలలు గవినిబయిట 2 కుప్పలుగా వేయించబడుట .................... ,, 10: 8—11.

## 7. అహజ్యామరణమును దెలుపుట.

(1) అహజ్యా రోగియై ఎక్రోనులోని బయల్జెబూబు నడుగ బంపుట........................ 2 రాజు. 1: 1—2.
(2) ఏలీయా రాయభారుల నెదుర్కొని అహజ్యా స్వస్థతపొందడనుట .................. ,, 1: 3—4.
(3) రాయభారులు ఏలీయామాటలను అహజ్యాకు దెలుపుట ........................ ,, 1: 5—8.
(4) అహజ్యా ఏలీయాను పిలిపించుట......................................
  (1) మొదట బంపబడిన 50 మంది తమ యధిపతితో కాల్చబడుట .................... ,, 1: 9—10.
  (2) రెండవమాఱు పంపబడిన 50 మంది తమ యధికారితో కాల్చివేయబడుట.............. ,, 1: 11—12.
  (3) మూడవమాఱు 50 మందితో వచ్చిన అధిపతి వినయముతో ఏలీయాను వేడుకొనుట.......... ,, 1: 13—14.
  (4) ఏలీయా దేవునిచే ధైర్యపఱుపబడి అధిపతితో వెళ్లుట.......................... ,, 1: 15—16.
  (5) ఏలీయాయొక్క మాటచొప్పున అహజ్యా మరణమగుట ........................ ,, 1: 17.

## 8. మోక్షారోహణము.

(1) గిల్గాలు బేతేలు యెరిఖోలందు విడువక ఎలీషా ఏలీయాను వెంబడించుట.................. 2 రాజు. 2: 1—6.
(2) ఏలీయా తన దుప్పటితో యొర్దానునది పాయలుచేసి యెలీషాతో దాటుట .................. ,, 2: 7—8.
(3) ఏలీయా ఎలీషాను కావలసినదాని నడుగుమనుట ............................ ,, 2: 9.
(4) ఎలీషా ఏలీయాయొక్క ఆత్మలో రెండంతలు పొందగోరుట.......................... ,, 2: 9.
(5) ఏలీయా యగ్నిరథముమీద సుడిగాలిలో ఆకాశమున కెక్కిపోవుట.................... ,, 2: 11.
(6) ఏలీయా పోవుచుండగ ఎలీషా దీవెనకై తేఱిచూచుట.......................... ,, 2: 10, 12.
(7) ఏలీయామీదనుండి పడిన దుప్పటిని ఎలీషా తీసికొనుట .......................... ,, 2: 13.
(8) ఏలీయా హెర్మోనుకొండమీద క్రీస్తుతో ఆయన చావునుగూర్చి మాటలాడుట.................. లూకా. 9: 30—31.

# ఎలీషా చరిత్ర.

## 1. ఎలీషా అభిషేకింపబడుట.

(1) ఎలీషా నభిషేకించుటకు ఏలీయా హోరేబుమీద ఆజ్ఞపొందుట. .................... 1 రాజు. 19: 8, 16.
(2) ఆబేల్మెహోలాలో ఎలీషా 12 అరకలతో పొలము దున్నుట. .................... ,, 19: 19.
(3) ఏలీయా పొలమునకు వచ్చి దుప్పటివేసి ఎలీషా నేర్పఱచుకొనుట .................... ,, 19: 19.
(4) ఎలీషా కాడియెడ్లను నాగటికఱ్ఱలతో వండి జనులకు విందుచేయుట.................... ,, 19: 21.
(5) తండ్రియైన షాషాతునొద్ద సెలవుపుచ్చుకొని ఎలీషా ఏలీయాను వెంబడించుట.................... ,, 19: 19—21.

## 2. ఏలీయాయొక్క చివరి దీవెన బొందుట.

(1) గిల్గాలు బేతేలు యెరిఖోలలో ఏలీయాను విడువక వెంబడించుట .................... 2 రాజు. 2: 1—6.
(2) ఏలీయాచే భాగింపబడిన యొర్దానును దాటుట.................... ,, 2: 7—8.
(3) ఏలీయాయొక్క ఆత్మలో రెండంతలు పొందగోరుట .................... ,, 2: 9—10.
(4) ఏలీయా అగ్నిరథముమీద ఆకాశమున కెక్కిపోవుట.................... ,, 2: 11.
(5) ఎలీషా దీవెనకై పైకి తేరిచూచుచు దుప్పటిని బొందుట .................... ,, 2: 12—13.
(6) పొందిన దుప్పటితో యొర్దానునదిని పాయలుచేసి దాటుట .................... ,, 2: 14.
(7) ఎలీషాను ప్రవక్తగానెంచి ప్రవక్తలయొక్క పుత్రులు మర్యాదజేయుట .................... ,, 2: 15.
(8) ప్రవక్తల పుత్రుల మనవిచొప్పున ఏలీయాను వెతుకుటకు వారికి సెలవిచ్చుట .................... ,, 2: 16—17.
(9) వెదుకబోయిన 50 మంది మూడు దినములు వెదకి ఏలీయాను కనుగొనక వచ్చుట .................... ,, 2: 17—18.

## 3. ఎలీషా చేసిన అద్భుతములు.

### (1) ఎరిఖోలో నీళ్లు బాగుచేయుట.

(1) ఎరిఖోవారు తమ నీళ్లు మంచివికావని మొఱబెట్టుట .................... 2 రాజు. 2: 19.
(2) ఎలీషా క్రొత్తపాత్రలో ఉప్పును దెమ్మనుట .................... ,, 2: 20.
(3) ఊటలయందుప్పువేసి మంచినీళ్లు చేయుట .................... ,, 2: 21—22.

### (2) పిల్లలను శిక్షించుట.

(1) బేతేలునకు బోవుచుండగా పిల్లలచే వెక్కిరింపబడుట .................... 2 రాజు. 2: 23.
(2) వెక్కిరించిన 42 పిల్లలను దేవుని పేర శపించుట .................... ,, 2: 24.
(3) రెండు ఆడ యెలుగుగొడ్లు వచ్చి చిన్నవారిని జంపుట.................... ,, 2: 24.

### (3) నూనెను వృద్ధిజేయుట.

(1) ప్రవక్తలయొక్క పుత్రులలో నొకడు బాకిపడి చనిపోవుట .................... 2 రాజు. 4: 1.
(2) అప్పిచ్చినవాడు పిల్లలిద్దఱిని దాసులుగా బట్టుకొని పోవుదుననుట .................... ,, 4: 1.
(3) సహాయముకొఱకు విధవ ఎలీషాను బతిమాలుట.................... ,, 4: 1
(4) ఎరువుగా దేబడిన పాత్రలు అద్భుతముగా నూనెతో నింపబడుట .................... ,, 4: 2—6.
(5) విధవ నూనెనమ్మి అప్పుదీర్చి పిల్లలను బోషించుకొనుట .................... ,, 4: 7.

### (4) ఘనురాలి కుమారుని బ్రతికించుట.

(1) షూనేములో ఎలీషా ఘనురాలియింటిలో బసచేయుట ........ 2 రాజు. 4: 8.
(2) ఘనురాలు ఎలీషాకొఱకు గదిని గట్టి సిద్ధపఱుచుట ........ ,, 4: 9—10.
(3) ఎలీషాయొక్క దీవెనచొప్పున ఘనురాలు కుమారుని గనుట ........ ,, 4: 11—17.
(4) చిన్నవాడొకనాడు పొలములోనున్న తండ్రియొద్దకు బోవుట ........ ,, 4: 18.
(5) అకస్మాత్తుగా జబ్బుపడినందున పిల్లవాడు తల్లియొద్దకు బంపబడుట ........ ,, 4: 18—20.
(6) తల్లి తొడమీద చనిపోయి పిల్లవాడు ఎలీషాగదిలో పరుండబెట్టబడుట ........ ,, 4: 20—21.
(7) తల్లి ఎలీషాను పిలుచుటకు గాడిద నెక్కి కర్మెలుకొండకు బోవుట ........ ,, 4: 22—26.
(8) తల్లి తన కుమారునిగూర్చి ఎలీషాతో మొఱబెట్టుట ........ ,, 4: 27—28.
(9) ముఖముమీద కఱ్ఱబెట్టి పిల్లవాని లేపుటకు గేహజీ పంపబడుట ........ ,, 4· 29.
(10) మనవిచొప్పున ఎలీషా ఘనురాలివెంట ఆమె యింటికిబోవుట ........ ,, 4: 30, 32.
(11) గేహజీ కఱ్ఱతో పిల్లవాని బ్రతికించలేదని తెలిసికొనుట ........ ,, 4: 31.
(12) ఎలీషా ప్రార్థించి పై బండుకొనుటచే పిల్లవానికి కాకబుట్టుట ........ ,, 4: 33—34.
(13) ఎలీషా తిరిగి పండుకొనుటచే పిల్లవాడు 7 మాఱులు తుమ్మి బ్రదుకుట ........ ,, 4: 35—37.

### (5) విషముగల కూరను బాగుచేయుట.

(1) ఎలీషా కరువులో గిల్గాలునకు వచ్చుట ........ 2 రాజు. 4: 38.
(2) ప్రవక్తలయొక్క పుత్రులకొఱకు గేహజీని కూర వండుమనుట ........ ,, 4: 38.
(3) విషముగల అడవి ద్రాక్షతీగెలు కూరతో వండబడుట ........ ,, 4: 39.
(4) ప్రవక్తలయొక్క పుత్రులు తినుచుండగా కూరలో విషమున్నదని తెలిసికొనుట ........ ,, 4: 40.
(5) ప్రవక్తలయొక్క పుత్రులు చనిపోదుమని భయపడి ఎలీషాకు మొఱబెట్టుట ........ ,, 4: 41.
(6) ఎలీషా పిండివేసి కూరను బాగుచేయుట ........ ,, 4: 41.

### (6) ఇరువది రొట్టెలచే 100 మందిని తృప్తిపఱుచుట.

(1) బయల్షాలిషానుండి 20 రొట్టెలు గోధుమలు ఎలీషా కానుకగాబొందుట ........ 2 రాజు. 4: 42.
(2) రొట్టెలు 100 మందికి పెట్టుటకు గేహజీ సందేహించుట ........ ,, 4: 43.
(3) నూరు మంది తిని మిగుల్చునట్లు ఎలీషా వృద్ధిచేయుట ........ ,, 4: 44.

### (7) నయమాను కుష్ఠువును బాగుచేయుట.

(1) బెన్హదదుయొక్క సైన్యాధిపతియైన నయమాను కుష్ఠరోగియగుట ........ 2 రాజు. 5: 1.
(2) నయమానుయొక్క భార్యయొద్దనున్న యూదురాలు ఎలీషాయొక్క శక్తిని దెలుపుట ........ ,, 5: 2—3.
(3) అరామురాజైన బెన్హదదు నయమానునుగూర్చి ఇశ్రాయేలీయుల రాజునకు జాబు బంపుట ........ ,, 5: 4—6.
(4) ఇశ్రాయేలురాజైన యెహోరాామునకు నయమాను జాబునిచ్చుట ........ ,, 5: 5—6.
(5) యెహోరాము అనుమానపడి కుష్ఠును బాగుచేయలేనని భయపడుట ........ ,, 5: 7.
(6) ఎలీషా విని నయమానును తనయొద్దకు బంపుమని రాజునకు వార్తబంపుట ........ ,, 5: 8.
(7) నయమాను వచ్చినప్పుడు ఎలీషా యింటిద్వారము ముందట నిలిచియుండుట ........ ,, 5: 9.
(8) యొర్దానులో 7 మారులు మునుగుమని తాను కనబడకుండ గేహజీతో జెప్పించుట ........ ,, 5: 10.
(9) నయమాను నమ్మక కోపముతో తన యింటికి బైలుదేరుట ........ ,, 5: 11—12.
(10) నయమాను తన సేవకునిమాట విని యొర్దానులో 7 మారులు మునిగి బాగగుట ........ ,, 5: 13—14.
(11) నయమానిచ్చు బహుమానములు ఎలీషా అంగీకరింపకపోవుట ........ ,, 5: 15—16.
(12) ఇశ్రాయేలుయొక్క దేవునికి వేదిక గట్టుటకు నయమాను దోతానునుండి మన్ను దీసికొనిపోవుట ........ ,, 5: 17.
(13) నయమాను రాజుతో రిమ్మోను గుడిలో నమస్కరించుటనుగూర్చి క్షమాపణగోరుట ........ ,, 5: 18.
(14) ఎలీషా నయమాను నాశీర్వదించి పంపుట ........ ,, 5: 19.

(8) గేహాజికి కుష్ఠువును గలిగించుట.

(1) గేహాజి మోసముతో బహుమానము పొందబోవుట ........ 2 రాజు. 5: 20—21.
(2) రథము దిగి నయమాను గేహాజి నెదుర్కొనుట ........ „ 5: 21.
(3) అబద్ధమాడి 2 వెండి తలాంతులను (6,000 రూ.) 2 దుస్తులను బొంది దాచిపెట్టుట ........ „ 5: 22—24.
(4) ఎలీషా అబద్ధమాడిన గేహాజిని శపించి కుష్ఠురోగింజేయుట........ „ 5: 25—27.

(9) పోగొట్టుకొనిన గొడ్డలిని దొరుకునట్లు చేయుట.

(1) ఇలు కట్టుకొనుటకు ప్రవక్తలయొక్క పుత్రులు ఎలీషాయొద్ద సెలవుబొందుట ........ 2 రాజు. 6: 1—2.
(2) ప్రవక్తలయొక్క పుత్రులు ఎలీషాను వెంటబెట్టుకొని దూలముల నఱుకబోవుట ........ „ 6: 3—4.
(3) చెట్టును నఱుకుచున్న యొకని గొడ్డలి యోర్దానునదిలో బడుట ........ „ 6: 5.
(4) గొడ్డలి యెరువుగా దేబడినందున పోగొట్టుకొనినవాడు ఎలీషాకు మొఱబెట్టుట ........ „ 6: 5.
(5) ఎలీషా పడినస్థలమున కఱ్ఱవేయగా గొడ్డలి తేలుట ........ „ 6: 6—7.

(10) అరాము సైన్యమును బట్టుకొనుట.

(1) బెన్హద్దు యెహోరాముమీదికి యుద్ధమునకు వచ్చుట ........ 2 రాజు. 6: 8.
(2) ఎలీషాచే బోధింపబడి యెహోరాము తన సైన్యముతో తప్పించుకొనుట ........ „ 6: 9—10.
(3) బెన్హద్దు తన యేర్పాటులు యెహోరామునకు ప్రవక్తచే దెలుపబడెనని వినుట ........ „ 6: 11—12.
(4) బెన్హద్దు ఎలీషాకొఱకు వెదకించి దోతానులో నున్నాడని తెలిసికొనుట ........ „ 6: 13.
(5) ఎలీషాను బట్టుకొనుటకు బెన్హద్దు గుఱ్ఱములను రథములను సైన్యమును బంపుట ........ „ 6: 14.
(6) గేహజి కొండచుట్టునున్న శత్రువులను జూచి భయపడుట ........ „ 6: 15, 17.
(7) ఎలీషా ధైర్యపఱిచి గేహజికి చూపు దయచేయుమని దేవుని ప్రార్థించుట ........ „ 6: 16—17.
(8) గేహజి అగ్నిరథములను గుఱ్ఱములను జూచి ధైర్యపడుట ........ „ 6: 17.
(9) ఎలీషా అరామీయులకు గుడ్డితనము గలిగించి షోమ్రోనునకు దీసికొనిపోవుట ........ „ 6: 18—19.
(10) ఎలీషా ప్రార్థించి షోమ్రోనులో శత్రువులకు తిరిగి చూపు గలుగజేయుట ........ „ 6: 20.
(11) శత్రువులను జంప యెహోరాము ఎలీషాను సెలవడుగుట ........ „ 6: 21.
(12) ఎలీషా సెలవీయక శత్రువులకు భోజనముపెట్టించి పంపుట ........ „ 6: 22—23.

## 4. షోమ్రోను ముట్టడి, కరువు.

(1) బెన్హద్దు ముట్టడించుటచే షోమ్రోనులో గొప్ప కరువుగలుగుట ........ 2 రాజు. 6: 24—25.
(2) కఱవులో గాడిదెతల 80 వెండిబిళ్లలకు (80 షెకెలులు=160 రూ.) అమ్మబడుట ........ „ 6: 25.
(3) పావు కవ (6 కవలు=1 శేరు) పావురిపురెట్ట 5 షెకెలుల కమ్మబడుట ........ „ 6: 25.
(4) ఇద్దఱు స్త్రీలు తమ పిల్లలను జంపి తినుటకు నిశ్చయించుకొనుట ........ „ 6: 26—29.
(5) దేశమును రక్షింపనందున ఎలీషాను రాజు చంప యత్నించుట ........ „ 6: 30—32.
(6) తనను జంపవచ్చినవాడు రాకుండునటుల ఎలీషా తలుపులు మూయించుట ........ „ 6: 32—33.
(7) కఱవుబాధనుండి షోమ్రోను రక్షింపబడునని ఎలీషా ప్రవచించుట ........ „ 7: 1.
(8) షోమ్రోను రక్షణ ప్రవచనము ........
    (1) మఱునాడు షెకెలునకు ఏషా పిండియు, షెకెలునకు 2 ఏషాల గోధుమలును అమ్మబడుననుట ........ 2 రాజు. 7: 1.
    (2) ఎలీషా ప్రవచించి వెక్కిరింపబడుట ........ „ 7: 2.
    (3) వెక్కిరించిన యధిపతి మఱునాడు చచ్చునట్లు శపించుట ........ „ 7: 2.
(9) ప్రవచనముల నెరవేర్పు ........
    (1) ముట్టడించిన అరామీయులు రాత్రిలో మోసముగా సైన్యముల ధ్వని వినుట ........ 2 రాజు. 7: 6.
    (2) ఇశ్రాయేలువారికి సహాయసైన్యములు వచ్చుచున్నవని అరామీయులు సమస్తము విడిచి పాఱిపోవుట „ 7: 6—7.

(3) నలుగురు కుష్ఠరోగులు అరామీయుల డేరాలనుండి 2 మారులు సొమ్ము దోచుకొని దాచిపెట్టుట ... 2 రాజు. 7: 3—8.
(4) నలుగురు కుష్ఠరోగులు అరామీయులు పాఱిపోయిరని షోమ్రోను ద్వారపాలకునితో జెప్పుట ... ,, 7: 9—10.
(5) అరామీయులు పారిపోయిరని ద్వారపాలకులు రాజునకు దెలుపుట ........ ,, 7: 11.
(6) అరామీయులు మోసముగా పొంచియున్నారని రాజు భయపడుట ........ ,, 7: 12.
(7) నిజము దెలిసికొనుటకు రెండు రథములు యొర్దానువఱకు బంపబడుట ........ ,, 7: 13—14.
(8) అరామీయులు సొమ్మునువిడిచి పాఱిపోయిరని రాజు దెలిసికొనుట ........ ,, 7: 15.
(9) షోమ్రోనువారు అరామీయులసొమ్ము దోచుకొనుట ........ ,, 7: 16.
(10) ఎలీషా ప్రవచనప్రకారము ధాన్యము పిండియు అమ్మబడుట ........ , 7: 16, 18.
(11) వెక్కిరించిన యధిపతి పురద్వారమందు త్రొక్కబడి చనిపోవుట ........ ,, 7:17,19–20.

## 5. యెహూ నభిషేకింపజేయుట.

(1) యెహూను ఇశ్రాయేలురాజుగా నభిషేకింప ఏలీయా యాజ్ఞబొందుట ........ 1 రాజు. 19: 16.
(2) యెహూ నభిషేకించుటకు ఎలీషా యొకని రామోత్గిలాదునకు బంపుట ........ 2 రాజు. 9: 1—3.
(3) యెహూ సమూహాధిపతులతో గూర్చుండియుండుట ........ ,, 9: 5.
(4) పంపబడినవాడు యెహూను రహస్యముగా గదిలోకి బిలుచుకొనిపోవుట ........ ,, 9: 4—5.
(5) ఎలీషా యిచ్చిన తైలముతో యెహూను రాజుగా నభిషేకించుట ........ ,, 9: 6.
(6) అహాబుయొక్క కుటుంబమును నాశనముచేయుమని దైవాజ్ఞను దెలిపి పాఱిపోవుట ........ ,, 9: 7—10.
(7) యెహూయొద్దకు వచ్చినవానిగూర్చి సమూహాధిపతులడుగుట ........ ,, 9: 11.
(8) ఇశ్రాయేలురాజుగా నభిషేకింపబడితినని యెహూ సమూహాధిపతులకు దెలుపుట ........ ,, 9: 11—12.
(9) సమూహాధిపతులు మెట్లపైన రాజు కాళ్లక్రిందను బట్టలుపరచి బాకాలూదించి యెహూరాజని చాటించుట. ,, 9: 13.
(10) యెహూ ఏలీయాప్రవచనమును నెఱవేర్చుట ........
  (1) ఇద్దఱు షండులచే యెజెబెలును క్రింద బడద్రోయించుట ........ 2 రాజు. 9: 30—33.
  (2) ఇజ్రెయేలులో యెజెబెలు కుక్కలచే దినబడుట ........ ,, 9: 34—37.
  (3) యెహూ షోమ్రోను పెద్దలచే 70 మంది కుమారుల జంపించుట ........ ,, 10: 1—7.
  (4) 70 మంది తలలు బైట రెండు కుప్పలుగా వేయించుట ........ ,, 10: 8—11.

## 6. ఎలీషాయొక్క అంత్యము.

(1) ఎలీషా మరణహేతువగు రోగియగుట ........ 2 రాజు. 13: 14.
(2) రాజైన యోయాషు ఎలీషాను దర్శించి దుఃఖించుట ........ ,, 13: 14.
(3) ఎలీషా రాజును గవాక్షముగుండ బాణమువేయుమనుట ........ ,, 13: 15—16.
(4) వేయబడిన బాణము అరామీయులనుండి కలుగు రక్షణకు గుర్తని ఎలీషా చెప్పుట ........ ,, 13: 17.
(5) బాణముతో నేలను గొట్టుమని ఎలీషా రాజుతో జెప్పుట ........ ,, 13: 18.
(6) రాజైన యోయాషు ముమ్మారు బాణముతో నేలనుగొట్టుట ........ ,, 13: 18.
(7) అరామీయులను ముమ్మారు గెలిచెదవని ఎలీషా రాజునకు దెలుపుట ........ ,, 13: 19.
(8) ఎలీషా చనిపోయి పాతిపెట్టబడుట ........ ,, 13: 20.
(9) ఎలీషాయొక్క శల్యములు తాకి చనిపోయినవాడొకడు బ్రదుకుట ........ ,, 13: 21.

# యోనా చరిత్ర.

## 1. యోనా, గాతుహెఫెరు, నీనెవే, యొప్పే, తర్షీషు.

(1) యోనా.

(1) జెబూలోను గోత్రికుడును గాతుహెఫెరు గ్రామస్థుడునగు అమిత్తయి కుమారుడు ..... 2 రాజు. 14: 25. / యెహో. 19: 13, 16.

(2) రెండవ యరొబాము కాలమందున్న ప్రవక్త ..... 2 రాజు. 14: 23—25.

(2) నీనెవే.

(1) నిమ్రోదువలన గట్టబడెను ..... ఆది. 10: 11.

(2) హిద్దెకెలనది దరినున్నది ..... నహూ. 2: 6, 8.

(3) అష్షూరుదేశపు పురాతన రాజధాని ..... యెష. 37: 37.

(4) 150 అడుగుల యెత్తు 30 అడుగుల వెడల్పుగల కోటగోడలు గలది ..... నహూ. 3: 12.

(5) ఆరు లక్షల జనసంఖ్య (120 వేల పిల్లలు) గలది ..... యోనా. 4: 11.

(6) చుట్టు తిరుగుటకు 3 దినములు పట్టును ..... ,, 3: 3.

(7) విగ్రహారాధనగలది ..... నహూ. 1: 14.

(3) యొప్పే యెరూషలేముయొక్క రేవుపట్టణము ..... 2 దిన. 2: 16.

(4) తర్షీషు .....

(1) స్పెయినులో దక్షిణతీరమందున్నది .....

(2) బంగారు, వెండి, ఇనుము, సీసము, తగరము, దంతములు, కోతులు, నెమళ్లు ఊదా నీలిరంగులబట్టలు మొదలగువానికి ప్రసిద్ధము ..... 1 రాజు. 10: 22. / యెహె. 27: 12. / యిర్మీయా. 10: 9.

(5) నీనెవేయొక్క శిక్షను దెలుపుటకు యోనా ఆజ్ఞపొందుట ..... యోనా. 1: 1—2.

(6) యోనా తార్షీషునకు పారిపోవుటకు కారణములు .....

(1) నీనెవేనుగూర్చి భయపడి తార్షీషుకు పోయి ధనము సంపాదింపగోరుట ..... యోనా. 1: 3.

(2) దేవుడు నీనెవేను క్షమించును గనుక తనపేరు చెడుననుకొనుట ..... ,, 4: 2.

(7) ఆజ్ఞమీరి యోనా యొప్పేకు వెళ్లుట ..... ,, 1: 3.

(8) యోనా యొప్పేలో తర్షీషునకు బోవు నోడ నెక్కుట ..... ,, 1: 3.

## 2. ఓడప్రయాణము.

(1) దేవుడు యోనానిమిత్తము గొప్పగాలిని బంపుట ..... యోనా. 1: 4.

(2) నావికులు తమ రక్షణకై చేసిన ప్రయత్నములు .....

(1) ప్రతివాడును తన తన దేవుని ప్రార్థించుట ..... ,, 1: 5.

(2) ఓడ చులకనజేయుటకు సరకులు పారవేయుట ..... ,, 1: 5.

(3) నిద్రించుచున్న యోనాను లేపి నీ దేవుని ప్రార్థించుమని పలుకుట ..... ,, 1: 6.

(4) గాలివానవచ్చిన హేతువు దెలిసికొనుటకు చీట్లువేయగా యోనా పట్టుబడుట ..... ,, 1: 7.

(5) గాలివాన నిమ్మళించుమార్గమునుగూర్చి యోనా నడుగుట ..... ,, 1: 8—12.

(6) ఓడను దరికి దెచ్చుటకు తెడ్లు బహు బలముగా వేయుట ..... ,, 1: 13.

(7) క్షమాపణకొఱకు ప్రార్థించి యోనాను సముద్రములో పడవేయుట ..... ,, 1: 14—15.

## 4. హామానుయొక్క కుట్ర, ఎస్తేరుయొక్క రక్షణోపాయము.

(1) హామాను అగగువంశస్థుడైన హమ్మెదాతుయొక్క కుమారుడు ........ { ఎస్తేరు. 3: 1. / 1సమూ. 15: 8. }
(2) రాజు హామానుకు గొప్ప యుద్యోగమిచ్చి ఘనపఱుచుట ........ ఎస్తేరు 3: 1.
(3) హామాను రాజసేవకులందరిచే ఘనపఱుపబడుట ........ ,, 3: 2.
(4) హామాను తనకు నమస్కరించని మొర్దెకైమీద కోపపడుట ........ ,, 3: 2—5.
(5) హామాను యూదులను జంపుటకు చీట్లువేసి తగిన దినమును గనుగొనుటకు యత్నించుట ........ ,, 3: 6—7.
(6) యూదులు రాజాజ్ఞకు లోబడని జనులని హామానురాజునకు దెలుపుట ........ ,, 3: 8.
(7) హామాను యూదులను జంపుటకు 10,000 తలాంతుల వెండిని, రాజు చేతియుంగరమును, పొందుట ... ,, 3: 9—11.
(8) 12-వ నెల 13-వ దినమున యూదులు చంపబడవలెనను రాజాజ్ఞను హామాను ప్రచురముచేయించుట ...... ,, 3: 12—15.
(9) రాజాజ్ఞను విని యూదులు గోనెలు కట్టుకొని బూడిదెలో కూర్చుండి దుఃఖించుట ........ ,, 4: 1—3.
(10) ఎస్తేరు పంపినవస్తువులు మొర్దెకై తీసికొనకుండుట ........ ,, 4: 4.
(11) రాజు యూదులను జంప సెలవిచ్చెనని మొర్దెకై ఎస్తేరునకు దెలుపుట ........ ,, 4: 5—8.
(12) ఎస్తేరు రాజసన్నిధికి సెలవులేకపోవుటకు భయపడుట ........ ,, 4: 10—11.
(13) రాజసన్నిధికి పోవునట్లు మొర్దెకై మరల ఎస్తేరును ప్రేరేపించుట ........ ,, 4: 12—14.
(14) ఎస్తేరు తన ఏర్పాటుచొప్పున షూషనులోని యూదులతో 3 దినములు ఉపవాసముచేయుట ...... ,, 4: 15—17.
(15) మూడవదినమందు ఎస్తేరు రాజసన్నిధికి సెలవులేకుండ బోయి చేర్చుకొనబడుట ........ ,, 5: 1—2.
(16) హామానుతో విందునకు రమ్మని ఎస్తేరురాజును మనవిచేయుట ........ ,, 5: 3—4.
(17) రాజు హామానుతో విందునకు వచ్చుట ........ ,, 5: 5.
(18) మరునాడు విందునకు హామానుతో రమ్మని ఎస్తేరు రాజును వేడుట ........ ,, 5: 6—8.
(19) రాజు హామానుతో విందునకు వచ్చుటకు సమ్మతించుట ........ ,, 5: 12.

## 5. హామానుయొక్క విరోధము, మొర్దెకైయొక్క ఘనము.

(1) మొర్దెకై కుట్రదెలిపి బహుమానము బొందక ద్వారముదగ్గర గూర్చుండుట ........ { ఎస్తేరు. 2: 21—23. / ,, 5: 9. }
(2) హామాను గర్వముతో రాణియొక్క విందునుండి బయిటికి వచ్చుట ........ ,, 5: 9.
(3) మొర్దెకై నమస్కరించనందున హామాను కోపముతో నింటికిపోవుట ........ ,, 5: 9.
(4) హామాను తన ఘనమును మొర్దెకైవలని అవమానము స్నేహితులకు భార్యకు తెలుపుట ........ ,, 5: 10—12.
(5) స్నేహితులయొక్క ఆలోచనచొప్పున మొర్దెకైకొఱకు హామాను 50 మూరల యురికొయ్య జేయుట ... ,, 5: 13—14.
(6) రాజునకు రాత్రిలో నిద్రపట్టనందున దినవృత్తాంతగ్రంథము చదివించుకొనుట ........ ,, 6: 1.
(7) కుట్రదెలిపిన మొర్దెకై బహుమానమొందనటుల రాజు కనుగొనుట ........ ,, 6: 2—3.
(8) మొర్దెకైని ఉరివేయించుటకు హామాను రాజును సెలవడుగవచ్చుట ........ ,, 6: 4.
(9) రాజు తాను ఘనపఱచగోరినవానికేమి జేయవలెనని హామానును లోపలికి రప్పించి యడుగుట ...... ,, 6: 5—6.
(10) హామాను మాటచొప్పున ఘనపఱచవలసిన విధము ........ ,,
   (1) రాజవస్త్రములను ధరింపజేయుట ........ ,, 6: 7—8.
   (2) రాజకిరీటము ధరింపజేయుట ........ ,, 6: 8.
   (3) రాజుయొక్క గుఱ్ఱముపై నెక్కించుట ........ ,, 6: 8.
   (4) ఒక ప్రధానిచే ఘనముగా నూరేగించుట ........ ,, 6: 8—9.
(11) మొర్దెకైని ఘనముగా నూరేగించుమని రాజు హామానుకు సెలవిచ్చుట ........ ,, 6: 10.
(12) హామాను రాజాజ్ఞప్రకారము చేసి యోర్వలేక దుఃఖించుట ........ ,, 6. 11—13.

## 6. ఎస్తేరుయొక్క విందు, హామానుయొక్క మరణము.

(1) రాజుకొఱకు హామానుకొఱకు ఎస్తేరు విందు సిద్ధముచేయించుట .................... ఎస్తేరు. 6: 14.
(2) రాజు హామానుతో రెండవదినపు విందునకు వచ్చుట .................... ,, 7: 1.
(3) ఎస్తేరు హామానుకుట్రను రాజునకు తెలిపి తన జనులను క్షమింపుమని వేడుట .................... ,, 7: 2—6.
(4) రాజు హామానును కోపముతో విడిచిపెట్టి బైటికిపోవుట .................... ,, 7: 7.
(5) హామాను భయపడి రాణితో మనవిచేయించుట .................... ,, 7: 7.
(6) రాజు తిరిగి వచ్చినపుడు హామాను రాణి పడకపై బడియుండుట .................... ,, 7: 8.
(7) రాజు నేరముమోపినందున హామాను ముఖము కప్పబడి తీసివేయబడుట .................... ,, 7: 8.
(8) మొర్దెకైకొఱకు హామాను ఉరికొయ్య చేయించెనని రాజు వినుట .................... ,, 7: 9.
(9) మొర్దెకైకొఱకు జేయబడిన ఉరికొయ్యపై హామాను ఉరివేయింపబడుట .................... ,, 7: 9—10.

## 7. యూదులజయము, పూరీమను పండుగ.

(1) రాజు హామానుయొక్క ఇంటిని రాణికిచ్చుట .................... ఎస్తేరు. 8: 1.
(2) హామానుచేతినుండి తీసికొనిన యుంగరమును రాజు మొర్దెకైకిచ్చుట .................... ,, 8: 2.
(3) ఎస్తేరు హామానుయొక్క యింటికి మొర్దెకైని అధిపతిగాజేయుట .................... ,, 8: 2.
(4) యూదులను చంపుటకు యిచ్చిన యాజ్ఞను మార్చుమని రాణి కన్నీళ్లతో రాజునడుగుట .................... ,, 8: 3—6.
(5) రాజు యూదులను రక్షించుటకు ఉత్తరములు పంపుడని ఎస్తేరు మొర్దెకైలకు సెలవిచ్చుట .................... ,, 8: 7—8.
(6) 12-వ నెల 13-వ దినమున యూదులు తమ శత్రువులను జంపునటుల ఉత్తరములుపొందుట .................... ,, 8: 9—14.
(7) మొర్దెకై కిరీటముధరించి రాజవస్త్రములతో బయలువెడలుట .................... ,, 8: 15.
(8) యూదులనుగూర్చి జనులందరికి భయముకలుగుట .................... ,, 8: 16—17.
(9) సంస్థానప్రభువులు యూదులకు సహాయముజేయుట .................... ,, 9: 1—3.
(10) మొర్దెకై రాజునగరులో గొప్పవాడగుట .................... ,, 9: 4.
(11) షూషనులో యూదులు 500 మందిని హామాను 10 మంది కుమాళ్లను చంపుట .................... ,, 9: 5—12.
(12) ఎస్తేరు మనవిచొప్పున హామానుయొక్క 10 మంది కుమాళ్లను ఉరివేయుట .................... ,, 9: 13—14.
(13) 12-వ నెల 14-వ దినమున యూదులు 7,500 మంది శత్రువులను జంపుట .................... ,, 9: 15—17.
(14) యూదులు సంతోషించి ఒకరికొకరు కానుకలు పంపుకొనుట .................... ,, 9: 18—19.
(15) మొర్దెకై పండ్రెండవ నెల 14, 15 దినములు పూరీమను చీట్లపండుగదినములుగా నేర్పఱచుట .................... ,, 9: 20—22.
(16) మొర్దెకై యాజ్ఞచొప్పున యూదులు పూరీముపండుగను ఆచరించుట కొప్పుకొనుట .................... ,, 9: 23—28.
(17) ఎస్తేరుయొక్క ఆజ్ఞచొప్పున పూరీముపండుగ స్థిరపఱుపబడుట .................... ,, 9: 29—32.
(18) మొర్దెకై రాజు తరువాత రెండవవాడుగా నుండుట .................... ,, 10: 1—32.

# జెరుబ్బాబెలు ఎజ్రా నెహెమ్యాల చరిత్రలు.

## 1. నెబూఖద్నెస్సరు గుడిని నాశనము జేయించుట.

(1) తన సేవకుడైన నెబూజరదానును యెరూషలేముపైకి బంపుట ........ 2 రాజు. 25: 8.
(2) సొలొమోను గట్టించిన గుడిని నగరులను గాల్పించుట ........ ,, 25: 9.
(3) పట్టణముచుట్టునుండు గోడను పడగొట్టించుట ........ ,, 25: 10.
(4) యూదులను బబులోనుకు చెఱబట్టుకొనిపోవుట ........ ,, 25: 11—12.
(5) బంగారపు పాత్రలు మొదలైనవి తీసికొనిపోవుట ........ { ,, 24: 13. ,, 25: 13—17. }

## 2. యూదులు జెరుబ్బాబెలుతో తిరిగి వచ్చుట.

### (1) రాజైన కోరేషుయొక్క శాసనము.

(1) గుడిని గట్టించుటకు కోరేషు దేవునిచే ప్రేరేపింపబడుట ........ { యెష. 44: 26—28. ఎజ్రా. 1: 1. }
(2) కోరేషు యూదులకు గుడి కట్టుకొనబోవుటకు సెలవిచ్చుట ........ { ,, 1: 3. ,, 6: 1—4. }
(3) కోరేషు గుడి కట్టుటకు గావలసిన ధనమిచ్చెదననుట ........ ,, 6: 4.
(8) యెరూషలేముయొక్కయు గుడియొక్కయు నాశనగతి ముందుగ దెలుపుట (క్రీ॥ శ॥ 70 సం॥). . . { మత్తయి. 23: 37—39. / ,, 24: 1—13. }

(9) క్రీస్తు నప్పగించుమని సన్హెద్రీము యూదాతో కుట్రజేయుట . . . . . . . . . . . . . . . . . . . . . { ,, 26: 1—5. / ,, 26: 14—16. }

## 9. మేడగదిలోని చివరిరాత్రి. (గురువారము.)

(1) వస్తువులను గొని పస్కాను సిద్ధపఱుచుటకు పేతురు యోహానులను బంపుట. (§ 4.) . . . . . . . . . లూకా. 22: 7—8.

(2) నీళ్లు మోయువానిని వెంబడించి పేతురు యోహానులు ఎదురుజూచుచున్న బర్నబాయింటికిబోవుట. లూకా. 22: 9—13.

(3) శిష్యులు గొప్ప స్థానముకొఱకు వివాదపడుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 22: 24—30.

(4) క్రీస్తు వచ్చి శిష్యుల పాదములు కడిగి తన దృష్టాంత మవలంబింపుడని చెప్పుట . . . . . . . . . . . . యోహా. 13: 1—20

(5) క్రీస్తు తన్నప్పగించువానిగూర్చి ప్రవచించుట. యూదా రొట్టెముక్క దీసికొనిపోవుట . . . . . . { మత్తయి. 26: 21—25. / యోహా. 13: 21—30. }

(6) పేతురు ముమ్మారు బొంకునని క్రీస్తు తెలుపుటచే నతడు బొంకనని ముమ్మారు తీవ్రముగా బలుకుట. { లూకా. 22: 31—34. / యోహా. 13: 36—38. / మత్తయి. 26: 30—35. }

(7) ప్రభుభోజనసంస్కారము స్థాపింపబడుట. (§ 20.) . . . . . . . . . . . . . . . . . . . . . { మత్తయి. 26: 26—29. / 1 కొరిం. 11: 23—29. }

(8) మోక్షమును, ఆదరణకర్తను, ఐక్యమత్యమును గుఱించి చేసిన చివరి ప్రసంగము. (§ 21.) . . . . . . యోహా. 14: 15, 16.

(9) తాను విడిచిపెట్టుచున్నవారికొఱకు చేసిన కడపటి ప్రార్థన. (§ 22.) . . . . . . . . . . . . . . . . . . యోహా. 17: 1—24.

(10) మేడగదినుండి కిద్రోను నది దాటి గెత్సేమనేతోటకు బోవుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 18: 1.

## 10. గెత్సేమనేతోట.

(1) ఎనమండ్రుగురు శిష్యులను జాను మార్కును ద్వారముదగ్గిర నుంచుట . . . . . . . . . . . . . . . . . . మత్తయి. 26: 36.

(2) పేతురు యాకోబు యోహానులతో లోపలికి బోయి తనతోకూడ మెలకువవపడి ప్రార్థించుడని చెప్పుట. ,, 26: 37—38.

(3) వేదనతో ప్రార్థించుటకు ఏకాంతముగా బోవుట . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 22: 41.

  (1) దేవుని చిత్తమైనయెడ పాత్ర తొలిగింపబడునుగాక యని పలుకుట . . . . . . . . . . . . . . . . మత్తయి. 26: 39.

  (2) గొప్ప రక్తబిందువులవలె చెమట గార్చుట . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 22: 44.

  (3) దూతచే బలపరుపబడుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 22: 43.

(4) నిద్రించుచున్న శిష్యులను జూచి ముమ్మారు గద్దించుట . . . . . . . . . . . . . . . . . . . . . మత్తయి. 26: 40—46.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(5) ద్రోహముగా నప్పగింపబడుట ......

(1) యూదా మేడగది విడిచినవెంటనే ప్రధానయాజకులయొద్దకు బోవుట ...... లూకా. 22: 3—4.

(2) క్రీస్తు నప్పగించుటకు యూదా 30 వెండి షెకెలులు పుచ్చుకొనుట. (§ 60.) ...... మత్తయి. 26: 14—16.

(3) కత్తులు కఱ్ఱలు పట్టుకొనిన జనసమూహముతో యూదా మధ్యరాత్రి వచ్చుట ...... ,, 26: 47.

(4) యూదా ముద్దుబెట్టి రబ్బీయని పిలువగా క్రీస్తు చెలికాడాయని పలుకుట ...... ,, 26: 48—50.

(5) రాణువవారు క్రీస్తును బట్టుకొనుటకు భయపడి నేలబడుట ...... యోహా. 18: 4—9.

(6) పేతురు మల్కుయొక్క చెవి తెగగోయగా, క్రీస్తు దానిని బాగుజేయుట ...... { లూకా. 22: 49—51. / యోహా. 18: 10—11. }

(7) రాణువవారు ప్రభువును బట్టుకొని కట్టి తీసికొనిపోవుట ...... ,, 18: 12—14.

(6) అందఱు పారిపోగా యోహాను పేతురు జాను మార్కు దూరముగా వెంబడించుట ...... { ,, 18: 15—16. / మార్కు. 14: 50—52. }

## 11. విచారణ, కఠినహింస.

### (1) అన్నాయెదుట విచారింపబడుట. (రాత్రి దాదాపు ఒంటిగంటకు.)

(1) మొదట అన్నాయెదుటికి రప్పింపబడి తన బోధలనుగూర్చి ప్రశ్నచేయబడుట ...... యోహా. 18: 19.

(2) క్రీస్తు తాను చెప్పినదంతయు రహస్యములేక బహిరంగమై యున్నదని చెప్పుట ...... ,, 18: 20—21.

(3) క్రీస్తుయొక్క ప్రత్యుత్తరమునుబట్టి ఒకభటుడాయనను గొట్టుట ...... యోహా. 18: 22—23.

(4) అన్నా బంధింపబడిన యేసును కయపయొద్దకు బంపుట ...... ,, 18: 24.

### (2) సన్హెద్రీమునెదుట కయపచే విచారింపబడుట. (§ 3.)

(1) అబద్ధసాక్ష్యములన్నియు సరిపడకపోవుట ...... మార్కు. 14: 55—56.

(2) మూడు దినములలో గుడిని తిరిగి కట్టెదనని క్రీస్తు చెప్పినమాటను క్రొత్తసాక్షులు భేదముగా బలుకుట.. ,, 14: 57—59.

(3) నీవు క్రీస్తువాయని కయప చిక్కులబెట్టు ప్రశ్ననడుగుట ...... ,, 14: 60—61.

(4) క్రీస్తు ఒప్పుకొనినందున కయప బట్టలను చించుకొనుట ...... ,, 14: 61—63.

(5) మరణదండనకు తగిన దేవదూషణయని తీర్పుచేయబడుట ...... { లేవి. 24: 16. / మార్కు. 14: 64. }

(6) క్రీస్తు ముఖముపై ఉమ్మివేసి గుద్దుట ...... మత్తయి. 26: 67.

(7) క్రీస్తునకు కండ్ల గంతగట్టి కొట్టి కొట్టినవాని పేరడుగుట ...... ,, 26: 67—68.

(8) ప్రొద్దున 5 గంటలకు సన్హెద్రీము తీర్పునొప్పుకొని క్రీస్తును పిలాతునొద్దకు కొనిపోవుట. (§ 3.) ... { లూకా. 22: 66—71. / ,, 23: 1. }

### (3) పేతురు ప్రభువు నెఱుగనని బొంకి పశ్చాత్తాపపడుట.

(1) యోహానుచే లోపలికి జేర్చుకొనబడి ద్వారపాలకురాలితో బొంకుట ...... యోహా. 18: 15—18.

(2) చలి గాచుకొనుచుండగా ప్రధానయాజకుని పనికత్తెతో బొంకుట ...... మార్కు. 14: 66—68.

(3) మాటలవలన పట్టుబడి మల్కు బంధువునితో అక్కడనున్నవారితో బొంకుట ...... { ,, 14: 70—72. / యోహా. 18: 25—27. }

(4) కోడి కూసినపుడు ప్రభువు పేతురుదిక్కు జూడగా అతడు బయటికి వెళ్లి సంతాపపడి యేడ్చుట ... లూకా. 22: 60—62.

### (4) పిలాతు హేరోదులయెదుట మోపబడిన నేరములు.

(1) సన్హెద్రీము మోపిన చావుశిక్షకు తగిన నేరములు ......

(1) గలిలయ్యనుండి యెరూషలేమువఱకు జనులను తిరుగబడజేయుట ...... లూకా. 23: 2.

(2) కైసరునకు పన్ను చెల్లింపవలదని చెప్పుట. (§ 6.) ...... ,, 23: 2.

(3) తానే క్రీస్తను రాజునని చెప్పుకొనుట ...... ,, 23: 2.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(5) యేసు గలిలయ్యవాడని విని పిలాతు హేరోదు అంతిపయొద్దకు బంపుట. (§ 32.)

(1) యేసు నేరము మోపుచున్న అల్లరిమూకతో అంతిపయొద్దకు బంపబడుట ... లూకా. 23: 5–7.
(2) ఒక యద్భుతము జూడగోరి అంతిప క్రీస్తు ననేకప్రశ్నలు వేయుట ... ,, 23: 8–9.
(3) వ్యభిచారియు, నరహంతకుడైన అంతిపాసు క్రీస్తు ప్రత్యుత్తరమీయకపోవుట ... { ,, 23: 9. / మార్కు. 6: 17, 27. }
(4) యాజకులు శాస్త్రులు గట్టిగా క్రీస్తుపై నేరములు మోపుట ... లూకా. 23: 10.
(5) అంతిప తన రాణువవారితో గూడి తృణీకరించి అపహసించి క్రీస్తునకు ప్రకాశమైన వస్త్రము తొడిగించుట. ,, 23: 11.
(6) అంతిప యే తప్పు కనుగొననందున క్రీస్తు పిలాతునొద్దకు మరల బంపబడుట ... ,, 23: 11–15.

(6) పిలాతునెదుట తిరిగి విచారింపబడుట.

(1) పిలాతు నీతిమంతుని జోలికి పోవలదని భార్యచే హెచ్చరింపబడుట ... మత్తయి. 27: 19
(2) అంతిపకూడ క్రీస్తునందే తప్పిదము కనుగొనకపోవుట ... లూకా. 23: 15.
(3) మోపబడిన నేరములలో నేదియు నిజముకాదని పిలాతు కనుగొనుట ... ,, 23: 4.
(4) పిలాతు క్రీస్తును విడిపింప బ్రయత్నించుట ...
(1) బరబ్బాకంటె క్రీస్తును విడిపించుటకు ఎక్కువ ప్రయత్నించుట ... మత్తయి 27: 15–18.
యూదులు తిరుగుబాటుజేసిన నరహంతకుని విడువగోరుట ... లూకా. 23: 18–19.
(2) క్రీస్తును శిక్షించుటచేత యూదులను తృప్తిపఱచగోరుట ... ,, 23: 16–18.
శిలువ వేయుడని యూదులెడతెగక కేకలువేయుట ... ,, 23: 23.
(3) క్రీస్తు నిరపరాధియని మరల దెలిపి యూదులమీద భారమువేయుట ... యోహా. 19: 4–6.
దేవుని కుమారుడని చెప్పుకొన్నందున చంపబడవలెనని యూదులు కేకలువేయుట ... ,, 19: 7.
(4) దేవుని కుమారుడనుమాట విని మిగుల భయపడి క్రీస్తును విడిపింపగోరుట ... ,, 19: 7–9.
క్రీస్తును విడిపించినయెడల కైసరునకు నమ్మకమైనవాడవుకావని యూదులు పలుకుట ... ,, 19: 12.
(5) పిలాతు కైసరునకు భయపడి యేసు రక్తమునుగూర్చి చేతులు కడుగుకొని ఆయనను కొట్టించి శిలువ వేయుట కప్పగించుట ... { ,, 19: 12–16. / మత్తయి. 27. 24–26. }

(7) పిలాతుయొక్క రాణువవారు పెట్టిన బాధలు.

(1) ఊదారంగు బట్టలు తొడిగించుట ... మార్కు. 15: 16–17.
(2) ముండ్లకిరీటము తలమీద పెట్టుట ... మత్తయి. 27: 29.
(3) కుడిచేతియందు రెల్లునుంచుట ... ,, 27: 29.
(4) పరిహాసముతో మోకాళ్ల పైబడి ఆరాధించుట ... ,, 27: 29.
(5) ఉమ్మివేయుట ... ,, 27: 30.
(6) రెల్లుతో తలమీద గొట్టుట ... ,, 27: 30.

## 12. శిలువవేయబడి చనిపోయి పాతిపెట్టబడుట.

(1) శిలువవేయబడుట.

(1) శిలువ మోయుచున్న యేసు కల్వరికి దీసికొనిపోబడుట ... యోహా. 19: 17.
(2) యేసునకు సహాయమిచ్చునట్లు కురేనీయుడైన సీమోను బలవంతము చేయబడుట ... మార్కు. 15: 21–22.
(3) రొమ్ము కొట్టుకొనుచు దుఃఖించుచున్న జనసమూహము క్రీస్తును వెంబడించుట ... లూకా. 23: 27–31.
(4) ఇద్దఱు దొంగలు క్రీస్తుతో శిలువవేయబడుటకు దేబడుట ... ,, 23: 32–33.
(5) గొల్గొతాయొద్ద నిలిపి యిచ్చిన చేదుకలిపిన ద్రాక్షారసమును క్రీస్తు త్రాగనొల్లకుండుట ... మత్తయి. 27: 33–34.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకము చివర ముఖ్యాంశముల వివరణలో చూడుడు.

(6) రాణువవారు బట్టలను భాగించుకొని కుట్టబడని యంగీనిగూర్చి చీట్లువేయుట .................. యోహా. 19: 23—24.
(7) నజరేయుడైన యేసు యూదులరాజని పిలాతు క్రీస్తు శిలువపై వ్రాసి మార్చనొల్లకుండుట......... ,, 19: 19—22.
(8) ప్రజలు యాజకులు రాణువవారు క్రీస్తును అపహసించి నిందించుట .................. { మత్తయి. 27: 39—44. / లూకా. 23: 35—37. }

(2) శిలువమీది యేడుమాటలు. (ఉదయము 9 గంటలు మొదలు 3 గంటలవఱకు.)
(1) "తండ్రీ వీరిని క్షమించుము." ........................ లూకా. 23: 34.
(2) "నేడు నీవు నాతోగూడ పరదైసులో నుందువు." ........................ ,, 23: 39—43.
(3) "అమ్మా! ఇదిగో! నీ కుమారుడు." "ఇదిగో! నీ తల్లి."........................ యోహా. 19: 25—27.
(4) "నా దేవా! నా దేవా! నన్నెందుకు చేయి విడిచితివి." ........................ మార్కు. 15: 34—35.
(5) "నేను దప్పిగొనుచున్నాను." ........................ యోహా. 19: 28—29.
(6) "సమాప్తమైనది."........................ ,, 19: 30.
(7) "తండ్రీ! నీ చేతులకు నా యాత్మ నప్పగించుచున్నాను." ........................ లూకా. 23: 46.

(3) మరణసమయమున గలిగిన వింతలు.
(1) మధ్యాహ్నమునుండి 3 గంటలవఱకు చీకటి ........................ మత్తయి. 27: 45.
(2) భూకంపము........................ ,, 27: 51.
(3) కొండలు బద్దలగుట ........................ ,, 27: 51.
(4) సమాధులు తెరవబడుట, భక్తులు లేచి వెళ్లి యెరూషలేములో కనబడుట........................ ,, 27: 52—53.
(5) గుడి తెరపైనుండి క్రిందికి జినుగుట ........................ ,, 27: 51.
(6) జనసమూహములు రొమ్ము కొట్టుకొనుచు తమ యిండ్లకు బోవుట ........................ లూకా. 23: 48.
(7) క్రీస్తు నిజముగా దేవుని కుమారుడని శతాధిపతి సాక్ష్యమిచ్చుట ........................ మత్తయి. 27: 54.

(4) పాతిపెట్టబడుట.
(1) పస్కా సబ్బాతు వచ్చుచున్నందున శిలువవేయబడిన ముగ్గురు త్వరగా చంపబడుటకు యూదులు సెలవడుగుట. యోహా. 19: 31.
(2) ప్రాణముతోనున్న దొంగలకాళ్లు విరువబడుట. క్రీస్తు ముందుగా చనిపోయినట్లు కనుగొనబడుట ...... ,, 19: 32—33.
(3) ఒక భటుడు క్రీస్తుయొక్క ప్రక్కను ఈటెతో బొడవగా రక్తము నీళ్లు కారుట ........................ ,, 19: 34—37.
(4) అరిమత్తయియ యోసేపు యేసుయొక్క శవముకొఱకు పిలాతునడుగుట ........................ మార్కు. 15: 42—43.
(5) క్రీస్తు చనిపోయెనని విచారించి తెలిసికొని పిలాతు సెలవిచ్చుట ........................ ,, 15: 44—45.
(6) యేసు దేహమున బూయుటకు 100 లిత్రల బోళము అగరు నికోదేము తెచ్చుట ........................ యోహా. 19: 39.
(7) సన్హెద్రీము సభికులైన యిద్దఱు రహస్యశిష్యులు సుగంధద్రవ్యములు శవమునకు బూసి నారబట్టలు చుట్టుట. { యోహా. 19: 40. / లూకా. 23: 50. }
(8) యోసేపుయొక్క నూతన శిలాసమాధిలో యేసు పాతిపెట్టబడుట ........................ మత్తయి. 27: 59—60.
(9) వెంబడించుచున్న స్త్రీలు స్థలమును గుర్తుబెట్టుకొని సుగంధద్రవ్యములు సిద్ధముచేసికొనబోవుట ...... లూకా. 23: 55—56.
(10) సబ్బాతున ప్రధానయాజకులు పిలాతునడిగి సమాధిపైని రాతిని ముద్రించి కావలివారినుంచుట ...... మత్తయి. 27: 62—66.

## 13. పునరుత్థానము, దూతదర్శనములు.

(1) కావలివారికి దూత కనబడుట. (ఆదివారము ఉదయము 4½ గంటలకు)
(1) భూకంపము కలిగినప్పుడు మెరుపువలె దూత కనబడుట ........................ మత్తయి. 28: 2—3.
(2) దూత రాతిని పొర్లించి దానిపై గూర్చుండుట ........................ ,, 28: 2.
(3) కావలివారు వణుకుచు మూర్ఛబోయి నేలబడుట ........................ ,, 28: 4.
(4) క్రీస్తు సమాధినుండి బైలువెడలి తోటలో దిరుగుట. (§ 23) ........................ యోహా. 20: 14—15.
(5) రాణువవారు తెప్పరిల్లి లేచి ప్రధానయాజకులకు వార్త దెలుపబోవుట ........................ మత్తయి. 28: 11.
(6) క్రీస్తుశవమును శిష్యులు దొంగిలించిరని చెప్పునట్లు యాజకులు రాణువవారికి లంచమిచ్చుట ........................ ,, 28: 12—15.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర నున్న వ్యాఖ్యానములలో జూడుడు.

(2) స్త్రీలకు దూత దర్శనమిచ్చుట. (ఉదయము 5½ గంటలకు.)

(1) స్త్రీలు యెరూషలేము బేతనియలనుండి సుగంధద్రవ్యములు దెచ్చుట . . . . . . . . . . . . . . . . . . . లూకా. 24: 1, 10.
(2) సమాధిపై వేయబడిన పెద్ద రాతినిగూర్చి స్త్రీలు భయపడుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . మార్కు. 16: 3.
(3) రాయి పొర్లింపబడి సమాధి వట్టిదిగానున్నట్లు స్త్రీలు కనుగొనుట . . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 24: 2—3.
(4) ప్రకాశమైన యిద్దరు దూతలు కనబడి వట్టిస్థలమును స్త్రీలకు జూపుట . . . . . . . . . . . . . . . . . . ,, 24: 4—7. / మార్కు. 16: 7.
(5) దూతయొక్క ఆజ్ఞప్రకారము స్త్రీలు పేతురు యోహానులకు వార్త దెల్పుట . . . . . . . . . . . . . . . . మత్తయి. 28: 5—7.

(3) పేతురు యోహానులకు దూత కనబడకుండుట. (7 గంటలకు.)

(1) పేతురు యోహానులు వార్త విని సమాధియొద్దకు పరుగెత్తుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . యోహా. 20: 3—5.
(2) యోహాను పేతురును వెంబడించి నారబట్టలను తలరుమాలను జూచుట . . . . . . . . . . . . . . . . . . ,, 20: 5—10.
(3) జరిగిన సంగతినిగూర్చి ఆశ్చర్యపడుచు శిష్యులిద్దరు తిరిగిపోవుట . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 24: 12.

(4) మగ్దలేనేమరియకు దూతలు కనబడుట. (8 గంటలకు.)

(1) మరియ తిరిగి పోనొల్లక సమాధిబయట కూర్చుండి యేడ్చుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . యోహా. 20: 11.
(2) మరియ సమాధిలో తలయొద్దను కాళ్లయొద్దను కూర్చుండియున్న ఇద్దరు దూతలను జూచుట . . . . . . ,, 20: 12.
(3) ఎందుకేడ్చుచున్నావని దూతలచే నడుగబడి మరియ ప్రభువును బోగొట్టుకొంటినని చెప్పుట . . . . . . ,, 20: 13.

# 14. యేసుయొక్క ప్రత్యక్షతలు, మోక్షారోహణము.

## మొదటి ఆదివారము.

(1) మగ్దలేనేమరియకు దర్శనమిచ్చుట. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . యోహా. 20: 11—18.

(1) మరియ యేడ్చుచు సమాధిబయట గనిపెట్టియుండుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 20: 11.
(2) మరియ దూతలిద్దరిచేవలన నోదార్చబడుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 20: 12—13.
(3) మగ్దలేనేమరియకు క్రీస్తు కనబడి మరియాయని పిలుచుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 20: 14—16.

(2) మగ్దలేనేమరియకు మరియొక మరియకు దర్శనమిచ్చుట. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . మత్తయి. 28: 8—10.

(1) క్రీస్తు మరియలను మార్గమందు గలిసికొని మీకు శుభమని పలుకుట . . . . . . . . . . . . . . . . . . ,, 28: 8—9.
(2) స్త్రీలు క్రీస్తుపాదములమీదబడి నమస్కరించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 28: 9—10.

(3) క్లోపకు మరియొకనికి ఇమ్మాయికి బోవుమార్గమున కనబడుట. . . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 24: 13—33.

(1) దుఃఖముతో నడుచుచుండగా యేసు వారిని కలిసికొనుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 13—17.
(2) క్రీస్తు తన మరణమునుగూర్చిన లేఖనము వివరించిచెప్పుట . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 18—27.
(3) హృదయములు మండుచున్నందున వారు ప్రభువును లోపలికి రమ్మని బలవంతముజేయుట . . . . . . . ,, 24: 28—29.
(4) యేసు రొట్టెను విరిచి వారికండ్లను దెరచి అదృశ్యుడగుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 30—31.

(4) పేతురునకు దర్శనమిచ్చుట. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 33—34.

(5) మేడగదిలో 10 మంది శిష్యులకు దర్శనమిచ్చుట. (తోమా లేనపుడు.) . . . . . . . . . . . . . ,, 24: 36—49.

(1) అకస్మాత్తుగా మధ్య కనబడి శిష్యుల నాశీర్వదించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 36.
(2) పరిశుద్ధాత్మను పొందుడని శిష్యులపై నూదుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . యోహా. 20: 22.
(3) చేపను తేనెను దిని గాయములను గనబఱచుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . లూకా. 24: 37—43.
(4) పైనుండి శక్తిని బొందువఱకు కనిపెట్టియుండుట కాజ్ఞనిచ్చుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 24: 44—49.

### రెండవ ఆదివారము.

(6) మేడగదిలో 11 మందికి దర్శనమిచ్చుట. (తోమా ఉన్నపుడు.) ........ యోహా. 20: 26—29.

(1) గాయములను పరీక్షించుమని తోమాతో జెప్పుట. ........ ,, 20: 26—27.

(2) తోమా సందేహమంతయు బోగొట్టుకొని నా ప్రభువా! నా దేవా! యని పలుకుట ........ ,, 20: 28—29.

### 40 దినములలో.

(7) గలిలయ్యసముద్రముమీద దర్శనమిచ్చుట.

(1) ఏడుగురు శిష్యులు చేపలు పట్టబోయి రాత్రియంతయు వ్యర్థముగా ప్రయాసపడుట ........ యోహా. 21: 1—3.

(2) తెల్లవారునపుడు యేసు దరిని గనబడి శిష్యులను పలుకరించుట ........ ,, 21: 4—5.

(3) ఆజ్ఞచొప్పున శిష్యులు కుడిప్రక్కను వలవేసి 153 గొప్పచేపలు పట్టుట ........ ,, 21: 6, 11.

(4) పేతురు యోహానువలన విని ప్రభువునొద్దకు నీదుచువచ్చుట ........ ,, 21: 7—8.

(5) క్రీస్తు భోజనము సిద్ధపఱచగా శిష్యులు భయముతో దినుట ........ ,, 21: 9—14.

(6) క్రీస్తు పేతురుయొక్క ప్రేమను పరీక్షించి తన్ను వెంబడించుమని చెప్పుట ........ ,, 21: 15—23.

(8) ఒక్కకాలమందు 500 మందికి దర్శనమిచ్చుట. ........ 1 కొరిం. 15: 6.

(1) గలిలయ్యలోని కొండమీద గనబడుట ........ మత్తయి. 28: 16—17.

(2) సమస్తరాష్ట్రములకు బాప్తిస్మమీయ నధికారమిచ్చుట ........ ,, 28: 18—20.

(9) తన సహోదరుడగు యాకోబునకు దర్శనమిచ్చుట. ........ 1 కొరిం. 15: 7.

### నలుబదియవదినము.

(10) మేడగదినుండి ఒలీవకొండకు బోవుట. ........ అ. కా. 1: 6—8.

(1) మేడగదిలో శిష్యులతో గలియుట ........ ,, 1: 6.

(2) శిష్యులప్పుడు లోకసంబంధరాజ్యముకొఱకు నిరీక్షించి ప్రభువునడుగుట ........ ,, 1: 6—7.

(3) కొండకు బోవునపుడు మార్గమున బేతనియను దర్శించుట ........ లూకా. 24: 50.

### మోక్షారోహణము.

(1) పరిశుద్ధాత్మను బంపుటకు వాగ్దత్తమిచ్చుట ........ అ. కా. 1: 8.

(2) లోకమంతట తన సాక్షులై యుండుడని చెప్పుట ........ ,, 1: 8.

(3) శిష్యుల నాశీర్వదించుటకు చేతులెత్తుట ........ లూకా. 24: 50.

(4) శిష్యులకండ్లకు మరుగుగా మేఘములో గొంచుపోబడుట ........ అ. కా. 1: 9.

(5) తెల్లని వస్త్రములు ధరించిన దూతలిద్దఱు కనబడి క్రీస్తు తిరిగి వచ్చునని తెలుపుట ........ ,, 1: 10—11.

(6) శిష్యులు మేడగదికి తిరిగి వచ్చి పరిశుద్ధాత్మ కమ్మరింపుకొఱకు ప్రార్థించుట ........ ,, 1: 12—14.

# అపొస్తలుల కార్యములు.

2. అధ్యాయము.

## విషయసూచిక.

### I. క్రైస్తవసంఘారంభచరిత్ర.

1. మోక్షారోహణము, మేడగది.
2. పెంతెకోస్తు, దాని ఫలములు.
3. అద్భుతములు, హింసలు.
4. మొదటి హతసాక్షియగు స్తెఫను.
5. అగ్రిప్పవలని శ్రమలు, అతని మరణము.

### II. సువార్తవ్యాపకము.

1. ఫిలిప్పు.
2. పేతురు.
3. పౌలు.

# I. క్రైస్తవసంఘారంభచరిత్ర.

పీఠిక:—లూకా తెయొఫిలాకు. (§ 33.) ........ అ. కా. 1: 1–2.

## 1. మోక్షారోహణము, మేడగది.

(1) నలుబది దినములు క్రీస్తు తన పునరుత్థానమును దృష్టాంతపఱచుట. (§ 23.) ........ అ. కా. 1: 3.

(2) ప్రభువుయొక్క కడపటి రెండు ఆజ్ఞలు.

(1) పరిశుద్ధాత్మను పొందువఱకు యెరూషలేములో నుండుడి. (§ 25.) ........ అ. కా. 1: 4–5.

(2) భూలోకమంతట నన్నుగూర్చి సాక్ష్యమీయుడి ........ ,, 1: 8.

(3) ప్రభువుయొక్క కడపటి రెండు వాగ్దానములు.

(1) మీపై పరిశుద్ధాత్మను కుమ్మరించెదను ........ అ. కా. 1: 5.
యోహా. 14: 26–27.

(2) ఎల్లప్పుడు నేను మీకు తోడైయుండెదను ........ మత్తయి. 28: 20.

(4) శిష్యులయొక్క చివర ప్రశ్న.

(1) పునరుత్థానపు పనులు చూచి రాజ్యముకొఱకు నిరీక్షించుట ........ అ. కా. 1: 3.
మత్తయి. 20: 20–23.

(2) ఇశ్రాయేలునకు రాజ్యము మరల నిచ్చెదవాయని ప్రభువునడుగుట ........ అ. కా. 1: 6.

(5) ఒలీవకొండమీద ప్రభువు శిష్యులను దీవించి యారోహణము చేయుట ........ ,, 1: 9.
లూకా. 24: 50–51.

(6) ఇద్దఱు దూతలు శిష్యులకు కనబడి క్రీస్తు తిరిగి వచ్చునని తెలుపుట ........ అ. కా. 1: 10–11.

(7) శిష్యులు దూతలమాటలు నమ్మి సంతోషముతో యెరూషలేమునకు తిరిగి వచ్చుట ........ లూకా. 24: 52.
అ. కా. 1: 12.

(8) మరియ, యేసు సహోదరులు, శిష్యులు మొదలగు 120 మంది మేడగదిలోనుండుట. (§ 29.) ........ ,, 1: 13–15.

(9) యూదాకు మాఱుగా మత్తీయ యేర్పఱుపబడుట.

(1) అకెల్దమలో యూదాపొందిన మరణమును పేతురు సహోదరులకు తెలుపుట ........ అ. కా. 1: 15–19.

(2) పేతురు దావీదుయొక్క ప్రవచనముచొప్పున ఒకని నేర్పఱుప దలంచుట ........ ,, 1: 20.

(3) క్రీస్తుయొక్క బాప్తిస్మమునుండి పునరుత్థానమువఱకు బాగుగ నెఱిగి వాని నేర్పఱుపగోరుట ........ ,, 1: 21–22.

(4) అపొస్తలులు బర్సబాను మత్తీయను నిలువబెట్టి ప్రార్థించి చీట్లచే మత్తీయ నేర్పఱచుట. (§ 35.) ........ ,, 1: 23–26.

## 2. పెంతెకోస్తు, దాని ఫలములు. (§ 4)

(1) పరిశుద్ధాత్మ కుమ్మరింపు. (ఏబదియవదినము.) (§ 25)

(1) పెంతెకోస్తుదినములలో కోతకాలపుపండుగకు చాలమంది యూదులు యెరూషలేమునకు వచ్చియుండుట. (§ 4.) అ. కా. 2: 5.

(2) ఏకమనస్సుతో శిష్యులు మేడగదిలో ప్రార్థించుట ........ ,, 2: 1.

(3) బలమైనగాలివంటి శబ్దము మేడగదియందు నిండుట ........ ,, 2: 2.

(4) అగ్నినాలుకలవలె భాగింపబడిన నాలుకలు శిష్యులపై వాలుట ........ ,, 2: 3.

(5) శిష్యులు పరిశుద్ధాత్మనుపొంది అన్యభాషలతో మాటలాడుట. ........ ,, 2: 4.

(6) శబ్దము విని చూడవచ్చిన జనులకు ఆశ్చర్యమును సందేహమును గలుగుట ........ ,, 2: 6–12.

(7) మత్తుగానున్నారని యెంచి కొందఱు శిష్యులను అపహసించుట ........ ,, 2: 13.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర నున్న గ్రంథములలో జూడుము.

(2) పేతురుయొక్క ప్రసంగము.

(1) ఎవరును 9 గంటలకు మత్తుగానుండరు ........................ అ. కా. 2: 14-15.
(2) మత్తు కాదుగాని యోవేలు ప్రవచనము నెఱవేరెను ........................ ,, 2: 16—21.
(3) దావీదుయొక్క ప్రవచనముచొప్పున క్రీస్తు (మెస్సీయ) తిరిగి లేచి మోక్షమునకు పోవలసినది......... { అ. కా. 2: 22—35. / కీర్తన. 16: 8—11. }
(4) మీరు చంపిన నజోరేయుఁడగు యేసు లేచినందుకు మేము సాక్షులము ........................ అ. కా. 2: 32—36.
(5) ఆరోహణమైన యేసు యోవేలుయొక్క ప్రవచనముచొప్పున పరిశుద్ధాత్మను కుమ్మరించెను. (§ 24.) ... ,, 2: 33.
(6) మీరు చంపిన ఈ నజోరేయుఁడగు యేసు యూదుల మెస్సీయ ........................ ,, 2: 36.

(3) పెంతెకోస్తుఫలములు.

(1) మూడు వేలమంది హృదయములలో నాటబడి బాప్తిస్మము పొందుట... ........................ అ. కా. 2: 37—41.
(2) విశ్వసించినవారు అపొస్తలుల బోధయందు నిలుకడగా నుండుట ........................ ,, 2: 42.
(3) అందఱు ఏకాత్మ ఏకహృదయము ఒకటే సంచిగలిగి యుండుట. (§ 27.) ........................ ,, 2: 43—47.

(4) పరిశుద్ధాత్మయొక్క రెండవ కుమ్మరింపు. (మొదటి చెఱ తరువాత.) (§ 25.)

(1) పేతురు యోహానులు విడిపించబడి స్వజనులయొద్దకు వచ్చుట ........................ అ. కా. 4: 23.
(2) భయపడక వాక్యముచెప్పుచు అద్భుతములు చేయుటకు సభికులు ప్రార్థించుట...... ........................ ,, 4: 24—30.
(3) కూడియున్నచోటు కంపించినపుడు అందఱు పరిశుద్ధాత్మను పొందుట ........................ ,, 4. 31.
(4) పునరుత్థానమునుగూర్చి అందఱు ధైర్యముగా బలుకుట........................ ,, 4: 31—33.

(5) విశ్వాసులందఱు గలిసి జీవించుట. (§ 27.)

(1) అందఱు ఏకహృదయము, ఏకాత్మ, ఒకటేసంచి గలిగియుండుట ........................ అ. కా. 4: 32.
(2) అందఱు తమ యాస్తుల నమ్మి సభకు బంచిపెట్టుటకు అపొస్తలులకిచ్చుట ........................ ,, 4: 34—35.
(3) బర్నబా తన భూమినమ్మి క్రయధనమును అపొస్తలులకిచ్చుట. (§ 34.) ........................ ,, 4: 36—37.
(4) అననీయ సప్పీరాల మోసము ........................
   (1) అననీయ తన భూమినమ్మి కొంతమాత్రము అపొస్తలులయొద్దకు దెచ్చుట ........................ ,, 5: 1--2.
   (2) అననీయ పేతురుతోను పరిశుద్ధాత్మతోను అబద్ధమాడుట ........................ ,, 5. 3-4.
   (3) అననీయ పేతురుచే గద్దింపబడి చనిపోయి పాతిపెట్టబడుట ........................ ,, 5: 5—6.
   (4) సప్పీరకూడ పేతురుతో నబద్ధమాడి శపింపబడి చనిపోవుట ........................ ,, 5: 7-11.
(5) ఏడుగురు పరిచారకులు ఏర్పఱుపబడుట.
   (1) హెల్లేనీయులు తమ విధవలకు న్యాయముగా బంచడములేదని హెబ్రీయులపై సణుగుట ......... ,, 6: 1.
   (2) పరిశుద్ధాత్మను జ్ఞానమును మంచిపేరును బొందిన ఏడుగురు ఏర్పఱుపబడుట ........................ ,, 6: 2—5.
   (3) అపొస్తలులు ప్రార్థించి పరిచారకులపై చేతులుంచి వారిని నియమించుట ........................ ,, 6: 6.

## 3. అద్భుతములు, హింసలు.

(1) పుట్టు కుంటివాడు.

(1) పేతురు యోహానులు మూడు గంటలపుడు గుడికిబోవుట ........................ అ. కా. 3: 1.
(2) శృంగారద్వారమునద్దగ్గిర కుంటివాడు గూర్చుండుట ........................ ,, 3: 2.
(3) కుంటివాడు భిక్షమడుగగా పేతురు అతనితో తమవైపు చూడుమనుట ........................ ,, 3: 3.
(4) భిక్షమును వమ్మును లక్ష్యపెట్టక యేసుదక్క జూడుమని పేతురు తిరిగి చెప్పుట ... ........................ ,, 3: 4-6.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(5) పేతురు కుంటివాని చేతిని బట్టుకొని క్రీస్తుపేరట బాగుచేయుట ........ అ. కా. 3: 6–8.
(6) కుంటివాడు సంతోషముతో గుడిలో బ్రవేశించి దేవుని స్తుతించుట ........ ,, 3: 8–9.
(7) కోతకుండుగకు వచ్చినవారు కుంటివానిగూర్చి ఆశ్చర్యపడుట ........ ,, 3: 10.
(8) కుంటివాడు పేతురు యోహానులతో సొలొమోనుమంటపమందున్నంగున జనులు చూడవచ్చుట ........ ,, 3: 11.

## (2) పేతురుయొక్క ప్రసంగము.

(1) మీచే శిలువపై జంపబడి తిరిగిలేచిన యేసుపేర పుట్టుకుంటివాడు బాగుచేయబడెను ........ అ. కా. 3: 12–16.
(2) ప్రవక్తల మాటలప్రకారము క్రీస్తు మీచేత శ్రమపొందెను ........ ,, 3: 17–18.
(3) మీరు పశ్చాత్తాపపడి మీయొద్దకు పంపబడిన యేసును నమ్మకపోయిన నశింతురు ........ ,, 3: 19–26
(4) ప్రసంగము విని అయిదువేలమంది పురుషులు క్రీస్తును విశ్వసించుట ........ ,, 4: 4.

## (3) సద్దూకయ్యుల కోపము, తీర్పు. (§ 8.)

(1) సద్దూకయ్యులు పునరుత్థానబోధను విని కోపముతో పేతురు యోహానులను చెఱనుంచుట ........ అ. కా. 4: 1–3.
(2) సన్హెద్రీము కుంటివానిని మధ్యనిలిపి అతడెట్లు బాగయ్యెనని విచారించుట. (§ 3.) ........ ,, 4: 5–7.
(3) మీచే జంపబడి తిరిగిలేచిన క్రీస్తుపేర కుంటివాడు బాగాయెనని పేతురు జెప్పుట ........ ,, 4: 8–12.
(4) అద్భుతమును శిష్యుల ధైర్యమును జూచి జనులకు భయపడినందున సన్హెద్రీముకేమియు దోచక బోవుట... ,, 4: 13–21.
(5) సన్హెద్రీము క్రీస్తుపేర బోధింపకూడదని శిష్యులను గద్దించి విడిచిపెట్టుట ........ ,, 4: 18–21.

## (4) ఎక్కువ అద్భుతములు, ఎక్కువ శ్రమలు.

(1) రోగులు దయ్యములుపట్టినవారు ప్రతిదిక్కునుండి వచ్చి బాగగుట ........ అ. కా. 5: 12, 16.
(2) యెరూషలేములో రోగులు పేతురునీడదగిలి బాగగుటకు వీధులలో నుంచబడుట ........ ,, 5: 14–15.
(3) సొలొమోనుమంటపములో అపొస్తలులు దినదినమును పునరుత్థానమునుగూర్చి బోధించుట ........ ,, 5: 12, 17.
(4) ఓర్వలేని సద్దూకయ్యులు అపొస్తలులను సాధారణమైన చెఱసాలలో నుంచుట. (§ 8.) ........ ,, 5: 17–18.
(5) రాత్రిలో అపొస్తలులు దూతచే విడిపింపబడి ప్రొద్దున గుడిలో బోధించుట ........ ,, 5: 19–21.
(6) ప్రధానయాజకు డపొస్తలులను సన్హెద్రీముసభకు బిలువనంపుట. (§ 3.) ........ ,, 5: 22.
(7) అపొస్తలులు దూతచే విడిపింపబడి గుడిలో బోధించుచున్నారని ప్రధానయాజకుడు వినుట ........ ,, 5: 22–25.
(8) అపొస్తలులు బలవంతము జేయబడక సన్హెద్రీముకు రప్పింపబడుట ........ ,, 5: 26.
(9) అపొస్తలులపై మోపబడిన నేరములు.
   (1) ఆజ్ఞకు విరోధముగా క్రీస్తుపేర బోధించుట ........ ,, 5: 27–28.
   (2) క్రీస్తనే మెస్సీయాను ప్రధానయాజకులు చంపిరని నేర్పించుట ........ ,, 5: 28.
(10) పేతురుయొక్క ధైర్యప్రత్యుత్తరము.
   (1) మనుష్యులకంటె దేవుని కెక్కువ లోబడవలెను ........ ,, 5: 29.
   (2) మీచే జంపబడిన క్రీస్తు లేచినందుకు మేము సాక్షులము ........ ,, 5: 30–32.
(11) సద్దూకయ్యులు సన్హెద్రీము అపొస్తలులను జంపగోరినందుకు కారణములు.
   (1) జనులు అపొస్తలులను ఘనపరచుట ........ ,, 5: 13, 26.
   (2) క్రీస్తనే మెస్సీయాను చంపితిరను నేరము మోపబడుట ........ ,, 5: 28.
   (3) అపొస్తలులు పునరుత్థానమునుగూర్చి సాక్ష్యమిచ్చుట ........ ,, 5: 30–32.
   (4) అపొస్తలులు దూతలున్నారని జెప్పుట ........ ,, 5: 19.
(12) గమలీయేలు సన్హెద్రీమునకు జెప్పిన యాలోచన. (§ 43.)
   (1) గమలీయేలు మాటచొప్పున అపొస్తలులు బయటికి బంపబడుట ........ ,, 5: 34.
   (2) థైదా యూదాలవలె మోసగాండ్రు తమంతటతామే నశించిపోదురు ........ ,, 5: 35–37.
   (3) అపొస్తలులు మోసగాండ్రైని వారును నశించిపోదురు ........ ,, 5: 38.
   (4) అపొస్తలులు దేవునివారయిన ఆయనతో పోరాడుదుమా? ........ ,, 5: 39.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(13) సన్హెద్రీము అపోస్తలులను పిలిచి కొట్టి హెచ్చరించి పంపుట ........................ అ. కా. 5: 40.
(14) అపోస్తలులు క్రీస్తునిమిత్తము శిక్షింపబడినందున సంతోషించుట ........................ ,, 5: 41—42.

## 4. మొదటి హతసాక్షియగు స్తెఫను.

(1) పరిచారకులలో నొకడైన స్తెఫను అద్భుతములు జేయుట ........................ అ. కా. 6: 8.
(2) స్తెఫను సునగోగులలో బోధించుచు అందఱిని తర్కములో నోడించుట. (§ 2.) ............ ,, 6: 9—10.
(3) స్తెఫనుయొక్క ముఖము దూతముఖమువలె ప్రకాశించుట ........................ ,, 6: 15.
(4) మొదటి దోషారోపణ—పరిశుద్ధమైన గుడిని దూషించుట ........................ ,, 6: 11—13.
మొదటి ప్రత్యుత్తరము—ఆరాధింపవలసిన స్థలము గుడి మాత్రమేకాదు.
(1) అబ్రాము మెసపొతమియాలో దేవుని నారాధించెను ........................ ,, 7: 1—5.
(2) 400 సంవత్సరములు ఇశ్రాయేలీయులు ఐగుప్తులో దేవుని నారాధించిరి ............ ,, 7: 5—8.
(3) మోషే సీనాయిమీద దేవుని నారాధించెను ........................ ,, 7: 30—35.
(4) ఇశ్రాయేలీయులు 40 సంవత్సరములు అరణ్యములో గుడారమున దేవుని నారాధించిరి ...... ,, 7: 36, 44—46.
(5) సొలొమోను ప్రార్థనలో దేవుడు మనుష్యులు కట్టిన గుళ్లలో నుండడని చెప్పబడెను ...... ,, 7: 47—50.
(6) గనుక దేవుడన్ని దేశములలో అన్ని స్థలములలో అందఱిచేత నారాధింపబడవచ్చును .........
(5) రెండవ దోషారోపణ—బోధనప్రమాణమునకు విరోధముగా మాటలాడుట ............ ,, 6: 14.
రెండవ ప్రత్యుత్తరము—మీరే బోధనప్రమాణము మీరితిరి.
(1) యోసేపు తన సహోదరులవలన అమ్మబడెను ........................ ,, 7: 9—16.
(2) మోషే మిద్యానునకు పారిపోవునట్లు జేయబడెను ........................ ,, 7: 17—29.
(3) మోషే సీనాయిపైనుండగా మీ పెద్దలు బొమ్మను జేసికొని ఆరాధించిరి ............ ,, 7: 36—43.
(4) మీ పెద్దలు ప్రతి ప్రవక్త నెదిరించి హింసించిరి. (§ 7. § 12.) ............ ,, 7: 51—52.
(5) మీ చరిత్రలలో ప్రవచింపబడినట్టు క్రీస్తును జంపితిరి........................ ,, 7: 52—53.
(6) గనుక మీరే మోషే చట్టములను నిర్లక్ష్యపెట్టి మీకొఱకు వచ్చిన మెస్సీయాను జంపితిరి......

(6) స్తెఫనుయొక్క ప్రసంగఫలములు ........................
(1) యూదులు మిగుల కోపముతో పండ్లు గొఱుకుకొనుట ... ........................ ,, 7: 54.
(2) స్తెఫను పరిశుద్ధాత్మను బొంది ఆకాశముదిక్కు తేఱిచూచుట ........................ ,, 7: 55.
(3) స్తెఫను దేవుని మహిమను ఆయన కుడిపక్కన నిలిచిన క్రీస్తును జూచి యూదులతో జెప్పుట... ,, 7: 55—56.
(4) యూదులు కేకలువేసి చెవులు మూసికొని స్తెఫను పైబడుట ........................ ,, 7: 57.
(5) యూదులు స్తెఫనును పట్టణముబైట రాళ్లతో గొట్టి చంపుట ........................ { ,, 7: 57: / ద్వితీ. 17: 1—7. }
(6) సాక్షులు తమ బట్టలను హత్యకు సమ్మతించిన సౌలుదగ్గిరనుంచుట ........................ అ. కా. 7: 58.
(7) స్తెఫను తన శత్రువులను క్షమింపుమని దేవుని ప్రార్థించుట ........................ ,, 7: 60.
(8) స్తెఫను తన యాత్మను దేవుని కప్పగించి చనిపోవుట........................ ,, 7: 59—60.
(9) భక్తిగలవారు బహు దుఃఖముతో స్తెఫనును పాతిపెట్టుట ........................ ,, 8: 2.
(10) స్తెఫను మరణమువలన అంతట సంఘము లేర్పడుట ........................ ,, 8: 1—4.

## 5. మొదటి అగ్రిప్పవలని శ్రమలు, అతని మరణము.

(1) అగ్రిప్ప యాకోబును నఱికించి పేతురును చెఱనుంచుట.

(1) గొప్ప హేరోదు చనిపోయినతరువాత రాజ్యము అతని కుమాళ్లకు భాగింపబడుట. (§ 32.) ...... మత్తయి. 2: 22.
(2) అగ్రిప్ప కుయుక్తివలన రాజ్యమంతయు తనకొఱకే సంపాదించుకొనుట. (§ 32.) ............

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(3) అగ్రిప్ప యోహానుయొక్క సోదరుడైన యాకోబు తలను నఱికించుట ........................ అ. కా. 12: 1—2.
(4) యూదులను సంతోషపెట్టుటకై పేతురును చెఱబట్టుట ........................ ,, 12: 3.
(5) పేతురును నలుగురేసి రాణువవారుగల నాలుగుజతల కప్పగించుట ........................ ,, 12: 4.
(6) పస్కాపండుగవఱకు పేతురును చెఱసాలలోనుంచుట. (§ 4.) ........................ ,, 12: 4.
(7) పేతురుకొఱకు క్రైస్తవులు అత్యాసక్తితో ప్రార్థించుట ........................ ,, 12: 5.
(8) పేతురు రెండు సంకెళ్లతో ఇద్దఱు రాణువవారిమధ్య నిద్రించుట ........................ ,, 12: 6.
(9) పేతురు అద్భుతముగా దూతచే విడిపింపబడుట ........................ ,, 12: 7—10.
(10) పేతురు జాను మార్కుయొక్క యింటికి బోయి తలుపు తట్టుట ........................ ,, 12: 11—13.
(11) చాలమంది జాను మార్కుయొక్క యింటిలో పేతురుకొఱకు ప్రార్థించుట ........................ ,, 12: 12.
(12) పేతురు రోదే అను చిన్నదానిచే గుర్తింపబడినను సహోదరులు నమ్మకుండుట ........................ ,, 12: 13—15.
(13) పేతురు లోపలికి వెళ్లి తన్ను ప్రభువద్భుతముగా విడిపించెనని తెలుపుట ........................ ,, 12: 16—17.
(14) పేతురు అగ్రిప్పకు భయపడి కైసరయ్యకు వెళ్లుట. (§ 51.) ........................ ,, 12: 18—19.
(15) పేతురు చెఱసాల దప్పించుకొనినందున కావలివారు చంపబడుట ........................ ,, 12: 18—19.

(2) మొదటి అగ్రిప్పయొక్క మరణము.

(1) అగ్రిప్ప తూరు సీదోనీయులమీద మిక్కిలి కోపపడుట ........................ అ. కా. 12: 20.
(2) తూరు సీదోనీయులు బ్లాస్తుద్వార అగ్రిప్పతో సమాధానపడుట ........................ ,, 12: 20.
(3) నియమింపబడిన దినమందు అగ్రిప్ప ప్రసంగముజేయుట ........................ ,, 12: 21.
(4) ప్రజలందఱు కంఠమెత్తి దేవుని శబ్దమేయని అగ్రిప్పను పొగడుట ........................ ,, 12: 22.
(5) అగ్రిప్ప గర్వపడినందున దూతచే గొట్టబడి పురుగులచే దినబడి చనిపోవుట ........................ ,, 12: 23.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

# II. సువార్త వ్యాపకము.

## 1. ఫిలిప్పు.

### 1. సమరయ్యలో సువార్త ప్రకటించుట.

(1) ఫిలిప్పు ఏడుగురు పరిచారకులలో నొకడు ... ..... అ. కా. 6: 5.

(2) సువార్త ప్రకటించుచు దయ్యములను వెళ్లగొట్టుచు రోగులను స్వస్థపఱుచుట ..... ,, 8: 5—7.

(3) సమరియ్యవారు సంతోషముతో క్రీస్తును నమ్మి బాప్తిస్మముబొందుట. (§ 14.) ..... ,, 8: 8—12.

(4) గారడిసీమోను నమ్మి బాప్తిస్మముపొంది అద్భుతములనుగూర్చి ఆశ్చర్యపడుట. (§ 46.) ..... ,, 8: 13.

(5) అపొస్తలులు సమరయ్యవారు విశ్వసించిరని విని పేతురు యోహానులను బంపుట ..... ,, 8: 14.

(6) పేతురు యోహానులు చేతులుంచినపుడు సమరియ్యులు పరిశుద్ధాత్మనుబొందుట ..... ,, 8: 15—17.

(7) పరిశుద్ధాత్మవరమును కొనగోరినందున గారడిసీమోను శపింపబడుట ..... ,, 8: 18—24.

(8) పేతురు యోహానులు సమరయ్యుల గ్రామములలో సువార్త ప్రకటించి యెరూషలేమునకు వెళ్లుట ... ,, 8: 25.

### 2. ఐథియోపీయదేశపు మంత్రికి బాప్తిస్మమిచ్చుట.

(1) రాణియైన కందాకేయొక్క మంత్రి ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చుట ..... అ. కా. 8: 27.

(2) నపుంసకుడైన మంత్రి రథముపై గూర్చుండి యెషయాగ్రంథమును చదువుచు తిరిగిపోవుట ..... ,, 8: 28.

(3) ఫిలిప్పు దూతయొక్క మాటప్రకారము దక్షిణదిక్కుగాబోయి మంత్రిని గలియుట ..... ,, 8: 26, 29—30.

(4) ఫిలిప్పు రథమెక్కి క్రీస్తునుగూర్చి వివరించి బోధించుట ..... ,, 8: 31—35.

(5) కందాకేయొక్క మంత్రి క్రీస్తును నమ్మినందున ఫిలిప్పు నీళ్లయొద్ద దిగి అతనికి బాప్తిస్మమిచ్చుట ..... ,, 8: 36—38.

(6) ఫిలిప్పు పరిశుద్ధాత్మవలన అదృశ్యుడై అజోతునకు దీసికొనిపోబడుట ..... ,, 8: 39—40.

(7) కందాకేయొక్క మంత్రి సంతోషముతో ఐథియొపియకుబోవుట ..... ,, 8: 39.

(8) ఫిలిప్పు సువార్త ప్రకటించుచు కైసరియ్యజేరుట ..... ,, 8: 40.

(9) ఫిలిప్పు తన నలుగురు కుమార్తెలతో కైసరియ్యలో కాపురముండి పౌలున కాతిథ్యమిచ్చుట. (§ 50.) ... ,, 21: 8—14.

## 2. పేతురు.

### 1. సమరయ్య, లుద్ద.

(1) యోహానుతోగలిసి సమరియలోని సంఘమును దృఢపరచుట ..... అ. కా. 8: 14—25.

(2) లుద్దకు వెళ్లి ఐనెయను బాగుచేయుట .....

(1) లుద్దలోనున్న క్రైస్తవులయొద్దకు బోవుట ..... ,, 9: 32.

(2) ఎనిమిది సంవత్సరములనుండి పక్షవాయువుగలిగిన ఐనెయను గనుగొనుట ..... ,, 9: 33.

(3) ఐనెయను క్రీస్తుపేర స్వస్థపఱుచుట ..... ,, 9: 34—35.

(4) లుద్ద సారోనులలో నున్నవారందఱు ప్రభువును విశ్వసించుట ..... ,, 9: 35.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

## 2. యొప్పేకు వెళ్లి దొర్కాను బ్రతికించుట.

(1) దొర్కా మంచి ప్రవర్తనగలదై యొప్పేలో నివసించుట .......... అ. కా. 9: 36.
(2) దొర్కా చనిపోయి కడగబడి మేడగదిలో నుంచబడుట .......... ,, 9: 36—37.
(3) లుద్దలోనున్న పేతురు యొప్పేకు రప్పింపబడుట .......... ,, 9: 38—39.
(4) విధవలు దుఃఖించుచు దొర్కా కుట్టి యిచ్చిన బట్టలు పేతురునకు జూపించుట .......... ,, 9: 39.
(5) పేతురు మేడగదినుండి అందఱిని బయటికి బంపివేయుట .......... ,, 9: 40.
(6) పేతురు మోకాళ్లూని ప్రార్థించి దొర్కాను బ్రతికించుట .......... ,, 9: 40—41.
(7) యొప్పేలో చాలమంది ప్రభువును విశ్వసించుట .......... ,, 9: 42—43.

## 3. కైసరయ్యకు వెళ్లి అన్యులకు మొదటిసారి బాప్తిస్మమిచ్చుట. (§ 51.)

(1) శతాధిపతియైన కొర్నేలి దేవునియందు భయభక్తులు గలిగియుండుట. (§ 41.) .......... అ. కా. 10: 1—2.
(2) కొర్నేలి దూతచే బోధింపబడి పేతురుకొఱకు యొప్పేకు ముగ్గురు సేవకులను బంపుట .......... ,, 10: 3—8.
(3) పేతురు యొప్పేలో చర్మకారునియింట మేడగదిలో ప్రార్థించుట .......... ,, 10: 9.
(4) దర్శనమందు నానావిధ జంతువులు గల్గి పైనుండివచ్చిన యొక దుప్పటిని జూచుట .......... ,, 10: 10—12.
(5) మృగములను జంపి తినుమనుశబ్దము ముమ్మారు వినుట .......... ,, 10: 13 16.
(6) అపవిత్రమైనది నేనెన్నడు తినలేదని పేతురు ముమ్మారుత్తరమిచ్చుట .......... ,, 10: 14—16.
(7) దర్శనమందలి దుప్పటి తిరిగి యాకాశమున కెత్తబడుట .......... ,, 10: 16.
(8) దర్శనమునుగూర్చి యాలోచించుచుండగా రాయభారులు వచ్చుట .......... ,, 10: 17—18.
(9) రాయభారులతో బోవుట కాత్మచే ప్రేరేపింపబడుట .......... ,, 10: 19—20.
(10) రాయభారులను జేర్చుకొని భోజనము బెట్టుట .......... ,, 10: 21—23.
(11) రాయభారులతో యొప్పేలోని సహోదరులతో కైసరయ్యకు వెళ్లుట .......... ,, 10: 23—24.
(12) కొర్నేలి సంతోషముతో పేతురును తనయింట జేర్చుకొనుట .......... ,, 10: 24—25.
(13) కొర్నేలి తాను బొందిన దర్శనమును వివరించుట .......... ,, 10: 26—32.
(14) దేవుడు పక్షపాతికాడనియు క్రీస్తుచే రక్షణ కలుగునని పేతురు బోధించుట .......... ,, 10: 34—43.
(15) బోధ వినుచున్న వారందఱు పరిశుద్ధాత్మనుబొంది అన్యభాషలతో మాటలాడుట .......... ,, 10: 44—46.
(16) అన్యులుకూడ పరిశుద్ధాత్మను బొందుటచే పేతురు బాప్తిస్మమిచ్చుట .......... ,, 10: 47—48.
(17) పేతురన్యులతో భుజించినందున యెరూషలేములో నేరమువోపబడుట .......... ,, 11: 1—3.
(18) యొప్పేలో జూచిన దర్శనమును అన్యులు పరిశుద్ధాత్మను బొందుటను పేతురు వివరించుట .......... ,, 11: 4—7.
(19) అన్యులు మనస్సు దిప్పుకొనుచున్నారని విని యెరూషలేమువారు దేవుని స్తుతించుట .......... ,, 11: 18.

# 3. పౌలు.

## 1. పుట్టుక, యౌవనము, దేహస్థితి.

(1) బెన్యామీను గోత్రికుడు, పరిసయ్యుడు .......... { అ. కా. 23: 6. / రోమా. 11: 1.
(2) గొప్ప వర్తకము మంచి రేవుగల తార్సులో బుట్టుట .......... అ. కా. 22: 3.
(3) తార్సుపట్టణము అతెనొడోరసు అరెతసు మొదలగు పండితులకు ప్రసిద్ధము .......... ,, 17: 28.
(4) క్లౌదిలూసియావలె అతిశ్రేష్ఠమైన రోమా హక్కుగలవాడు .......... ,, 22: 25—29.
(5) బాల్యమునుండి యెరూషలేములో తన అక్కయింటనుండి రబ్బియైన గమలీయేలునొద్ద విద్యనేర్చుకొనుట .......... { ,, 23: 16. / ,, 26: 4—5.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(6) మతవిద్యలో తన తరగతిలోనున్న వారనందఱిని గెలుచుట ........ గలతి. 1: 14.
(7) అప్పుడప్పుడు తార్సునకు బోయి కొంచెము అన్యవిద్యకూడ నేర్చుకొనుట ........ అ. కా. 17: 18.
(8) ఏదైన ఒక చేతిపని నేర్చుకొను యూదుల వాడుకచొప్పున పౌలు డేరాపనిని నేర్చుకొనుట ...... ,, 18: 3. 2 కొరిం. 11: 9. ,, 12: 13—14.
(9) పొట్టివాడును బలహీనుడునైనప్పటికి, వాక్చాతుర్యము గలిగియుండుట ........ 2 కొరిం. 10: 10. అ. కా. 14: 12.
(10) పౌలు శరీరములో ముల్లుగలవాడనుటచే ఏదో ఒక రోగము బహుశ కండ్ల జబ్బుగలిగి యుండును ... 2 కొరిం. 12: 7.
(11) పౌలు కండ్ల జబ్బుగలవాడనుటకు ఋజువులు.
 (1) పౌలు తన యుత్తరములు ఇతరులచేత వ్రాయించుట ........ గలతి. 6: 11.
 (2) గలతియ పత్రికచివరను పౌలు తనచేతితో పెద్ద అక్షరములు వ్రాయుట........ ,, 6: 11.
 (3) గలతీయులు పౌలుయొక్క జబ్బుకండ్ల నసహ్యించుకొనక తమ కండ్లను మార్చుకొనగోరుట ...... ,, 4: 14—15.
 (4) పౌలు సభను తేఱిచూచియు ప్రధానయాజకుని గుర్తించలేకపోవుట ........ అ. కా. 23: 1, 5.

## 2. హింసకుడు, క్రొత్త మతస్థుడు.

(1) పౌలు స్తెఫను చావునకు సమ్మతించి నరహంతకుల బట్టలను గాపాడుట ........ అ. కా. 22: 20.
(2) అధికారముపొంది క్రైస్తవులైన స్త్రీ పురుషులను ఖైదులో వేయించుట ........ ,, 26: 10.
(3) దేవుని దూషించునట్లు క్రైస్తవులను బలవంతపెట్టి కొందఱిని కొట్టించి కొందఱిని జంపించుట ...... ,, 26: 10—11.
(4) హింసచేత పారిపోవుచున్నవారిని అన్యపట్టణములమట్టునకు దరుముట ........ ,, 26: 11.
(5) దమస్కులోని క్రైస్తవులను బట్టి తెచ్చుటకు ప్రధానయాజకునియొక్క అధికారము పొందుట. (§ 52.).. ,, 9: 1—3.
(6) దమస్కును సమీపించుచుండగా పౌలు మధ్యాహ్నమందు ప్రకాశమైనవెలుగుచే చుట్టుకొనబడుట ... ,, 9: 3. ,, 26: 13.
(7) పౌలు తనతోనున్నవారిలో వెలుగును జూచి నేలబడి శబ్దము వినుట ........ ,, 9: 4—7.
(8) ప్రభువైన క్రీస్తు సౌలునకు కనబడి నన్నెందుకు శ్రమపఱుచుచున్నావని యడుగుట........ ,, 9: 4—6.
(9) సౌలు తనకు యేసుక్రీస్తు దర్శనమిచ్చెనని తెలిసికొనుట........ 1 కొరిం. 15: 8.
(10) సౌలు భయపడి వణికి నేనేమి చేయవలెనని అడిగి దమస్కునకుపోవుట కాజ్ఞపొందుట ........ అ. కా. 9: 6.
(11) ఎవని జూడక శబ్దమును మాత్రము విని సౌలుతో నున్నవారు మూగవారై నిలుచుట........ ,, 22: 9. ,, 9: 7.
(12) సౌలు లేచి నిలిచి ఎవనిని జూడలేకపోవుట ........ ,, 9: 6—7.
(13) సౌలు తనతో నున్నవారిచే దమస్కులోని యూదయింటికి నడిపింపబడుట........ ,, 9: 8—11.
(14) సౌలు చూపును బొందక మూడు దినములు ఉపవాసముతో దేవుని ప్రార్థించుచుట ........ ,, 9· 9—11.
(15) అననీయ చేతులుంచినందున దృష్టిపొందినట్లు సౌలు దర్శనమందు జూచుట ........ ,, 9: 12.
(16) సౌలునొద్దకు బొమ్మని ప్రభువు దర్శనమందు అననీయతో జెప్పుట ........ ,, 9: 10—12.
(17) అననీయ సౌలు చేయుచున్న క్రూరహింసల నెఱిగినవాడై అతనియొద్దకుబోవ వెఱచుట ........ ,, 9: 13—16.
(18) దేవుడు సౌలుయొక్క ప్రస్తుతస్థితిని అతనికి రాబోవు శ్రమలను అననీయకు దెలిపి పొమ్మనుట ......
(19) సౌలు అననీయచే దృష్టిని బాప్తిస్మమును బొంది ఆహారము పుచ్చుకొనుట ........ ,, 9: 17—18:
(20) యేసే యూదుల మెస్సీయాయనియు దేవుని కుమారుడనియు పౌలువెంటనే సునగోగులో ఋజువుజేయుట ,, 9: 19—20.
(21) పౌలు అరేబియాకుబోయి మూడేండ్లు పనికొఱకు సిద్ధపడి దమస్కునకు తిరిగి వచ్చుట ........ గల. 1: 17—18.
(22) యూదులు రాజైన అరెతాయొక్క అధిపతితో పౌలును జంప యత్నించుట ........ అ. కా. 9: 23—24. 2 కొరిం. 11: 32.
(23) శిష్యులు గోడమీదనుండి రాత్రిలో పౌలును గంపలో క్రిందికి దింపుట ........ అ. కా. 9: 25.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(24) పౌలు యెరూషలేమునకు వచ్చినప్పుడు బర్నబానిలనమాత్రమే చేర్చుకొనబడుట. (§ 34.) ......... అ. కా. 9: 26—27.
(25) పౌలు బర్నబాద్వార పెద్దలతో జేర్చుకొనబడి ధైర్యముతో హెల్లేనీయులకు బోధించుట .......... ,, 9: 28.
(26) శత్రువులచేత జంపబడకుండునట్లు పౌలు కైసరయద్వార తార్సునకు బంపబడుట .............. ,, 9: 29—31.

## 3. పెద్ద అంతియొఖైయ సంఘము స్థాపింపబడుట.

(1) స్తెఫను చనిపోయిన తరువాత చెదిరిపోయినవారు కుప్రద్వార అంతియొఖైయకు వచ్చుట. (§ 50.) ... అ. కా. 11: 19—20.
(2) హెల్లేనీయులు సువార్త విని ప్రభువును విశ్వసించుట.......... ........................ ,, 11: 21.
(3) యెరూషలేము సంఘస్థులు కుప్రీయుడైన బర్నబాను అంతియొఖైయకు బంపుట ............... ,, 11: 22.
(4) బర్నబా సంఘస్థులను జూచి సంతోషించుచు స్థిరపడునట్లు వారికి బోధించుట ............... ,, 11: 23.
(5) బర్నబా తార్సునకు బోయి పౌలును అంతియొఖైయకు దీసికొనివచ్చుట ............... ...... ,, 11: 25.
(6) బర్నబా పౌలుతోగలిసి ఒక సంవత్సరము అంతియొఖైయలో బోధించుట........................ ,, 11: 26.
(7) అంతియొఖైయ సంఘస్థులు మొదట క్రైస్తవులనబడుట ................................ ,, 11: 26.
(8) ప్రవక్తయైన అగబు యెరూషలేమునుండి అంతియొఖైయకు వచ్చుట. (§ 40.) ................ ,, 11: 27—28.
(9) అగబు ప్రవచనప్రకారము క్లౌది కైసరుకాలములో కఱవు గలుగుట ........................ ,, 11: 28—29.
(10) అంతియొఖైయ క్రైస్తవులు బర్నబా సౌలులచే యూదయ్యకు సహాయమునుబంపుట ............. ,, 11: 29—30.
(11) కొంతకాలమునకు పౌలు బర్నబాలు జాన్మార్కుతో అంతియోఖైయకు దిరిగి వచ్చుట ............ ,, 12: 24—25.

## 4. పౌలుయొక్క మొదటి ప్రయాణము.

(1) అంతియొఖైయ. (సురియలోని.) (§ 50.)

(1) బర్నబాను పౌలును వేరుపఱుచుటకు సభికులు పరిశుద్ధాత్మచే ప్రేరేపింపబడుట ............... అ. కా. 13: 1—2.
(2) సభికులు ప్రార్థనోపవాసములు చేసి పౌలు బర్నబాలమీద చేతులుంచి పంపుట ...... ........ ,, 13: 3.
(3) పౌలు బర్నబాలు తమకు సహాయముగా బర్నబా అల్లుడైన జాన్మార్కును వెంటబెట్టుకొని పోవుట. (§ 36.) ,, 13: 5.

(2) సెలైకీయ.

(1) అంతియొఖైయ రేవైన సెలైకీయలో ఓడనెక్కుట ................................. అ. కా. 13: 4.

(3) సలమీ. (కుప్రలోని.)

(1) యూదుల సునగోగులో క్రీస్తుసువార్త ప్రకటించుట ............................... అ. కా. 13: 5.

(4) పాఫు. (కుప్రలోని.) (§ 54.)

(1) కుప్రయొక్క అధిపతియైన సెర్గిపౌలు క్రీస్తుసువార్త నంగీకరించునట్లుండుట .................. అ. కా. 13: 7.
(2) మాంత్రికుడైన ఎలుమ బరియేసు తన అధిపతి మనస్సును మళ్లింప యత్నించుట ................ ,, 13: 6—8.
(3) పౌలు పరిశుద్ధాత్మతో నిండుకొని ఎలుమను తేఱిచూచి కొంతకాలమువరకు గుడ్డితనము పొందునట్లు శపించుట. ,, 13: 9—11.
(4) అధిపతియైన సెర్గిపౌలు జరిగిన సంగతి జూచి ప్రభువును విశ్వసించుట ................ ...... ,, 13: 12.

(5) పెర్గె. (పంఫులియలోని.)

(1) జాన్మార్కు పౌలు బర్నబాలను విడిచి యెరూషలేమునకు బోవుట ............... ......... అ. కా. 13: 13.

(6) అంతియొఖైయ. (పిసిదియలోని.)

(1) మొదట యూదులకు బోధించునట్లు సునగోగునకు బోవుట ............................ అ. కా. 13: 14.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(2) సునగోగు షెలియాకుచే కోరబడి పౌలుచేసిన ప్రసంగము. (§ 2.) ........................

(1) పూర్వకాలమునుండి దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తులో అరణ్యములో కానానులో న్యాయాధిపతులద్వారా రాజులద్వారా రక్షించుట క్రీస్తురాకకు ముంగురుతులై యున్నవి ............ అ. కా. 13: 15—23.

(2) తుదకు బాప్తిస్మమిచ్చు యోహానుచే ప్రకటింపబడి మెస్సీయా వచ్చెను .................. ,, 13: 24—25.

(3) మెస్సీయ ప్రవచనములన్ని నెరవేర్చినను యూదులాయనను లక్ష్యపెట్టక చంపిరి......... ... ,, 13: 26—29.

(4) యేసు మన పాపములకొఱకు చనిపోయి దావీదు ప్రవచనముల ప్రకారము తిరిగి లేచినందుకు మేము సాక్షులము ,, 13: 30—32.

(5) యేసుద్వారా పాపక్షమాపణ కలుగునని మేము బోధించుచున్నాము, ఆయనే మీ మెస్సీయా ...... ,, 13: 38—39.

(3) కొందఱు యూదులు ప్రసంగము విని విశ్వసించి స్థిరపఱుపబడుట ........................ ,, 13: 43.

(4) అన్యులు క్రీస్తుసువార్త వినగోరుచున్నందున యూదులోర్వలేక పౌలుబర్నబాలను ఎదిరించి దూషించుట. ,, 13: 44—45.

(5) యూదుల విరోధము జూచి పౌలు అన్యులకు సువార్త ప్రకటింపగా అనేకులు విశ్వసించుట ......... ,, 13: 46—48.

(6) యూదులు పౌలుబర్నబాలను హింసించుటకు గొప్పవాండ్రను రేపి వారిని వెళ్లగొట్టించుట............ ,, 13: 49—52.

(7) ఈకొనియ.

(1) సువార్త ప్రకటించుటచే చాలమంది యూదులు అన్యులు విశ్వసించుట .................. అ. కా. 14: 1.

(2) యూదులు పౌలుబర్నబాలను అవమానపఱచి రాళ్లతో గొట్టునట్లు జనసమూహములో కొందఱిని రేపుట. ,, 14: 2—5.

(3) పౌలు బర్నబాలు కుట్ర తెలిసికొని తప్పించుకొని పారిపోవుట......................... ,, 14: 6.

(8) లుస్త్ర. (లుకయోనియలోని.)

(1) పౌలు కుంటివాని విశ్వాసమునుబట్టి బాగుజేయుట ................ .................. అ. కా. 14: 7—10.

(2) లుకయోనియ వారు పౌలు బర్నబాలు దేవతలని యెంచి పూదండలు వేసి యాగములు చెల్లింప సిద్ధపడుట. ,, 14: 11—14.

(3) పౌలు బర్నబాలు ప్రయాసముతో యాగములు నిలిపి సర్వసృష్టికర్తయగు దేవుని ఆరాధింపవలెనని చెప్పుట. ,, 14: 15—18.

(4) అంతియొకైయ ఈకొనియలనుండి వచ్చిన యూదుల ప్రేరేపణచే పౌలు చచ్చునట్లు రాళ్లతో గొట్టబడుట. ,, 14: 19.

(5) తిమొథెయు లుస్త్ర క్రైస్తవులతో గలిసి పౌలును పరామర్శించి రహస్యముగా దెర్బేకు దీసికొనిపోవుట ... { ,, 14: 20—21.<br>2 తిమొ. 3: 11. }

(9) దెర్బే.

(1) చాలామంది విశ్వసించుమట్టుకు పౌలు బోధించుట .............................. అ. కా. 14: 21—22.

(10) ఇంటికి తిరిగి వచ్చుట.

(1) లుస్త్ర ఈకొనియ అంతియొకైయసభలను దర్శించి స్థిరపరచి పెద్దల నేర్పఱచి వారిని దేవునికప్పగించుట. అ. కా. 14: 23.

(2) పిసిదియ పంఫులియద్వారా పెర్గేకు వచ్చి అత్తలయకు బోయి అంతియొకైయకు వోడనెక్కుట ...... ,, 14: 24—26.

(3) అంతియొకైయ సంఘమునుకూర్చి అన్యులుకూడ ప్రభువును విశ్వసించుచున్న విధమును వివరించి తెలుపుట. ,, 14: 27—28.

## 5. యెరూషలేములోని ఆలోచనసభ.

(1) బర్నబా పౌలుల మొదటి ప్రయాణమునుగూర్చి యెరూషలేమువఱకు తెలియబడుట................. అ. కా. 15: 1.

(2) ఏ అధికారములేక కొందఱు వచ్చి అన్యులగు క్రైస్తవులు ఛేదనసంస్కారము పొందవలెనని నేర్పించుట.... ,, 15: 1.

(3) అంతియొకైయలో గొప్పవాదమైనందున తీర్పుకొఱకు పౌలు బర్నబాలు యెరూషలేమునకు పంపబడుట .. ,, 15: 2.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(4) పౌలు బర్నబాలు వారి ప్రయాణఫలము అపొస్తలులకు పెద్దలకు సభికులకు తెలియజేయుట ......... అ. కా. 15: 3—4.

(5) పరిసయ్యులైన క్రైస్తవులు అన్యులు ఛేదనసంస్కారముపొంది మోషేబోధలను గైకొనవలెనని వాదించుట. ,, 15: 5.

(6) పేతురు సభలో లేచి తెలిపిన విషయములు. ......................................

(1) ఛేదనసంస్కారము బోధనప్రమాణములేని కొర్నేలికి పరిశుద్ధాత్మ నిచ్చుటచేత ఇంతకుమునుపు అన్యులను గూర్చి దేవుడు ఏర్పాటు చేసియున్నాడు. (§ 41, 51.) ......................... ,, 15: 6—8.

(2) అన్యులును యూదులును దేవునిచే జేర్చుకొనబడి విశ్వాసమునుబట్టి రక్షింపబడుచున్నారు గనుక మనము మోయలేని రెండింతల భారము వారిమీద మోపకూడదు ................ ,, 15: 9—11.

(7) సభాధ్యక్షుడైన యాకోబు చెప్పిన సంగతులు. ......................................

(1) పేతురు చెప్పినప్రకారము దేవుడన్యులను చేర్చుకొనుచున్నాడు ...................... ,, 15: 13—14.

(2) ప్రవక్తయైన ఆమోసు చెప్పినప్రకారము యూదులనేగాక దేవుడన్యులందఱిని చేర్చుకొనును....... { అ. కా. 15: 15—18. / ఆమోసు. 9: 11—12. }

(3) ఛేదనసంస్కారము బోధనప్రమాణము అన్యులైన క్రైస్తవులపై మోపవద్దు .................. అ. కా. 15: 10, 19.

(4) విగ్రహార్పితము, రక్తము, గొంతుక పిసుకుటచే చచ్చినదానిని, జారత్వము విసర్జింపవలెనని ఆజ్ఞాపింతము. ,, 15: 20.

(8) అపొస్తలులును పెద్దలును తీర్పునకొప్పుకొని వ్రాసిన సంగతులు. .....................

(1) అన్యులైన క్రైస్తవుల సహోదరులకు వందనములు ................................. ,, 15: 23.

(2) ఏ యధికారములేక యూదయనుండి వచ్చి మిమ్మును తొందరపెట్టినవారినిగూర్చి విచారపడుచున్నాము. ,, 15: 24.

(3) పౌలు బర్నబాలయొక్క అధికారమును అపొస్తలత్వమును ఒప్పుకొని వారిపనికి సమ్మతించుచున్నాము. గలతి. 2: 7—9.

(4) మీరడిగిన సంగతినిగురించి ఆలోచన సభవారి తీర్పు. ..............................

(1) బోధనప్రమాణము ఛేదనసంస్కారము అన్యులైన క్రైస్తవులకు అగత్యమైనవికావు .......... అ. కా. 15: 19.

(2) విగ్రహార్పితము తినకూడదు ............................................. ,, 15: 20.

(3) రక్తము తినకూడదు .................................................... ,, 15: 20.

(4) గొంతు పిసుకుటవలన చచ్చినదానిని తినకూడదు ................................ ,, 15: 20.

(5) జారత్వము తగదు ..................................................... ,, 15: 20.

(6) యెరూషలేములోని బీదను జ్ఞాపకము చేసికొనవలయును ......................... గలతి. 2: 10.

(9) తీర్పును తెలుపుటకు యూదాసీలలు పౌలుబర్నబాలతో అన్యులైన క్రైస్తవులయొద్దకు పంపబడుట ...... అ. కా. 15: 21—27.

(10) అంతియొకైయకు వచ్చి తీర్పును వినిపింపగా సభికులు విని సంతోషించుట ..................... ,, 15: 30—32.

(11) యూదాసీలలు కొన్నిదినములక్కడనుండి క్రొత్త అన్యుల సభికులనందరిని స్థిరపఱుచుట ............ ,, 15: 32—33.

(12) యూదా యెరూషలేమునకు పోవుట. సీల పౌలుబర్నబాలతో నుండ నిశ్చయించుకొనుట. (§ 35. 37.)... ,, 15: 33—34.

## 6. పౌలుయొక్క రెండవ ప్రయాణము.

(1) అంతియొకైయ. (సురియలోని.) (§ 50.)

(1) మొదటి ప్రయాణములో ఏర్పడిన క్రైస్తవులను దర్శించుటకు పౌలు బర్నబాను ప్రేరేపించుట. (§ 34.)... అ. కా. 15: 35—36.

(2) బర్నబా మొదటి ప్రయాణములో పారిపోయిన తన అల్లుడైన జాన్మార్కును వెంటబెట్టుకొనిపోవుట కిష్టపడుట. ,, 15: 37.

(3) పౌలు బర్నబాలు వేరుపడుట ..............................................

(1) పౌలొప్పనందున బర్నబా మార్కును వెంటబెట్టుకొని స్వస్థలమైన కుప్రకు వెళ్లుట. (§ 54.) ...... ,, 15: 38—39.

(2) పౌలు సీలలు గలిసి సురియ కిలికియలోని సభలను దర్శించుచుబోవుట.................. ,, 15: 40—41.

(3) పౌలు పోవుచుండగా ప్రతిపట్టణములో యెరూషలేము సభయొక్క తీర్పుచెప్పుట ............ ,, 16: 4.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(2) తార్సు.

(1) తార్సు మార్గమందున్నందున బహుశ పౌలు దర్శించియుండును ........................

(3) దెర్బే.

(1) మొదటి ప్రయాణమందేర్పడిన క్రైస్తవసంఘమును దర్శించి స్థిరపఱుచుట .................... అ. కా. 16: 1.

(4) లుస్త్ర.

(1) మొదటి ప్రయాణమందు క్రైస్తవుడైన తిమోతెయుయొక్క యింటనుండుట. (§ 38.) ............ ,, 16: 1.

(2) తిమోతెయుయొక్క తండ్రి—హెల్లేనీయుడు, తల్లి—యూదురాలైన ఐనీకే, అవ్వ—లోయి .......... { ,, 16: 2. / 2 తిమో. 1: 5.

(3) లుస్త్ర ఈకొనియ క్రైస్తవులవలన తిమోతెయు మంచి సాక్ష్యమును బొందుట.................. అ. కా. 16: 2.

(4) తల్లి యూదురాలగుటచేత యూదుల పద్ధతిప్రకారము, తిమోతెయు యూదునిగా పెంచబడుట ......

(5) తిమోతెయు పుట్టుకవలన పరిసయ్యుడగుటచే సువార్త సంచారములందు పరిసయ్యులచే చేర్చుకొనబడుట

(6) పౌలు తిమోతెయునకు ఛేదనసంస్కారము చేయించి వెంటబెట్టుకొనిపోవుట.................... ,, 16: 3—5.

(5) ఫ్రుగియ. ........................................................ ,, 16: 6.

(6) గలతియ.

(1) గలతియలో ప్రేమతో చేర్చుకొనబడి సంఘమును స్థాపించుట ........................ అ. కా. 16: 6.

(2) పౌలునకు కండ్ల జబ్బుగలిగినందున గలతీయులు తమ కండ్లను మార్చుకొనుటకు సిద్ధులైయుండుట ...... గలతి. 4: 14—15.

(3) గలతీయులు అస్థిరులై క్రీస్తునందును పౌలునందును నిలుకడలేని ప్రేమ గల్గియుండుట ............ { ,, 1: 6. / ,, 3: 1.

(4) గలతీయులు తిరిగి పోయినందున దుఃఖపడి ప్రేమయందు స్థిరపడుట కొరకు యుత్తరము వ్రాయుట ... ,, 4: 14—20.

(7) ఆసియ.

(1) ఆసియలో బోధింపకుండుటకు పరిశుద్ధాత్మచే నివారింపబడుట ........................ అ. కా. 16: 6.

(8) ముసియ.

(1) బితునియకు వెళ్లవలెనని ప్రయత్నముజేసి పరిశుద్ధాత్మచే ఆటంకపరుపబడుట.................. అ. కా. 16: 7.

(2) ముసియద్వార ప్రయాణముచేసి త్రోయకు వచ్చుట ................................ ,, 16: 8.

(9) త్రోయ.

(1) మకెదోనియవాడొకడు వచ్చి సహాయముచేయుమని స్వప్నమందు పౌలునడుగుట ............ అ. కా. 16: 9.

(2) దేవుడు ఐరోపాలో బోధించుటకు పిలిచెననుకొని వెంటనే పౌలు త్రోయకు బైలుదేరుట......... ,, 16: 10.

(3) వైద్యుడైన లూకా పౌలును గలిసికొని అతనితో ఫిలిప్పియికిబోవుట .................... ,, 16: 10—11.

(10) సమొత్రాకేకు.

(1) భూమధ్య సముద్రమందున్న సమొత్రాకేకు ద్వీపములో నొకరాత్రి నిలుచుట ................ అ. కా. 16: 11.

(11) నెయపొలి.

(1) ఫిలిప్పియి పట్టణపురేవైన నెయపొలిలో దిగుట .................................. అ. కా. 16: 11.

(12) ఫిలిప్పియి.

(1) సునగోగు లేనందున మొదటి సబ్బాతున ఏటియొద్దను యూదులను వెదకుట. (§ 56.)............ అ. కా. 16: 13.

(2) యూదులు స్నానముచేసి బట్టలుతుకుకొని ప్రార్థనచేయు స్థలమందు వారిని కలియుట ......... ,, 16: 13.

(3) నదియొద్దను గూర్చుండి అక్కడికి కూడివచ్చిన స్త్రీలతో ప్రసంగముజేయుట ................ ,, 16: 13.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(4) థుయతైరపట్టణపు లూదియా వాక్యము విని నమ్మి తన కుటుంబముతో బాప్తిస్మము పొందుట. (§ 42.) అ. కా. 16: 14—15.

(5) పౌలు తన శిష్యులతోకూడ ఆమె యింటిలో దిగుటకు బలవంతము చేయబడుట ............... ,, 16: 15.

(6) దురాత్మపట్టిన సోదెకత్తె పౌలును వెంబడించి తొందరపెట్టుచుండుట ..................... ,, 16: 16—17.

(7) చాలదినములవఱకు తొందరపెట్టుచున్నందున సహింపలేక పౌలు యేసుపేరట దయ్యమును వెళ్లగొట్టుట. .. 16: 18.

(8) సోదెకత్తెవలనిలాభము పోయినందున దానియజమానులు పౌలును సీలను పట్టుకొని చావడిలోనికీడ్చుట. ,, 16: 19

(9) యూదులైయుండి రోమీయులకు విరోధమైనవి నేర్పించుచున్నారని పౌలు సీలలపై నేరముమోపబడుట. .. 16: 20—21.

(10) సేనాధిపతులీమాటలు విని పౌలు సీలల వస్త్రములను లాగి వారిని బెత్తములతో గొట్టించుట......... ,, 16: 22.

(11) పౌలు సీలలు చాలదెబ్బలు తిని బొండనందు బిగించబడి లోతైన చెరసాలలో నుంచబడుట ......... ,, 16: 23—24.

(12) పౌలు సీలలు మధ్యరాత్రిలో ప్రార్థించుచు సంగీతములు పాడుచుండుట ................. ,, 16: 25.

(13) అకస్మాత్తుగా భూకంపము గలిగి తలుపులు తెరువబడి పౌలు సీలలయొక్క బంధకములు పడిపోవుట .. ,, 16: 26.

(14) చెఱసాలనాయకుడు మేల్కొని ఖైదీలు పాఱిపోయిరని భయపడి స్వహత్య జేసికొనబోవుట ...... ,, 16: 27.

(15) చెఱసాలనాయకుడు పౌలుమాట విని దీపముతో లోపలికి వచ్చి పౌలుసీలలయొక్క పాదములమీదపడుట. ,, 16: 28—29.

(16) రక్షణమార్గమడిగినందున పౌలు అతనికి అతని యింటివారికి క్రీస్తునుగూర్చి చెప్పి బాప్తిస్మమిచ్చుట ... ,, 16: 31—33.

(17) చెఱసాలనాయకుడు వెంటనే పౌలు సీలలను తన యింటికి రప్పించి వారి గాయములు గడిగి భోజనముపెట్టుట. ,, 16: 33—34.

(18) సేనాధిపతులు పౌలు సీలలను రహస్యముగా పంపివేయగోరుట ....................... ,, 16: 35—36.

(19) సేనాధిపతులకు ప్రత్యుత్తరముగా పౌలు చెప్పిన సంగతులు ........................

   (1) న్యాయము విచారింపక రోమీయులమైన మమ్మును బహిరంగముగ గొట్టి చెఱనుంచెదరా! ...... ,, 16: 37.

   (2) రోమీయులమైన మమ్మును అన్యాయముగా గొట్టినవారే వచ్చి మమ్మును విడిపింపవలెను ......... ,, 16: 37.

(20) సేనాధిపతులు పౌలు సీలలు రోమీయులని తెలిసికొని భయపడి వచ్చి వారిని పొమ్మని బతిమాలుట. ... ,, 16: 38—39.

(21) పౌలు సీలలు లూదియాయింటికిబోయి క్రైస్తవులనుగలిసి వారి నాదరించి బైలుదేఱిపోవుట ........ .. 16: 40.

(22) ఫిలిప్పీయులు అందఱికంటె ఎక్కువప్రేమతో పౌలునకు సహాయద్రవ్యము పంపుట ............ { 2 కొరిం. 11: 8—9. / ఫిలిప్పీ. 4: 15—16. }

(23) ఫిలిప్పయిలో కొట్టబడినదిగాక మఱి ఏడుమాఱులు ఇతరస్థలములలో పౌలు కొట్టబడుట ......... 2 కొరిం. 11: 23—24.

## (13) అంపిపొలి.

(1) పౌలు అంపిపొలిని దర్శించుట ........................................... అ. కా. 17: 1.

## (14) అపొల్లోనియ.

(1) పౌలు అపొల్లోనియను దర్శించి థెస్సలొనీకకు బోవుట.............................. అ. కా. 17: 1.

## (15) థెస్సలొనీక.

(1) సునగోగులో 3 సబ్బాతు దినములు పౌలు మెస్సీయా శ్రమపడి చనిపోయి తిరిగి లేవవలెనని రూఢిజేయుట. అ. కా. 17: 1—3.

(2) శ్రమపడి చనిపోయిన యేసే యూదుల మెస్సీయాయని ఋజువుచేయుట ......... ......... ,, 17: 3.

(3) కొందఱు యూదులు, కొందఱు శ్రేష్ఠులైన స్త్రీలు, చాలమంది హెల్లేనీయులు, విశ్వసించుట ...... ,, 17: 4.

(4) విశ్వసింపని యూదులు యాసోనుయింటిపైబడి అపొస్తలులను ఈడ్చుకొని వచ్చుటకు ప్రయత్నించుట... .. 17: 5.

(5) అపొస్తలులను కనుగొనలేక అల్లరిమూక యాసోనును అధికారులయొద్దకు ఈడ్చుకొనిపోవుట ...... .. 17: 6.

(6) కైసరుయొక్క అధికారమునకు విరోధముగా నేర్పించువారిని చేర్చుకొనిరని యాసోనుపై నేరముమోపుట. .. 17: 7.

(7) యాసోను అధికారులకు జామీనిచ్చి విడిపించుకొని పౌలు సీలలను బెరాయకు పంపుట........... .. 17: 8—10.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర నుదాహరణముల వివరణలో జూడుము.

(16) బెరయ.

(1) బెరైయవారు పౌలుమాటలు విని ఆ మాటలను సత్యగ్రంథమునుబట్టి పరీక్షించుట . . . . . . . . . . . . . అ. కా. 17: 11.
(2) చాలమంది యూదులు ఘనతగల హెల్లేనీ స్త్రీ పురుషులు యేసును విశ్వసించుట . . . . . . . . . . . . . . ,, 17: 12.
(3) థెస్సలొనీకే యూదులు వచ్చి అపొస్తలులకు విరోధముగా బెరైయవారిని రేపుట . . . . . . . . . . . . . . ,, 17: 13.
(4) తరుమవచ్చినవారిని మోసపుచ్చుటకు క్రైస్తవులు పౌలును సముద్రదిక్కునకు దీసికొనిపోవుట . . . . . . . . . ,, 17: 13.
(5) క్రైస్తవులు రహస్యముగా పౌలును అతేనైయకు దీసికొనిపోయి తిమొథి సీలను బంపుటకు తిరిగివచ్చుట . . . ,, 17: 14—15.

(17) అతేనై. (§ 57.)

(1) పట్టణము విగ్రహములతో నిండియుండుటను జూచి కోపపడుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . అ. కా. 17: 16.
(2) యూదులతోను భక్తిగలవారితోను ప్రతిదినము సునగోగులోను సంతవీధులలోను ప్రసంగించుట . . . . . . ,, 17: 17.
(3) ఎపికూరీయులు, స్తోయికులు అనే విద్వాంసులు పౌలును ఎదిరించుట. (§ 47, 48.) . . . . . . . . . . . . . . ,, 17: 18.
(4) అరేయొపగ కొండమీద ప్రసంగించుటకు పౌలు ఎగతాళిగ దీసికొనిపోబడుట . . . . . . . . . . . . . . . . ,, 17: 19.
(5) అతేనీయులు క్రొత్తసంగతులు విను నిష్టముగలవారగుటచే క్రొత్త మతమునుగూర్చి వినగోరుట . . . . . . ,, 17: 21.
(6) మార్సుకొండ లేక అరేయొపగకొండమీద పౌలుచేసిన ప్రసంగము . . . . . . . . . . . . . . . . . . . .
(1) చాల భక్తిగలవారను మెప్పుమాటతో ప్రసంగమారంభించుట . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 22.
(2) ఆరాధనస్థలములు చూచుచుండ తెలియని దేవునికని వ్రాయబడిన వేదికను జూచితిని . . . . . . . . . ,, 17: 23.
(3) మీకు తెలియబడని దేవునినే మీకు తెలియజేయబోవుచున్నాను . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 23.
(4) ఆయనే మనుష్యులను లోకమును సృష్టించెను . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 24.
(5) ఆయన సర్వవ్యాపి గనుక ఆయనకు గుడి యగత్యముకాదు . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 24.
(6) ఆయన అన్నిటిని పోషించుటచే ఆయనకు అన్నపానములు అక్కరలేదు . . . . . . . . . . . . . . . . . ,, 17: 25.
(7) సకల రాష్ట్రముల మనుష్యులను ఏకరక్తమువలన సృష్టించెను . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 26.
(8) ఆయన నివాసస్థలముల పొలిమేరలను ఏర్పరచెను . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 27.
(9) ఆయనను ఆసక్తితో వెదకి కనుగొనుటకు ఇదంతయు జేసెను . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 26—27.
(10) మనము ఆయన సంతానమై యున్నందున ఆయనను వెదకి కనుగొనుట మన స్వాభావికధర్మమే . . . . . . ,, 17: 27—28.
(11) వెండి బంగారపు విగ్రహములను జేసికొనుటచేత దేవునిని మనలను హీనపరచుకొనుచున్నాము . . . ,, 17: 29.
(12) అజ్ఞానకాలములు దేవుడు చూడనట్లుండుటచేత ఇప్పుడు పశ్చాత్తాపము అవసరమైయున్నది . . . . . . ,, 17: 30.
(13) దేవుడు న్యాయపుతీర్పుదినము నియమించియున్నాడు . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 17: 31.
(14) ఆయన న్యాయకర్తను మృతులలోనుండి లేపుటచేత తీర్పును స్థిరపరచి యున్నాడు . . . . . . . . . . . ,, 17: 31.
(15) ఈ న్యాయాధిపతియెదుట నిలుచుటకు మనము పునరుత్థానము పొందవలెను . . . . . . . . . . . . . . ,, 17: 31.
(7) పునరుత్థానమను మాట విని కొందఱు అపహాస్యము చేయగా కొందఱు మఱల విందుమని చెప్పుట . . . . . ,, 17: 32.
(8) దివొనుసియు దమరి మొదలగువారు వాక్యము విని నమ్మగా పౌలు మరియొకడు రాకుండునట్లు వెళ్లుట . . . ,, 17: 33—34.

(18) కొరింథు. (§ 58.)

(1) యూదులు రోమను విడిచివెళ్లుటకు క్లౌదికైసరు సెలవిచ్చుట . . . . . . . . . . . . . . . . . . . . . . . అ. కా. 18: 2.
(2) క్లౌదియొక్క ఆజ్ఞనొప్పున ఇతలీయనుండివచ్చిన అకుల ప్రిస్కిల్లలయొద్ద డేరాపనిచేసి జీవించుట . . . . . . ,, 18: 3.
(3) ప్రతిసబ్బాతున సునగోగులో బోధించుచు యేసును నమ్మునట్లు యూదులను హెల్లేనీయులను ప్రేరేపించుట. ,, 18: 4.
(4) బెరైయనుండి సీలయును తిమొథియును పౌలునొద్దకు వచ్చుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 18: 5.
(5) యేసే మెస్సీయా అని పౌలు యూదులకు ఆసక్తితో బోధించుట . . . . . . . . . . . . . . . . . . . . . ,, 18: 5.
(6) యూదులు ఎదురాడి దూషించినందున పౌలు రాష్ట్రికులయొద్దకు వెళ్లుదునని చెప్పుట . . . . . . . . . . . ,, 18: 6.
(7) సునగోగుతో గలిసియున్న యింటిలోనున్న దైవభక్తిగల యూస్తుతో నుండుట . . . . . . . . . . . . . . . ,, 18: 7.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(8) సునగోగు అధికారియైన క్రిస్పు తన కుటుంబముతోను ఇంక చాలమందితోను బాప్తిస్మము పొందుట ... అ. కా. 18: 8.

(9) దేవుడు దర్శనమందు పౌలుతో జెప్పిన సంగతులు ........................

(1) భయపడక ధైర్యముతో మాటలాడుము .................................. ,, 18: 9.

(2) నేను నీకు తోడైయుండును గనుక నీకెవరును కీడుచేయరు .................. ,, 18: 9.

(3) కొరింథులో నాకు విస్తారజనమున్నది .................................. ,, 18: 10.

(10) పౌలు దేవునివాక్యము బోధించుచు ఒకటిన్నర సంవత్సరము కొరింథులో నుండుట ................ ,, 18: 11.

(11) యూదులు పగబట్టి పౌలును న్యాయాధికారియైన గల్లియోనునొద్దకు దెచ్చుట .................. ,, 18: 12.

(12) బోధనప్రమాణమునకు విరోధమైన దైవారాధన ప్రజలకు నేర్పించుచున్నట్లు పౌలుపై నేరముమోపుట ... ,, 18: 13.

(13) గల్లియోను అందులను యూదులనుకొని వారి మతభేదములను విచారింపనొల్లకుండుట ........... ,, 18: 14—16.

(14) హెల్లేనీయులు సోస్తెనేనును బట్టుకొని లక్ష్యపెట్టని గల్లియోను న్యాయపీఠమునెదుట గొట్టుట ...... ,, 18: 17.

(15) పౌలు చాలకాలమైన తరువాత క్రైస్తవులయొద్ద సెలవుపుచ్చుకొని ఓడెక్కి బైలుదేరుట............ ,, 18: 18.

(19) కెంక్రెయ. (కొరింథుయొక్క తూర్పు రేవుపట్టణము.)

(1) ఓడనెక్కక పూర్వము మ్రొక్కుబడియున్నందున తలక్షౌరము చేయించుకొనుట. (§ 13.) ......... అ. కా. 18: 18.

(2) అకుల ప్రిస్కిల్లలనువారితో బైలుదేరి ఎఫెసునకు వచ్చుట. (§ 55.)............................ ,, 18: 18—19.

(20) ఎఫెసు.

(1) ఎఫెసులోనుండుటకు బలవంతపెట్టబడినను యెరూషలేము పండుగకుబోవ త్వరపడుట ............ అ. కా. 18: 20—21.

(21) కైసరయ్య. (యెరూషలేము రేవుపట్టణము.) (§ 51.)

(1) కైసరయ్యలో ఫిలిప్పియొక్క యింట దిగి యెరూషలేము పండుగకు బోవుట .................. అ. కా. 18: 22.

(22) యెరూషలేము. (§ 49.)

(1) యెరూషలేముయొక్క సంఘుక్షేమమడిగి మ్రొక్కుబడిని చెల్లించుకొని వెంటనే అంతియొకైయకు వచ్చుట.

## 7. పౌలుయొక్క మూడవ ప్రయాణము.

(1) అంతియొకైయ. (సిరియలోని) (§ 50.) .................................. అ. కా. 18: 22.

(1) అంతియొకైయలో కొంతకాలముండి బయలుదేరుట .................................. ,, 18: 23.

(2) గలతియ.

(1) శిష్యులను దర్శించి స్థిరపఱుచుట ........................................ అ. కా. 18: 23.

(3) ఫ్రుగియ.

(1) శిష్యులను దర్శించి స్థిరపఱుచుట ........................................ అ. కా. 18: 23.

(4) ఎఫెసు. (§ 55.)

(1) అలెక్సంద్రియవాడైన అపొల్లో పౌలుకంటె ముందుగా ఎఫెసునకు వచ్చుట. (§ 53.) ............ అ. కా. 18: 24.

(2) అపొల్లో పాతనిబంధన లేఖనములయందు గట్టివాడైయుండుట .......................... ,, 18: 24.

(3) అపొల్లో ప్రభువురాకనుగూర్చియు యోహాను బాప్తిస్మమునుగూర్చియు బోధించుట ............ ,, 18: 25.

(4) అకుల ప్రిస్కిల్లలు అపొల్లోయొక్క మాటలను సునగోగులో విని అతనికి క్రీస్తునిగూర్చి విశదపఱుచుట... ,, 18: 26.

(5) అపొల్లో క్రిస్తునకు ఇతరసహోదరులకు ఉత్తరములు తీసికొని కొరింథుకు వెళ్లుట ................ ,, 18: 27.

(6) అపొల్లో కొరింథులో యేసే మెస్సీయయని లేఖనములద్వార దృష్టాంతపఱచుచు బహిరంగముగా బోధించుట. ,, 18: 28.

(7) అపొల్లో వెళ్లినతరువాత పౌలు వచ్చి పండ్రెండుగురు యోహానుయొక్క శిష్యులను జూచుట ......... ,, 19: 1—4

(8) పౌలు వారికి యేసుక్రీస్తుపేర బాప్తిస్మమిచ్చుట .................................. ,, 19: 5.

§ ఈ గుర్తుగల సంఖ్యలనుపుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(9) వారు పరిశుద్ధాత్మనుపొంది అన్యభాషలతో మాటలాడుచు ప్రవచించుట ................ అ. కా. 19: 6.

(10) పౌలు మూడు నెలలు సునగోగులో ప్రకటించుచు యూదులు ఎదిరించినందున వారిని విడిచిపెట్టుట ... ,, 19: 7—9.

(11) రెండేండ్లవరకు తురన్ను పాఠశాలలో బోధించినందున ఆసియయూదులు హెల్లేనీయులు క్రీస్తును నమ్ముట... ,, 19: 9—10.

(12) రోగులు దయ్యములు పట్టినవారు పౌలుచేతను అతడంటుకొన్న వస్తువులచేతను బాగుచేయబడుట ...... ,, 19: 11—12.

(13) ప్రధానయాజకుడైన స్కేవయొక్క ఏడుగురు కుమాళ్లు క్రీస్తుపేర దయ్యముల వెళ్లగొట్ట ప్రయత్నించుట. ,, 19: 13—15.

(14) దురాత్మపట్టినందున వారు దిగంబరులై గాయములుపొంది ఇంటికి పారిపోవుట .............. , 19: 16.

(15) ఇతర మాంత్రికులును భయపడి 50 వేల షెకెలుల వెలగల పుస్తకములను కాల్చివేయుట. (§ 60.) ...... ,, 19: 19.

(16) కంసాలియగు దేమేత్రి తన కులస్థులను రేపి పౌలుపై నేరము మోపుట ................ , 19: 23—27.

(1) ఆర్తెమి పూజచేయకుండునట్లు ఆసియవారినందరిని పౌలు బోధించి తిప్పివేసెనని చెప్పుట ......... ,, 19: 26.

(2) ప్రజలు ఆర్తెమిని పూజించనందున కంసాలుల బ్రతుకు చెరవుపోవుట...................... ,, 19: 27.

(3) భూలోకము యావత్తు పూజించు ఆర్తెమిదేవతయొక్క మహిమ పోవుట .................. ,, 19: 27.

(17) కంసాలులు గలిబిలి రేపి గాయును అరిస్తార్ఖును పట్టుకొని నాటకశాలలోనికి తీసికొనిపోవుట ...... ,, 19: 29.

(18) పౌలు నాటకశాలలోనికి పోగోరినందున ఆసియదేశాధికారులును శిష్యులును వెళ్లవద్దని వేడుకొనుట ... ,, 19: 30.

(19) అలెక్సంద్రు యూదులపక్షముగా క్రైస్తవులకు వ్యతిరిక్తముగా మాటలాడుటకు కోరబడుట ........ ,, 19: 33.

(20) జనసమూహము వినక ఎఫెసీయుల ఆర్తెమిదేవత గొప్పదని 5 గడియలవరకు కేకలువేయుట ......... ,, 19: 28, 34.

(21) ఎఫెసుపట్టణపు కరణము ప్రజలను హెచ్చరించి చెప్పిన సంగతులు .....................

(1) మన పట్టణములో దొమ్మిజరిగిన రోమీయులచే మనకే శిక్ష గలుగును........................ ,, 19: 35—40.

(2) ఆర్తెమిదేవి ఆకాశమునుండి పడినది గనుక ఎప్పటికి స్థిరముగనుండును ................ , 19: 35.

(3) ఎవనిమీదనైన వ్యాజ్యముండినయెడల వానిని న్యాయసభకు తేవలయును ...... ........... ,, 19: 38.

(4) నిరపరాధులను నాటకశాలలోనికి తేగూడదు .......................... ,, 19. 36—37.

(22) పౌలు క్రైస్తవులందరిని కౌగలించుకొని మకెదొనియకు బయలుదేరుట .................. ,, 20: 1.

(5) మకెదొనియ.

(1) తిమొతెయు ఎరస్తు అనేవారిని పౌలు తనకు ముందుగా పంపుట......................... అ. కా. 19: 22.

(2) పౌలు ఎఫెసులోనుండగా, స్తెఫన ఫొర్తునాతు అకాయికు అనువారు కొరింథునుండి వార్తదెచ్చుట...... 1 కొరిం. 16: 17.

(3) పౌలు మొదటి కొరింథి యుత్తరము వ్రాసి స్తెఫన మొదలైనవారితో బంపుట ................ ,, 16: 17.

(4) పస్కా అయినతరువాత పౌలు ఎఫెసును విడిచి మకెదొనియకు వచ్చుట ...................... ,, 16: 8.

(5) త్రోయలో కొరింథుయొక్క సమాచారము వినుటకు కనిపెట్టియుండుట ........ ..............2 కొరిం. 2: 13.

(6) మకెదొనియలోనుండగా కొరింథినిగూర్చి తీతుద్వార దుఃఖకరమైనవార్త వినుట ................. ,, 2: 13.

(7) పౌలు రెండవ కొరింథి యుత్తరము వ్రాసి తీతుతో పంపుట ........................... ,, 2: 13.

(8) పౌలు ఇల్లూరికు వరకు సువార్త ప్రకటించుట......... రోమా. 15: 19.

(6) గ్రీసు.

(1) పౌలు కొరింథు సంఘమును దర్శించి యెరూషలేము సంఘముకొరకు చందా పోగుచేయుట ......... రోమా. 15: 25—26.

(2) పౌలు సురియకు మూడు నెలలైన తరువాత పోవనైయుండగా యూదులతని చంపుటకు కాచియుండుట. అ. కా. 20: 3.

(3) సహోదరులు త్రోయకు ఓడమీద పోగా, పౌలు ఫిలిప్పుయికి నడిచిపోవుట ................. ,, 20: 4—6.

(7) ఫిలిప్పుయి. (§ 56.)

(1) పౌలు పస్కాపండుగ గడిపి చాల సంవత్సరములు ఫిలిప్పుయిలో విడువబడిన లూకాతోకలిసి బైలుదేరుట. అ. కా. 20: 6.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(8) త్రోయ.

(1) ఫిలిప్పయినుండి త్రోయకు ఐదు దినముల ప్రయాణము ........................ అ. కా. 20: 6.
(2) పౌలు త్రోయలో చివరి ఆదివారమున మధ్యరాత్రివరకు ప్రసంగించుట ........ ,, 20: 7.
(3) ఐతుఖు మూడవ అంతస్తునుండి పడి చనిపోవుట ........ ,, 20: 9.
(4) పౌలు దిగి ఐతుఖును కౌగలించుకొని బ్రతికించుట.................... ,, 20: 10.
(5) ప్రభుభోజనమాచరించి తెల్లవారువరకు సంభాషించి బైలుదేరుట. (§ 20.) .......... ,, 20: 11.

(9) అస్సు.

(1) పౌలు అస్సునకు నడిచిపోగా కడమవారు అతని నక్కడ గలిసి ఓడలో నెక్కించుకొని ప్రయాణమగుట ... అ. కా. 20: 13–14.

(10) మితులేనే ........................................ ,, 20: 14.

(11) ఖీయు ........................................ ,, 20: 15.

(12) సాము ........................................ ,, 20: 15.

(13) త్రోగుల్లియు ........................................ ,, 20: 15.

(1) ఒకదినము బసచేయుట.................... ,, 20: 15.

(14) మిలేతు.

(1) యెరూషలేములో పెంతెకోస్తుపండుగ నాచరించుటకు ఎఫెసును దాటి వెళ్ల నిశ్చయించుకొనుట ...... అ. కా. 20: 16.
(2) ఎఫెసునుండి సంఘపు పెద్దలను మిలేతునకు పిలిపించుట. (§ 55.) ... .................. ,, 20: 17.
(3) సంఘపుపెద్దలకుజేసిన చివరి ప్రసంగము ........ ..................
(1) దుఃఖమందు శోధనలయందు దౌర్జన్యములయందు క్రీస్తుదాసుడనై నుంటిని.................. ,, 20: 18–19.
(2) అన్ని సంగతులు బహిరంగముగాను సునగోగులలోను పాఠశాలలలోను ఇంటింటను తిరిగి బోధించితిని... ,, 20: 20–21.
(3) ఆత్మచేత నడిపింపబడి యెరూషలేముకు వెళ్లుచున్నాను .................. ,, 20: 22.
(4) బంధకములు ఆపదలు నాకొఱకు కాచుకొనియున్నవి...... .................. ,, 20: 23.
(5) దేనికి భయపడక దేవుని కృపనుగూర్చి తుదవరకు సాక్ష్యమియ్య గోరుచున్నాను .......... ,, 20: 24.
(6) ఇక మిమ్ము నెన్నడు చూడకుందునుగాని దేవుని సువార్త పూర్ణముగా మీకు చెప్పితిని ........ ,, 20: 25–27.
(7) మిమ్మునుగూర్చి మీరు జాగ్రతపడి మీకప్పగింపబడిన సంఘమును పోషింపుడు.............. ,, 20: 25–28.
(8) అబద్ధబోధకులనుగూర్చి జాగ్రత్తపడవలయును ........ .................. ,, 20: 29–31.
(9) మిమ్మును మీ సంఘమును స్థిరపఱచునట్టి దేవుని కృపకు మిమ్ము నప్పగించుచున్నాను............ ,, 20: 32.
(10) మీరును జీతము పుచ్చుకొనక నావలె ఉచితముగా పనిచేయవలెను ................ ,, 20: 33–34.
(11) బలహీనులను జ్ఞాపకముంచుకొని ధారాళముగా నిచ్చుచుండవలెను ............ ,, 20: 35–36.
(4) దుఃఖముతో పెద్దలను కౌగలించుకొని ఓడయొద్దకు సాగనంపబడుట...... .................. ,, 20: 37–38.

(15) కోసు.

(1) మిలేతునుండి తిన్నగా కోసుకువచ్చుట......... ............................ అ. కా. 21: 1.

(16) రోదె.

(1) కోసునుండి రోదెకు ఒక దినప్రయాణము ............................ అ. కా. 21: 1.

(17) పతర.

(1) తురుపట్టణమునకు వెళ్లనైయున్న ఓడనెక్కి బైలుదేరుట .................. .. అ. కా. 21: 1–2.

---

§ ఈ గురుతుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(18) తూరు.

(1) కుప్ర ఎడమవైపుగా ప్రయాణముచేసి రేవుపట్టణమైన తూరులో దిగుట ........ అ. కా. 21: 3.
(2) ఏడుదినములు శిష్యులతోనుండుట ........ ,, 21: 4.
(3) యెరూషలేమునకు వెళ్లవద్దని శిష్యులు ఆత్మవలన పౌలును హెచ్చరించుట ........ ,, 21: 4.
(4) కుటుంబములతో సాగనంపవచ్చిన శిష్యులతో పౌలు సముద్రతీరమున ప్రార్థించుట ........ ,, 21: 5.

(19) ప్తొలెమాయి.

(1) సహోదరులను కౌగలించి వారియొద్ద ఒక దినముండుట ........ అ. కా. 21: 7.

(20) కైసరయ్య. (§ 51.)

(1) పరిచారకులలో నొకడును సువార్తికుడునైన ఫిలిప్పు ఇంటిలో అనేకదినముండుట ........ అ. కా. 21: 8
(2) ప్రవచించే నలుగురు కుమార్తెలు ఫిలిప్పునకు గలిగియుండుట ........ ,, 21: 9.
(3) పౌలు నడికట్టుతో అగబు తన చేతులను కాళ్లను గట్టుకొనుట. (§ 40.) ........ ,, 21: 10—11.
(4) పౌలు తనవలె కట్టబడి రాష్ట్రికులకప్పగింపబడునని అగబు ప్రవచించుట ........ ,, 21: 11.
(5) యెరూషలేముకు వెళ్లవద్దని అందఱు పౌలును బతిమాలుట ........
(6) ప్రభువైన యేసుకొఱకు యెరూషలేములో చచ్చుటకుకూడ సిద్ధముగానున్నానని పౌలు చెప్పుట ........ ,, 21: 11—13.
(7) కైసరయ్య శిష్యులతోను కుప్రవాడైన మ్నాసోనుతోను యెరూషలేమునకు బైలుదేరుట ........ ,, 21. 15—16.

(21) యెరూషలేము.

(1) వృద్ధశిష్యుడైన మ్నాసోనుతో నుండుట ........ అ. కా. 21: 15—16.
(2) సహోదరులచే సంతోషముతో చేర్చుకొనబడి రాష్ట్రికసంఘములలోని పనిని యాకోబునకు జెప్పుట ... ,, 21: 17—19.
(3) పౌలు పరిచర్యయందలి అద్భుతములను విని అందఱు దేవుని స్తుతించుట ........ ,, 21: 20.

## 8. పౌలు చెఱపట్టబడి రోమకు పంపబడుట.

(1) యెరూషలేము.

(1) పౌలు జనులు చూచునట్లు హెల్లేనీయుడైన త్రోఫీముతో యెరూషలేములో దిరుగుట ........ అ. కా. 21: 29.
(2) యూదక్రైస్తవుల తృప్తికై నలుగురితో గలిసి శుద్ధిచేసికొనుటకు పెద్దలచేత పంపబడుట ........ ,, 21: 20—25.
(3) నలుగురితో శుద్ధిచేసికొని గుడిలో ప్రవేశించి 7 దినములు నాజీరువ్రతము చేయుచుండుట. (§ 13.) ........ ,, 21: 26—27.
(4) ఆసియనుంచి వచ్చిన యూదులు జనులను రేపి పౌలు గుడి నపవిత్రపరచెనని నేరముమోపుట. (§ 1.) ... ,, 21: 27—29.
(5) జనసమూహములు పౌలును బయిటికీడ్చి చంపవలచుట ........ ,, 21: 30—31.
(6) సహస్రాధిపతి రాణువవారితో వచ్చినందున జనులు పౌలును కొట్టుట మానుట ........ ,, 21: 31—32.
(7) సహస్రాధిపతి పౌలును బంధించి అల్లరి ఎక్కువైనందున అతనిని కోటకు మోయించుకొనిపోవుట ........ ,, 21: 33—36.
(8) నాలుగు వేలమందితో తిరుగుబాటుచేసిన ఐగుప్తీయుడవాయని సహస్రాధిపతి పౌలునడుగుట ........ ,, 21: 37—38.
(9) తార్సును గొప్ప పట్టణస్థుడనైన యూదుడనని చెప్పి పౌలు ప్రజలతో మాటలాడుటకు సెలవుపొందుట ... ,, 21: 39—40.
(10) పౌలు మెట్లమీద నిలిచి హెబ్రీభాషలోచేసిన ప్రసంగము ........
   (1) పౌలు హెబ్రీభాషలో మాటాడుట విని జనసమూహము నిశ్శబ్దముగానుండుట ........ ,, 22: 1—2.
   (2) యూదుడనై గమలీయేలువలన బోధనప్రమాణము నేర్చుకొంటిని. (§ 43.) ........ ,, 22: 3.
   (3) దేవునిగూర్చి ఆసక్తుడనై ప్రధానయాజకుల ఉత్తరములతో క్రైస్తవుల చెరపట్టి తరిమితిని........ ,, 22: 3—5.
   (4) దమస్కు క్రైస్తవులను చెరబట్టబోవుచుండగా మార్గమందు క్రీస్తు నాకు కనబడెను ........ ,, 22: 6—9.
   (5) క్రీస్తు మాటచొప్పున దమస్కునకు నడిపింపబడి అననీయాచే చూపును, బాప్తిస్మమును పొందితిని ... ,, 22: 10—16.
   (6) యెరూషలేము గుడిలో ప్రార్థించుచు పరవశుడనై క్రీస్తును మరల జూచితిని ........ ,, 22: 17.
   (7) హింసకుడనైన నా సాక్ష్యము యెరూషలేమువారు అంగీకరింపరని క్రీస్తు నన్ను రాష్ట్రికులయొద్దకు బంపెను. ,, 22: 18—21.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(11) రాష్ట్రములను మాట యూదులు విని పౌలు బ్రతుకుట తగదని కేకలువేయుట ................ అ. కా. 22: 22.

(12) యూదులు తమ బట్టలు విదల్చుకొని ఆకాశముతట్టు ధూళి నెత్తిపోయుట ................ ,, 22: 23

(13) సహస్రాధిపతి ప్రజల కేకలకు కారణము కనుకొనుటకు పౌలును కొట్టుమనుట ................ ,, 22: 24.

(14) రాణువవారు పౌలును కొట్టుటకు వారులతో గట్టుట................................ .. 22: 24—25.

(15) శిక్ష విధింపబడని రోమీయుని కొట్టుట న్యాయమా యని పౌలడుగుట ................ 22: 25.

(16) పౌలు రోమీయుడని శతాధిపతి విని సహస్రాధిపతితో చెప్పుట. (§ 59.) ................ .. 22: 26.

(17) సహస్రాధిపతియైన క్లౌది లూసియా వచ్చి పౌలు రోమీయుడని తెలిసికొనుట ................ ,, 22: 27—28.

(18) క్లౌది లూసియా బహు ద్రవ్యమిచ్చి రోమీయుహక్కు పొందితినని చెప్పుట ................ ,, 22: 28.

(19) పౌలు పుట్టుకతోడను రోమీయుడని తెలిసికొని కొట్టబోయినవారు వెంటనే విడిచిపెట్టుట ......... ,, 22: 28—29.

(20) క్లౌది లూసియా తాను పౌలును కట్టించినందున భయపడుట ................ ,, 22: 29.

(21) లూసియ పౌలుపై మోపబడిన నేరము తెలిసికొనుటకు అతని సన్హెద్రీము ఎదుటికి పిలిపించుట. (§ 3.)... ,, 22: 30.

(22) పౌలు సన్హెద్రీము సభమధ్యనుండుట ................................

(1) పౌలు సభను తేరిచూచి దేవునియెదుట నిర్మలమైన మనస్సాక్ష్యముతో నడుచుకొంటిననుట ...... .. 23: 1.

(2) ప్రధానయాజకుడైన అననీయ పౌలుమాట విని కోపముతో అతని నోటిమీద కొట్ట నాజ్ఞాపించుట... ,, 23: 2.

(3) పౌలు ప్రధానయాజకుని సున్నంపక తెలుపుచేయబడిన గోడా! దేవుడు నిన్ను కొట్టునని పలుకుట. .. 23: 3—4.

(4) దగ్గర నిలిచినవారు దేవునియొక్క యాజకుని దూషింపవచ్చునాయని పౌలు నడుగుట ......... .. 23: 4.

(5) ప్రధానయాజకుడని తెలియక చెప్పితినని పౌలు ప్రత్యుత్తరమిచ్చుట................ ,, 23: 5.

(6) సభలో పరిసయ్యులు సద్దూకయ్యులు ఉన్నారని తెలిసి పౌలు తాను పరిసయ్యుల కుమారుడననుట. ,, 23: 6.

(7) చనిపోయినవారి పునరుత్థాన నిరీక్షణనుగురించి విమర్శింపబడుచున్నానని పౌలు నోరెత్తి చెప్పుట. (§ 8. 9.) .. 23: 6.

(8) పౌలు పునరుత్థానమునుగూర్చి చెప్పినందున నమ్మని సద్దూకయ్యులకు పరిసయ్యులతో వాదముగలుగుట. .. 23: 7—8.

(9) పరిసయ్యులపక్షముగానున్న శాస్త్రులు పౌలునందే నేరము లేదని సద్దూకయ్యులతో వాదించుట. (§ 10.) ,, 23: 9.

(23) వాదమెక్కువైనందున లూసియయొక్క ఆజ్ఞప్రకారము పౌలు బలవంతముగా కోటకు దీసికొనిపోబడుట. ,, 23: 10

(24) పౌలు కోటలో పొందిన దర్శనము ................................

(1) ధైర్యముగానుండుటకు క్రీస్తుచే బోధింపబడుట ................................ ,, 23: 11.

(2) యెరూషలేములో బాగ సాక్ష్యమిచ్చినట్టు రోమేలో సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపింపబడుట ...... ,, 23: 11.

(25) నలుబది మంది యూదులు పౌలును జంపుపర్యంతము ఏమియు తినము త్రాగమని ఒట్టుబెట్టుకొనుట ... ,, 23: 12—13.

(26) నలుబది మంది పౌలును సభకు దెచ్చుటకు సహస్రాధిపతికి మనవిచేయుడని యాజకులను బతిమాలుట ... ,, 23: 14—15.

(27) నలుబది మంది యూదులు పౌలు సభకు దేబడుచుండగా చంప దలంచుట ................ ,, 23: 15.

(28) పౌలు తన మేనల్లునిచే నలుబది మంది చేసిన కుట్ర తెలిసికొనుట ................ ,, 23: 16.

(29) పౌలు తన మేనల్లుని శతాధిపతిద్వారా సహస్రాధిపతియొద్దకు బంపుట ................ ,, 23: 17—18.

(30) సహస్రాధిపతి పౌలు మేనల్లుని చేయిపట్టి అవతలికి తీసికొనిపోయి రహస్యముగా నడుగుట ...... .. ,, 23: 19.

(31) పౌలును జంపుటకు చేసిన 40 మంది యూదులకుట్రను క్లౌది లూసియ తెలిసికొనుట ............ ,, 23: 20—21.

(32) సహస్రాధిపతి తనకు కుట్ర తెలిసినట్లు ఎవరికి జెప్పకుమని చెప్పి పౌలుయొక్క మేనల్లుని బంపివేయుట... ,, 23: 22.

(33) సహస్రాధిపతి ఇద్దఱు శతాధిపతులను పిలిచి కైసరయ్యకు వెళ్లుటకు 200 మంది రాణువవారిని 70 మంది
గుఱ్ఱపు రౌతులను 200 మంది ఈటెలవారిని రాత్రిలో సిద్ధముచేయుమనుట ................ ,, 23: 23—24.

(34) అధిపతియైన ఫేలిక్సునకు క్లౌదిలూసియ ఒక ఉత్తరము వ్రాయుట ................ ,, 23: 25—30.

(35) రాణువవారు రాత్రిలో పౌలును దీసికొని కైసరయ్యకు బైలుదేరుట. (§ 51.)................ .. 23: 31.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(2) అంతిపత్రి.

(1) అంతిపత్రిద్వారా పౌలు కైసరయకు దీసికొనిపోబడుట ........................ అ. కా. 23: 31.

(2) మరునాడు గుఱ్ఱపురౌతులను విడిచి ఈటెలవారు రాణువవారు తిరిగి యెరూషలేమునకు వచ్చుట ...... ,, 23: 32.

(3) కైసరయ్య. (§ 51.)

(1) ఫేలిక్సువలన విచారింపబడుట.

(1) డెబ్బది మంది గుఱ్ఱపు రౌతులచే ఫేలిక్సుయెదుటికి దీసికొనిపోబడుట .................... అ. కా. 23: 33.

(2) ఫేలిక్సు లూసియ వ్రాసిన ఉత్తరము చదివి పౌలు కిలికియవాడని అడిగి తెలిసికొనుట ............ ,, 23: 34.

(3) నేరము మోపువారు వచ్చువరకు పౌలు కావలియందుంచబడుట............................ ,, 23: 35.

(4) అననీయ పెద్దలతో తెర్తుల్ల అను వక్తతో యెరూషలేమునుండి వచ్చుట .................... ,, 24: 1.

(5) తెర్తుల్ల పౌలుపై నేరము మోపుచు ఫేలిక్సును బహుగా పొగడుట ...................... ,, 24: 2—4.

(6) తెర్తుల్ల పౌలుపై మోపిన నేరములు ........................................

(1) పౌలు తెగులువంటివాడు, యూదులలో కలహము రేపువాడు ........................ ,, 24: 5.

(2) పౌలు నజోరేయుల మతమునకు ముఖ్యుడు .................................. ,, 24: 5.

(3) పౌలు యూదులగుడిని అపవిత్రముజేయ యత్నించినవాడు.......................... ,, 24: 6.

(7) లూసియ మాయొద్దనుండి పౌలును విడిపించుకొని తీర్పుకొఱకు మీయొద్దకు మమ్మును బంపెనని తెర్తుల్ల చెప్పుట. ,, 24: 5—8.

(8) పౌలుపై మోపబడిన నేరములు సరియని యూదులొప్పుకొనుట ........................ ,, 24: 9.

(9) పౌలు చెప్పుకొనిన ప్రత్యుత్తరము ........................................

(1) ఫేలిక్సు బహుకాలము నుండి అధిపతియై యున్నందున పౌలు ధైర్యముతో చెప్పుకొనుట ........ ,, 24: 10.

(2) నేను యెరూషలేమునకు వెళ్లిననాటినుండి 12 దినములు మాత్రమే అయినవి ................ ,, 24: 11.

(3) గుడిలోను సునగోగులలోను పట్టణములో నేను ఎవనితోను తర్కించలేదు .................. ,, 24: 12.

(4) నామీద మోపిన నేరములు యూదులు ఋజువుపరచలేరు .......................... ,, 24: 13.

(5) యూదులవలె నేనును బోధనప్రమాణమును నమ్మి పునరుత్థానమును నిరీక్షించుచున్నాను .......... ,, 24: 14—15.

(6) దేవునిగూర్చి మనుష్యులనుగూర్చి నిర్మలమనస్సాక్ష్యముంచుకొనుటకు యత్నించుచున్నాను ...... ,, 24: 16.

(7) అనేకసంవత్సరముల తరువాత నా స్వదేశప్రజలకు కానుకలిచ్చుటకు వచ్చితిని.............. ,, 24: 17.

(8) ఆసియనుండివచ్చిన యూదులు నేను గుడిలో నెమ్మదిగానుండుటను మాత్రమే జూచిరి .......... ,, 24: 18.

(9) నాయందేతప్పితమైన యుండినయెడ నన్ను గుడిలోజూచిన ఆసియయూదులే నేరము మోపవలెను... ,, 24: 19.

(10) సన్హెద్రీము నాపై నేరము మోపినయెడల నేను చెప్పుకొనునది..........................

(1) నేను పునరుత్థానమందు నమ్ముచున్నాను ................................ ,, 24: 20—21.

(2) పరిసయ్యులు పునరుత్థానమునుగూర్చి నాపై నేరము మోపుదురా? .................. ,, 24: 21.

(10) ఫేలిక్సు సహస్రాధిపతియైన లూసియ వచ్చువరకు తీర్పు నిలుపుట ...................... ,, 24: 22.

(11) ఫేలిక్సు పౌలును విడిఖైదిగానుంచి స్నేహితులచే పరామర్శింపబడుటకు సెలవిచ్చుట .......... ,, 24: 23.

(12) ఫేలిక్సుయును ద్రుసిల్లయును పౌలుయొక్క ప్రసంగము వినుట ........................ ,, 24: 24.

(13) పౌలు నీతినిగూర్చి మితానుభవమునుగూర్చి న్యాయపుతీర్పునుగూర్చి ప్రసంగించుట............ ,, 24: 25.

(14) ఫేలిక్సు భయపడి సమయమైనపుడు పిలిపింతునని పౌలునకు సెలవిచ్చిపంపుట.............. ,, 24: 25.

(15) ఫేలిక్సు తనకు పౌలు లంచమిచ్చునని తలంచి పలుమారు పిలిపించి మాటలాడుట ............ ,, 24: 26.

(16) రెండేండ్లకైనవాత ఫేలిక్సు తాను పోవుచుండగా యూదుల మెప్పుగోరి పౌలునకు సంకెళ్లు వేయించుట. ,, 24: 27.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

## (2) పోర్కి-ఫేస్తువలన విచారింపబడుట.

(1) దేశాధికారమునకు వచ్చిన మూడు దినములకు ఫేస్తు యెరూషలేమునకు వెళ్లుట ................ అ. కా. 25: 1.
(2) ప్రధానయాజకుడు యూదులు ఫేస్తునెదుట పౌలుమీద నేరముమోపుట ................ ,, 25: 2.
(3) యూదులు పౌలును మార్గమందు చంపదలచి యెరూషలేమునకు రప్పింపుమని ఫేస్తును మనవిచేయుట ... ,, 25: 3.
(4) ఫేస్తు సమ్మతింపక తాను త్వరగా వెళ్లనైయుండుటచే కైసరయ్యకు వారిని రమ్మనుట ................ ,, 25: 4—5.
(5) ఫేస్తు ఎనిమిది దినములకు కైసరయ్యకు వెళ్లి పౌలును విచారణకు పిలిపించుట ................ ,, 25: 6.
(6) యూదులు యెరూషలేమునుండి వచ్చి తాము ఋజువుచేయలేని నేరములు పౌలుపై మోపుట ...... ,, 25: 7.
(7) బోధనప్రమాణమునకును గుడికిని కైసరుకును విరోధముగా నేమిచేయలేదని పౌలు చెప్పుట ......... ,, 25: 8.
(8) ఫేస్తు యూదుల మెప్పుగోరి యెరూషలేములో తీర్పుపొందుట కిష్టమాయని పౌలు నడుగుట ...... ,, 25: 9.
(9) పౌలు ఫేస్తుతో చెప్పుకొనిన ఉత్తరము ................
   (1) కైసరుయొక్క న్యాయపీఠమునెదుట నిలువబడియున్నాను. తీర్పుపొందవలసిన స్థలమిదే ........ ,, 25: 10.
   (2) నేను యూదులకు అన్యాయము చేయలేదని నీకు బాగుగ దెలియును ................ ,, 25: 10.
   (3) చావునకు తగినదేదైనను జేసినయెడల చావునకు వెనుకదీయను ... ................ ,, 25: 11.
   (4) యూదులు నాపై మోపిన నేరములలో ఏదియు లేనియెడల నన్నెవడును వారికప్పగింపలేడు ... ,, 25: 11.
   (5) నా సంగతి కైసరుతో జెప్పుకొందును ................ ,, 25: 11.
(10) ఫేస్తు తన ఆలోచనసభతో నాలోచించి పౌలును కైసరునొద్దకు బంప తీర్మానించుట ............ ,, 25: 12.

## (3) రెండవ అగ్రిప్పవలన విచారింపబడుట. (§ 32.)

(1) అగ్రిప్ప తన చెల్లెలైన బెర్నీకేతో ఫేస్తును దర్శింపవచ్చుట ................ అ. కా. 25: 13.
(2) ఫేస్తు పౌలునుగూర్చి తానుచేసిన తీర్పును అగ్రిప్పతో జెప్పుట ................ ,, 25: 14—21.
(3) పౌలు నోటిమాట వినుటకు అగ్రిప్ప యిష్టపడుట ................ ,, 25: 22.
(4) అగ్రిప్ప బెర్నీకేలు డంబముతో వచ్చి సహస్రాధిపతులతో శ్రేష్ఠులతో కొలువుకూటమున గూర్చుండుట. ,, 25: 23.
(5) ఫేస్తుయొక్క ఆజ్ఞచొప్పున పౌలు న్యాయసభకు దేబడుట ................ ,, 25: 23.
(6) ఫేస్తు అగ్రిప్పకు దెలిపిన విషయములు ................
   (1) యూదులు పౌలు బ్రతుకగూడదని కేకలువేయుచున్నారు ................ ,, 25: 24.
   (2) ఔగుస్తుతో చెప్పుకొందునని పౌలు చెప్పెను గనుక నేనతని బంప తీర్మానించితిని ............ ,, 25: 25.
   (3) తగిన నేరముమోపక ఔగుస్తు చెంతకు ఖైదిని బంపుట యుక్తముకాదు ................ ,, 25: 27.
   (4) పౌలును కైసరుయొద్దకు బంపుటకు దగిననేరము గనుగొనునట్లు అతనిని మీ యొద్దకు రప్పించితిని ... ,, 25: 26.
(7) పౌలు అగ్రిప్పతో చెప్పుకొనిన సంగతులు ................
   (1) నేను బాల్యమునుండి ఖండితమైన పరిసయ్యుడను ................ ,, 26: 1—5.
   (2) నజోరేయుడైన యేసు శిష్యులకు విరోధముగా గొప్పహింస చేసినవాడను ................ ,, 26: 6—11.
   (3) దమస్కునకు వెళ్లుచు యేసును జూచి సువార్త బోధించుట కధికారమును బొందితిని ................ ,, 26: 12—18.
   (4) యేసునకు విధేయుడనై శ్రమలతో నాయనను గురించి బోధించుచున్నాను ................ ,, 26: 19—23.
(8) ఫేస్తు పౌలును జూచి నీ పాండిత్యము నిన్ను వెఱ్ఱివానిగా జేయుచున్నదనుట ................ ,, 26: 24.
(9) స్వస్థబుద్ధిగల మాటలు చెప్పుచున్నానని పౌలు ధైర్యముతో ప్రత్యుత్తరమిచ్చుట ................ ,, 26: 25.
(10) పౌలు అగ్రిప్పను జూచి నీవు ప్రవక్తలను నమ్ముచున్నావుగదాయని అడుగుట ................ ,, 26: 26—27.
(11) క్రైస్తవుడనగుటకు సులభముగా నన్ను ప్రేరేపించుచున్నావాయని అగ్రిప్ప పౌలు నడుగుట ........ ,, 26: 28.
(12) బంధకములు తప్ప అందఱు నావలె నుండ గోరుచున్నానని పౌలు ధైర్యముతో జెప్పుట ................ ,, 26: 29.
(13) పౌలునందే నేరములేదని అగ్రిప్ప బెర్నీకే ఫేస్తు తమలోతాము మాటలాడుకొనుట ... ............ ,, 26: 30—31.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

## 9. పౌలు రోమేకు చేసిన ఓడ ప్రయాణము; అతని అంత్యము.

(1) కైసరియ.

- (1) పౌలు రోమేలో తీర్పుపొందగోరినందున శతాధిపతియైన యూలికి అప్పగింపబడుట ............ అ. కా. 26: 32. ,, 27: 1.
- (2) పౌలునకు సహాయముగా లూకా అరిస్తార్ఖులు ప్రయాణముచేయుట ............ ,, 27: 2–3
- (3) అద్రముత్త్యపు ఓడనెక్కి ప్రయాణమారంభించుట ............ ,, 27: 2.

(2) సీదోను.

- (1) ఒక దినప్రయాణముచేసి సీదోను చేరుట ............ అ. కా. 27: 3.
- (2) యూలివలన సెలవొంది సహోదరులను దర్శించుట ............ ,, 27: 3.

(3) మూర. (లుకియలోని.)

- (1) కుప్రమరుగున గాలికి ఎదురుగా ప్రయాణముచేయుచు మూరచేరుట ............ అ. కా. 27: 4–5.
- (2) ఈతలియకుబోవు అలెక్సంద్రియ ఓడనెక్కుట. (§ 53.) ............ ,, 27: 6.
- (3) క్నీదును దాటి క్రేతులోని సల్మోనునకు దిగువగా ఓడ నడిపింపబడుట ............ ,, 27: 7.

(4) మంచి రేవులు. (క్రేతులోని లసయ్యదగ్గిరనున్న.)

- (1) గాలి ఎదురుగానున్నందున బహు నిమ్మళముగా ప్రయాణముచేయుట ............ అ. కా. 27: 7.
- (2) ప్రయాణమువలన గొప్పనష్టము కలుగునని పౌలు అందరిని హెచ్చరించుట ............ ,, 27: 9–10.
- (3) శీతకాలము గడుపుటకు రేవు తగినదికానందున శతాధిపతి ఫేనికేకు వెళ్లియుండగోరుట ............ ,, 27: 11–12.
- (4) ఫేనికేకు వెళ్లుటకు క్రేతుసమీపముగా ఓడ నడిపింపబడుట ............ ,, 27: 12–13
- (5) ఫేనికేకు వెళ్లుటకు ప్రయాసపడుచుండగా ఐరొక్లిదోననే గొప్ప గాలిచే జుట్టుకొనబడుట ............ ,, 27: 14–16.

(5) ఐరొక్లిదోనులో.

- (1) తుఫానువలన క్లౌదేకు దక్షిణముగా కొట్టుకొనిపోబడుట ............ అ. కా. 27: 15–16.
- (2) దొంగ యిసుకకు భయపడి ఓడచాపలు దిగవిడిచి కొట్టుకొనిపోబడుట ............ ,, 27: 17.
- (3) రెండవదినమున సరకులను పారబోయుట ............ ,, 27: 18.
- (4) మూడవదినమున ఓడసామగ్రిని పారవేయుట ............ ,, 27: 19.
- (5) చాలదినములు సూర్యుని నక్షత్రములను చూడనందున చనిపోదుమని భయపడుట ............ ,, 27: 20.
- (6) రాత్రిలో దూత పౌలునకు కనబడి ధైర్యపఱచుట ............ ,, 27: 23–24.
- (7) పౌలు ఓడలోనున్నవారికి దూతమాటలు జెప్పి ధైర్యపఱచుట ............ ,, 27: 21–26.
  - (1) నేను కైసరుయెదుట నిలువవలెను ............ ,, 27: 24.
  - (2) దేవుడు నా ప్రార్థన విని అందరిని రక్షించుటకు వాగ్దానమిచ్చెను ............ ,, 27: 23–25.
  - (3) ఓడ ఒక ద్వీపముమీద పగిలిపోవునుగాని మనుష్యులందఱు రక్షింపబడుదురు ............ ,, 27: 22.
- (8) పదునాలుగవరాత్రి దరి సమీపించుచున్నదని తలచి బుడుదులువేసి 20 బారలలోతు ఉన్నట్టు కనుక్కొనుట. ,, 27: 27–28.
- (9) తిరిగి బుడుదులువేసి 15 బారల లోతున్నట్టు కనుగొని ఓడ చీకటిలో రాళ్లకు తగులునని భయపడుట ... ,, 27: 28–29.
- (10) ఓడ వెనుకతట్టు నాల్గు లంగరులువేసి పగలుకొఱకు మిగుల ఆశతో కనిపెట్టుట ............ ,, 27: 29.
- (11) ఓడవారు చిన్నదోనెలో పోయి రక్షించుకొనుటకు ప్రయత్నించుట ............ ,, 27: 30.
- (12) పౌలు శతాధిపతికి జెప్పగా చిన్నదోనె కొట్టుకొనిపోవునట్లు తెగగోయబడుట ............ ,, 27: 31–32.
- (13) తెల్లవారుచుండగా పౌలు అందరిని ధైర్యపఱచి దేవుని స్తుతించి రొట్టె తినగా అందఱును తిన మొదలుబెట్టుట. ,, 27: 33–36.
- (14) ఒడ్డుననున్న రాళ్లను తప్పించుకొనునట్లు ధాన్యము పారబోసి ఓడను చులకనజేయుట ............ ,, 27. 38.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(6) ఓడ బద్దలగుట.

(1) తెల్లవారినపుడు ఒక కయ్యను జూచి ఓడను దానిలోనికి త్రోయుటకు ప్రయత్నించుట ............ అ. కా. 27: 39.
(2) లంగరులను తీసివేసి పెద్దచాప నెత్తి తెలియని భూమితట్టు వచ్చుట ............... ,, 27: 40.
(3) రెండు ప్రవాహములమధ్య చిక్కుబడి ఒడ్డునకు త్రోయబడుట.................. ,, 27: 41.
(4) ఓడయొక్క ముందటిభాగము భూమిలో నాటుకొనగా వెనుకభాగము అలలవలన బద్దలగుట ......... ,, 27: 41.
(5) శతాధిపతి పౌలు నిమిత్తము ఖైదీయులను చంపనీయక అందఱిని రక్షించుట.................. ,, 22: 42—43.
(6) కొందఱు ఈదుటచే కొందఱు పలకలమీద చెక్కలమీద పోవుటచే అందఱు సురక్షితముగా ఒడ్డుచేరుట. ,, 22: 44.

(7) మెలీతేద్వీపము.

(1) చలి వాన కలిగినందున ద్వీపస్థులు ఓడ పగిలివచ్చినవారికొఱకు నిప్పు రాజబెట్టుట ............... అ. కా. 28: 1—2.
(2) పౌలు మంటలో కట్టెలు వేయుచుండగా విషముగల పాము అతని చేతిని కరచి పట్టుకొనియుండుట ... ,, 28: 3.
(3) పౌలు సముద్రమును తప్పించుకొన్న నరహంతకుడని ద్వీపస్థులు తలంచుట.................. ,, 28: 4.
(4) పౌలు విషజంతువువలన హానిజెందనపుడు ద్వీపస్థులతని దేవునిగా నెంచుట ................. ,, 28: 5—6.
(5) మెలీతే ద్వీపమందలి ముఖ్యుడగు పొప్లిచే మూడు దినములు ఆదరింపబడుట ................. ,, 28: 7.
(6) పౌలు ప్రార్థించి చేతులుంచినందున నెత్తురుబేదిచే బాధపడుచున్న పొప్లియొక్కతండ్రి బాగగుట ..... ,, 28: 8.
(7) మెలీతే ద్వీపమందలి రోగులు పౌలునొద్దకు వచ్చి స్వస్థతపొందుట .................. ,, 28: 9.
(8) మెలీతేలో పౌలు రాణువవారితో మూడు నెలలుండుట ................... ,, 28: 11.
(9) పౌలు మిథునమను గుర్తుగల ఓడ నెక్కినపుడు ద్వీపస్థులు పౌలునకు కావలసినవాటినిచ్చుట ......... ,, 28: 10.

(8) సురకూసై.

(1) సురకూసైలో దిగి మూడు దినములు బసచేయుట........................... అ. కా. 28: 12.

(9) రేగియ.

(1) దక్షిణపుగాలి విసురుటవలన రేగియనుండి ఒకదినముననే పొతియొలీ చేరుట .................. అ. కా. 28: 13.

(10) పొతియొలీ.

(1) పొతియొలీలో ఏడు దినములు బసచేయుట.............................. అ. కా. 28: 14.
(2) సహోదరులు పౌలునుగూర్చి విని అప్పీఫోరు త్రిసత్రముల మట్టుకు వచ్చుట .................. ,, 28: 15.

(11) అప్పీఫోరు, త్రిసత్రములు.

(1) పౌలు సహోదరులను జూచి దేవుని స్తుతించి ధైర్యపడుట .................. .. .. అ. కా. 28: 15.

(12) రోమే. (మొదటిచెఱ.)

(1) శతాధిపతి పౌలును ప్రితోరియను కావలివారికధిపతియగు బుర్రుసున కప్పగించుట ............... అ. కా. 28: 16.
(2) పౌలు తనతోనుండు కావలివానికి బంధింపబడి తన అద్దెయింట నుండుటకు బుర్రుసు సెలవిచ్చుట ..... ,, 23: 16.
(3) మూడవదినమున పౌలు యూదులలో ముఖ్యులను పిలిపించుకొని వారితో మాటలాడుట............ ,, 28: 17—18.
(4) యూదాచారములకు విరోధమైనది మోపబడక రోమీయుల కప్పగింపబడితినని పౌలు చెప్పుట ...... ,, 28: 17.
(5) యూదులు నేరము మోపినపుడు కైసరుతో చెప్పుకొనుటకు నా హక్కు చెప్పవలసివచ్చెనని చెప్పుట ... ,, 28: 19.
(6) ఇశ్రాయేలు పరిశుద్ధుడగు యేసుక్రీస్తు నిమిత్తము సంకెళ్లతో బంధింపబడితినని పలుకుట ............ ,, 28: 20.
(7) యూదులు పౌలుబోధ వినగోరి ఒకదినము నేర్పఱుచుకొనుట ......................... ,, 28: 21—24.
(8) పౌలు దినమంతయు బోధించుచు యేసే మెస్సీయయని మోషేవలన ప్రవక్తవలన గిసపుచుట .......... ,, 28: 23.
(9) కొందఱు నమ్మి మరికొందఱు నమ్మనందున రాష్ట్రములయొద్దకు దేవుని రక్షణ పంపబడుచున్నదని పౌలు పలుకుట. ,, 28: 24—28.
(10) వాక్యము వినిన యూదులు తమలోతాము తర్కించుచు వెళ్లిపోవుట .................. ,, 28: 29.

(11) పౌలు రెండు సంవత్సరములు తన అద్దెయింటనుండి తనయొద్దకు వచ్చినవారిని చేర్చుకొనుట........ అ. కా. 28: 30.

(12) ఏ ఆటంకము లేకుండ పౌలు పూర్ణధైర్యముతో బోధించుట.............................. ,, 28: 31.

(13) ఫిలిప్పుయి సంఘమునుండి ఎపఫ్రొదితుద్వారా సహాయద్రవ్యమును పొందుట ................ ఫిలిప్పీ. 4: 18.

(14) విడుదలనొంది ప్రియమైన ఫిలిప్పీసంఘమును దర్శింపగోరుట ......................... ,, 2: 24.

(13) చివరి ప్రయాణములు.

(1) రెండేండ్లకు విడుదలనొంది చిన్నాసియాను ఎఫెసును గ్రీసును దర్శించి కొరింథులో ఎరస్తును విడుచుట... { 1 తిమొ. 1: 3. / 2 తిమొ. 4: 20.

(2) ఎఫెసును తిరిగి చూడవలెనని నిరీక్షించి తుదకు వచ్చి చూచుట ........................ 1 తిమొ. 4: 13.

(3) త్రోఫిము రోగియైనందున అతని మిలేతులో విడిచిపెట్టుట ........................... 2 తిమొ. 4: 20.

(4) క్రేతును దర్శించి సంఘము క్రమపడునట్లు తీతునుంచుట .. ......................... తీతు. 1: 6.

(5) నీకొపొలిలో చలికాలము గడుపగోరుట ................................... ,, 3: 12.

(6) త్రోయలో బహుశ అకస్మాత్తుగా పట్టుబడి అంగవస్త్రము పుస్తకములు తోలుకాగితములు విడిచి వెళ్లుట. 2 తిమొ. 4: 13.

(14) రోమలోని రెండవ చెఱ, అంత్యము.

(1) పౌలు క్రూరుడైన తిగెల్లీనుచే ఖైదులో వేయబడుట ................................ 2 తిమొ. 2: 9.

(2) త్వరగ మరణము వచ్చునని బాగుగ తెలిసియుండుట ................................ ,, 4: 6.

(3) దేమా విడిచిపెట్టిపోగా లూకాతోమాత్రము ఒంటరిగానుండుట ........................ ,, 4: 10—11.

(4) చావకమునుపు మార్కును తిమొథెయును జూడగోరుట .............................. ,, 4: 11.

(5) సింహమునబడిన నీరోయెదుట విచారింపబడి విడిపింపబడుట ......................... ,, 4: 16—17.

(6) ప్రభువు పౌలునకు కనబడి ధైర్యపరచుట ..................................... ,, 4: 17.

(7) క్రీ॥ శ॥ 68 సంవత్సరములోపల హతీకింపబడుట ...................................

# అపొస్తలుల చరిత్రలు.

## 3. అధ్యాయము.

## విషయసూచిక.

1. పేతురు చరిత్ర.
2. అంద్రెయ చరిత్ర.
3. యాకోబు చరిత్ర.
4. యోహాను చరిత్ర.
5. కడమ అపొస్తలుల చరిత్రలు.

    (1) ఫిలిప్పు.
    (2) నతనియేలు.
    (3) తోమా.
    (4) మత్తయి.
    (5) చిన్న యాకోబు.
    (6) మంచి యూదా.
    (7) జలోదీయుడైన సీమోను.
    (8) యూదా ఇస్కారియోతు.

6. శిష్యులందఱు కలిసి చేసిన ముఖ్యమైన పనులు.

# పేతురు చరిత్ర.

### 3. అధ్యాయము.

## 1. పేతురుయొక్క కుటుంబము, వృత్తి.

(1) యోహాను కుమారుడు, అంద్రెయ సహోదరుడు .......... యోహా. 1: 40, 42.

(2) బేత్సయిదాలో పుట్టి, కపెర్నహూములో కాపురముండుట .......... { లూకా. 4: 31, 38. / యోహా. 1: 44. }

(3) గలిలయ్యసముద్రమందు చేపలు పట్టి జీవించుట .......... మత్తయి. : 18.

(4) పెండ్లిజేసికొని కుటుంబియై యుండుట .......... ,, 8: 14.

## 2. పేతురు అపొస్తలుడగుట.

(1) అంద్రెయచే ప్రభువునుగూర్చి విని, ఆయనయొద్దకు రప్పింపబడుట .......... యోహా. 1:10—42.

(2) ప్రభువువలన కేఫాయను పేరును బొందుట .......... ,, 1: 42.

(3) గలిలయ్యసముద్రమందు చేపలు పట్టుటకు, రాత్రియంతయు వ్యర్థముగా ప్రయాసపడుట .......... లూకా. 5: 5.

(4) ప్రభువు దోనెలో కూర్చుండి బోధించినవెనుక చెప్పిన మాటచొప్పున, వలవేసి విస్తారముగా చేపలు పట్టుట. ,, 5: 3—6.

(5) తన పాలివారైన యాకోబు యోహానులతో దోనెలను దరికి లాగుట .......... ,, 5: 7, 11

(6) పాపినైన నాయొద్దనుండి వెళ్లుమని ప్రభువునకు సాగిలపడుట .......... ,, 5: 8—10.

(7) ప్రభువుచే పిలువబడి సమస్తమును విడిచి వెంబడించుట .......... ,, 5: 10—11.

(8) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించిన తరువాత పేతురు 12 మంది అపొస్తలులలో నొకడగుట .......... ,, 6: 12—14

(9) కడమ అపొస్తలులతో పంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట (§ 16.) { మార్కు. 6: 7—13. / ,, 6: 30—32. }

## 3. పేతురుయొక్క విశ్వాసము పరీక్షింపబడుట.

### (1) నీళ్లమీద నడుచుట.

(1) దోనెలో బోవుచున్న శిష్యులయొద్దకు ప్రభువు నీళ్లపై నడిచివచ్చుట .......... మత్త. 14: 22—25.

(2) శిష్యులు భయపడి ప్రభువువలన ధైర్యపఱుపబడుట .......... ,, 14: 26—27.

(3) పేతురు సెలవొంది ప్రభువునొద్దకుబోవ నీళ్లపై నడుచుట .......... ,, 14: 28—29.

(4) పేతురు సందేహపడి మునుగనారంభించుట .......... ,, 14: 30.

(5) ప్రభువువలన రక్షింపబడి తిరిగి దోనెలో ప్రవేశించుట .......... ,, 14: 31—32.

(6) ప్రభువు నిజముగా దేవుని కుమారుడని నమ్మి అందఱితో నమస్కరించుట .......... ,, 14: 33.

### (2) ప్రభువు రావలసిన మెస్సీయ (క్రీస్తు) యని నమ్మి హత్తుకొనియుండుట.

(1) ప్రభువు తననుగూర్చిన ఇతరుల అభిప్రాయము శిష్యులవలన వినుట .......... మత్త. 16: 13—14.

(2) ప్రభువు శిష్యులయొక్క స్వాభిప్రాయములు వినగోరుట .......... ,, 16: 15.

(3) ప్రభువు జీవముగల దేవుని కుమారుడైన క్రీస్తని పేతురు సాక్ష్యమిచ్చుట. (§ 28.) .......... ,, 16: 16.

(4) పేతురు ప్రభువువలన మెచ్చుకొనబడుట .......... ,, 16: 17—20

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(5) ప్రభువు శిష్యులను మీరును నన్ను విడువగోరుచున్నారాయని అడుగుట ........ యోహా. 6: 66—67

(6) నిత్యజీవపుమాటలుగల దేవుని పరిశుద్ధుని విడువలేమని పేతురు చెప్పుట ........ 6: 68—69.

(3) ప్రభువు శ్రమనొందగూడదని తలంచుట.

(1) ప్రభువు తాను చనిపోయి మూడవదినమందు లేచెదనని ప్రవచించుట ........ మత్తయి. 16: 21.

(2) పేతురు ప్రభువును పట్టుకొని గద్దింపనారంభించుట ........ ,, 16: 22.

(3) ప్రభువును శోధించినందున పేతురు గద్దింపబడుట ........ ,, 16: 23.

## 4. పేతురుయొక్క ప్రశ్నలు.

(1) గుడిపన్ను చెల్లించుట. (అర్ధషెకెలు.) (§ 6.)

(1) గుడిపన్ను పుచ్చుకొనువారు మీ బోధకుడు పన్ను చెల్లించడాయని పేతురు నడుగుట ........ మత్తయి. 17: 24.

(2) పేతురు పన్ను చెల్లించునని చెప్పి ప్రభువునడుగబోవుట ........ ,, 17: 24—25.

(3) దేవుని కుమారుడైన యేసు సుంకమేమియు చెల్లింపవలెనని పేతురు నడుగుట ........ ,, 17: 25.

(4) కుమారులు గాక అన్యులుమాత్రము సుంకము చెల్లింపవలెనని పేతురు దేవుని కుమారునితో చెప్పుట ........ ,, 17: 26.

(5) పేతురు తాను పట్టిన చేపలో నొక షెకెలును గనుగొని పన్ను చెల్లించుట ........ ,, 17: 27.

(2) తప్పుచేసినవాని క్షమించుట.

(1) పాపముచేసిన సహోదరుని యెన్నిమారులు క్షమింపవలెనని పేతురు ప్రభువు నడుగుట ........ మత్తయి. 18: 21.

(2) డెబ్బది యేళ్లమట్టుకు క్షమింపవలెనని ప్రభువుచే దెలిసికొనుట ........ ,, 18: 22.

(3) గుడినాశనకాలము. (§ 1.)

(1) గుడి కట్టడములనుగూర్చి శిష్యులలో నొకడు మెచ్చుకొనుట ........ మార్కు. 13: 1.

(2) గుడి నాశనమగునని విని, నాశనకాలము దెలిసికొనగోరుట ........ ,, 13: 2—4.

(3) ప్రభువుచే గుడి నాశనకాలమును లోకాంత్యమును దెలిసికొని హెచ్చరింపబడుట ........ ,, 13: 5—37.

(4) ప్రభువును వెంబడించిన శిష్యులకు గలుగు ఫలము.

(1) సమస్తమును విడిచి నిన్ను వెంబడించితిమని పేతురు ప్రభువుతో చెప్పుట ........ మత్తయి. 19: 27.

(2) శిష్యులకు గలుగుఫలముల దెలిసికొనుట ........

(1) ఇహమందు నూరంతల ఫలమును, పరమందు నిత్యజీవమును బొందుట ........ మార్కు. 10: 29—30.

(2) పునర్జన్మమందు సింహాసనములపై గూర్చుండి ఇశ్రాయేలీయులకు న్యాయము దీర్చుట ........ మత్తయి. 19: 28.

(5) యోహానుయొక్క రాబోవు స్థితి.

(1) గలిలయ్యసముద్రతీరమున యోహానుయొక్క గతినిగూర్చి ప్రభువు నడుగుట ........ యోహా. 21: 20—21.

(2) ప్రభువు యోహానుసంగతి విడిచిపెట్టి, తన్ను వెంబడించుమని చెప్పుట ........ ,, 21: 22—23.

## 5. మూడు ముఖ్యస్థలములో ప్రభువుతో నుండుట.

(1) యాయీరు గృహము.

(1) ప్రభువు మార్గమందుండగా, యాయీరుయొక్క కూతురు చనిపోవుట ........ లూకా. 8: 49—50.

(2) పేతురు ప్రభువువెంట యాకోబు యోహానులతో యాయీరుయొక్క యింటిలోనికి బోవుట ........ ,, 8: 51.

(3) ప్రభువు చిన్నదాని చెయ్యిపట్టి తిరిగి బ్రతికించుటను జూచుట ........ ,, 8: 52—56.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(2) రూపాంతరము పొందిన కొండ. (హెర్మోను.) (§ 19.)

(1) ప్రభువు వెంట యాకోబు యోహానులతో కొండమీదికి బోవుట ........................ మత్తయి. 17: 1.
(2) ప్రభువు రూపాంతరముపొంది మోషే ఏలీయాలతో మాటలాడుట ........................ లూకా. 9: 30—32.
(3) నిద్ర భారము గలిగినను మేల్కొని ప్రభువుయొక్క మహిమను జూచుట ........................ ,, 9: 32.
(4) మోషే ఏలీయాలు వెళ్లనైయుండగా, మూడు పర్ణశాలలను గట్టుటకు ప్రభువును సెలవడుగుట ...... ,, 9. 33.
(5) మేఘమునుండి కలిగిన శబ్దము విని భయపడి బోర్లబడి ధైర్యపఱుపబడుట ........................ మత్తయి. 17: 5—8.

(3) గెత్సెమతోట.

(1) ప్రభువు తన శిష్యులతో గెత్సెమతోటకు బోవుట ........................ మార్కు. 14: 32.
(2) కడమశిష్యులు ద్వారమునొద్దనుండగా పేతురు యాకోబు యోహానులతో తోటలోనికి బోవుట ...... ,, 14: 33.
(3) ప్రభువు ప్రార్థించుచుండగా కడమ శిష్యులతో నిద్రించుచు ముమ్మారు హెచ్చరింపబడుట ......... మత్తయి 26: 40—46.
(4) కత్తిగలవాడై మల్కు కుడిచెవిని తెగగోసి ప్రభువుచే గద్దింపబడుట ........................ యోహా. 18: 10—11.
(5) రాణువవారు ప్రభువును బట్టుకొనినందున దూరముగా ఆయనను వెంబడించుట .............. ,, 18: 15.

## 6. ప్రభువుతో చివరిపస్కాను ఆచరించుట. (§ 4.)

(1) పస్కాను సిద్ధముజేయుటకు యోహానుతోగూడ ఎరూషలేమునకు బంపబడుట ........................ లూకా. 22: 7—8.
(2) ప్రభువు దెలిపిన గుర్తులను జూచి మేడగదిలో పస్కాను సిద్ధపఱుచుట ........................ ,, 22: 9—13.
(3) ప్రభువు తన శిష్యులపాదములు కడుగుచుండగా మొదట నొప్పుకొనకపోవుట ........................ యోహా. 13: 4—8.
(4) ప్రభువుచే బోధింపబడి మిక్కిలి యిష్టముతో గడిగించుకొనుట ........................ ,, 13: 7—9,12.
(5) ప్రభువు నప్పగించువాని దెలిసికొమ్మని యోహానునకు సైగజేయుట ........................ ,, 13: 21—24.

## 7. పేతురు ముమ్మారు బొంకుట.

(1) పేతురు బొంకుదునని పలికిన ప్రవచనములు, ప్రత్యుత్తరములు.

(1) గొప్పతనమునుగూర్చి శిష్యులలో వాదము గలిగినప్పుడు ........................ లూకా. 22: 24—34.
(2) మేడగదినుండి యూదా బయిటికి బోయినతరువాత ........................ యోహా. 13: 31—38.
(3) గెత్సెమతోటకు బోవుచుండగా ........................ మత్తయి. 26: 30—35.

(2) పేతురు ప్రభువు నెఱుగనని బొంకి పశ్చాత్తాపపడుట.

(1) గెత్సెమనుండి యోహానుతోగూడ కయపయింటివరకు ప్రభువును వెంబడించుట ........................ యోహా. 18: 15.
(2) యోహానుచే లోపలికి జేర్చుకొనబడి, ద్వారపాలకురాలితో బొంకుట ........................ ,, 18: 15—17.
(3) చలి గాచుకొనుచుండగా ప్రధానయాజకుని పనికత్తెతో బొంకుట ........................ మార్కు. 14: 66—68.
(4) మాటవలన పట్టుబడి మల్కుబంధువునితో అక్కడనున్నవారితో బొంకుట ........................ { ,, 14: 70—72. / యోహా. 18: 25—27. }
(5) కోడి కూసినపుడు ప్రభువు చూడగా, బయిటికిబోయి సంతాపపడి యేడ్చుట ........................ లూకా. 22: 60—62.

## 8. తిరిగి లేచిన ప్రభువును జూచుట.

(1) ప్రభువుయొక్క సమాధి తెరువబడియున్నదని, మగ్దలేనే మరియచే వినుట ........................ యోహా. 20: 1—2.
(2) యోహానుతో పరుగెత్తి సమాధిని జూడబోవుట ........................ ,, 20: 3.
(3) ధైర్యముతో సమాధిలో ప్రవేశించి నారబట్టలను తలరుమాలను జూచుట ........................ ,, 20: 4—7.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(4) సందేహముతో కడమ శిష్యులయొద్దకు బోవుట .... యోహా. 20: 9—10.
(5) ప్రత్యేకముగా ప్రభువును జూచుట .... లూకా. 24: 34.
(6) తోమా లేనపుడు శిష్యులతో ప్రభువును మేడగదిలో జూచుట .... యోహా. 20: 19—25.
(7) తోమా యున్నపుడు శిష్యులతో ప్రభువును మేడగదిలో జూచుట .... ,, 20: 26—29.
(8) గలిలయ్యసముద్రతీరమున క్రీస్తును జూచి పరీక్షింపబడుట ....
  (1) ఆరుగురు శిష్యులతో చేపలుపట్టబోయి రాత్రియంతయు వ్యర్థముగా గష్టపడుట .... యోహా. 21: 1—3.
  (2) ఉదయమందు యేసు కనబడి యిచ్చిన ఆజ్ఞచొప్పున వలవేసి 153 గొప్ప చేపలు పట్టుట .... ,, 21: 4—6. 11.
  (3) యోహానుచే విని పైబట్టవేసికొని యీదుచు ప్రభువునొద్దకు వచ్చుట .... ,, 21: 7—8.
  (4) ప్రభువు కోరినట్లు 153 చేపలలో కొన్నిటిని దెచ్చుట .... ,, 21: 10—11.
  (5) ప్రభువు సిద్ధపరిచిన రొట్టెను చేపలను భయముతో దినుట .... ,, 21: 9,12—15.
  (6) తన ప్రేమనుగూర్చి ముమ్మారు పరీక్షింపబడుట .... ,, 21: 15—17.
  (7) ప్రీతిపరుచుచున్నానని దుఃఖముతో ముమ్మారు ప్రత్యుత్తరమిచ్చుట .... ,, 21: 15—17.
  (8) ప్రభువుయొక్క సంఘమును పోషించుటకు ముమ్మారు ఆజ్ఞనుబొందుట .... ,, 21: 15—18.
  (9) తాను పొందబోవు బాధగల మరణమును దెలిసికొనుట .... ,, 21: 18.
(9) ఆరోహణ సమయములో ఒలీవకొండపై జూచుట ....
  (1) పరిశుద్ధాత్మను బొందువరకు యెరూషలేములోనుండుట కాజ్ఞబొందుట .... అ. కా. 1: 4—5.
  (2) పరిశుద్ధాత్మను బొందినపిదప ప్రభువునకు సాక్షిగానుందురని తెలిసికొనుట .... ,, 1: 6—8.
  (3) ప్రభువు ఆరోహణమగుచుండగా ఆకాశముతట్టు తేఱిచూచుట .... ,, 1: 9—10.
  (4) ప్రభువు తిరిగి వచ్చునని యిద్దఱు దూతలచే దెలిసికొనుట .... ,, 1: 11.

## 9. మేడగది, పెంతెకొస్తు. (§ 4.)

(1) ఇస్కారియోతునకు మారుగా మత్తీయ నేర్పఱచుట.
  (1) మేడగదిలో 120 మంది శిష్యులతోగలిసి పట్టుదలతో ప్రార్థించుట .... అ. కా. 1: 12—15.
  (2) యూదానుగూర్చిన లేఖనము సహోదరులకు వివరించి చెప్పుట .... ,, 1: 15—20.
  (3) ప్రభువుయొక్క పునరుత్థానమునుగూర్చి సాక్ష్యమీయగలవాని నేర్పఱుపగోరుట .... ,, 1: 21—22.
  (4) బర్సబా యోసేపును మత్తీయను నిలువబెట్టి ప్రార్థించుట .... ,, 1: 23—25.
  (5) చీట్లువలన మత్తీయ యేర్పఱుపబడుట .... ,, 1: 26.
(2) పెంతెకొస్తుదినమున పరిశుద్ధాత్మనుబొందుట. (§ 25.)
  (1) శిష్యులందఱితో మేడగదియందు పట్టుదలగా ప్రార్థించుట .... అ. కా. 2: 1.
  (2) శిష్యులందఱితో పరిశుద్ధాత్మనుబొంది అన్యభాషలతో మాటలాడుట .... ,, 2: 2—4.
  (3) పండుగకువచ్చిన కొందఱివలన అపహసింపబడుట .... ,, 2: 5—13.
  (4) పరిశుద్ధాత్మను క్రీస్తునుగురించి జనులకు బోధించుట .... ,, 2: 14—36.
  (5) రక్షింపబడుటకేమిజేయవలెనని ప్రజలచే నడుగబడుట .... ,, 2: 37.
  (6) క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందవలెనని ప్రజలను హెచ్చరించుట .... ,, 2: 38—40.
  (7) వాక్యమంగీకరించిన 3,000 మందికి బాప్తిస్మము చేయించుట .... ,, 2: 41.

## 10. పేతురుచేసిన అద్భుతములు.

(1) పుట్టుకుంటివాని బాగుచేయుట.
  (1) యోహానుతో గుడికి బోవుచుండగా శృంగారద్వారమునొద్ద కుంటివాడు భిక్షమడుగుట. (§ 1.) .... అ. కా. 3: 1—3.
  (2) కుంటివాని కుడిచెయ్యి పట్టుకొని క్రీస్తుపేరట అతని బాగుజేయుట .... ,, 3: 4—7.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

(3) కుంటివాడు పేతురు యోహానులతో గుడిలో ప్రవేశించి దేవుని స్తుతించుట ...... అ. కా. 3: 8—10.
(4) కుంటివాని స్వస్థతనుగూర్చి సొలొమోనుమంటపమునకు వచ్చినవారికి వివరించి తెల్పుట ...... ,, 3: 11—26.
(5) వాక్యమువినిన 5,000 మంది క్రీస్తును విశ్వసించుట ...... ,, 4: 4.

(2) చనిపోవునట్లు అననీయా సప్పీరాలను శపించుట.

(1) విశ్వసించినవారు (బర్నబా) తమ ఆస్తులనమ్మి అపొస్తలులచేతికిచ్చుట ...... అ. కా. 4:32–34.36.
(2) అపొస్తలులు జనులకు వారి యక్కరకొలది పంచిపెట్టుట ...... ,, 4: 35.
(3) అననీయ తన స్వాస్థ్యము నమ్మి కొంతమాత్రము అపొస్తలులయొద్దకు దెచ్చుట ...... ,, 5: 1—2.
(4) అననీయ అబద్ధమాడి గద్దింపబడి చనిపోవుట ...... ,, 5: 3—5
(5) పడుచువారు అననీయను మోసికొనిపోయి పాతిపెట్టుట ...... ,, 5: 6.
(6) సప్పీరా జరిగిన దెరుగక పేతురునొద్దకు వచ్చుట ...... ,, 5: 7.
(7) సప్పీరాకూడ అబద్ధమాడి శపింపబడి చనిపోవుట ...... ,, 5: 8—11.

(3) పక్షవాయువుగల ఐనెయను స్వస్థపరుచుట.

(1) లుద్దలోనున్న క్రైస్తవులయొద్దకు బోవుట ...... అ. కా. 9: 32.
(2) ఎనిమిదేండ్లనుండి పక్షవాయువుగలిగిన ఐనెయను గనుగొనుట ...... ,, 9: 33.
(3) ఐనెయను క్రీస్తుపేరట స్వస్థపరుచుట ...... ,, 9: 34—35
(4) లుద్ద సారోనులలో నున్నవారందఱు ప్రభువును విశ్వసించుట ...... ,, 9: 35.

(4) చనిపోయిన దొర్కాను బ్రతికించుట.

(1) మంచినర్తనగల దొర్కా చనిపోయి కడగబడి మేడగదిలో నుంచబడుట ...... అ. కా. 9: 36—37.
(2) పేతురు లుద్దనుండి యొప్పేకు రప్పింపబడుట ...... ,, 9: 38—39.
(3) దొర్కాచే కుట్టబడిన బట్టలను జూచి, మేడగదినుండి అందఱిని వెలుపటికి బంపుట ...... ,, 9: 39—40.
(4) మోకాళ్లూని ప్రార్థించి దొర్కాను బ్రతికించుట ...... ,, 9: 40—41.
(5) యొప్పేలో అనేకులు ప్రభువును విశ్వసించుట ...... ,, 9: 42.

## 11. పేతురు పొందిన శ్రమలు.

(1) చెఱనుంచబడి గద్దింపబడుట.

(1) క్రీస్తు తిరిగి లేచెనని బోధించినందున చెఱలో నుంచబడుట ...... అ. కా. 4: 1—3.
(2) యూదులప్రధానులు కుంటివాడెట్లు బాగుపడెనని పేతురును విచారించుట ...... ,, 4: 5—7.
(3) పేతురు పరిశుద్ధాత్మను బొంది క్రీస్తుపేరట స్వస్థపరచబడెనని ధైర్యముతో బోధించుట ...... ,, 4: 8—12.
(4) సన్హెద్రిము ఏమిజేయదోచక పేతురును యోహానును గద్దించి విడిచిపెట్టుట ...... ,, 4: 13—22.
(5) పేతురు యోహానుతో స్వజనులయొద్దకు వెళ్లి జరిగినవాటిని దెలుపుట ...... ,, 4: 23.
(6) సభికులు అపొస్తలులకొఱకు ప్రార్థించుట ...... ,, 4: 24—30.
(7) అందఱితో పరిశుద్ధాత్మనుబొంది ధైర్యముగా వాక్యము పలుకుచుండుట ...... ,, 4: 31.

(2) చెఱనుంచబడి కొట్టబడుట.

(1) క్రీస్తుయొక్క పునరుత్థానము నేర్పించి అద్భుతములు జేసినందున కడమ అపొస్తలులతో చెఱనుంచబడుట... అ. కా. 5: 15—18.
(2) రాత్రిలో దూతచే విడిపింపబడి ఉదయమున గుడిలో బోధించుట ...... ,, 5: 19—21.
(3) సన్హెద్రిముసభకు సమాధానముతో రప్పింపబడుట ...... ,, 5: 21—26.
(4) మాటమీరి యెందుకు క్రీస్తుపేర బోధించుచున్నారని కడమ అపొస్తలులతోకూడ అడుగబడుట ...... ,, 5: 27—28.
(5) పేతురు క్రీస్తునుగూర్చి ధైర్యముతో సాక్ష్యమిచ్చుట ...... ,, 5: 29—32.

(6) సద్దూకయ్యులు దూతసంగతి విని మిగుల కోపపడి అపొస్తలులను జంపదలచుట ................ అ. కా. 5: 33.

(7) గమలియేలు అపొస్తలులను బయిటికి బంపించి మనుష్యమూలమైనది వ్యర్థమగునని దృష్టాంతములుచుట ... ,, 5: 34—39

(8) సన్హెద్రిముసభికులు అపొస్తలులను కొట్టించి క్రీస్తుపేర బోధింపగూడదని ఆజ్ఞాపించి పంపివేయుట...... ,, 5: 40.

(9) అపొస్తలులు క్రీస్తుకొరకు శిక్ష బొందుట ఘనమని యెంచి సంతోషముతో బోధించుట ............ ,, 5: 41—42

(3) చెరనుండి మరణమునుండి దూతచే రక్షింపబడుట.

(1) మొదటి అగ్రిప్ప యూదుల సంతోషార్థమై యాకోబును జంపి పేతురును చెరనుంచుట. (§ 32.) ... అ. కా. 12: 1—4.

(2) అగ్రిప్ప పస్కాపండుగనుబట్టి పేతురును జంపక రాణువవారికప్పగించుట .................. ,, 12: 4.

(3) పేతురుకొరకు సంఘస్థు లత్యాసక్తితో ప్రార్థించుట ................................ ,, 12: 5.

(4) పేతురు సంకెళ్లతో బంధింపబడి యిద్దరు రాణువవారిమధ్య నిద్రించుట .................. ,, 12: 6.

(5) దూతచే విడిపింపబడి జాను మార్కుయొక్క యింటికి వచ్చి తలుపు తట్టుట ................ ,, 12: 7—13.

(6) జాను మార్కుయొక్క యింటిలో అనేకులు పేతురుకొరకు ప్రార్థించుట..................... ,, 12: 12.

(7) రోదె పేతురును గుర్తించి సహోదరులకు జెప్పినను వారు నమ్మకుండుట ................. ,, 12: 14—15.

(8) పేతురు లోపలికి వెళ్లి తన్ను ప్రభువు విడిపించెనని తెలిపి అగ్రిప్పకు భయపడి కైసరయ్యకు బోవుట ... ,, 12: 16—19.

(9) పేతురు కనబడనందున అగ్రిప్ప కావలివారిని జంప నాజ్ఞాపించుట ....................... ,, 12: 19.

## 12. పేతురు సువార్త బ్రకటించుట.

### (1) సమరయ్యుల గ్రామములలో సువార్త బ్రకటించుట.

(1) వాక్యమంగీకరించిన సమరయ్యవారియొద్దకు యోహానుతో బంపబడుట .......................... అ. కా. 8: 14

(2) యోహానుతో ప్రార్థించుటవలన సమరయ్యవారు పరిశుద్ధాత్మను బొందుట ....................... ,, 8: 15—17.

(3) గారడివాడైన సీమోను పరిశుద్ధాత్మనిచ్చెడి శక్తికై ధనమియ్యగోరుట ...................... ,, 8: 18—19.

(4) గారడివాడైన సీమోను గద్దింపబడి క్షమాపణ బొందగోరుట ........................... ,, 8: 20—24.

(5) యోహానుతో గలిసి సమరయ్యుల గ్రామములలో సువార్త ప్రకటించుట .................. ,, 8: 25.

### (2) కైసరయ్యలో మొదట బాప్తిస్మమిచ్చుట. (§ 51.)

(1) భక్తిగల శతాధిపతియగు కొర్నేలి దూతచే బోధింపబడి పేతురుకొరకు రాయభారులను బంపుట. (§ 41.)... అ. కా. 10: 1—8.

(2) పేతురు యొప్పేలో మేడమీద ప్రార్థించుచు నానావిధజంతువులుగల దుప్పటిని జూచుట ......... ,, 10: 9—12.

(3) మృగములను జంపి తినుమను శబ్దము ముమ్మారు విని అపవిత్రమైనది నేనెన్నడు తినలేదని ముమ్మారు బలుకుట. ,, 10: 13—16.

(4) దర్శనమందలి దుప్పటి తిరిగి ఆకాశమునకెత్తబడుట ................................ ,, 10: 16.

(5) దర్శనమునుగూర్చి ఆలోచించుచుండగా కైసరయ్యనుండి రాయభారులు వచ్చుట .............. ,, 10: 17—18.

(6) ఆత్మచే ప్రేరేపింపబడి యొప్పేలోని సహోదరులతో కొర్నేలియింటికి బోవుట ............... ,, 10: 19—23.

(7) కొర్నేలి సంతోషముతో పేతురును జేర్చుకొని తన దర్శనమును దెల్పుట ................. ,, 10: 24—33.

(8) దేవుడు పక్షపాతికాడనియు క్రీస్తుచే రక్షణ కలుగుననియు పేతురు బోధించుట ............. ,, 10: 34—43.

(9) అన్యులుకూడ పరిశుద్ధాత్మను బొందుటచేత పేతురు వారికి బాప్తిస్మమిప్పించుట .............. ,, 10: 44—48.

(10) అన్యులకు బాప్తిస్మమిచ్చి వారితో భుజించినందున యెరూషలేములో నేరము మోపబడుట ......... ,, 11: 1—3.

(11) యొప్పేలో జూచిన దర్శనమును అన్యులు పరిశుద్ధాత్మను బొందుటను వివరించుట ............ ,, 11: 4—17.

(12) అన్యులుకూడ మారుమనస్సు బొందుచున్నారని విని అందరు దేవుని స్తుతించుట .............. ,, 11: 18.

(13) భార్యతో ప్రయాణములు చేయుచు సువార్త ప్రకటించుట ............................. 1 కొరిం. 9: 5.

(14) క్రైస్తవసంఘమునకు స్తంభముగా నెంచబడుట ........................................ గలతి. 2: 9.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(3) ఛేదనసంస్కారవిషయమై తన అభిప్రాయము జెప్పుట.

(1) ఛేదనసంస్కారమునుగూర్చి అంతియొకైయలో గొప్ప తర్కముగలుగుట.................. అ. కా. 14: 25—28; „ 15: 1—2.

(2) సంఘముచే పంపబడిన పౌలు బర్నబాలు వచ్చినందున తీర్పుకొఱకు యెరూషలేములో సభ కూడుట ... „ 15: 2—6.

(3) దేవుని కృపచేత ఇదివరకు యూదులు అన్యులు రక్షణ పొందిరని పేతురు వివరించుట ............ „ 15: 7—11.

(4) సభాధ్యక్షుడగు యాకోబు అన్యులగు క్రైస్తవులకు ఛేదనసంస్కారమక్కరలేదనుట............... „ 15: 12—21.

(4) పౌలుచే అంతియొకైయలో గద్దింపబడుట. (§ 50.)

(1) అంతియొకైయలో అన్యులతో గలిసి భోజనముచేయుట ................................ గలతి. 2: 12.

(2) యాకోబుదగ్గరనుండి కొందఱు వచ్చినందున భయపడి అన్యులను విడిచి దూరముగానుండుట ...... „ 2: 11—12.

(3) అన్యులతో మొదట తిని తరువాత చాలించినందున పౌలుచే బహిరంగముగా గద్దింపబడుట ......... „ 2: 14.

(4) విశ్వాసమునుబట్టి రక్షణ కలుగునని పౌలు పేతురుతో వివరముగా మాటలాడుట ... ............ „ 2: 15—21.

## 13. పేతురుయొక్క అంత్యము.

(1) భార్యతో గలిసి చిన్నాశియాలో సువార్త ప్రకటించుట ................................ 1 కొరిం. 9: 5.

(2) నీరో చక్రవర్తి క్రీ॥ శ॥ 64 సం॥ క్రైస్తవులు రోమేను తగులబెట్టిరని నేరముమోపి హింసించుట ......

(3) పేతురు నీరోవలని హింసకు భయపడి పోవుచుండగ ప్రభువు గనబడుట........ .......... ..

(4) పేతురు ప్రభువు మాటలకు చిన్నబోయి ధైర్యముతో రోమేకు తిరిగి వచ్చుట................

(5) పేతురు తన మనవిచొప్పున తలక్రిందుగా శిలువమరణము బొందుట.................... యోహా. 21: 18—19.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

# ఆంద్రెయ చరిత్ర.

## 1. ఆంద్రెయ అపొస్తలుడగుట.

(1) యోహానుయొక్క కుమారుడు. పేతురుయొక్క సహోదరుడు .................... యోహా. 1: 40 42.

(2) బేత్సయిదాలో పుట్టి కపెర్నహూములో చేపలుపట్టి జీవించుట .................... { లూకా. 4: 31, 38. / యోహా. 1: 44.

(3) మొదట బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడైయుండుట .................... ,, 1: 35, 40.

(4) యోహానుయొక్క సాక్ష్యము విని క్రీస్తును వెంబడించుట .................... ,, 1: 36—37.

(5) ప్రభువుతో నొకదినముండి తిరిగి యింటికిబోవుట .................... ,, 1: 38—39.

(6) పేతురువలె అద్భుతముగా చేపలుపట్టి ప్రభువును వెంబడించుట .................... { మత్తయి. 4: 18—20. / లూకా. 5: 4—11.

(7) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించిన తరువాత ఆంద్రెయ 12 మంది అపొస్తలులలో నొకడగుట ... ,, 6: 12—16.

(8) కడమ అపొస్తలులతో పంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) { మార్కు. 6: 7—13. / ,, 6: 30—3

## 2. ఆంద్రెయచేసిన పనులు.

### (1) పేతురును ప్రభువునొద్దకు దెచ్చుట.

(1) మెస్సీయనుగూర్చి సహోదరుడైన పేతురునకు జెప్పుట .................... యోహా. 1: 41.

(2) పేతురును ప్రభువునొద్దకు దీసికొని వచ్చుట .................... ,, 1. 42.

### (2) హెల్లేనీయులను ప్రభువునొద్దకు దెచ్చుట.

(1) హెల్లేనీయులు ప్రభువును జూడగోరి ఫిలిప్పును వేడుకొనుట .................... ,, 12: 20—21.

(2) ఆంద్రెయ ఫిలిప్పులు హెల్లేనీయులనుగూర్చి ప్రభువునకు దెలుపుట .................... ,, 12: 22.

### (3) చేపలు రొట్టెలుగల పిల్లవానిని ప్రభువునొద్దకు దెచ్చుట.

(1) ప్రభువు తన వాక్యము విననచ్చిన జనులకు భోజనము పెట్టగోరుట. (§ 17.) .......... యోహా. 6: 5—7.

(2) ఆంద్రెయ సందేహముతో ఐదు రొట్టెలు రెండు చేపలుగల పిల్లవానిని దెచ్చుట .......... ,, 6: 8—9.

### (4) ఒలీవకొండపై ప్రభువును గుడి నాశనకాలమడుగుట. (§ 1.) .................... మార్కు. 13: 1—4.

## 3. ఆంద్రెయయొక్క అంత్యము.

(1) గ్రీసుదేశమునందు సంచరించుచు సువార్త ప్రకటించుట ....................

(2) గ్రీసుదేశములోని పిత్రియాపట్టణాధిపతియొక్క భార్య సువార్త విని క్రైస్తవురాలగుట ......

(3) పిత్రియాపట్టణాధిపతి కోపపడి ఆంద్రెయను శిలువవేయించుట ....................

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుము.

# యాకోబు చరిత్ర.

## 1. యాకోబు అపొస్తలుడగుట.

(1) జెబదై సలోమీల కుమారుడు, యోహానుయొక్క సహోదరుడు .................. మార్కు. 1: 19—20. ,, 16: 1—2. మత్తయి. 27: 56.

(2) పేతురు అంద్రెయలతో గలిసి చేపలుపట్టి జీవించుట .................. లూకా. 5: 10.

(3) ప్రభువుమాటచొప్పున పేతురద్భుతముగా చేపలుపట్టుటను జూచుట .................. ,, 5: 5—6.

(4) సహోదరునితో పేతురునకు సహాయమిచ్చి చేపలను దోనెలో నింపి దరికి లాగుట .......... ,, 5: 7, 10.

(5) ప్రభువుచే పిలువబడి తండ్రిని జీతగాండ్రను దోనెను విడిచి సహోదరునితో వెంబడించుట ...... మార్కు. 1: 19—20.

(6) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించినతరువాత యాకోబు 12 మంది అపొస్తలులలో నొకడగుట ... లూకా. 6: 12—16.

(7) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§16.) మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

## 2. రెండుమారులు గద్దింపబడుట, నాలుగు ముఖ్యస్థలములు.

(1) ప్రభువుచే రెండుమారులు గద్దింపబడుట.

(1) సహోదరునితో గలిసి గొప్పస్థితి పొందగోరి గద్దింపబడుట .................. మార్కు. 10: 35—45.

(2) సహోదరునితో సమరీయులను కాల్చగోరి గద్దింపబడి బోనేర్గెసను పేరును బొందుట ......... లూకా. 9: 51—55. మార్కు. 3: 17.

(2) నాలుగు ముఖ్యస్థలములలో ప్రభువుతోనుండుట.

(1) పేతురుయోహానులతో ప్రభువువెంట రూపాంతరపుకొండకు బోవుట. (§ 19 ) ............ మత్తయి. 17: 1—3.

(2) యాయీరుకుమార్తె బ్రతికింపబడినపుడు, పేతురుయోహానులతో ప్రభువువెంట నుండుట ...... లూకా. 8: 41—42. ,, 8: 49—56.

(3) పేతురుయోహానులతో ప్రభువువెంట గెత్సెమనెలోనికిబోయి, ముమ్మారు నిద్రించి హెచ్చరింపబడుట. మత్తయి. 26: 40—46.

(4) ఒలీవకొండపై పేతురుయోహాను అంద్రెయలతో ప్రభువును గుడియొక్క నాశనకాలమడుగుట ... మార్కు. 13: 1—4.

(3) యెరూషలేములో మొదటి అగ్రిప్పచేత నరికింపబడుట. (§ 32.) .............. అ. కా. 12: 12

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

# యోహాను చరిత్ర.

## 1. యోహాను అపొస్తలుడగుట.

(1) జెబదై సలోమీల కుమారుడు యాకోబుయొక్క సహోదరుడు ........ మార్కు. 1: 19—20. ,, 16: 1—2. మత్తయి. 27: 56.

(2) పేతురుతో అంద్రెయతో గలిసి చేపలుపట్టి జీవించుట ........ లూకా. 5: 7, 10.

(3) ధనవంతుడు ప్రధానయాజకునికి నెళ్లైనవాడు ........ యోహా. 18: 15. మార్కు. 1: 20.

(4) బాప్తిస్మమిచ్చు యోహానుయొక్క శిష్యులలో నొకడు ........ యోహా. 1: 35, 40.

(5) బాప్తిస్మమిచ్చు యోహానుయొక్క సాక్ష్యము విని ప్రభువును వెంబడించుట ........ ,, 1: 36—37.

(6) ప్రభువుతో నొకదినము గడిపి తిరిగి యింటికిబోవుట ........ ,, 1: 38—39.

(7) ప్రభువుయొక్క మాటచొప్పున పేతురు అద్భుతముగా చేపలు పట్టుటను జూచుట ........ లూకా. 5: 5—6.

(8) సహోదరునితో పేతురునకు సహాయమిచ్చి చేపలను దోనెలో నింపి దరికి లాగుట ........ ,, 5: 7, 10.

(9) ప్రభువుచే పిలువబడి తండ్రిని జీతగాండ్రను దోనెనువిడిచి వెంబడించుట ........ మార్కు. 1: 20.

(10) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించినతరువాత 12 మంది అపొస్తలులలో నొకడగుట ........ లూకా. 6: 12—16.

(11) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి మరల ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) మార్కు 6: 7—13. ,, 6: 30—32.

## 2. రెండుమారులు గద్దింపబడుట, ఆఱు ముఖ్యస్థలములు.

### (1) ప్రభువుచే రెండుమారులు గద్దింపబడుట.

(1) సహోదరునితో గొప్పస్థితి పొందగోరి గద్దింపబడుట ........ మార్కు. 10: 35—45.

(2) సహోదరునితో సమరీయులను కాల్చగోరి గద్దింపబడి బోయనేర్గెసను పేరును బొందుట ........ లూకా. 9: 51—55. మార్కు. 3: 17.

### (2) ఆఱు ముఖ్యస్థలములలో ప్రభువుతోనుండుట.

(1) యాకోబుపేతురులతో ప్రభువువెంట రూపాంతరపుకొండకు బోవుట. (§ 19.) ........ మత్తయి. 17: 1—3.

(2) యాయీరుకుమార్తె బ్రదికింపబడినప్పుడు యాకోబుపేతురులతో ప్రభువువెంట నుండుట ... లూకా. 8: 41—42. ,, 8: 49—56.

(3) ఒలీవకొండపై అంద్రెయతో పేతురుతో యాకోబుతో ప్రభువును గుడి నాశనకాలమడుగుట. మార్కు. 13: 1—4.

(4) యాకోబుపేతురులతో ప్రభువువెంట తోటలోనికి బోయి ముమ్మారు నిద్రించి హెచ్చరింపబడుట. మత్తయి. 26: 40—46.

(5) విచారణకాలమందు కయపయొక్క ఇంటియందుండి పేతురును లోపలికి రప్పించుట ..... యోహా. 18: 15—16.

(6) శిలువయొద్ద నిలువబడి ప్రభువుమాటచొప్పున ఆయన తల్లిని పోషింపనొప్పుకొనుట ........ ,, 19: 26—27.

## 3. చివరిపస్కా నాచరించుట, ప్రభువును దర్శించుట.

### (1) ప్రభువుతో చివరిపస్కాను ఆచరించుట. (§ 4.)

(1) పస్కాను సిద్ధముజేయుటకు పేతురుతో యెరూషలేమునకు పంపబడుట ........ లూకా. 22: 7—8.

(2) ప్రభువుదెలిపిన గుర్తులను జూచి మేడగదిలో పస్కాను సిద్ధముజేయుట ........ ,, 22: 9—13.

(3) పేతురుచే ప్రేరేపింపబడి నిన్నప్పగించువాడెవడని ప్రభువునడుగుట ........ యోహా. 13: 23—25.

(4) ప్రభువు తన్నప్పగించువాడు ఇస్కరియోతని రొట్టెనిచ్చుటచే దెలుపుట ........ ,, 13: 26.

---

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

(2) తిరిగి లేచిన ప్రభువును దర్శించుట.

(1) ప్రభువుయొక్క సమాధి తెరవబడియున్నదని మగ్దలేనమరియచే వినుట ........................ యోహా. 20: 1–2.

(2) పేతురుకంటె ముందుగా పరుగెత్తి సమాధిని జూచి నమ్ముట ........................ .. 20: 3–8.

(3) గలిలయ్యసముద్రములో చేపలుపట్టబోయి ప్రొద్దున కనబడిన ప్రభువును గుర్తించి పేతురుతో జెప్పుట .. 21: 2–7.

## 4. పరిశుద్ధాత్మనుబొంది సువార్త ప్రకటించుట. (§ 25.)

(1) పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మనుబొంది అన్యభాషలతో బలుకుట ........................ అ. కా. 2: 1–4.

(2) గుడికిబోవుచు పేతురుతో కుంటివానిని బాగుచేయుట ........................ .. 3: 1–7.

(3) సొలొమోనుయొక్క మంటపములో పేతురుతోనుండుట ........................ ,, 3: 11.

(4) ధైర్యముతో క్రీస్తునుగూర్చి సాక్ష్యమిచ్చినందున సన్హెద్రీముచే గద్దింపబడుట ........................ ,, 4: 13, 19–21.

(5) పేతురుతో సమరీయకుబోయి సువార్త ప్రకటించి యెరూషలేమునకు దిరిగివచ్చుట ........................ .. 8: 14–17, 25.

(6) క్రైస్తవసంఘమునకు స్తంభముగా నెంచబడుట ........................ గలతీ. 2: 9.

## 5. యోహాను పేతురులు స్నేహముతో గలసియుండుట.

(1) ప్రభువుమాటచొప్పున పేతురు చేపలుపట్టగా యోహాను చేపలుగల దోనెను దరికి లాగుట ...... లూకా. 5: 4–11.

(2) యోహాను పేతురుతోగలిసి చేపలు పట్టుచుండగా పిలువబడుట........................ ,, 5: 10–11.

(3) యోహాను ప్రభువుచే పేతురుతో బంపబడి యెరూషలేములో పస్కాను సిద్ధపరచుట ........................ .. 22: 7–13.

(4) ప్రభువు నప్పగించువాని కనుగొనుమని పేతురు యోహానునకు సైగజేయుట ........................ యోహా. 13: 21–24.

(5) విచారణకాలమందు యోహాను పేతురును కయపయింటిలోనికి రప్పించుట ........................ ,, 18: 15–16.

(6) ప్రభువుయొక్క సమాధి తెరవబడియున్నదని విని ఇద్దరు పరుగెత్తి జూడబోవుట ........................ .. 20: 3–10.

(7) గలిలయ్యసముద్రమునొద్ద యోహాను ప్రభువును గుర్తించి పేతురుతో జెప్పుట ........................ .. 21: 1–7.

(8) పేతురు యోహానుయొక్క గతినిగూర్చి ప్రభువునడుగుట ........................ .. 21: 21.

(9) ఇద్దరు గుడికి వెళ్లుచు కుంటివాని బాగుజేయుట........................ అ. కా. 3: 1–7.

(10) చెరసాలలో నుంచబడి సన్హెద్రీముచే గద్దింపబడుట. (§ 3.) ........................ ,, 4: 1–3. / .. 4: 13–22.

(11) సమరియలోని సంఘమును దర్శించి ఆ ప్రాంతములందు బోధించుట ........................ .. 8: 14–25.

## 6. యోహానుయొక్క అంత్యము.

(1) డొమిషను చక్రవర్తివలన కాగిననూనెలో వేయింపబడి అద్భుతముగ రక్షింపబడుట ........................

(2) నూనెను తప్పించుకొనినందున పత్మసుద్వీపమునకు పంపబడి ప్రకటనగ్రంథము వ్రాయుట ...... ప్రకట. 1: 4, 9.

(3) విడుదలనొంది ఎఫెసునకు దిరిగి వచ్చి సంఘాధ్యక్షుడై యుండుట ........................

(4) అనేకులు మనవిచేసినందున వృద్ధాప్యమున క్రీస్తుచరిత్ర వ్రాయుట ........................

(5) నిండుముసలితనమున క్రీ॥ శ॥ 99 సంవత్సరమందు ప్రభువునందు నిద్రించుట ........................

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

# కడమ అపొస్తలుల చరిత్రలు.

## 1. ఫిలిప్పు.

(1) బేత్సయిదా పట్టణస్థుడు ........ యోహా. 1: 44

(2) ప్రభువుచే బిలువబడి వెంబడించుట ........ ,, 1: 43.

(3) నతనయేలును ప్రభువునొద్దకు దెచ్చుట ........ ,, 1: 45—47.

(4) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించిన తరువాత ఫిలిప్పు 12 మంది అపొస్తలులలో నొకడగుట ...... లూకా. 6: 12—16.

(5) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశ రాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) ........ మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(6) ప్రభువు ఐదువేల మందికి భోజనము పెట్టునాయని సందేహించుట ........ యోహా. 6: 7.

(7) తండ్రియైన దేవుని గనపఱచుమని ప్రభువు నడుగుట ........ ,, 14: 8.

(8) ప్రభువును జూచినవారు తండ్రిని జూచినవారని తెలిసికొనుట ........ ,, 14: 9—11.

(9) అంద్రెయతో గలిసి హెల్లేనీయులను ప్రభువునొద్దకు దెచ్చుట ........ ,, 12. 20—22.

(10) హియరాపొలిలో కాపురముండి ఫ్రుగియలో బోధించుచు వృద్ధాప్యమందు చనిపోవుట ........

## 2. నతనయేలు.

(1) గలిలయ్యలోని కానాయూరివాడు. బర్తొలొమయియను మారుపేరుగలవాడు ........ యోహా. 21: 2. మత్తయి. 10: 3.

(2) ఫిలిప్పువలన విని నజరేయుడైన క్రీస్తునుగూర్చి సందేహపడుట ........ యోహా. 1: 45—46.

(3) ఫిలిప్పుచే దీసికొని రాబడి యేసుచే మంచి సాక్ష్యమును బొందుట ........ ,, 1: 47—48.

(4) క్రీస్తు దేవుని కుమారుడని నమ్మి వెంబడించుట ........ ,, 1: 49—51.

(5) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించిన తరువాత నతనయేలు 12 మంది అపొస్తలులలో నొకడగుట ... లూకా. 6: 12—16.

(6) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) ........ మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(7) గలిలయ్యసముద్రమునొద్ద చేపలుపట్టబోయి ప్రొద్దున ప్రభువును జూచుట ........ యోహా. 21: 1—14.

(8) ఇండియాదేశములో బోధించుచు ఆర్మీనియాలో హతసాక్షియగుట ........

## 3. తోమా.

(1) దిదుమను మారుపేరుగలవాడు ........ యోహా. 11: 16.

(2) ప్రభువు శిష్యులకొఱకు ప్రార్థించినతరువాత తోమా 12 మంది అపొస్తలులలో నొకడగుట ...... లూకా. 6: 12—14.

(3) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) ........ మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(4) బేతనియకు ప్రభువుతో బోవవెడలిన శిష్యులను ధైర్యపఱచుట ........ యోహా. 11: 16.

(5) ప్రభువు వెళ్లుమార్గమును తెలిసికొనగోరుట ........ ,, 14: 5—6.

(6) ప్రభువు తిరిగి లేచి శిష్యులకు దర్శనమిచ్చెనని విని నమ్మకుండుట ........ ,, 20: 24—25.

(7) మేడగదిలో గనబడినపుడు క్రీస్తుయొక్క గాయములను జూచి నా ప్రభువా! నా దేవా! అని పలుకుట. ,, 20: 26—29.

(8) గలిలయ్యసముద్రమునందు చేపలు పట్టబోయి ప్రొద్దున ప్రభువును జూచుట ........ ,, 21: 1—14.

(9) ఇండియాలో క్రైస్తవసంఘము నేర్పఱచి నిందుముసలితనమున చనిపోవుట ........

---

§ ఈ గురుతుగల సంఖ్యలను పుస్తకము చివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

## 4. మత్తయి.

(1) కపెర్నహూము గ్రామస్థుడు అల్ఫయియొక్క కుమారుడు ..... మార్కు. 2: 1, 14.

(2) లేవీయను మారుపేరు గలవాడు. హేరోదు అంతిపకొరకు సుంకము పోగుచేయువాడు ..... ,, 2: 14. మత్తయి. 9: 9.

(3) సుంకపు మెట్టునొద్ద కూర్చుండియుండగా ప్రభువుచే పిలువబడుట. (§ 6.) ..... 9: 9.

(4) ప్రభువునకు తన యింటిలో విందుజేసి వెంబడించుట ..... ,, 9: 9—13.

(5) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించినతరువాత మత్తయి 12 మంది అపొస్తలులలో నొకడగుట ..... లూకా. 6: 12—14.

(6) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(7) పార్థియ ఐథియొపియలలో బోధించుచు వృద్ధాప్యమందు పార్థియలో హతసాక్షి యగుట .....

## 5. చిన్న యాకోబు.

(1) అల్ఫయియొక్క కుమారుడు ..... మత్తయి. 10: 3.

(2) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించినతరువాత యాకోబు 12 మంది అపొస్తలులలో నొకడగుట ..... లూకా. 6: 12—14

(3) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(4) ఐగుప్తులో సువార్త ప్రకటించి శిలువవేయబడుట .....

## 6. మంచి యూదా.

(1) అల్ఫయియొక్క కుమారుడు, తద్దయి లేక లెబ్బయి అను మారుపేరులు గలవాడు ..... లూకా. 6: 16. మత్తయి. 10: 3.

(2) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించినతరువాత యూదా 12 మంది అపొస్తలులలో నొకడగుట ..... లూకా. 6: 12—14.

(3) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(4) లోకమునకుకాక మాకే నిన్ను కనపరుచుకొందువాయని ప్రభువునడుగుట ..... యోహా. 14: 22.

(5) సువార్తనిమిత్తము హతసాక్షియగుట .....

## 7. జెలోతీయుడైన సీమోను.

(1) జెలోతీయుడైన లేక కానానీయుడైన సీమోను ..... లూకా. 6: 15. మత్తయి. 10: 4.

(2) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించిన తరువాత సీమోను 12 మంది అపొస్తలులలో నొకడగుట ..... లూకా. 6: 12—15.

(3) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) మార్కు. 6: 7—13. ,, 6: 30—32.

(4) బబులోనులో సువార్త ప్రకటించి శిలువవేయబడుట .....

## 8. యూదా ఇస్కరియోతు.

### (1) ఇస్కరియోతు అపొస్తలుడగుట.

(1) యూదాగోత్రములోని కెరీయోతను ఊరివాడైన సీమోనుయొక్క కుమారుడు ..... యెహోషువ. 15: 25. యోహాను. 13: 26.

(2) ప్రభువు శిష్యులకొరకు ప్రార్థించినతరువాత ఇస్కరియోతు 12 మంది అపొస్తలులలో నొకడగుట ... లూకా. 6: 12—16.

§ ఈ గుర్తుగల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల విభాగములో జూడుడు.

(3) కడమ అపొస్తలులతో బంపబడి ఆకాశరాజ్యమునుగూర్చి బోధించి తిరిగి ప్రభువునొద్దకు వచ్చుట. (§ 16.) ... మార్కు. 6: 7—13 / ,, 6: 30—32.

(4) మరియ వ్యర్థముగా క్రీస్తుపై అత్తరు పోసెనని మోసముగా సణుగుట ... యోహాను. 12: 1—8.

(2) ప్రభువు నప్పగించి ఉరివేసికొని చచ్చుట.

(1) యేసు తన్నప్పగించువాడు ఇస్కారియోతని రొట్టెనిచ్చుటచే కనపఱచుట ... యోహాను. 13: 21—26.

(2) త్వరగా తన పని నెరవేర్చుటకు ప్రభువుచే హెచ్చరింపబడి బైలువెళ్లుట ... ,, 13: 27—30.

(3) క్రీస్తు నప్పగించుటకు 30 వెండి షెకెలులు ప్రధానయాజకులయొద్ద దీసికొనుట. (§ 60.) ... మత్తయి. 26: 14—16.

## శిష్యులందఱు కలిసిచేసిన ముఖ్యమైన పనులు.

(1) ప్రభువుయొక్క అద్భుతములు చూచి ఉపమానములు బోధలు వినుట ... మత్తయి. 13: 10—17.

(2) గలిలయ్యసముద్రముమీద దాని ప్రాంతములందు ప్రభువును వెంబడించుట ... ,, 14: 22—33. / మార్కు. 5: 1, 22.

(3) సమరియగుండా పండుగలకు యెరూషలేము బోవుట ... లూకా. 9: 51—52.

(4) ప్రభువుచే ఆశీర్వదింపబడిన రొట్టెలను జనసమూహములకు బంచిపెట్టుట ... మత్తయి. 14: 19. / ,, 15: 36—37.

(5) ప్రభువుతో బేతబరకుబోయి విశ్రాంతిబొందుట ... యోహా. 10: 40

(6) మరణభయముతో బైలుదేరి తిరిగి బ్రతికింపబడిన లాజరుతో విందు భుజించుట ... ,, 12: 2.

(7) జయోత్సవముతో బోవు ప్రభువువెంట యెరూషలేము పోవుట ... మార్కు. 11: 7—8.

(8) ప్రభువు గుడిని పవిత్రపఱుచుటను జూచి ఆశ్చర్యపడుట ... యోహా. 2: 17.

(9) మేడగదిలో ప్రభువుచే పాదములు కడిగించుకొనుట. (ఇస్కారియోతు ప్రభువును విడిచి వెళ్లుట.) ... ,, 13: 5. 30.

(10) పస్కాను ప్రభుభోజనసంస్కారమును ఆచరించి గెత్సెమనకు బోవుట ... మార్కు. 14: 22—24. / ,, 14: 32.

(11) శత్రువులు ప్రభువును పట్టుకొనగా భయపడి పారిపోవుట ... ,, 14: 50.

(12) పునరుత్థానముపొందిన ప్రభువును జూచి విశ్వసించుట ... యోహా. 20: 24—29.

(13) బోధించుటకు అధికారముపొంది మోక్షమునకు పోవుచున్న ప్రభువును చూచుట ... మార్కు. 16: 15. / అ. కా. 1: 10.

(14) ఆజ్ఞప్రకారము పరిశుద్ధాత్మకొఱకు మేడగదిలో ప్రార్థనతో గనిపెట్టియుండుట ... ,, 1: 13—14.

(15) పరిశుద్ధాత్మనుపొంది సువార్త ప్రకటించినందున చెరనుంచబడి కొట్టబడుట. (§ 25) ... ,, 2: 1—4. / ,, 5: 40—42.

---

§ ఈ గుర్తుల సంఖ్యలను పుస్తకముచివర ముఖ్యాంశముల వివరణలో జూడుడు.

# LIST OF

# ADDITIONAL EXPLANATION NOTES.

1. Temple.
2. Synagogue.
3. Sanhedrim.
4. Jewish Feasts.
5. Sabbath.
6. Tribute Money.
7. Prophets ill-treated by the Jews.
8. Sadducees.
9. Pharisees.
10. Scribes.
11. Herodians.
12. Elders.
13. Two Nazarite vows.
14. Samaritans.
15. Sermon on the Mount.
16. The 12 and the 70.
17. The 5000 and the 4000.
18. Leprosy.
19. Transfiguration.
20. Lord's Supper.
21. Christ's Farewell Words.
22. Prayer.
23. Infallible proofs of Christ's Resurrection.
24. Joel's Prophecy.
25. The Three Baptisms of the Holy Ghost
26. Gift of Tongues.
27. All Things in Common.

## PEOPLE.

28. Chief Names of Jesus.
29. Brethren of the Lord.
30. Archangels.
31. John the Baptist and Elijah.
32. Family of Herod the Great.
33. Luke and Theophilus.
34. Barnabas.
35. Barsabas.
36. John Mark.
37. Silas.
38. Timothy.
39. Tychicus.
40. Agabas.
41. Cornelius.
42. Lydia.
43. Gamaliel.
44. Judas of Galilee.
45. Theudas.
46. Simon Magus.
47. Epicureans.
48. Stoics.

## PLACES.

49. Jerusalem.
50. Antioch in Syria.
51. Cæsarea (Sabastos).
52. Damascus.
53. Alexandria.
54. Cyprus.
55. Ephesus.
56. Philippi.
57. Athens.
58. Corinth.
59. Rome.

## BIBLE TABLES.

60. Measure of Money.
61. ,, Grain.
62. ,, Liquid.
63. ,, Time.
64. ,, Distance.

# ముఖ్యాంశముల వివరణాపట్టీ.

1. దేవాలయము.
2. సునగోగులు.
3. సన్హెద్రిముసభ.
4. యూదుల పండుగలు.
5. సబ్బాతుదినము.
6. పస్కాలు.
7. యూదులచే బాధింపబడిన ప్రవక్తలు.
8. సద్దూకయ్యులు.
9. పరిసయ్యులు.
10. శాస్త్రులు.
11. హేరోదీయులు.
12. పెద్దలు.
13. నాజీరు వ్రతములు.
14. సమరయ్యులు.
15. కొండమీది ప్రసంగము.
16. 12 అపొస్తలులు, 70 శిష్యులు.
17. ఐదువేలమంది, నాలుగువేలమంది.
18. కుష్ఠురోగము.
19. రూపాంతరము.
20. ప్రభుభోజనసంస్కారము.
21. క్రీస్తుయొక్క ఆదరణకరమైన మాటలు.
22. ప్రార్థన.
23. క్రీస్తుయొక్క పునరుత్థానసత్యదృష్టాంతములు.
24. యోవేలుయొక్క ప్రవచనము.
25. పరిశుద్ధాత్మ ముమ్మారు కుమ్మరింపబడుట.
26. అన్యభాషలదానము.
27. అన్నివస్తువులు సమష్టిగా నుంచుకొనుట.

## మనుష్యుల పేళ్లు. (1)

28. క్రీస్తుయొక్క ముఖ్యమైన పేళ్లు.
29. ప్రభువుయొక్క సహోదరులు.
30. ప్రధానదూతలగు గాబ్రియేలు మిఖాయేలు.
31. స్నానికుడైన యోహాను, ఏలీయా.
32. గొప్ప హేరోదుయొక్క వంశవృక్షము.
33. లూకా, తెయొఫిలా.
34. బర్నబా.
35. బర్సబా.
36. జాను మార్కు.
37. సీల.
38. తిమొథయు.
39. తుఖికు.
40. అగబు.
41. కొర్నేలి.
42. లూదియ.
43. గమలీయేలు.
44. గలిలయుడైన యూదా.
45. ఫైదా.
46. గారిడీవాడైన సీమోను.
47. ఎపికూరీయులు.
48. స్తోయికులు.

## స్థలముల పేళ్లు. (1)

49. యెరూషలేము.
50. అంతియొఖైయ (సురియలోని)
51. కైసరయ్య (సేబస్తె)
52. దమస్కు.
53. అలెక్సంద్రియ.
54. కుప్ర.
55. ఎఫెసు.
56. ఫిలిప్పియి.
57. అతేనై.
58. కొరింథి.
59. రోమే.

## బైబిలు పరిమాణములు.

60. ద్రవ్యమానము.
61. ధాన్యమానము.
62. ద్రవమానము.
63. కాలమానము.
64. దైర్ఘ్యమానము.

# ముఖ్యాంశముల వివరణ.

## 4. అధ్యాయము.

## 1. దేవాలయము.

### (1) యెరూషలేము గుడి. (మోరియా కొండమీది.)

(1) సొలొమోను క్రీ॥ ము॥ 1012 సం॥ కట్టించిన గుడి నెబుకద్నెజరు కాలమందు కల్దీయులచే క్రీ॥ ము॥ 580 సం॥ పాడుచేయబడెను ........ 2 దిన. 36: 15—19. 2 రాజు. 25: 1—10.

(2) జెరుబ్బాబెలు క్రీ॥ ము॥ 520 సం॥ కట్టించిన గుడి బబులోనుచెరకు తరువాత కొల్లపెట్టబడి క్షీణించెను.... ఎజ్రా. 6: 14.

(3) హేరోదు 46 సంవత్సరములవరకు కట్టించిన గుడి క్రీ॥ ము॥ 20 ఏండ్లకు ఆరంభింపబడెను......... యోహా. 2: 20.

### (2) గుడి ప్రాకారములు.

(1) దేవాలయమంతయు 39,650 చదరపు గజములు గలిగి 5 లక్షలమంది పట్టగలిగినదిగా నుండుట ......

(2) గుడి ఒకదానికంటె ఒకటి ఎత్తయిన ప్రాకారములలోపల ప్రాకారములుగలది ..............

(3) అన్యుల ప్రాకారము—వెలుపటి ప్రాకారము చుట్టుపసువులు అంగళ్లు రూకలు మార్చువారు నుండిరి ... యోహా. 2: 14.

(4) స్త్రీల ప్రాకారము—(యూదురాండ్రకు మాత్రమే) ఇచ్చట చందావేయు కానుకపెట్టెలుండెను ...... మార్కు. 12: 41—42.

(5) ఇశ్రాయేలీయుల ప్రాకారము—ఇచ్చట యూదులు తమ బలులు యాజకులర్పించుచుండగా చూచినిల్తురు ... లూకా. 1: 8—11.

(6) యాజకుల ప్రాకారము—ఇచ్చటకూడ బలులర్పించువారు నిలుతురు. ఇచ్చట ఆరోహణయాగములకొరకు చాల గొప్ప ఇత్తడివేదిక యుంచబడెను.....................

### (3) పరిశుద్ధస్థలము.

(1) బంగారపు దీపవృక్షముమీది దీపములు సదా వెలుగుచుండెను ................ లేవి. 24: 1—4. నిర్గమ. 37: 17—24.

(2) ప్రతి సబ్బాతున మార్చబడు 12 రొట్టెలుంచుటకు సముఖపు రొట్టెలబల్ల యుంచబడెను ......... లేవి. 24: 5—9

(3) సుగంధవస్తువులతో ఎల్లప్పుడు పొగరాజునట్టి బంగారు ధూపపీఠముండెను .................. నిర్గ. 30: 8.

### (4) అతిపరిశుద్ధస్థలము.

(1) దేవాలయపు పెద్ద తెరవలన పరిశుద్ధస్థలమునుండి భాగింపబడియుండెను ............... నిర్గ. 26: 33.

(2) ఇందులో నిబంధనపెట్టెయు పరిశుద్ధ గ్రంథములు నుండెను ..................... 1 రాజు. 8: 6—9.

(3) ప్రధానయాజకుడు సంవత్సరమున కొకసారిమాత్రమే దీనిలో ప్రవేశించెను ................. హెబ్రీ. 9: 7. నిర్గ. 30: 10.

(4) నిబంధనపెట్టెలో రెండు రాతిపలకలు చిగిరించిన అహరోనుకఱ్ఱ మన్నాపాత్రయు నుండెను ...... హెబ్రీ. 9: 4.

(5) ఒడంబడికపెట్టె రెండు బంగారపు కెరూబులతో కప్పబడియుండెను ................... నిర్గ. 25: 18—19. 1 రాజు. 8: 6—9

### (5) గుడి తూర్పుపార్శ్వము.

(1) బంగారురేకులతో కప్పబడి చలువరాతితో కట్టబడి సూర్యుని కభిముఖముగా నుండెను ......... 1 రాజు. 6: 21—22.

### (6) గుడి పరిచారకులగు లేవీయులు, వారి పనులు.

(1) ఇశ్రాయేలీయులు తొలిచూలులకు బదులుగా నేర్పఱచుకొనబడిన లేవిగోత్రపులు.............. సంఖ్యా. 3: 11—13. „ 3: 40—64.

(2) నిబంధనపు పెట్టెను మోయుట గుడారములోని పాత్రలను భద్రముచేయుట ............ సంఖ్యా. 1: 50–53.; ,, 3: 7.; ద్వితీ. 10: 8.

(3) గుడియొక్క బరువైన పనిచేయుట అర్పింపబడు జంతువులను చంపుటలో సహాయముచేయుట ... సంఖ్యా. 3: 7.

(4) గుడియొక్క బహిరంగమైన జ్ఞాపకార్థ పత్రములును పుస్తకములును కాపాడుట ... ......... ,, 3: 7–8.

(5) ప్రజలకు యూదమతము బోధించుటకై బోధకుల నభ్యసింపజేయుట ................

(6) గుడి వాద్యములతో పాడుటయందు సహాయముచేయుట .................... ఎజ్రా. 3: 10.

(7) లేవీయుల స్వాస్థ్యము—యెహోవా ...... ........................ ద్వితీ. 10: 9.

(8) లేవీయులయొక్క భాగము—ఇశ్రాయేలీయుల పంటలలో పదియవవంతు ............... సంఖ్యా. 18: 20–23.

(7) గుడిపరిచారకులగు యాజకులు, వారిపనులు.

(1) యాజకులు అహరోను సంతతివారు గుడిలో ప్రధానమైనపనులు చేయువారు ............ లేవీ. 8: 9.; సంఖ్యా. 1: 9.

(2) గుడిలో బలులర్పించుట ....................................

(3) గుడిలో అగ్ని కాపాడుట, ధూపము వేయుట................................ నిర్గమ. 30: 7–9.

(4) బంగారు దీపస్తంభములు శుభ్రముచేసి వెలుగు కాపాడుట .................... లేవీ. 24: 2–4.

(5) పండ్రెండు సముఖపు రొట్టెలు చేసి వారమునకొకసారి మార్చుచుండుట ............... ,, 23: 5–9.

## 2. సునగోగులు.

(1) బాబిలోను చెరకు తరువాత ఏర్పాటుపబడినది ..............................

(2) చెరవలన భూమియందంతట చెదిరిపోయిన యూదులకొరకు గట్టబడెను ................

(3) క్రమక్రమముగా ప్రతి పట్టణములో ముఖ్యమైనవాయెను .......................

(4) యెరూషలేముతట్టు చూచుచు ప్రార్థింపగలందులకు ఎత్తయిన స్థలములలో గట్టబడెను .........

(5) సునగోగు నిడివి యెరూషలేముతట్టుండునట్లు గట్టబడెను .......................

(6) యెరూషలేమునకు దగ్గిరగానున్న సునగోగు భాగములో బోధనప్రమాణముగల పెట్టె యుంచబడును...

(7) సునగోగు అధికారులు ......................................

(1) పెద్దలు ప్రజలను జూచుచు సింహాసనముయొద్ద కూర్చుందురు.......................

(2) పెద్దలమీద సునగోగు ముఖ్యాధికారి యొకడుండును .......................

(3) షిలియాకు అనునతడు ప్రార్థనలు జరుపును .......... ................

(4) చజ్జాను అనునతడు ఆయూరి యూదుల ఉపాధ్యాయుడై సునగోగును జాగ్రతగా కాపాడుచుండును.

(5) బత్లనీము అనగా సునగోగు ఖర్చులనుగూర్చి విచారించు పదిమంది మనుష్యులు ...........

(8) ఆరాధనక్రమము ......................................

(1) షిలియాకు ఏర్పాటుపబడిన ప్రార్థనలను చదువును .........................

(2) షిలియాకు బోధనప్రమాణములో ఒక పాఠమును చదువును ........................ అ. కా. 15: 21.

(3) షిలియాకువలన ఏర్పాటుపబడినవారు ప్రవక్తల గ్రంథములోనుండి రెండవ పాఠము చదువుదురు ... లూకా. 4: 16–17.

(4) షిలియాకు ఏర్పాటుచేసిన రబ్బీ కూర్చుండి అర్థము చెప్పును........................ అ. కా. 13: 1. 5.

(9) న్యాయ విచారణలు.........................................

(1) నేరస్థులను విచారించుట ....................................... లూకా. 21: 12.

(2) కొరడాతో కొట్టించుట ......................... .............. మత్తయి. 10: 17.

(3) ముఖ్య నేరముల తీర్పుకొరకు యెరూషలేము సన్హెద్రిము సభకు పంపుట .............. అ. కా. 9: 2.

(4) నేరస్థులను సభనుండి వెలివేయుట ......................... ............. యోహా. 16: 2.

(10) అపొస్తలులు సునగోగులలో మొదట బోధించుట ........ అ. కా. 13: 14—16.
  (1) బెరైయ యూదులందఱు క్రీస్తును విశ్వసించినందున వారి సునగోగు వారికి గుడియాయెను ........ ,, 17: 10—12.
  (2) కొరింథువారు సువార్తబోధకులను చేర్చుకొననందున వారు మరియొక శిష్యుని యింటికి వెళ్లిరి ........ ,, 18: 1, 4—6.

## 3. సన్హెద్రిము సభ.

(1) మోషేకాలమందుండిన 70 మంది పెద్దలనుబట్టి యేర్పడుట ........ సంఖ్య. 11: 16—17.
(2) పరిసయ్యులు సద్దూకయ్యులు గొప్ప అధికారముకొఱకు ఎల్లప్పుడు పోరాడుట ........ అ. కా. 23: 6—9.
(3) రోమీయులచే మరణశిక్షను విధించునట్టి అధికారము తీసివేయబడుట ........ యోహా. 18: 31.
(4) ఆలయములో చెక్కినరాళ్లతో కట్టబడిన గదిలో గూడుట ........
(5) యూదుల గొప్ప ఆలోచనసభ ........
  (1) 70 మంది పెద్దలను ఒక సభాధ్యక్షుని (ప్రధానయాజకుని) గలిగియుండుట ........ మత్త. 26: 62—66.
  (2) సభికులకుండవలసిన యోగ్యతలు — పాండిత్యము, ధైర్యము, బలము, అడుకువ, ఎక్కువప్రాయము....
(6) తీర్పుచేయు విషయములు ........
  (1) గోత్రమునుగూర్చిన కలహములు ........
  (2) అబద్ధపు ప్రవక్తలనుగుఱించి ........
  (3) ప్రధానయాజకులను గుఱించి ........
  (4) యుద్ధపు యేర్పాటులు ........
  (5) యెరూషలేమును తిరిగి కట్టి బాగుచేయుట ........
  (6) ఆలయమును బాగుజేయుట ........
  (7) విగ్రహారాధకులను శిక్షించుట ........
(7) సన్హెద్రిము సభచే విచారింపబడినవారు ........
  (1) దేవదూషణచేసినట్టు మన ప్రభువు ........ మార్కు. 14: 63—64.
  (2) పునరుత్థానము ప్రకటించినందున పేతురు యోహానులు ........ అ. కా. 5: 27.
  (3) దేవదూషణ చేసినట్టు స్తెఫను ........ ,, 6: 11—15.
  (4) దేవదూషణ చేసినట్టు పౌలు ........ ,, 22: 30.
(8) యెరూషలేము ముట్టడిలో మొదట అధికారము గలిగియుండుట ........
(9) జలోదీయులు సన్హెద్రిమును తిరస్కరించి యుద్ధవిషయములో అధికారము బలవంతముగా తామే పొందుట.
(10) యెరూషలేము నాశనము తరువాత సన్హెద్రిముసభికులు మొదట యమ్నియకు తరువాత తిబిరియకు పాఱిపోవుట.

## 4. యూదుల పండుగలు.

### (1) పస్కాపండుగ లేక పులియని రొట్టెలపండుగ.

#### 1. మోషేకాలములో.

(1) ఐగుప్తుయొక్క విడుదల జ్ఞాపకార్థమై యేర్పఱుపబడుట ........ నిర్గమ. 12: 13—14. 17.
(2) మచ్చలేని యేడాది మగ గొఱ్ఱెపిల్ల లేక మేకపిల్ల సిద్ధముచేసికొనుట ........ ,, 12: 3—5.
(3) ద్వారబంధమునకు రక్తముపూయుట ........ ,, 12: 22.
(4) ఎముకలు విరిగిపోకుండా మాంసముకాల్చుట ........ ,, 12: 9, 46.
(5) పులియనిరొట్టెలు చేసికొనుట ........ ,, 12: 8.
(6) చేదు కూరగాయలు సిద్ధముచేసికొనుట ........ ,, 12: 9.
(7) ప్రయాణస్థులవలె నిలువబడి చెప్పులు తొడుగుకొని నడుము కట్టుకొని కఱ్ఱ బట్టుకొని త్వరగా తినుట... ,, 12: 11.

### 2. క్రీస్తుకాలములో.

(1) పవిత్రమైన మైలలేకుండ ఇంటిని శుభ్రపరచుట ........ లూకా. 22: 11—12.
(2) గొఱ్ఱెను కొని గుడిలో చంపించి పులియని రొట్టెలు ద్రాక్షారసము చేదు కూరగాయలు సిద్ధముచేయుట. ,, 22: 13.
(3) కాలుసేతులు కడుగుకొని ఒకనిపైనొకడు ఆనుకొని కూర్చుండి తినుట ........ యోహా. 13: 4—5.
(4) సమర్పింపబడిన ద్రాక్షారసపు గిన్నె మట్టునుండు ప్రతివానికీయబడుట ........ లూకా. 22: 17.
(5) గొఱ్ఱెపిల్ల మాంసమును పులియని రొట్టెలు చేదు కూరగాయలతో దినుట ........ మత్తయి. 26: 26.
(6) ఆశీర్వదింపబడిన ద్రాక్షారసపుగిన్నెను చుట్టుండువారికీయబడుట ........ ,, 26: 27.
(7) హెల్లెలను 113—118 దావీదు కీర్తనలు పాడుట ........ ,, 26: 18.

(2) పెంకోస్తుతి. (ప్రథమఫలముల పండుగ లేక వారముల పండుగ) ........ సంఖ్య. 28: 26.

(1) పస్కాపండుగ తరువాత యేబదవ దినమునందు (ఏడువారముల తరువాత) ఆచరింపబడుట ........ లేవీ. 23: 16.
(2) గోధుమల కోతకాలమందు ప్రతియూదుడు గుడికి రెండు రొట్టెలు తెచ్చుట ........ ,, 23: 17.

(3) పర్ణశాలలపండుగ. (గుడారముల పండుగ లేక పంటలు కూర్చుపండుగ.)

(1) అరణ్యసంచారముల జ్ఞాపకార్థమై పర్ణశాలలందుండి ఆచరించుట ........ ,, 23: 34—43.
(2) ప్రతిపంట పండ్లు నూనె ద్రాక్షారసము మొదలైనవి తీసికొని వచ్చుట ........ ,, 23: 37.
(3) ఏడుదినములవరకు ప్రతిదినము గొప్ప అర్పణలు అర్పించుట ........ ,, 23: 39.
(4) ఎనిమిదవదినము గొప్ప పండుగదినము గనుక ఒక ఎద్దును ఒక పొట్టేలును ఏడు గొఱ్ఱెలను ఒక మేకను అర్పించుట ........ ,, 23: 18. యోహా. 7: 37.

(4) పురీమను చీట్లపండుగ లేక మొర్దెకై పండుగ.

(1) హామాను హత్యనుండి యూదులు రక్షింపబడినందున జ్ఞాపకార్థముగా ఆచరింపబడుట ........ ఎస్తేరు. 9: 17—32.
(2) పండుగలో ముఖ్యమైనవి:—విస్తారముగా సంతోషించుట, బీదలకు బహుమానములిచ్చుట ........ ,, 9: 21.

## 5. సబ్బాతుదినము.

### (1) సబ్బాతుయొక్క స్థాపన.

(1) ఆరుదినముల సృష్టిచేయబడినతరువాత విశ్రాంతికొఱకేర్పఱుపబడుట ........ ఆది. 2: 3.
(2) ఐగుప్తునుండి రక్షింపబడినందున జ్ఞాపకార్థముగా ఏర్పఱుపబడుట ........ ద్వితీ. 5: 15.
(3) దేవునికి ఇశ్రాయేలీయులకు మధ్య నిబంధనగురుతుగా ఏర్పఱుపబడుట ........ నిర్గ. 31: 16—17.

### (2) క్రీస్తు, సబ్బాతు.

(1) సబ్బాతునకు ప్రభువునైయున్నానని చెప్పుట ........ లూకా. 6: 5.
(2) అవసరమైన పనులు చేయుటకు ప్రభువు సెలవిచ్చుట ........ మత్తయి. 12: 1—8.
(3) మేలుకార్యములు చేయుటకు ప్రభువు సెలవిచ్చుట ........ ,, 12: 12.
(4) గుడి ఆరాధనపనులు చేయుటకు ప్రభువు సెలవిచ్చుట ........ లూకా. 12: 15.
(5) క్రీస్తు సబ్బాతునచేసిన 7 అద్భుతములు ........
(1) ఊచచెయ్యిగలవానిని బాగుచేయుట ........ మత్తయి. 12: 10—13.
(2) నడుము వంగిపోయిన స్త్రీని స్వస్థపఱచుట ........ లూకా. 13: 11—17.
(3) జలోదరరోగిని కుదుర్చుట ........ ,, 14: 1—6.
(4) దయ్యముపట్టినవానిని కపెర్నహూము సునగోగులో బాగుచేయుట ........ ,, 4: 31—37.
(5) పేతురుయొక్క అత్త జ్వరమును కుదుర్చుట ........ మత్తయి. 8: 14—15.
(6) బెతస్థ కోనేటి కుంటివానిని బాగుచేయుట ........ యోహా. 5: 1—16.
(7) పుట్టు గుడ్డివానికి దృష్టినిచ్చుట ........ ,, 9: 1—41.

## 6. పన్నులు.

### (1) దేవాలయపు పన్ను.

(1) భక్తిగల ప్రతి యూదుడు తన ఇష్టప్రకారము ప్రతి సంవత్సరము అరషెకెలు చెల్లించుట .......... { నిర్గమ. 30: 13. / మత్తయి. 17: 24—27.

(2) కైసరు రూపముగల అప్పటి రోమీయుల నాణెములు దేవునికి చెల్లింపకుండుట .................. ,, 22: 16—21.

(3) నిబంధనపుపెట్టె రూపముగల యూదుల పాతషెకెలులు చెల్లింపవలసియుండుట................

(4) రోమీయుల షెకెలులను యూదుల షెకెలులకు మార్చువారు గుడిలో కూర్చుండుట............ { మార్కు. 11: 15—17. / యోహా. 2: 13—16.

### (2) రోమీయులు విధించిన పన్ను.

(1) యూదులు రోమీయుల పన్ను వసూలుచేయు యూదులను అసహ్యించి సుంకరులని పిలుచుట ... మార్కు. 2: 13—17.

(2) జయింపబడిన ప్రతి దేశస్థులు రోమాచక్రవర్తికి భూమిపన్ను చెల్లించుట ...... ............ మత్తయి. 22: 17.

(3) ఛానిసత్వమును సూచించు తలపన్ను ప్రతివాడు చెల్లించుట........................ .. .. ,, 17: 24—27.

(4) రోమీయుల పన్ను యూదులు అవమానకరమైనదని తలంచుట ..............................

(5) గలిలయ్యుడైన యూదా ఈ పన్ను ఇయ్యకూడదని నేర్పించినందున చంపబడుట ............ అ. కా. 5: 37.

(6) పన్ను చెల్లింపకూడదని చెప్పినయెడల క్రీస్తుపై రాజద్రోహము మోపవలెనని హేరోదీయులడుగుట. మత్తయి. 22: 15—22.

(7) మత్తయి జక్కయ్య యూదులైయుండి పన్ను వసూలుచేసినందున యూదులచే అసహ్యింపబడుట...... { మార్కు. 2: 13—17. / లూకా. 19: 1—10.

## 7. యూదులచే బాధింపబడిన ప్రవక్తలు.

(1) అహాబు యెజబెలు ఏలీయాను జంపెదమని బెదరించుట.................................... 1 రాజు. 19: 1—2.

(2) దేవుని ప్రవక్తలు యెజబెలుచే ఖండింపబడుట ........................................ ,, 18: 4.

(3) హనానీ రాజైన ఆసాచే చెఱనుంచబడుట .................................................. 2 దిన. 16: 7—10.

(4) మికాయ్యా అహాబువలన కొట్టబడి చెఱనుంచబడుట ....................................... 1 రాజు. 22: 24—27.

(5) జెకర్యా యోవాషువలన రాళ్లతో కొట్టించబడుట.......................................... 2 దిన. 24: 20—21.

(6) ఊరియాహు యెహోయాకీముచే జంపబడుట ................................................ ఇర్మీయా. 26: 20—23.

(7) ఆమోసు దేశమునుండి వెళ్లగొట్టబడుట ................................................... ఆమోసు. 7: 10—13.

(8) ఇర్మీయా చెఱయందును బొండయందును ఉంచబడుట ..... ................................ ఇర్మీయా. 20: 2.

(9) యెషయా రంపములచే కోయబడెనని చెప్పబడుట ........... ..........................

(10) కొందఱు ప్రవక్తలు రాళ్లతో కొట్టబడి రంపములతో గోయబడి, శోధింపబడి, ఖడ్గముచే నఱుకబడి, చర్మములను వేసికొని తిరుగుచు దరిద్రులై శ్రమపడి, హింసింపబడుట................................ హెబ్రీ. 11: 36—38.

## 8. సద్దూకయ్యులు.

(1) దావీదుకాలమందు యాజకుడుగానుండిన సాదోకువంశస్థులు.............................. 2 సమూ. 15: 54.

(2) ధనవంతులును బలవంతులునైయుండి తమ యజమానులకు ముఖస్తుతి చేయువాడు...............

(3) చాలమంది సద్దూకయ్యులు హేరోదు సహాయముచే సన్హెడ్రిము సభికులైరి...........................

(4) పరిసయ్యుల మిష్నా అనే పెద్దల పారంపర్య బోధలు బోధనప్రమాణమునకు సమము కావనిరి......

(5) దేవదూతలైనను, ఆత్మలైనను, పునరుత్థానమైనను లేదనిరి ................................ అ. కా. 23: 8.

(6) దైవసంకల్పమందు నమ్మక సర్వమును మనుష్యుని స్వాధీనచిత్తానుసారముగానే జరుగుననిరి .........

(7) క్రీస్తు గుడి శుభ్రపరిచినపుడు తప్ప విశేషముగా వారాయనతో ఎప్పుడును కలహింపలేదు .........

(8) పునరుత్థానమునకు వెన్క శిష్యులు దూతలు ఆత్మలు పునరుత్థానము కలవని బోధించుటచేత వారిని కఠినముగా హింసించిరి ........ అ. కా. 4: 1—3. ,, 23: 6—10.

(9) క్రీ॥ శ॥ 70 సంవత్సరములవరకు అధికారమును నిలుపుకొని యెరూషలేము నాశనముతో నిష్ఫలమైరి...

## 9. పరిసయ్యులు. (వేఱుపఱచుకొనువారు.)

(1) క్రీ॥ ము॥ సుమారు 200 సంవత్సరములనుండి దేశాభిమానముగలిగి నిష్ఠగానుండు ఒక తరగతి యూదులు..

(2) జయశాలులైన హెల్లెనీయులను రోమీయులను అసహ్యించి తమ స్వాతంత్ర్యములకొఱకు కనిపెట్టిరి...

(3) తమ జయశాలురనుండియు కాలానుసారులైన సద్దూకయ్యులనుండియు వేఱుపఱచుకొనిరి .........

(4) పెద్దల పారంపర్య బోధనలలో ప్రతి స్వల్పసిద్ధములను జాగ్రతగా అనుసరించిరి ........ మార్కు. 7: 3, 13.

(5) పారంపర్యబోధలను మోషే ఆజ్ఞప్రమాణమునకు సమముగానెంచిరి ........ మత్తయి. 23: 23.

(6) సద్దూకయ్యులవలెగాక దూతలను, ఆత్మలను న్యాయతీర్పును పునరుత్థానమును పునర్జన్మమును నమ్మిరి ... అ. కా. 23: 8—9.

(7) అందరికి తమ భక్తి జూపునట్లు........

(1) వీధులమూలలలో బహిరంగముగా ప్రార్థించిరి........ మత్తయి. 6: 5.

(2) ధర్మములు చేయునప్పుడు బూరలూదించిరి ........ ,, 6: 2.

(3) ఇతరమైన రక్షరేకులు, పెద్ది జాలరులు, కుచ్చులు ధరించిరి ........ ,, 23: 5.

(8) రక్షరేకులు ........

(1) రక్షరేకులు ధరించడము క్రీ॥ ము॥ 250 సంవత్సరముల క్రిందట ఆరంభమయ్యెను........

(2) ప్రతిదానిలో తోలుపత్రముగల రెండు తోలు దట్టీలుండును ........

(3) ఒక్కొక్క తోలుపత్రముమీద నాలుగేసి వివిధమైన సత్యగ్రంథవాక్యములుండును ........

(4) కనుబొమ్మలమధ్యను చేతులమీదను కట్టబడును ........ ద్వితీ. 6: 6—8.

(9) క్రీస్తు ఆజ్ఞాప్రమాణముయొక్క నిజార్థమును బోధించి పరిసయ్యులు దానిని వేషధారణతో గైకొనిరని చెప్పినందున వారిచే ద్వేషింపబడెను........ మత్తయి. 23: 13—36. మార్కు. 7: 8—9.

(10) సబ్బాతు ఆజ్ఞను ఆదికొర్బాను అనువానిని బోధనప్రమాణముయొక్క నిజార్థము చొప్పున చేయకపోయిరి. ,, 2: 24. ,, 7: 10—12.

## 10. శాస్త్రులు. ........ ఎజ్రా. 7: 6.

(1) ఎజ్రా నెహెమ్యాలు బోధనప్రమాణమును ఘనపఱచుమని జనులకు చెప్పుట ........ ఎజ్రా. 7: 10. నెహెమ్యా. 8: 9—14.

(2) ఆ కాలమందు ఒక తరగతి శాస్త్రులుగాను అర్థము చెప్పువారుగాను నుండిరి ........

(3) లేవీయులనుండి, యాజకులనుండి వేరుచేయబడిన లౌకికులు ........

(4) అంతియొకసు హత్యలో చాలా బాధనొందిరి ........

(5) క్రమక్రమముగా నొక తెగగా నేర్పడి సన్హెద్రిము సభికులుగా నుండిరి ........ అ. కా. 23: 9.

(6) జీవత్కాలములో ప్రతివిషయమును గూర్చి ఒక పద్ధతియుండునట్లు మోషేచట్టమును వృద్ధిపఱచిరి ...

(7) కొంతమంది విద్యార్థులనుంచుకొని వారికి బోధనప్రమాణపు ముఖ్యపద్ధతులను నేర్పిరి ........ అ. కా. 22: 3.

(8) బోధనప్రమాణము తెలిసినందున గొప్ప న్యాయాధిపతులైరి. ........ ,, 23: 9.

(9) న్యాయము దీర్చినందుకు జీతము పొందనందున భాగ్యవంతులు కానియెడల వర్తకముచేసి జీవించిరి ...

## 11. హేరోదీయులు. ........ మార్కు. 3: 6. మత్తయి. 22: 16.

(1) దేశాభిమానము లేక హేరోదులయొక్క దయను నమ్మియుండిరి ........

(2) హేరోదుల అధికారముక్రింద యూదుల స్వతంత్రతను తిరిగి స్థాపింపగోరిరి. ........

(3) న్యాయముగానైనను అన్యాయముగానైనను ధనమును ఘనమును సంపాదించుటకు యత్నించిరి. ......

(4) పరిసయ్యులను ద్వేషించినను తమకుకూడ శత్రువైన క్రీస్తునకు విరోధముగా వారితో నేకీభవించిరి. ... మత్తయి. 22: 15—22.

## 12. పెద్దలు.

(1) జనులలోనుండి యేర్పరచబడిన సన్హెడ్రిను సభికులైయుండుట ........................

(2) పురాతనపు ఒక కక్షిగానుండి ఎడతెగక మోషే యెహోషువా న్యాయాధిపతులు రాజుల కాలముల లోను చెరలోను చెరతరువాతను ఉండియుండుట. .......................... { నిర్గమ. 14: 1. 1 సమూ. 4: 3. 2 సమూ. 17: 15. ఇర్మియా. 29: 1—3. ఎజ్రా. 5: 5.

## 13. నాజీరుల వ్రతము.

(1) మరణాంతమువరకు చేయబడు నాజీరు వ్రతము.

(1) సమూయేలువలె స్నానికుడైన యోహానువలె జీవితకాలమంత దేవుని సేవకై ప్రత్యేకింపబడుట ...... { 1 సమూ. 1: 11. ,, 1: 28. లూకా. 1: 15, 76.

(2) వెంట్రుకలు కత్తిరింపకుండుట .............................................. సంఖ్య. 6: 5.

(3) పీనుగను ముట్టకుండుట .............................................. ,, 6: 6—8.

(4) మద్యమును ద్రాక్షారసమును త్రాగకుండుట .............................................. ,, 6: 1—4.

(2) కొద్దికాలమువరకు చేయబడు నాజీరు వ్రతము.

(1) సాధారణముగా 30 దినములవరకు చేయబడును ..............................

(2) పూర్ణముగా వ్రతముచేయ వీలులేనివారు నాజీరులకొఱకు ఖర్చులు పెట్టుకొందురు ............ అ. కా. 21: 24.

(3) ఖర్చులు పెట్టుకొనుటచే తాము స్వంతముగా జేయుటచే గలుగు ఫలము వచ్చునని తలంతురు ...... ,, 21: 24.

(4) పౌలు ఈ వ్రతమునుబట్టి కెంక్రేయలో తల క్షౌరము చేయించుకొనెను.................... ,, 18: 18..

(5) పౌలు ఈ వ్రతము చేసినందున ద్రాక్షారసము త్రాగక పీనుగనంటుకొనక అపవిత్రమైనవి విసర్జించియుండెను.

(6) చివరి ఏడు దినములు గుడిలో నాజీరులగదిలో అపవిత్రత పోగొట్టుకొనుటకు గడుపుదురు ......... ,, 21: 7.

## 14. సమరయ్యులు. ........................................................ { లూకా. 10: 25—37 యోహా. 8: 48.

(1) అష్షూరురాజగు షల్మనేసెరు ఇశ్రాయేలు పది గోత్రికులను చెఱబట్టుట .................... 2 రాజు. 17: 5—28.

(2) యూఫ్రెటీసను గొప్ప నదిదగ్గిరనున్న దేశస్థులు యూదులకు బదులుగా పాలస్తీనాలో నుండునట్లు చేయుట ,, 17: 24.

(3) క్రొత్తగా వచ్చినవారు విగ్రహారాధకులైనందున దేవుడు వారిని సింహములచే చంపించుట ......... ,, 17: 26.

(4) దేవునిని శాంతిపరచుమార్గమును నేర్పుటకు ఎసర్హద్దోను చెఱపట్టబడిన యూదుల యాజకుని పంపుట ... ,, 17: 28.

(5) జెరుబ్బాబెలుగుడిని తిరిగి కట్టునప్పుడు సమరయ్యులు సహాయముగావచ్చుటకు సెలవు అడుగుట...... ఎజ్రా. 4: 1—3.

(6) జెరుబ్బాబెలు సమ్మతింపనందున సమరయ్యులు విరోధించి గెరిజీముకొండపై గుడి కట్టుకొనుట ...... యోహా. 4: 20.

(7) సమరయ్యులు మోషేయొక్క ఐదు గ్రంథములను వేదసంస్కారమును గైకొనుట ............

(8) యూదులు సమరయ్యులను అందఱికంటె నెక్కువ నీచముగా జూచుట .................. { లూకా. 9: 54. యోహా. 8: 48.

(9) సమరయ్యులు యెరూషలేమునకుబోవు యాత్రికులపై తమ పగదీర్చుకొనుట... ............... లూకా. 9: 53.

## 15. కొండ (మైదానము) మీది ప్రసంగము.

(1) స్థలము.

(1) క్రీస్తు రాత్రియంతయు కొండమీద ప్రార్థించుట. (కపెర్నహూముదగ్గిర.) ............... లూకా. 6: 12.

(2) ఉదయమున క్రీస్తు శిష్యుల నేర్పఱచుకొనుట .............................. ,, 6: 13—16.

(3) క్రీస్తు దిగివచ్చినపుడు మైదానములో జనసమూహమునకు బోధించుట ... ............... ,, 6: 17—20.

(2) ప్రసంగాంశము:—ఆకాశరాజ్యము.

| (3) ఆకాశరాజ్యనివాసులు. | ఆకాశరాజ్యనివాసుల ఆధిక్యతలు. | | |
|---|---|---|---|
| (1) దీనమనస్సుగలవారు | (1) ఆకాశరాజ్యము పొందుట | మత్తయి. | 5: 3. |
| (2) దుఃఖపడువారు | (2) ఓదార్చబడుట | ,, | 5: 4. |
| (3) సాత్వికులు | (3) భూమిని బాధ్యులైపొందుట | ,, | 5: 5. |
| (4) నీతినిమిత్తము ఆకలిదప్పులుగలవారు | (4) తృప్తిపఱుపబడుట | ,, | 5: 6. |
| (5) కనికరముగలవారు | (5) కనికరింపబడుట | ,, | 5: 7. |
| (6) శుద్ధహృదయులు | (6) దేవుని జూచుట | ,, | 5: 8. |
| (7) సమాధానపఱుచువారు | (7) దేవుని పిల్లలనబడుట | ,, | 5: 9. |
| (8) నీతినిమిత్తము శ్రమనొందువారు | (8) ఆకాశరాజ్యము పొందుట | ,, | 5: 10—12. |

(4) ఆకాశరాజ్య నివాసుల విధులు.

(1) భూమికి సారమునిచ్చుట ........ మత్తయి. 5: 13.
(2) లోకమునకు వెలుగునిచ్చుట ........ ,, 5: 14—16.

(5) ఆకాశరాజ్య పద్ధతి.

(1) తలంపునందును క్రియయందును బోధనప్రమాణముయొక్క ఉద్దేశమును నెరవేర్చుట ........ మత్తయి. 5: 17—37.
(1) నరహత్యజేయకూడదు —— కోపముకూడ తగదు ........ ,, 5: 21—26.
(2) వ్యభిచరింపగూడదు —— మోహముకూడ తగదు ........ ,, 5: 27—32.
(3) ఒట్టుబెట్టుకొనగూడదు —— నమ్మకముగా నుండవలెను ........ ,, 5: 33—37.

(6) ఆకాశరాజ్యముయొక్క శ్రేష్ఠమైన మార్గములు.

(1) పగతీర్చుకొనుటకంటె సహించుట మంచిది ........ మత్తయి. 5: 38—42.
(2) ద్వేషముకంటె ప్రేమ మంచిది ........ ,, 5: 43—48.
(3) బహిరంగధర్మముకంటె రహస్యధర్మము మంచిది ........ ,, 6: 1—4.
(4) బహిరంగప్రార్థనకంటె రహస్యప్రార్థన, ప్రభువుప్రార్థన మంచివి ........ ,, 6: 5—15.
(5) బహిరంగమైన ఉపవాసముకంటె రహస్యమైన ఉపవాసము మంచిది ........ ,, 6: 16—18.
(6) లోకధనముకంటె ఆకాశధనము మంచిది ........ ,, 6: 19—21.
(7) లోకసంగతులు వెతుకుటకంటె పరలోకసంగతులు వెతుకుట మంచిది ........ ,, 6: 22—34.
(8) ఇతరుల కంటిలోని నలుసుకంటె స్వంతకంటిలోని దూలమునుగూర్చి తీర్పుచేయుట మంచిది ........ ,, 7: 1, 3—5.

(7) సహాయమును హెచ్చరికను కలిగించు ప్రభువుయొక్క మాటలు.

(1) ప్రార్థనద్వార అడుగుచు వెతుకుచు తండ్రియొక్క తలుపును తట్టుట ........ మత్తయి. 7: 7—11.
(2) ఇతరులవలన పొందగోరుదానిని వారికి జేయుట ........ ,, 7: 12.
(3) జీవమునకు నడిపించు ఇరుకుమార్గమున ప్రవేశించుట ........ ,, 7: 13—14.
(4) అబద్ధమార్గదర్శకులను అబద్ధప్రసక్తలను గురించి జాగ్రతపడుట ........ ,, 7: 15—23.

(8) ముగింపుమాట.

(1) ప్రభువుయొక్క మాటలమీద గట్టువాడు, రాతిమీద గట్టుచున్నాడు ........ మత్తయి. 7: 24—25.
(2) ప్రభువుయొక్క మాటలమీద గట్టనివాడు మునిగిపోవు ఇసుకమీద గట్టుచున్నాడు ........ ,, 7: 26—27.

## 16. పండ్రెండుగురు అపొస్తలులు. డెబ్బదిమంది శిష్యులు ...... { మత్తయి. 10: 5—42. / లూకా. 10: 1—24.

(1) పండ్రెండుమంది అపొస్తలులు.

(1) ఆకాశరాజ్యమునుగూర్చి బోధించుటకు పంపబడిరి ............ మత్తయి 10: 7.

(2) రోగులను కుష్ఠురోగులను దయ్యముపట్టినవారిని స్వస్థపరచుటకు అధికారము పొందిరి ............ ,, 10: 8.

(3) చచ్చినవారిని బ్రతికించుటకు అధికారము పొందిరి (పేతురు దొర్కాను. పౌలు ఐతుఖును) ............ { ,, 10: 8. / అ. కా. 9: 40. / ,, 20: 9.

(4) రాష్ట్రీకులను సమరయ్యులను విడిచి నశించిన గొఱ్ఱెలగు ఇశ్రాయేలీయులయొద్దకు పోవనాజ్ఞపొందిరి ... మత్తయి. 10: 5—6.

(2) డెబ్బదిమంది శిష్యులు.

(1) ప్రభువు వెళ్లిపోవు ఊరికి ముందుగా పంపబడిరి. ............ లూకా. 10: 1. 9.

(2) అపొస్తలులవలె సంచి, జాలె. చొక్కా, చెప్పులు, కఱ్ఱలులేక ప్రయాణముచేయ నాజ్ఞపొందిరి. ...... { ,, 10: 4. / మత్తయి. 10: 9—10.

(3) తమను చేర్చుకొననివారిగతి సొదొమ గొమొఱ్ఱాల గతికంటె భయంకరమైనదని తెలిసికొనిరి. ...... { ,, 10: 14—15. / లూకా. 10: 10—11.

(3) ప్రభువునొద్దకు తిరిగి వచ్చుట.

(1) పండ్రెండుమంది అపొస్తలులు తిరిగి వచ్చి యావత్తు చెప్పి ప్రభువుతో అరణ్యమునకు పోవుట ...... లూకా. 9: 10.

(2) డెబ్బదిమంది శిష్యులు తిరిగి వచ్చి ప్రభువునామమున దయ్యములు లోబడినవని సంతోషముతో చెప్పుట. ,, 10: 17—20.

## 17. ఐదువేలమందికి, నాలుగువేలమందికి ఆహారముపెట్టుట.

| | ఐదువేలమంది. (లూకా. 9: 10—17.) | నాలుగువేలమంది. (మత్తయి. 15: 32—39.) | |
|---|---|---|---|
| 1. స్థలము. | యూలియ, బేత్సయిద. | యూదియ బేత్సయిద దగ్గిరనున్న అడవి. | |
| 2. సంఖ్యలు. | స్త్రీలు పిల్లలుగాక ఐదువేలమంది పురుషులు. | స్త్రీలు పిల్లలుగాక 4 వేలమంది పురుషులు. | |
| 3. ఆహారము. | ఐదు రొట్టెలు రెండు చేపలు. | ఏడు రొట్టెలు కొన్ని చిన్నచేపలు. | |
| 4. శేషము. | పండ్రెండు గంపలనిండ. | ఏడు గంపలనిండ. | |
| 5. గంపలు. | బద్దలతో అల్లబడిన చిన్నగంపలు. | పెద్దత్రాళ్లతో అల్లబడిన పెద్ద గంపలు. | అ. కా. 9: 25. |
| 6. జనులు. | పస్కాపండుగకువచ్చిన యాత్రికులు. యోహా. 6: 4. | గలిలయ్యకు తూర్పుననుండే రాష్ట్రీకులు. | |

## 18. కుష్ఠును. (జీవన్మృతము) ............ లూకా. 5: 12.

(1) కుష్ఠువు తరుచుగా శిక్షార్థమైనది. ఉదా:—మిర్యాము, గేహాజి, రాజైన ఉజ్జీయా ............ { సంఖ్య. 12: 1—16. / 2 రాజు. 5: 25—27. / 2 దిన. 26: 16—21.

(2) కుష్ఠువు శరీరసంబంధమైన రోగము. — పాపము ఆత్మసంబంధమైన రోగము.

| కుష్ఠువు శరీరసంబంధమైన రోగము. | పాపము ఆత్మసంబంధమైన రోగము. | |
|---|---|---|
| (1) కుష్ఠువు జీవన్మృతమైనది ......... | (1) పాపముయొక్క జీతము మరణము............ | రోమా. 6: 23. |
| (2) కుష్ఠువు అపవిత్రమైనది ......... | (2) ఎవడును పవిత్రతలేక దేవుని చూడలేడు ...... | హెబ్రీ. 12: 14. |
| (3) కుష్ఠురోగులు సంఘమునుండి దూరపఱుపబడుదురు............ | (3) అపవిత్రపఱచునదేదియు క్రొత్త యెరూషలేములో ప్రవేశింపదు ............ | ప్రకటన. 21: 27. |
| (4) కుష్ఠువు కుదర్చబడనిది ......... | (4) వేరొకనిచేత ఏమాత్రము రక్షణలేదు ......... | అ. కా. 4: 12. |
| (5) కుష్ఠురోగినిగూర్చి యాజకుడు తీర్పుచేయవలెను............ | (5) పాపినిగూర్చి ప్రధానయాజకుడగు క్రీస్తు తీర్పుచేయవలెను ............ | హెబ్రీ. 8: 1. |

(3) బైబిలులో వ్రాయబడిన కుష్ఠురోగులు:— ........ సంఖ్య. 12: 1—16.

మిర్యాము, నయమాను, గేహజీ, రాజైన ఉజ్జియా, సమరియలోని నలుగురు కుష్ఠురోగులు, కుష్ఠురోగియైన సీమోను, క్రీస్తుచే స్వస్థపరచబడిన మరికొందఱు. (క్రీస్తుచరిత్ర చూడుము.) ...... 2 రాజు. 5: 1, 27. ; 2 దిన. 26: 16—27 ; 2 రాజు. 7: 3. ; మార్కు. 14: 3.

(4) మోషే ఆజ్ఞప్రకారము కుష్ఠురోగి చెల్లింపవలసినది. (8 దినముల ఆచారము.) ........ లేవి. 14: 1—32.

- (1) జీవముగల పవిత్రమైన రెండు పక్షులు ........ ,, 14: 4.
- (2) దేవదారుకఱ్ఱ, రక్తవర్ణముగల నూలు, హిస్సోపు ........ ,, 14: 4.
- (3) రెండు మొగగొఱ్ఱెపిల్లలు, నిర్దోషమైన ఏడాది ఆడుగొఱ్ఱెపిల్ల ........ ,, 14: 10.
  (బీదరికమునుబట్టి ఒక గొఱ్ఱెపిల్ల, రెండు పావురములు.) ........ ,, 14: 21—22.
- (4) $\frac{3}{10}$ వంతు ఏఫా (3 ఓమెరుల) పిండి ........ ,, 14: 10.
- (5) ఒక లోగు (అర్ధసేరు) నూనె ........ ,, 14: 10.

## 19. రూపాంతరము.

- (1) గలిలయ్యసముద్రమునకు ఈశాన్యదిక్కుననుండు హెర్మోనుకొండమీద ........
- (2) ప్రార్థించుటకు క్రీస్తు ముగ్గురు శిష్యులతో వెళ్లుట ........ లూకా. 9: 28.
- (3) ప్రార్థించుచుండగా క్రీస్తుయొక్క రూపము మార్చబడి ప్రకాశించుట ........ ,, 9: 29 ; నిర్గ. 34: 38.
- (4) మోషే ఏలీయాలు ఆయనకు కనబడుట ........ లూకా. 9: 30. ; ,, 24: 33.
- (5) క్రీస్తు శిలువమీద అర్పించుకొనబోవు బలినిగూర్చి వారు మాటలాడుట ........ ,, 9: 31.
- (6) ముగ్గురు శిష్యులు నిద్రించినందున ప్రకాశతను బోగొట్టుకొనుట ........ ,, 9: 32. ; మత్తయి. 26: 40.
- (7) మాటలాడుచుండగా కాంతిగల మేఘము వారిని కమ్ముట ........ ,, 17: 5.
- (8) మేఘము దేవుని ప్రత్యక్షతను కనపఱచు మహా దివ్యమైన మహిమ ........ 2 దిన. 5: 3—14. ; ,, 7: 1—3. ; 2 పేతురు. 1: 17.
- (9) దేవుని శబ్దము షెకైనా అనే మహా దివ్యమైన మహిమనుండి వచ్చుట ........ ,, 1: 17.

## 20. ప్రభుభోజనసంస్కారము.

(1) యూదులపస్కా జ్ఞాపకముచేయు సంగతులు.

- (1) రక్తమును చిలకరించుటవలన మరణమును తప్పించుకొనుట ........ నిర్గమ. 12: 13.
- (2) ఐగుప్తుయొక్క దాసత్వమునుండి విడిపింపబడుట ........ ,, 12: 40—41, 51.
- (3) దేవుడు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసియుండుట ........ ,, 12: 24—27.

(2) ప్రభుభోజనసంస్కారము.

- (1) నన్ను జ్ఞాపకముచేయుటకు దీని చేయుడని ప్రభువు చెప్పుట........ 1 కొరిం. 11: 25.
- (2) ప్రభువుయొక్క రక్తమువలన మనము మరణమునుండి తప్పించుకొనుట ........ మత్తయి. 26: 27—28. ; హెబ్రీ. 9: 20—22.
- (3) క్రీస్తుయొక్క రక్తముద్వార మనము పాపముయొక్క దాసత్వమునుండి విడిపింపబడుట ........ ఎఫెసు. 1: 7. ; కొలొ. 1: 20.
- (4) ఆయనయొక్క రక్తముద్వార మనకు రక్షణ గలుగునని వాగ్దానముచేయుట ........ హెబ్రీ. 13: 12.

(3) ప్రభుభోజనసంస్కారమనగా.

(1) క్రైస్తవుల ఐకమత్యమునకు బహిరంగమైన గుర్తు ...... 1 కొరి. 11: 33—34.
(2) ఆత్మీయమైన సహవాసమునకు బహిరంగమైన సాక్ష్యము .... „ 11: 28.
(3) క్రీస్తుయొక్క చివర ఆజ్ఞనొప్పిన కృతజ్ఞతతో ఆచరింపబడుటచే ఆత్మీయమైన ముఖ్యమైన దీవెనకు మూలము. { „ 11: 25. / „ 11: 31—32. }

## 21. క్రీస్తుయొక్క ఆదరణకరమైన మాటలు. (యోహాను. 14—16 అధ్యా.)

(1) మనకొఱకు పరలోకమును సిద్ధముచేయుటకు క్రీస్తు తండ్రియొద్దకు పోవుట .... యోహా. 14: 1—4.
(2) క్రీస్తు తండ్రియొక్క ముఖమును కనుపఱచువాడు .... „ 14: 5—11.
(3) ఆదరించి బోధించి జ్ఞాపకముచేయుటకు పరిశుద్ధాత్మను బంపెదనని క్రీస్తు వాగ్దత్తముజేయుట .... „ 14: 12—31.
(4) క్రీస్తు తనయందు శిష్యులను ఐక్యపఱచుకొనుట. (జీవముగల ద్రాక్షావల్లి దాని తీగెలు) .... „ 15: 1—8.
(5) సేవకులుగాక స్నేహితులైనందున తనవలె శిష్యులుకూడ ప్రేమగలిగి యుండవలెనని చెప్పుట .... „ 15: 9—14.
(6) శిష్యులు శ్రమలు పొందవలెనని కోరినను వారికి ఆదరణకర్తను మార్గదర్శకుని పంపెదనని వాగ్దత్తమిచ్చుట .... „ 16: 1—16.
(7) శిష్యుల సంతోషము పరిపూర్ణమగుటకు త్వరగా తిరిగి వచ్చెదనని క్రీస్తు వాగ్దానమిచ్చుట .... „ 16: 17—24.

## 22. ప్రార్థన.

(1) క్రీస్తుచేసిన ప్రార్థనలు.

(1) బాప్తిస్మముపొంది ప్రార్థించుచుండగా ఆకాశము తెరవబడుట .... లూకా. 3: 21.
(2) పండ్రెండుగురు శిష్యులను పిలుచుటకు ముందుగా రాత్రియంత ప్రార్థించుట .... „ 6: 12.
(3) రూపాంతరముపొందిన కొండమీద ప్రార్థించుట .... „ 9: 28—29.
(4) కుష్ఠురోగిని స్వస్థపరచిన తరువాత అడవికిపోయి ఏకాంతముగ ప్రార్థించుట .... „ 5: 16.
(5) ఐదువేలమందికి ఆహారము పెట్టినపిమ్మట కొండమీద ఒంటరిగా ప్రార్థించుట .... మత్త. 14: 23.
(6) ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులకు నేర్పిన ప్రార్థన .... „ 6: 9—13.
(7) గెత్సమనే తోటలో ప్రార్థించుట .... { యోహా. 12: 27. / లూకా. 22: 41—47. / మత్తయి. 26: 39. }
(8) తన్ను చంపుచున్నవారికొఱకై శిలువమీద నున్నప్పుడు ప్రార్థించుట .... లూకా. 23: 34.
(9) శిలువమీదనుండగా తన ఆత్మను తండ్రికి అప్పగించినప్పుడు ప్రార్థించుట .... „ 23: 46.

(2) ప్రార్థననుగూర్చి క్రీస్తు మనకు నేర్పిన బోధనలు.

(1) ప్రార్థన క్రీస్తుద్వార తండ్రికి చేయవలెను .... యోహా. 14: 13.
(2) విశ్వాసముతో చేయవలెను .... { మత్తయి. 21: 22. / మార్కు. 11: 24. }
(3) క్షమించునట్టి మనస్సుతో చేయవలెను .... „ 11: 25.
(4) విసుకక వేడుకొను స్నేహితునివలె చేయవలెను .... లూకా. 11: 5—13.
(5) విసుకక వేడుకొను విధవవలె చేయవలెను .... „ 18: 1—5.
(6) రహస్యముగా చేయవలెను .... { మత్తయి. 6: 6. / „ 14: 23. / మార్కు. 1: 35. }
(7) కొన్ని సందర్భములయందు ఉపవాసముతో చేయవలెను .... మత్తయి. 17: 21.
(8) మెలకువతో చేయవలెను .... { „ 26: 41. / మార్కు. 14: 38. }

(9) సుంకరివలె వినయముతో చేయవలెను ........ లూకా. 18: 13.

(10) పరిసయ్యులవలె వీధుల మూలలలో చేయకూడదు ........ { మత్తయి. 6: 5. / మార్కు. 7: 6.

(11) పరిసయ్యులు చేయునట్లు దీర్ఘముగా పెదవులతో మాత్రము చేయకూడదు ........ మత్తయి. 6: 5—7.

(12) ప్రార్థన సరిగాచేయుటకు మనము క్రీస్తునందు నిలిచియుండవలెను ........ యోహా. 15: 7

(13) ఇచ్చుటకు దేవుడు సదా సిద్ధుడైయున్నాడు గనుక మనమాయన నడుగుటయందు మందులమై యుండరాదు. మత్తయి. 6: 8.

(3) క్రీస్తుయొక్క ఆదరణకరమైన చివరి ప్రార్థన.

(1) తనపని ముగింపబడినందున మహిమపరచుమని తండ్రిని వేడుట ........ యోహా. 17: 1—5.

(2) లోకమందు విడిచిపెట్టబడిన శిష్యులను కాపాడి పవిత్రపరచుమని తండ్రిని వేడుట ........ ,, 1: 6—19.

(3) శిష్యులందరు మహిమగల మోక్షములో తనతోను తండ్రితోను యేకమైయుండునట్లు వేడుకొనుట... ,, 17: 20—23

## 23. క్రీస్తు పునరుత్థానమునుగురించిన సత్యదృష్టాంతములు.

(1) క్రీస్తుయొక్క పది ప్రత్యక్షతలు. (క్రీస్తుచరిత్ర చూడుము.) ........

(2) దర్శనమిచ్చునపుడు చేసినపనులు ........

(1) తినుట. (2) గాయములు కనపరచుట. (3) ఇమ్మాయికి నడిచిపోవుట. (4) మరియా యని పాత స్వరముతో పిలుచుట ........ { లూకా. 24: 15, 30. 43. / యోహా. 20: 16, 27.

(3) తిరిగిలేచిన క్రీస్తును బోధింపకుండలేకపోవుటచేత శిష్యులు కొట్టబడి చెఱనుంచబడుట ........ అ. కా. 4: 20.

(4) శిష్యులు తమ విశ్వాసమునుబట్టి ఊరకుండుటకంటె చావు మేలని తమ ప్రాణములు సమర్పించుట { ,, 7: 54—60. / ,, 12: 2. / ,, 21: 13.

(5) శిష్యులనమ్మకము సంపూర్ణమైనది కానియెడల, వారు శ్రమపడి మరణముపొందక యుందురు ......

## 24. యోవేలుయొక్క ప్రవచనము.

(1) యోవేలు ప్రవచనము ........ యోవేలు. 2: 28—32.

(1) పరిశుద్ధాత్మయొక్క కుమ్మరింపు ........ ,, 2: 28—29.

(2) అద్భుతములు, రక్తము, అగ్ని, పొగ ........ { ,, 2: 30. / అ. కా. 2: 19.

(3) ప్రభువుపేరు పిలుచువారు రక్షింపబడుట ........ యోవేలు. 2: 32.

(2) యోవేలుప్రవచన నెరవేర్పు.

(1) క్రీస్తు మరణసమయమున ........ మత్తయి. 26: 50—54.

(2) పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ కుమ్మరింపబడుట ........ అ. కా. 2: 1—4.

(3) యెరూషలేము తగలబెట్టబడి పాడుజేయబడుట క్రీ॥ తే॥ 70 సం॥ ........

(4) క్రైస్తవులు పెల్లాకు బోయి తప్పించుకొనుట. క్రీ॥ తే॥ 70 సం॥ ........

## 25. పరిశుద్ధాత్మ ముమ్మారు కుమ్మరింపబడుట.

(1) పునరుత్థాన ప్రథమాదివారము క్రీస్తు తన శిష్యులపై పరిశుద్ధాత్మను ఊదుట ........ యోహాను 20: 22.

(2) పెంతెకోస్తుదినమున మేడగదిలో పరిశుద్ధాత్మ కుమ్మరింపబడుట........ అ. కా. 2: 1—4.

(3) పేతురు యోహానులు చెరనుండి విడిపింపబడినతరువాత పరిశుద్ధాత్మ కుమ్మరింపబడుట ........ ,, 4: 31.

## 26. అన్యభాషల దానము.

(1) పెంతికొస్తుదినమున వేరె దేశస్థులతో అద్భుతముగా అన్యభాషలను మాటలాడుట చేయబడెను ...... అ. కా. 2: 4—11.

(2) సమరియ కైసరియ్య ఎఫెసు మొదలగు స్థలములందును ఇయ్యబడెను ........................ ,, 8: 17. ,, 10: 41—46 ,, 19: 6.

(3) తరువాత కాలమందు ఇతరులు గ్రహింపలేని పరమానంద స్తోత్రశబ్దమునకు కారణమాయెను ...... 1 కొరిం. 14: 2, 22.

(4) బోధకుల ప్రయాణములందు భాషలవరము వేరె దేశములలో వాడబడలేదు .................. ,, 14: 11—14.
(పౌలు లుస్త్రలో లుకవొనియ భాషను గ్రహింపలేదు) ............................. అ. కా. 14: 11—14.

(5) స్పష్టముగా దేవుని వాక్యమును రూఢిపరుచుటకు ఇయ్యబడెను ........................ ,, 4: 13. 1 కొరిం. 14: 2.

(6) ఆనసంఘము చరిత్రయు అనుభవదృష్టాంతములులేక బాల్యదశలో నున్నప్పుడు ఇయ్యబడెను ........ అ. కా. 2: 4.

## 27. అన్ని వస్తువులు సమిష్టిగానుంచుకొనుట.

(1) ప్రభుదినము సమీపముగా నున్నదని నమ్మి అందఱు తమ ఆస్తులను అమ్మి సమిష్టిగా నుంచుకొనిరి ... అ. కా. 2: 41—47.

(2) ఒలీవకొండమీద దూత వాగ్దానమునుబట్టి ఎక్కువ నిరీక్షించిరి ........................ ,, 1: 11.

(3) యోవేలుయొక్క ప్రవచనము కొంత నెరవేరుటచే తీర్పుదినము నిజముగా సమీపమైయున్నదని నమ్మిరి... ,, 2: 20.

(4) భయముతో నిండినందున తమ ఆస్తులనమ్మి సమిష్టిగా జీవించుచు లోకాంత్యముకొఱకు ప్రార్థనయందు గడిపిరి. ,, 2: 41—47.

(5) సమిష్టిగా జీవించుట యెక్కువకాలముండినయెడల శోధనకు మూలమగును .................. ,, 6: 1—4.
  (1) అననీయవంటివారు మోసముచేసి లాభము పొందునట్లు శోధింపబడిరి .................. ,, 5: 1—11.
  (2) ప్రజలు తమ పనులను అలక్ష్యపెట్టి రాబోవుకాలమునకు అగత్యమైన భూములు అమ్మిరి.......... ,, 4: 34—37.
  (3) ప్రజలు ఎక్కువైనందుచేత పంచుటనుగూర్చి సణుగుపుట్టెను ........................ ,, 6: 1.

(6) క్రీస్తుయొక్క రెండవరాక త్వరగవచ్చునను తలంపుతో మోసపోవద్దని పౌలు థెస్సలొనికయ్యులను హెచ్చరింపవలసివచ్చెను .......................................... 2 థెస్స. 2: 1—3.

(7) స్తెఫను మరణము తరువాత సభికులు చెదిరిపోయినందున సమిష్టిగా జీవించుట నిలిచియుండును ..... అ. కా. 8: 1. ,, 11: 19.

## 28. క్రీస్తుయొక్క ముఖ్యమైన పేళ్లు. (203 పేళ్లనుండి ఏర్పఱుపబడినవి.)

(1) ఇమ్మానుయేలు (దేవుడు మనకు తోడు)................................ మత్తయి. 1: 23.

(2) యేసు (పాపములనుండి రక్షించువాడు) ............................ ,, 1: 25.

(3) క్రీస్తు (మెస్సీయా=అభిషేకింపబడినవాడు)............................ ,, 16: 16

(4) ప్రభువు........................................................ ,, 17: 14.

(5) దేవుని కుమారుడు ................................................ ,, 8: 29.

(6) మనుష్య కుమారుడు .............................................. ,, 9: 6.

(7) దావీదు కుమారుడు .............................................. ,, 21: 9.

(8) నజోరయ్యుడు .................................................. ,, 2: 23.

(9) గొఱ్ఱెల మంచికాపరి, గొప్పకాపరి, కాపరుల ప్రధాని.......................... యోహా. 10: 14. హెబ్రీ. 13: 20. 1 పేతు. 5: 4.

(10) రక్షకుడు...................................................... మత్తయి. 1: 21.

## 29. ప్రభువుయొక్క సహోదరులు.

(1) యాకోబు యోసేపు లేక యోసే సీమోను యూదా అనువారు క్రీస్తుయొక్క సహోదరులు ...... మత్తయి. 13: 55. / మార్కు. 6: 3.

(2) బహుశ క్లెయొపు మరియల కుమారులు గానున్నను. (ఈ మరియ కన్యమరియయొక్క సహోదరి.) ...... అ. కా. 1: 14.

(3) కపెర్నహూములో క్రీస్తు మతితప్పియున్నాడని తలంచి తీసికొనిపోవుటకు వచ్చుట ............ మార్కు. 3: 21.

(4) తిరిగిలేచిన ప్రభువును జూచి యాకోబు నమ్ముట ............ 1 కొరిం. 15: 7.

(5) సహోదరులందరు వివాహమైనవారుగానుండుట ............ 1 కొరిం. 9: 5.

(6) మోషేధర్మశాస్త్రమందు మంచి జ్ఞానముగలవాడగుటచే యాకోబు నమ్మకస్థుడు అనబడుట ......... అ. కా. 21: 17—25.

(7) యాకోబు ఛేదనసంస్కారమునుగూర్చిన ఆలోచనసభకు అధ్యక్షుడుగానుండుట ............ ,, 15: 13.

(8) యాకోబు యెరూషలేముసంఘమునకు అధ్యక్షుడై సంఘమునకు స్తంభముగా ఎంచబడుట ......... గలతియ. 1: 19. / ,, 2: 7—9.

(9) యాకోబు క్రీ. శ. 69 సంవత్సరమందు క్రీస్తును విడువనందున గుడిశిఖరమునుండి పడద్రోయబడి చనిపోవుట.

## 30. ప్రధానదూతలగు గాబ్రియేలు, మిఖాయేలు.

(1) గాబ్రియేలు. (దేవుని దయను తెలుపునట్టిదూత.)

(1) దానియేలునకు నదతీరమున కనబడుట ............ దానియేలు. 8: 16.

(2) గుడిలో జకరియాకు కనబడుట ............ లూకా. 1: 9.

(3) నజరేతులో కన్యయైన మరియకు కనబడుట ............ ,, 1: 26.

(2) మిఖాయేలు. (దేవుని కోపమును తెలుపునట్టిదూత.)

(1) ఇశ్రాయేలుజనులయొక్క ముఖ్యదూత ............ దానియేలు. 10: 13—21.

(2) మోషే దేహమునుగూర్చి సైతానుతో పోరాడుట ............ యూదా. 1: 9.

(3) తన దూతలతో కలిసి ద్రాగోనుతో పోరాడుట ............ ప్రకటన. 12: 7.

## 31. స్నానికుడైన యోహాను, ఏలీయా.

(1) నివాసము—ఏలీయా గిలాదు అరణ్యము; యోహాను యొర్దాను అరణ్యము ............ 1 రాజు. 17: 1. / లూకా. 1: 80.

(2) వస్త్రములు—ఇద్దరును ఒంటెవెంట్రుకల వస్త్రములు తోలుదట్టి ధరించుట ............ 2 రాజు. 1: 8. / మత్తయి. 3: 4.

(3) ఆహారము—అడవిపండ్లు, మిడుతలు, అడవితేనె ............ మత్తయి. 3: 4.

(4) రాజులను గద్దించుట—ఏలీయా అహాబును అహజ్యాను, యోహాను హేరోదు అంతిపాను గద్దించుట. 1 రాజు. 17: 1. / ,, 18: 18. / ,, 21: 17-24. / 2 రాజు. 1: 16. / మార్కు. 6: 18.

(5) అంత్యము—ఏలీయా యెజెబెలువలన యోహాను హేరోదు అంతిపావలన బాధింపబడుట ......... 1 రాజు. 19: 2. / మార్కు. 6: 19.

(6) స్నానికుడైన యోహాను నిజముగా రెండవ ఏలీయా అనుటకు ఋజువులు ............

(1) యోహానుపుట్టుక తెలియజేసినప్పుడు గాబ్రియేలను దూతయొక్క సాక్ష్యము ............ లూకా. 1: 17.

(2) చెరలోనున్న యోహానునుగూర్చి మాటలాడినప్పుడు క్రీస్తుయొక్క సాక్ష్యము. ............ మత్తయి. 11: 3, 14.

(3) రూపాంతరము పొందినపిమ్మట ఏలీయా ఇదివరకే వచ్చియున్నాడని క్రీస్తు చెప్పుట. ......... ,, 17: 9—13.

# 32. గొప్ప హేరోదుయొక్క వంశవృక్షము.




# 33. లూకా, తెయొఫిల.

## (1) లూకా, సువార్తకు అపొస్తలులకార్యములకు గ్రంథకర్త.

(1) అపొస్తలులకార్యము లూకాసువార్తయొక్క శేషము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . అ. కా. 1: 1—2.

(2) సువార్తనుగూర్చి రెండవగ్రంథములో వ్రాయుచున్నాడు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ,, 1: 1—2.

(3) రెండు గ్రంథములు అతిశ్రేష్ఠుడైన తెయొఫిలకు వ్రాయబడినవి . . . . . . . . . . . . . . . . . . . . . . . . { లూకా. 1: 1. అ. కా. 1: 1.

(4) రెండవ ప్రయాణములో త్రోయనుండి పౌలుతో గలిసి ఫిలిప్పయికి పోవుట . . . . . . . . . . . . . . . . . ,, 16: 11.

(5) మూడవ ప్రయాణములో ఫిలిప్పయిదగ్గర కలిసికొని శ్రమపొందుచున్న పౌలును విడువకుండ అతని హత సాక్షి యగువరకు రోములో నుండుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . { ,, 20: 15—28. ,, 20: 31. కొలొ. 4: 14.

## (2) లూకా పరిశుద్ధుడైన పౌలునకు వైద్యుడైయుండుట.

(1) ప్రియమైన వైద్యుడై పౌలుతో చివరవరకు నుండుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . { ,, 4: 14. 2 తిమొ. 4: 11.

(2) రోగములను శరీరభాగములను తెలుపుటకు వైద్యునికి తెలిసిన మాటలు ప్రయోగించుట.
(లూకా. 4: 38; 22: 44. అ. కా. 3: 7; 12: 23; 13: 11; 14: 3; 28: 8.) . . . . . . . . . . . .

## (3) లూకా దీనస్థితిగలవాడైనను నమ్మకము ధైర్యముగలవాడు.

(1) యోహానువలె తన పేరును వ్రాసికొనక మేమని ఉపయోగించెను. . . . . . . . . . . . . . . . . . . . . . . . { అ. కా. 16: 13, 16. ,, 21: 1—14. ,, 27: 1.

(2) శ్రమకాలమందు రోమే చెరలోనున్న పౌలును ధైర్యముతో ఒంటరిగా దర్శించెను . . . . . . . . . . . . . . . 2 తిమొ. 4: 11.

## (4) లూకా అంతియొకైయ లేక ఫిలిప్పయిలోనుండు రాష్ట్రీయుడైన క్రైస్తవుడు.

(1) పౌలుయొక్క మరణసమయములో నీరోవలని గొప్పహింసకు పూర్వము తన గ్రంథమును ముగించియుండును.

(2) 84 సంవత్సరములు బ్రతికి ఒలీవచెట్టునకు శిలువవేయబడుట . . . . . . . . . . . . . . . . . . . . . . .

## (5) తెయొఫిల (దేవుని ప్రేమించువాడు.)

(1) అతిశ్రేష్ఠుడైన తెయొఫిల బహుశః గొప్ప రోమీయ యుద్యోగస్థుడై లూకావలన క్రైస్తవుడై యుండును. లూకా. 1: 1.

## 34. బర్నబా. (బోధకుమారుడు.)

(1) యోసే లేక యోసేపు అను మారుపేరులుగలవాడు ........ అ. కా. 4: 36.

(2) కుప్ర కాపురస్థుడు, లేవీయుడు, మరియకు అన్న గనుక జానుమార్కునకు మామ ........ { కొలొ. 4: 10. / అ. కా. 12: 12.

(3) యేసు ఉపయోగించిన మేడగది బర్నబాదై యుండవచ్చును. ........ { ,, 1: 13. / మత్తయి. 26: 18.

(4) లేవీయులయొక్క బ్రతుకుదెరువు........

(1) ఇశ్రాయేలు ప్రథమ సంతానమునకు బదులుగా యేర్పరుపబడి గుడి సేవకులుగానుండుట ...... సంఖ్య. 8: 16.

(2) నిబంధనపుపెట్టెను గుడారమును గుడిపాత్రలను మోయువారై యుండుట ........ ద్వితీ. 31: 26.

(3) యెహోవాయే వారి స్వాస్థ్యముగా నుండుట ........ ,, 10: 9

(4) ఇశ్రాయేలీయులలో పదియవభాగము పొందుట........ సంఖ్య. 18: 21.

(5) తన భూమినమ్మి విక్రయధనమును తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టుట ........ అ. కా. 4: 36.

(6) ఇతరులు పౌలును చేర్చుకొన భయపడినప్పుడు బర్నబా చేర్చుకొని అతనినిగూర్చి వారికి ధైర్యపరచుట. ,, 9: 26—27.

(7) అంతియొకైలోనున్న రాష్ట్రికి క్రైస్తవులమధ్య చేయబడు పనిని జూచుటకు బర్నబా పంపబడుట ... ,, 11: 19—22.

(8) తార్సీయుడైన సౌలు ఇతనితోగలిసి అంతియొకైయలో పనిచేయుటకు నిర్ణయింపబడుట......... ,, 11: 25—26.

(9) అంతియొకైయసంఘస్థులు అగబుచేత తెలుపబడిన కరవునుగూర్చి సహాయార్థముగా ఇచ్చిన సొమ్మును
యెరూషలేమునకు తెచ్చుట ........ ,, 11: 29—30.

(10) పౌలు బర్నబాలు అభిషేకింపబడి మొదటి సువార్త ప్రయాణమునకు పంపబడుట ........ ,, 13: 1.

(11) ఛేదనసంస్కారమునుగూర్చి యెరూషలేములో జరిగిన సభకు పౌలుతో వెళ్లుట ........ ,, 15: 1—35.

(12) రెండవప్రయాణముమీద వెళ్లునప్పుడు జానుమార్కునుగూర్చి పౌలుతో వాదముచేసి కుప్రకు వెళ్లుట... ,, 15: 36—39.

(13) ప్రయాణముచేయునప్పుడు పౌలువలెనే స్వంతపనిచేసి జీవనముచేయుట........ 1 కొరిం. 9: 6.

## 35. బర్సబా. (యూస్తు, యోసేపు.)

(1) క్రీస్తుయొక్క బాప్తిస్మమును ఆరోహణమును జూచిన పురాతనపు శిష్యుడు ........ అ. కా. 1: 22.

(2) ఇస్కరియోతు పనికి తగినవానిని యేర్పరుపబడిన ఇద్దరిలో ఒకడు ........ ,, 1: 25.

(3) యెరూషలేము సభవారు ఛేదనసంస్కారమునుగూర్చి వ్రాసిన ఉత్తరమును సీలతో గలిసి తీసికొనిపోయెను. ,, 15: 22—32.

(4) అంతియొకైయలోని రాష్ట్రికసంఘమును తన బోధద్వారా స్థిరపరచి యెరూషలేమునకు తిరిగి వచ్చెను. ,, 15: 33.

## 36 జానుమార్కు.

(1) మరియయొక్క కుమారుడును లేవీయుడైన బర్నబాకు అల్లుడు ........ అ. కా. 12: 12.

(2) యేసును బట్టుకొనిపోవువారు ఇతనిని పట్టుకొన్నప్పుడు దిగంబరుడై పారిపోయెను........ మార్కు. 14: 51—52.

(3) మొదటి ప్రయాణములో పెర్గయొద్ద పౌలుబర్నబాలను విడిచి యెరూషలేమునకు పారిపోయెను ... అ. కా. 13: 13.

(4) పౌలు బర్నబాలు ఇతని విషయము వివాదపడినపుడు బర్నబా వెంట కుప్రకు పోయెను........ ,, 15: 38—39.

(5) బర్నబా చనిపోయినతరువాత రోమేలో పౌలుతో మరల కలిసెను........ కొలొ. 4: 10.

(6) రోమెలో పౌలుయొక్క జతపనివాడై యుండెను ........ ఫిలే. 1: 24.

(7) పౌలు తన సేవనిమిత్తము జానుమార్కును ఎఫెసునుండి వెంటబెట్టుకొని తిమొథెయును రమ్మనుట ... 2 తిమొ. 4: 11.

(8) బబులోనులో (రోమెలో) పేతురుతోకూడనుండుట ........ 1 పేతురు. 5: 13.

(9) పేతురు వద్దనుండి అతని సహాయముచేత మార్కు సువార్త వ్రాయుట ........ ,, 5: 13.

## 37. సీల లేక శిలాస్ను ........................ 2 కొరిం. 1. 19.

(1) ఛేదనసంస్కారమునుగూర్చి యెరూషలేము సభవారు వ్రాసిన ఉత్తరమును అంతియొకైయకు బర్నబాతో తీసికొనిపోవుట ........................ అ. కా. 15: 22—32.

(2) అంతియొకైయలో నున్నప్పుడు రెండవ ప్రయాణములో బర్నబాకు మారుగా పౌలుతో వెళ్లుట ... ,, 15: 40.

(3) ఫిలిప్పియవారు పౌలుసీలలను కొట్టి చెరసాలలోనుంచి రోమీయులని తెలిసి మర్యాదగా విడిచిపెట్టుట ,, 16: 19, 39.

(4) పౌలు అతేనైలో నున్నప్పుడు సీల తిమొథెయులు బెరైయలోనుండుట ............. ..... ,, 17: 14.

(5) తిమొథెయుతో కొరింథులో పౌలును కలిసికొనిన పిమ్మట సీలచరిత్ర తెలియదు ............... ,, 17: 15.

## 38. తిమొథెయు.

(1) తండ్రి హెల్లేనీయుడైనను తల్లి యూదురాలవుటచే యూదులపద్ధతినొప్పున యూదుడుగా ఎంచబడుట అ. కా. 16: 1—3.

(2) బాల్యమునుండి లుస్త్రలో లేఖనములు నేర్చుకొనుట ........................ 2 తిమొ. 3: 15.

(3) పౌలు రెండవసారి లుస్త్రకు వచ్చినప్పుడు ఛేదనసంస్కారమునుబొంది ఆయనవెంట బోవుట ...... అ. కా. 16: 3.

(4) పౌలు కొరింథులోనుండగా తిమొథెయు బెరైయనుండి వచ్చి కలియుట ................ ,, 17: 10, 14; ,, 18: 1, 5.

(5) అతేనైనుండి మొదటి థెస్సలోనీకై యుత్తరమును తీసికొనిపోవుట ................ 1 థెస్స. 3: 1—3.

(6) పౌలును కొరింథులో తిరిగి కలియుట ........................ అ. కా. 18: 5.

(7) పౌలుయొక్క మూడవప్రయాణములో ఎఫెసునుండి మకెదొనియకు ముందుగా బంపబడుట ...... ,, 19: 22.

(8) త్రోయ మిలేతులకు పంపబడినవారిలో ఒకడైయుండుట ........................ ,, 20: 4.

(9) బహుశః లుస్త్రను దర్శించి తుదకు రోములోనున్న పౌలునొద్దకు వెళ్లుట ........ ........ 2 తిమొ. 4: 13.

(10) ఫిలిప్పి కొలొస్సై ఫిలేమోను సంఘములకు ఉత్తరములు వ్రాయునప్పుడు పౌలునకు సహాయమిచ్చుట. కొలొ. 1: 1; ఫిలే. 1: 1; ఫిలిప్పి. 1: 1.

(11) పౌలు విడిపింపబడి తనతో ఎఫెసునకు వచ్చినపుడు ఆ సంఘమునకు అధ్యక్షుడగుట ......... 1 తిమొ. 1: 3—4.

## 39. తుకికు.

(1) మూడవ ప్రయాణములో పౌలుతోకూడ గ్రీసునుండి ఆశియకు వెళ్లుట ............... .. అ. కా. 20: 4.

(2) ఆశియలోని ఎఫెసు కాపురస్థుడు ........................ ,, 20: 4; 2 తిమొ. 4: 12.

(3) మిలేతులో తిమొథెయుతోనుండుటకు విడువబడియుండును ........................

(4) పౌలు వెళ్లిన తరువాత తిమొథెయుతోకూడ రోమేకు వెళ్లియుండును ................

(5) కొలొస్సయులకు వ్రాసిన యుత్తరము రోమునుండి తీసికొనిపోయెను...... ............. కొలొ. 4: 7—9.

## 40. అగబు.

(1) పరిశుద్ధాత్మచేత నడిపింపబడి యెరూషలేమునుండి అంతియొకైయకు వెళ్లుట ................ అ. కా. 11: 28.

(2) క్రీ॥ శ॥ 44 సంవత్సరమందు క్లౌదికాలములో కరువు గలుగునని ప్రవచించుట ................ ,, 28: 29.

(3) అంతియొకైయక్రైస్తవులు కరువు వచ్చినప్పుడు బర్నబా పౌలులతో యూదయకు సహాయము పంపుట ... ,, 11: 29—30.

(4) యెరూషలేమునుండి తిరిగి కైసరయ్యకు వెళ్లుట ........................ ,, 21: 10.

(5) యూదులు రాష్ట్రికులు పౌలును చెరసాలయందుంచుదురని ప్రవచించుట ................ ,, 21: 10—11.

(6) అగబు ప్రవచించినట్లు పౌలు యెరూషలేముగుడిలో పట్టుబడి తుదకు రోమేచక్రవర్తి కప్పగింపబడుట... ,, 21: 27—36; ,, 28: 16—18.

## 41. కొర్నేలియుం.

(1) మిక్కిలి ఘనమైన రోమీయవంశములో పుట్టినవాడు .......... అ. కా. 10: 1—2.
(2) ఈతలియదండులో నూరుమందికి అధిపతి .......... ,, 10: 1.
(3) దేవునియందు భయభక్తులుగలిగి ధర్మబుద్ధిగలవాడై ఎల్లప్పుడు ప్రార్థించెను .......... ,, 10: 2—6.
(4) యూదుడు కాడుగాని మొదటి రాష్ట్రీకక్రైస్తవుడు .......... ,, 10: 44—48.

## 42. లూదియ.

(1) ఐరోపాఖండములోనున్న ఫిలిప్పయిలోని మొదటి క్రైస్తవురాలు .......... అ. కా. 16: 15.
(2) గంగటీసునదియొద్దన పౌలుబోధ విని విశ్వసించెను .......... ,, 16: 13—15.
(3) ధూమ్రవర్ణపు బట్టలకు ప్రసిద్ధికెక్కిన తుయతైర కాపురస్థురాలు .......... ,, 16: 14.

## 43. గమలియేలు.

(1) మనస్సెగోత్రికుడును దైవభక్తియు ఘనమునుగల రబ్బి .......... అ. కా. 5: 34.
(2) అపొస్తలుడైన పౌలుయొక్క ఉపదేశకుడు .......... ,, 22: 3.
(3) అపొస్తలులను మరణమునుండి రక్షించినవాడు .......... ,, 5: 38—39.
(1) సన్హెద్రిముసభయొక్క అధ్యక్షుడుగానుండెను .......... ,, 5: 34.

## 44. గలిలయ్యుడైన యూదా.

(1) గలిలయ్యలో రోమేచక్రవర్తికి విరోధముగా తిరుగుబాటుజేసెను .......... అ. కా. 5: 37.
(2) గమలియేలు యూదాచేసిన తిరుగుబాటునుగూర్చి సభలో చెప్పెను .......... ,, 5: 34—37.
(3) యూదా చంపబడినందున అతనిశిష్యులు పారిపోయిరి .......... ,, 5: 37.

## 45. థైదా.

(1) నేనే మెస్సీయానని చెప్పుకొని తిరుగుబాటుచేసెను .......... అ. కా. 5: 36.
(2) రోమేచక్రవర్తికి పన్ను చెల్లింపక తిరుగబడునట్లు ప్రజలను ప్రేరేపించెను .......... ,, 5: 36.
(3) థైదా చంపబడినతరువాత అతని శిష్యులు చెల్లాచెదరై పోయిరి .......... ,, 5: 36.

## 46. గారడి సీమోను.

(1) గారడివలన జనులను వశముచేసికొనెను .......... అ. కా. 8: 9, 11.
(2) దేవుని సర్వశక్తిగలవాడని సమరయ్యులచే ఎంచబడెను .......... ,, 8: 10.
(3) ఫిలిప్పుయొక్క బోధ విని అద్భుతములు చూచి నమ్మి బాప్తిస్మము చేయించుకొనెను .......... ,, 8: 12—13.
(4) పేతురుయోహానులవలన పరిశుద్ధాత్మ దిగివచ్చుట జూచెను .......... ,, 8: 15—18.
(5) పరిశుద్ధాత్మ వరమును కొనగోరెను .......... ,, 8: 19.
(6) అన్యసంబంధమైన స్వంతలాభమును కోరినందుచేత పేతురువలన గద్దింపబడెను .......... ,, 8: 20—23.
(7) సమరయ్య సమీపమందున్న గిత్తోనులో పుట్టి, అలెక్సంద్రియలో విద్యనేర్చుకొనెను ..........
(8) గారడి సీమోనునుగూర్చి పారంపర్యముగా జెప్పబడునది ..........
   (1) తన గారడిపనులు పేతురునకు వ్యతిరిక్తముగా జేయుచు వెంబడించెను ..........
   (2) ఎగసిపోవుటకు ప్రయత్నింపగా పేతురు ప్రార్థనవలన క్రిందపడగా కాలు విఱిగిపోయెను ......
   (3) తుదకు ఓడిపోయినందున స్వహత్యచేసికొని చచ్చెను ..........

## 47. ఎపికూరీయులు. ........ అ. కా. 17: 18.

(1) క్రీస్తుశకమునకుముందు 342 సంవత్సరమున అతేనైలో బుట్టిన ఎపికూరీయొక్క శిష్యులు........

(2) ఎపికూరీయులు తోటలో కూడి ఆలోచించిరి........

(3) ఆత్మలేదనియు, దేవుడు లేడనియు, చెప్పువారు ........

(1) కష్టములనుండి చింతలనుండి సౌఖ్యము పొందగోరుదురు ........

(2) ప్రపంచము పొరబాటువలన సృష్టింపబడినదని చెప్పుదురు ........

(3) దేవతలు ప్రపంచమునకు దూరముగానున్నందున లోకమునుగూర్చి విచారింపకయుందురని నమ్ముదురు.

(4) స్వంత సంతోషమే వారి ముఖ్యమైన ఉద్దేశము ........

## 48. స్తోయికులు. ........ అ. కా. 17: 18.

(1) క్రీస్తుశకమునకుముందు 300 సంవత్సరమున కుప్రలో బుట్టిన జినోయొక్క శిష్యులు ........

(2) స్తోయికులు ఒక చావడిలోకూడి ఆలోచించిరి ........

(3) అద్వైతులును అదృష్టమే కారణమనువారు ........

(1) ప్రపంచమే దైవమని చెప్పుదురు ........

(2) దేవుని యేర్పాటువలనగాక ప్రపంచము స్వంతముగా తిరుగునని చెప్పుదురు ........

(3) అన్ని సుఖదుఃఖములయందు స్థిరముగా నుండవలయునని నేర్పింతురు ........

## 49. యెరూషలేము. (సమాధాన గృహము.)

(1) రాజైన మెల్కీసెదెకుయొక్క కాలములో షాలేమని పిలువబడెను........ ఆది. 14: 18.

(2) దావీదుకాలమువరకు యెబూసీయులు కాపురముండిరి ........ { యెహో. 10: 5. 2 సమూ. 5: 6.

(3) దావీదుచే పట్టుకొనబడి దావీదుయొక్క పురమనియు సియోననియు పిలువబడెను ........ 2 సమూ. 5: 7—9.

(4) నెబుకద్నెస్సరుచే నాశనము చేయబడి కొల్లపెట్టబడెను క్రీ॥ ము॥ 586 సం॥ ........ 2 రాజు. 24: 11—15.

(5) జెరుబ్బాబెలు ఎజ్రా నెహెమ్యాలవలన గుడిచుట్టు గోడలు తిరిగి కట్టబడెను క్రీ॥ ము॥ 520 సం॥ ... నెహెమ్యా. 6: 15.

6) అంతియొఖు యూపెటొరువలన పట్టణమును గుడియును నాశనముచేయబడెను క్రీ॥ ము॥ 163 సం॥...

(7) గొప్ప హేరోదుచే మూడవమారు గుడి తిరిగి కట్టబడెను ........ { యోహా. 2: 20. ,, 10: 22.

(8) వెస్పేసియను చక్రవర్తి కాలమందు ముట్టడింపబడి కాల్చబడెను క్రీ॥ త॥ 70 సం॥ ........

(9), ముట్టడికాలములో యెరూషలేములోని సంగతులు........

(1) పస్కాపండుగకు వచ్చిన యాత్రికులతోగూడ జనసంఖ్య ముప్పదిలక్షలు ........

(2) యెరూషలేములోనివారు మూడు గుంపులుగా భాగింపబడిరి ........

(3) సైనికులు చాలవరకు తమ యుద్ధము విడిచి తమలోతాము కలహించుకొనిరి ........

(4) తమ గొప్ప ధాన్యపుకొట్లు కాల్చివేసిరి ........

(5) రోగమువలన కఱవువలన చచ్చిన 12 లక్షలమంది గోడబయిట పారవేయబడిరి ........

(10) ముట్టడికాలములో యెరూషలేముబయిటి సంగతులు ........

(1) తీతు పట్టణముచుట్టు గోడను గట్టించి లోపలికిబోవుటకు బయటికివచ్చుటకు వీలులేకుండునట్లు జేయుట.

(2) తీతు యెరూషలేమువారిని భయపెట్టుటకు చెరబట్టినవారిని గోడచుట్టు శిలువవేయించుట ........

(3) ముట్టడియొక్క నూట నలుబదిమూడవ దినమున పట్టణము తగలబెట్టబడి నాశనము చేయబడుట......

(11) ముందుగా క్రైస్తవులు హెచ్చరింపబడి తప్పించుకొని పెల్లాకు బోవుట ........

## 50. అంతియొకైయ. (సిరియాలోని.)

(1) ఓరంటెసునదిమీదను కట్టబడి సముద్రమునకు 16 మైళ్లదూరమున నుండెను ....................

(2) పరిచారకులలో ఒకడైన నీకొలాయు అంతియొకయవాడైయుండెను .................... అ. కా. 6: 5.

(3) మొదటి రాష్ట్రీకక్రైస్తవసంఘము అంతియొకైయలో నేర్పడెను .................... ,, 11: 20.

(4) సంఘస్థులు యెరూషలేములో కరువుగలిగినప్పుడు మొదట సహాయము పంపిరి .................... ,, 11: 30.

(5) అంతియొకైయసంఘస్థులు మొదట క్రైస్తవులని పిలువబడిరి .................... ,, 11: 26.

(6) అంతియొకైయలో ఛేదనసంస్కారమునుగూర్చి కలహపడినందున యెరూషలేము సభకూడెను ...... ,, 15: 11.

(7) పౌలు ప్రయాణములలో ముఖ్యస్థానమైయుండెను ....................

  (1) అంతియొకైయలో పౌలు అభిషేకింపబడెను .................... ,, 13: 1—3.

  (2) పౌలు తన మొదటిప్రయాణమునకు ఇక్కడనుండి బైలుదేరెను .................... ,, 13: 1, 4.

  (3) పౌలు తన రెండవప్రయాణమునకు ఇక్కడనుండి బైలుదేరి తిరిగి ఇక్కడికే వచ్చెను .......... ,, 15: 35—41. ,, 18: 22.

  (4) పౌలు తన మూడవప్రయాణమునకు ఇక్కడనుండి బైలుదేరెను .................... ,, 18: 22—23.

(8) అపొస్తలులు వివాదపడినస్థలము ....................

  (1) పౌలు బర్నబాలు జానుమార్కునుగూర్చి వాదించుకొనిరి .................... ,, 15: 35—40.

  (2) పేతురు రాష్ట్రీకులతో భుజించుట మానుకొన్నందున పౌలుచే గద్దింపబడెను .................... అ. కా. 11: 3. ,, 15: 5—6. గలతి. 2: 11—21.

## 51. కైసరయ్య. (సేబస్తు)

(1) యెరూషలేమునకు 20 మైళ్లదూరముననుండు రేవుపట్టణము .................... అ. కా. 18: 22.

(2) గొప్ప హేరోదువలన గట్టబడి రాజధానిగా జేయబడెను .................... ,, 25: 1.

(3) చతుర్థాధిపతియైన ఫిలిప్పు ఇక్కడ కాపురముండెను .................... ,, 21: 8—9.

(4) శతాధిపతియైన కొర్నేలియు ఇక్కడ ప్రభువును విశ్వసించెను .................... ,, 10: 1—43.

(5) పౌలు చరిత్రలో అనేకసంగతులు ఇక్కడ జరిగెను (పౌలు చరిత్ర చూడుము.) ....................

(6) పౌలు యెరూషలేము వెళ్లినపుడు ఇచ్చట దిగి అనేకదినములుండెను .................... ,, 21: 10.

(7) పౌలు ఇక్కడ రెండు సంవత్సరములు చెఱనుంచబడెను .................... ,, 24: 27.

## 52. దమస్కు.

(1) ఒక పురాతనమైన పట్టణము .................... ఆది. 14: 15.

(2) హెర్మోను లెబానోను పర్వతములనుండి ప్రవహించు నదిచే సారవంతమైనది .................... 2 రాజు. 5: 12.

## 53. అలెక్సంద్రియ.

(1) క్రీ. పూ. 332 సంవత్సరమున మహా అలెగ్జాండరువలన కట్టబడి ఐగుప్తునకు రాజధానియైయుండెను ...

(2) టాలమీరాజుచే యూదులు పాలస్తీననుండి ఇక్కడకు రప్పింపబడిరి ....................

(3) క్రీస్తుకాలములో పదిలక్షలమంది యూదులు ఇక్కడ ఉండిరి ....................

(4) ఇక్కడ హెబ్రూ బైబిలు గ్రీకుభాషలోనికి మార్చబడెను ....................

(5) అపొల్లో అలెక్సంద్రియ కాపురస్థుడు .................... అ. కా. 18: 24.

(6) గొప్ప విద్వాంసులుగల స్థలము, ఇక్కడ గొప్ప పుస్తకశాల కాల్చబడెను ....................

## 54. కుప్ర.

(1) మధ్యధరాసముద్రములో ఈశాన్యదిక్కునను్న యొక లంక ................

(2) బర్నబా మ్నాసోనులయొక్క పుట్టుకస్థానము ................ { అ. కా. 14: 36. / ,, 21: 16.

(3) కుప్రవారు, కురేనివారు, అంతియొఖైయకు మొదట సువార్తను తీసికొనిపోయిరి ................ ,, 11: 20.

(4) పౌలుయొక్క మొదటి ప్రయాణములో సెర్గిపౌలు విశ్వసించెను ................ ,, 13: 6—12.

(5) పౌలుచే ఎలుమ బరియేసు గుడ్డివాడగునట్లు శపింపబడెను ................ ,, 13: 9—11.

(6) బర్నబా జానుమార్కు కుప్రలో బోధించుటకు వెళ్లిరి ................ ,, 15: 39.

(7) పాతనిబంధనలో కిత్తీము అని పిలువబడెను ................

(8) పూర్వకాలమునుండి రాగిగనులకు ఇనుపగనులకు ప్రసిద్ధికెక్కినది ................

## 55. ఎఫెసు.

(1) ఆసియలో వర్తకమునకు ముఖ్యస్థానమును రాజధానియునై యుండెను ................

(2) ఎఫెసువారు అర్తెమిదేవి ఆకాశమునుండి పడినట్టుగా తలంచిరి ................ అ. కా. 19: 35.

(3) అందువలన వారు ప్రపంచమంతటిలో మిక్కిలి సుందరమైన ఆలయమును దానికి గట్టిరి ................

(4) భూలోకమంతటినుండి యాత్రికులు వచ్చి వెండిగుళ్లను కొని తీసికొనిపోయిరి ................ ,, 19: 22—25.

(5) మంత్రగాండ్రకును చిల్లంగివారికిని ప్రసిద్ధికెక్కినది ................ ,, 19: 19.

(6) అకుల, ప్రిస్కిల్ల, అపొల్లో, స్కేవ, మంత్రజ్ఞులు, దేమేత్రి వీరి చరిత్రలు అపొస్తలులకార్యములలో చూడుడు.

(7) ప్రతిసంవత్సరము మేనెలలో జరుగు ఆటలకు ప్రసిద్ధికెక్కియుండెను................

(8) దేమేత్రి తన ఆదాయము పోయినందున అల్లరి రేపుటకు జనులను ప్రోత్సాహపరిచెను ................ అ. కా. 19: 23—27.

## 56. ఫిలిప్పియి.

(1) రోముదేశములో బంగారపు గనులకు ప్రసిద్ధికెక్కినదైయుండెను ................

(2) లూదియ, పుతోను అనే ఆత్మపట్టిన స్త్రీ, చెరసాలనాయకుని కథ అపొస్తలులకార్యములలో చూడుడు. { అ. కా. 16: 13—15. / ,, 16: 16—33.

(3) పౌలుయొక్క రెండవ ప్రయాణము మొదలుకొని మూడవ ప్రయాణమువరకు లూకా ఇక్కడనే యుండెను.

(4) పౌలునకు తరుచుగా సహాయము పంపినవారు గనుక పౌలు ఈ సంఘమును ఎక్కువగా ప్రేమించెను ... { 2 కొరిం. 11: 9. / ఫిలి. 4: 15—18.

## 57. అతేనై.

(1) మనుష్యులకంటె ఎక్కువ విగ్రహములు గలది ................ అ. కా. 17: 16.

(2) అతేనైవారు ఎక్కువ మూఢభక్తిగలవారై యుండిరి ................ ,, 17: 20—23.

(3) ఆదికాలములో ప్రసిద్ధికెక్కిన విగ్రహములు ఈ పట్టణములో నుండెను. ................ ,, 17: 16.

(4) అతేనీయుల సభ అరెయొపగ కొండమీద కూడెను ................ ,, 17: 19.

(5) పూర్వకాలపు విద్వాంసులందరికి పుట్టుకస్థానమై యుండెను ................ ,, 17: 28.

## 58. కొరింథు.

(1) అఖైయ (గీసు)యొక్క ముఖ్యపట్టణము; గలియోను మొదలగు అధిపతులుండు స్థలము. ................ అ. కా. 18: 1, 12.

(2) చాల నావికులుగల పట్టణము; కొరింథువారు ధనముగలవారును దుర్మార్గులునైయుండిరి. ................ { 1 కొరిం. 5: 1—13. / ,, 6: 1—11.

(3) పౌలు తన రెండవ ప్రయాణములో కొరింథును దర్శించెను .......... అ. కా. 18: 1.
(4) పౌలు డేరాపనిచేయుచు అకుల ప్రిస్కిల్లలతో ఇక్కడ నివసించెను. .......... ,, 18: 1—3.
(5) పౌలు 1½ సంవత్సరములుండి గల్లియోనునెదుట విచారింపబడెను. సొస్తెనేను కొట్టబడెను .......... ,, 18: 11–17.
(6) అపొల్లో చాల జయముతో కొరింథును దర్శించెను .......... ,, 19: 1.
(7) కొరింథుసంఘము దుఃఖము గలుగజేయు సంఘమైయుండెను .......... 2 కొరిం. 12. 21.
(8) పౌలు వారికి బాప్తిస్మమియ్యనందున వారియొద్ద సొమ్ము పుచ్చుకొననందున సంతోషించెను .......... ,, 12: 13.
(9) కొరింథువారు యెరూషలేమునకు సహాయము పంపుటలో చాల ఔదార్యము చూపిరి .......... 1 కొరిం. 16: 1.

## 59. రోమే.

(1) క్లౌదికైసరు రోమేనుండి యూదులను తరిమివేసినందున అకుల ప్రిస్కిల్లలు కొరింథునకు వచ్చిరి .......... అ. కా. 18: 2.
(2) రోమేయొక్క ప్రభుత్వము దాని గొప్పతనము ప్రపంచమంతట ప్రసిద్ధికెక్కియుండెను ..........
(3) రోమీయులు మంచిబాటలు వేసినందున శిష్యులు తిరిగి సువార్త త్వరలో వ్యాపకముచేసిరి ..........
(4) రోమీయపట్టణస్థుడై యుండినవాడు ప్రసిద్ధమైన హక్కుగలవాడుగా ఎంచబడెను ..........
(5) రోమీయుల హక్కులు ..........
 (1) ఎవ్వడైనను రోమీయపట్టణస్థులను కొట్టకూడదు .......... అ. కా. 16: 37. / ,, 22: 25—29.
 (2) రోమీయులను శిలువగాని ఉరిగాని వేయకూడదు ..........
 (3) చంపబడవలసిన రోమీయులయొక్క తల నఱుకబడవలెను ..........

## 60. ద్రవ్యమానము.

### (1) రాగి.

(1) కాసు=రెండు పైసాలు =½ అణా .......... మత్తయి. 10: 29. / లూకా. 12: 6.
(2) కాసు=అరపైసా =⅛ అణా .......... మత్తయి. 5: 26. / మార్కు. 12: 42.
(3) కాసు=పాతికపైసా =$\frac{1}{16}$ అణా .......... ,, 12: 42. / లూకా. 12: 59. / ,, 21: 2.

### (2) వెండి.

(1) దూక (ద్రాక్మా ద్రాకెమన్ లేక దినేరియా)=8 అణాలు .......... లూకా. 15: 8—9.
(2) డిద్రాక్మా లేక అరషెకెలు=1 రూ .......... మత్తయి. 17: 24.
(3) బిళ్ల నాణెము (స్తాతేరు లేక షెకెలు)=2 రూ .......... ఆది. 23: 15. / మత్తయి. 17: 27. / ,, 26: 15.
(4) మినా లేక మార్న్మా=50 రూ .......... లూకా. 19: 23—25.
(5) తలాంతు = 6 000 ద్రాక్మాలు = 3.000 రూ .......... మత్తయి. 18: 24. / ,, 25: 15.

### (3) బంగారము.

(1) షెకెలు...... = 30 రూ ..........
(2) మినా లేక పౌండు = 750 రూ ..........
(3) తలాంతు...... = 45,000 రూ .......... నిర్గమ. 25: 39.

## 61. ధాన్యమానము.

5 లోగులు.................. = 1 కవ .......................................... 2 రాజు. 6: 25. / లేవీ. 14: 21.

3 కవలు................ = 1 హీను .......................................... 2 రాజు. 6: 25.

2 హీనులు................ = 1 శేరు .......................................... నిర్గమ. 29: 40.

10 ఓమెరులు................ = 1 ఏఫా లేక బాతు లేక అడ్డ .......................... ,, 16: 36.

3 శేరులు................ = 1 ఏఫా లేక బాతు లేక అడ్డ .......................... యెహె. 45: 10.

10 ఏఫాలు లేక బాతులు లేక అడ్డలు= 1 హోమెరు లేక కోరు .......................... సంఖ్యా. 11: 32.

20 ఏఫాలు లేక బాతులు లేక అడ్డలు= 1 తూము .......................................... యోహా. 2: 6.

ఒక కొల, కొన్ని సమయములందు ఒక ఏఫాకు బదులుగాను, మరికొన్ని సమయములందు ఒక శేరునకు బదులుగాను వాడబడును.

## 62. ద్రవమానము.

1 లోగు............. = ½ శేరు.......................................... లేవీ. 14: 10.

1 హీను............. = 6 శేర్లు..........................................

1 బాతు............. = 36 శేర్లు..........................................

1 కోరు లేక హోమరు .. = 360 శేర్లు..........................................

## 63. కాలమానము.

(1) యూదులయొక్క మూడు ప్రార్థనకాలములు .......................................... కీర్తనలు. 55: 17. / దానియే. 6: 13.

(1) మొదటిజాము=ఉదయకాల ప్రార్థనసమయము=ఉదయము 9 గంటలకు. ....................

(ప్రతి యూదుడు ఈ ప్రార్థనలకు పూర్వము తినకను త్రాగకను ఉండును) ............... అ. కా. 2: 15.

(2) రెండవజాము=మధ్యాహ్న ప్రార్థనసమయము=మధ్యాహ్నము 12 గంటలకు .................... ,, 10: 9.

(3) మూడవజాము= సాయంకాలప్రార్థనసమయము=సాయంకాలము మూడుగంటలకు ............. ,, 3. 1.

(2) పాతనిబంధనకాలములో యూదులు రాత్రిని మూడుజాములుగా భాగించిరి.

(1) మొదటిజాము=సాయంకాలము ఆఱునుండి పది గంటలవరకు .................... ప్రలాప. 2: 19.

(2) రెండవజాము = రాత్రి పది గంటలనుండి రెండు గంటలవరకు=మధ్యజాము.................... న్యాయా. 7: 19.

(3) మూడవజాము= రాత్రి రెండు నుండి సూర్యోదయమువరకు=ఉదయపుజాము ...............

(3) రోమీయుల రాత్రిజాములు (క్రీస్తుకాలములో)

(1) మొదటి నాలుగుజాములు=సాయంకాలమునుండి ఉదయము 6 వరకు ....................

(1) మొదటిజాము = సాయంకాలపుజాము = రాత్రి 6—9 .................... లూకా. 12: 38.

(2) రెండవజాము = నడిజాము = రాత్రి 9—12 .................... మార్కు. 6: 48.

(3) మూడవజాము = కోడికూతజాము = రాత్రి 12—3 .................... ,, 13: 35—36.

(4) నాలుగవజాము = ఉదయపుజాము = రాత్రి 3—6 ....................

(4) ఒకదినముయొక్క గంటలు.

(1) పగలు 12 గంటలుగా భాగింపబడెను. (ఉదయము 6 నుండి సాయంకాలము 6 వరకు)

| | | | |
|---|---|---|---|
| (1) మొదటిగంట | = 6— 7. | ఉదయము. | |
| (2) రెండవగంట | = 7— 8. | ,, | |
| (3) మూడవగంట | = 8— 9. | ,, | |
| (4) నాలుగవగంట | = 9—10. | ,, | |
| (5) ఐదవగంట | =10—11. | ,, | |
| (6) ఆఱవగంట | =11—12. | ,, | |
| (7) ఏడవగంట | =12— 1. | మధ్యాహ్నము. | యోహా. 4: 52. |
| (8) ఎనిమిదవగంట | = 1— 2. | సాయంకాలము. | |
| (9) తొమ్మిదవగంట | = 2— 3 | ,, | |
| (10) పదియవగంట | = 3— 4. | ,, | యోహా. 1: 39. |
| (11) పదునొక్కండవగంట | = 4— 5. | ,, | మత్తయి. 20: 6—9. |
| (12) పండ్రెండవగంట | = 5— 6. | ,, | |

(2) 6 నుండి 9 గంటలు=మధ్యాహ్నము 12 నుండి 3 గంటలు ........ మార్కు. 15: 33.

(3) రాత్రికాలముకూడ 12 గంటలుగా భాగింపబడినది. (సాయంకాలము 6 నుండి ఉదయము 6 వరకు) ...

## 64. దైర్ఘ్యమానము.

| | | |
|---|---|---|
| 1 వ్రేలు | = $\frac{3}{4}$ అంగుళము | |
| 1 జెత్త (అనగా 4 వ్రేళ్లు) | = 3 అంగుళములు | నిర్గమ. 25: 25. |
| 1 జాన | = 9 అంగుళములు | ,, 28: 16. |
| 1 మూర=6 లేక 7 జెత్తలు | = 18--21 అంగుళములు | ఆది. 6: 15, 16. |
| 1 బార | = 6 అడుగులు | ,, 27: 28. |
| 1 కొలకఱ్ఱ | = 9 అడుగులు | ప్రక. 21: 15. |
| 1 ఫర్లాంగు లేక స్తాదియ | = 202$\frac{1}{4}$అడుగులు లేక $\frac{1}{8}$ మైలు | ,, 21: 16. |
| 1 మైలు | = 8 స్తాదియులు లేక ఫర్లాంగులు 1618 గజములు | మత్తయి. 5: 41. |
| 1 సబ్బాతుదిన ప్రయాణము | = 2,000 మూరలు | అ. కా. 1: 12. |
| 1 దినప్రయాణము | = 30 మైళ్లు | సంఖ్య. 11: 31. |

PRINTED AT THE S. P. C. K. PRESS, VEPERY, MADRAS—1903.